
'సంక్షేమ పథకాల అమలే
సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+8+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 17
సంచిక: 50

ఆదివారం 12-5-2024

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

మేనమామ
జగన్ చెంత..

పేద పిల్లల చదువులకు
ఉండదు చింత

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

జగన్...
సంస్కరణల
సునామీ!



వాలంటీర్లు

దేశంలోనే తొలిసారిగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి పాలన సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన చరిత్ర జగనన్నది.

గ్రామ, వార్డు సచివాలయాలు

15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఊరిలో సగటున రెండు వేల జనాభాకు 10 ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించి, పాలనను వికేంద్రీకరించిన ఘన చరిత్ర జగనన్న సొంతం.

విద్య

నాడు–నేడుతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం లిఖించి, 38వేలకుపైగా పాఠశాలలను ఆధునికీకరించి, పేద పిల్లలకు ఇంగ్లీషు చదువులు అందించి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐబీ సిలబస్‌ను వారికి చేరువ చేసి, డిజిటల్ విద్యకు బాటలు పరచి, కార్పొరేట్లకు దీటుగా పేద విద్యార్థులకు యూనిఫాం మొదలు పుస్తకాల వరకు విద్యాకానుక ద్వారా అందించిన దార్శనికుడు జగనన్న.

వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రులను, మెడికల్ కాలేజీలను తీర్చిదిద్ది 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంతో ఇంటింటికీ వైద్యాన్ని చేరువ చేసిన సంస్కరణ శీలి జగనన్న.

నేరుగా నగదు బదిలీ (డీబీటీ)

దేశానికే దిక్సూచిగా అయిదేళ్ల కాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా రూ.2.74 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర జగనన్నది.

పింఛన్లు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 66.34 లక్షలకుపైగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి, వాలంటీర్ల ద్వారా పింఛను అందించిన ఆదర్శ చరిత్ర జగనన్నది.

సామాజిక న్యాయం

కేబినెట్‌లోనూ, పార్టీ పదవుల్లోనూ, అసెంబ్లీ పార్లమెంటు సీట్లలోనూ సగానికిపైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన సామ్యవాది జగన్.

మహిళా సాధికారత

కోటి మందికిపైగా మహిళలకు ఆసరాగా, చేయూతగా కాపు నేస్తం, ఈబీసీ నేస్తంగా మారి, అమ్మ ఒడి పట్టి వారి వికాస అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పురోగమనవాది జగనన్న.

ఇళ్ల స్థలాలు

ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరుతో ఇచ్చి, వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించి వారి సొంతింటి కల నెరవేర్చిన మానవీయ మూర్తి మన జగనన్న.

పోర్టులు/ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యానంతరం మరెవరూ చేయలేని స్థాయిలో ఏకంగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా నిలిచిన చరిత్ర జగనన్నది.

17 మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చాక ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తూ... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబాటు చాటిన ఆధునిక చరకుడు మన జగనన్న.

ADVT ISSUED BY YSR CONGRESS PARTY

సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

మన జగనన్నను గెలిపించుకుందాం...



ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

No.1712/Elec. A/A2/2024-76



రిటైర్మెంట్ ప్రకటించిన జేమ్స్ అండర్సన్

టెస్టు క్రికెట్ ఆల్‌టైమ్ గ్రేట్‌లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్న ఇంగ్లండ్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్ తన అంతర్జాతీయ కెరీర్‌ను ముగించబోతున్నాడు. త్వరలో వెస్టిండీస్‌తో లార్డ్స్ మైదానంలో జరిగే తొలి టెస్టు తర్వాత తాను రిటైర్ అవుతున్నట్లు అతను ప్రకటించాడు. 42 ఏళ్ల అండర్సన్ 2003లో లార్డ్స్ గ్రౌండ్‌లోనే జింబాబ్వేతో జరిగిన టెస్టులో అరంగేట్రం చేశాడు. 21 ఏళ్ల కెరీర్‌లో 187 టెస్టులు ఆడిన అండర్సన్ 26.52 సగటుతో 700 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మురళీధరన్ (800), షేన్‌వార్న్ (708) తర్వాత మూడో స్థానంలో ఉన్నాడు. తాను ఫిట్‌గా ఉన్నానని, మరింత కాలం ఆడే సత్తా ఉందని అండర్సన్ చెబుతున్నా... కొత్త ఆటగాళ్లను సిద్ధం చేసేందుకు తప్పుకుంటే మంచిదని కోచ్ మెకల్లమ్ సూచించడంతో అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు. కొంత కాలంగా విఫలమవుతున్నా...మొహమాటంతోనే అండర్సన్‌ను కొనసాగిస్తున్నట్లు అన్ని వైపులనుంచి విమర్శలు వచ్చాయి. భారత్‌తో ఇటీవల జరిగిన సిరీస్‌లో ప్రభావం చూపలేకపోయిన అతను...అంతకు ముందు యాషెస్ సిరీస్‌లో కూడా 4 టెస్టుల్లో ఏకంగా 85.40 సగటుతో 5 వికెట్లే తీయగలిగాడు. విండీస్‌తో టెస్టు అతనికి 188వది కానుండగా... సచిన్ టెండూల్కర్ (200) తర్వాత అత్యధిక టెస్టులు ఆటగాడిగా అతని కెరీర్ సమాప్తం కానుంది.

‘ప్లేఆఫ్స్’కు కోల్‌కతా

- 18 పరుగులతో ముంబైపై గెలుపు
- రాణించిన వెంకటేశ్, వరుణ్



కోల్‌కతా: ఈ సీజన్ ఐపీఎల్‌లో ‘ప్లే ఆఫ్స్’ చేరిన తొలి జట్టుగా కోల్‌కతా నైట్‌రైడర్స్ నిలిచింది. శనివారం జరిగిన పోరులో కోల్‌కతా 18 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై గెలిచింది. భారీ వర్షం వల్ల మ్యాచ్ చాలా ఆలస్యంగా మొదలవడంతో 16 ఓవర్లకు కుదించారు. ముందుగా కోల్‌కతా నైట్‌రైడర్స్ నిర్ణీత 16 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (21 బంతుల్లో 42; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), నితీశ్ రాణా (23 బంతుల్లో 33; 4 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. అనంతరం ముంబై ఇండియన్ 16 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేసింది. ఇషాన్ కిషన్ (22 బంతుల్లో 40; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), తిలక్‌వర్మ (17 బంతుల్లో 32; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

మెరిపించిన వెంకటేశ్

ఇన్నింగ్స్ తొలిబంతికే సిక్సర్ బాదిన సాల్ట్ (6)ను ఐదో బంతికే తుషార అవుట్ చేయగా, మరో ప్రమాదకర ఓపెనర్ సునీల్ నరైన్ (0) బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రా వేసిన నాలుగో ఓవర్లో వెంకటేశ్ 4, 6, 4 బాదాడు. కానీ మరుసటి ఓవర్లోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (7)ను అన్షుల్ బౌల్డ్ చేసి ముంబై శిబిరాన్ని మురిపించాడు. పవర్‌ప్లే 5 ఓవర్లలో నైట్‌రైడర్స్ 45/3 స్కోరు చేసింది. ఆరో ఓవర్లో జట్టు స్కోరు 50 దాటగా... నితీశ్ రాణా, వెంకటేశ్‌ల దూకుడుతో కోల్‌కతా ఇన్నింగ్స్ పుంజుకుంది. వెంకటేశ్ ధాటికి చావ్లా అడ్డుకట్ట వేయగా, రసెల్ (14 బంతుల్లో 24; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాకతో నైట్‌రైడర్స్ 10.2 ఓవర్లలో వంద పరుగులు దాటింది. అడపాదడపా బౌండరీలతో జట్టు స్కోరును పెంచుతున్న నితీశ్ రాణాను తిలక్ వర్మ చక్కని త్రో రనౌట్ చేయగా, ఓవర్ వ్యవధిలో రసెల్ మెరుపులకు చావ్లా కళ్లెం వేశాడు. తర్వాత ఆఖరి ఓవర్లలో రింకూ సింగ్ (12 బంతుల్లో 20; 2 సిక్స్‌లు), రమణ్‌దీప్ సింగ్ (8 బంతుల్లో 17 నాటౌట్; 1 ఫోర్, 1 సిక్స్)లు కూడా ధాటిని ప్రదర్శించడంతో ప్రత్యర్థి ముందు కష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.

రాణించిన ఇషాన్

ఓపెనర్లు ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ (24 బంతుల్లో 19; 1 ఫోర్, 1 సిక్స్) ముంబైకి చక్కని ఆరంభాన్నే ఇచ్చారు. ఓ వైపు రోహిత్ కుదురుగా ఆడుతుంటే మరోవైపు కిషన్ చెలరేగాడు. బౌండరీలు, సిక్సర్లతో స్కోరు వేగాన్ని పెంచాడు. 5 ఓవర్ల పవర్‌ప్లేలో ముంబై 59/0 స్కోరు చేసింది. అయితే ఇంత చక్కని శుభారంభానికి కోల్‌కతా స్పిన్నర్లు తూట్లు పొడిచారు. వరుస ఓవర్లలో నరైన్, ఇషాన్‌ను... రోహిత్‌ను వరుణ్ అవుట్ చేయడంతో ముంబై రూటు మారింది. రసెల్ బంతినందుకొని హిట్టర్లు సూర్యకుమార్ (11), టిమ్ డేవిడ్ (0)లను అవుట్ చేయడంతోనే ముంబై లక్ష్యానికి దూరమైంది.

స్కోరు వివరాలు

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) అన్షుల్ (బి) తుషార 6; నరైన్ (బి) బుమ్రా 0; వెంకటేశ్ (సి) సూర్యకుమార్ (బి) చావ్లా 42; శ్రేయస్ (బి) అన్షుల్ 7; నితీశ్ రనౌట్ 33; రసెల్ (సి) అన్షుల్ (బి) చావ్లా 24; రింకూ సింగ్ (సి) ఇషాన్ (బి) బుమ్రా 20; రమణ్‌దీప్ నాటౌట్ 17; స్టార్క్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (16 ఓవర్లలో 7 వికెట్లకు) 157. వికెట్ల పతనం:** 1-6, 2-10, 3-40, 4-77, 5-116, 6-125, 7-148. **బౌలింగ్:** తుషార 3-0-31-1, బుమ్రా 4-0-39-2, అన్షుల్ 3-0-24-1, హార్దిక్ 3-0-32-0, పియూశ్ చావ్లా 3-0-28-2. **ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్:** ఇషాన్ కిషన్ (సి) రింకూ (బి) నరైన్ 40; రోహిత్ (సి) నరైన్ (బి) వరుణ్ 19; సూర్యకుమార్ (సి) రమణ్‌దీప్ (బి) రసెల్ 11; తిలక్‌వర్మ (సి) సాల్ట్ (బి) హర్షిత్ 32; హార్దిక్ (సి) వైభవ్ (బి) వరుణ్ 2; డేవిడ్ (సి) శ్రేయస్ (బి) రసెల్ 0; నేహల్ రనౌట్ 3; నమన్ (సి) రింకూ (బి) హర్షిత్ 17; అన్షుల్ నాటౌట్ 2; చావ్లా నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (16 ఓవర్లలో 8 వికెట్లకు) 139. వికెట్ల పతనం:** 1-65, 2-67, 3-87, 4-91, 5-92, 6-117, 7-136, 8-137 **బౌలింగ్:** వైభవ్ 2-0-16-0, స్టార్క్ 1-0-11-0, హర్షిత్ 3-0-34-2, నరైన్ 3-0-21-1, వరుణ్ 4-0-17-2, రసెల్ 3-0-34-2.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
కోల్‌కతా	12	9	3	18	1.428
రాజస్తాన్	11	8	3	16	0.476
హైదరాబాద్	12	7	5	14	0.406
చెన్నై	12	6	6	12	0.491
ఢిల్లీ	12	6	6	12	-0.316
లక్నో	12	6	6	12	-0.769
బెంగళూరు	12	5	7	10	0.217
గుజరాత్	12	5	7	10	-1.063
ముంబై	13	4	9	8	-0.271
పంజాబ్	12	4	8	8	-0.423

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

చెన్నై X రాజస్తాన్
వేదిక: చెన్నై
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి

బెంగళూరు X ఢిల్లీ
వేదిక: బెంగళూరు
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

రిషభ్ పంత్ సస్పెన్షన్



నేడు బెంగళూరుతో మ్యాచ్‌కు దూరం

న్యూఢిల్లీ: ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద షాక్! ఢిల్లీ అభిమానులను ఇది నిరాశపరిచే పరిణామం! కెప్టెన్ రిషభ్ పంత్‌పై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఒక మ్యాచ్ సస్పెన్షన్ వేటు వేసింది. ఈ సీజన్‌లో ఢిల్లీ మూడో సారి మందకొడి బౌలింగ్ (స్లో ఓవర్ రేట్)ను పునరావృతం చేయడంతో నియమావళి ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఈ నెల 7న రాజస్తాన్‌తో జరిగిన పోరులో క్యాపిటల్స్ 20 పరుగులతో నెగ్గింది. కానీ నిర్ణీత సమయంలో ఓవర్ల కోటాను పూర్తిచేయలేకపోయింది. ఈ సీజన్‌లో ఢిల్లీకి ఇదేం మొదటిసారి కాదు! మార్చి 31న చెన్నైతో, ఏప్రిల్ 3న కోల్‌కతాతో జరిగిన పోటీల్లోనూ క్యాపిటల్స్ ‘స్లో ఓవర్ రేట్’ నమోదు చేయడంతో ఇప్పుడు కీలక దశలో ఢిల్లీ భారీ మూల్యమే చెల్లించుకుంది. పంత్ మ్యాచ్ ఫీజులో రూ. 30 లక్షల జరిమానాతో పాటు తదుపరి మ్యాచ్ ఆడకుండా సస్పెండ్ చేసింది. రాజస్తాన్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగిన జట్టులోని ఇతర ఆటగాళ్లకు కూడా రూ.12 లక్షల చొప్పున జరిమానా పడింది. మ్యాచ్ ముగిసిన వేసిన ఈ శిక్షపై ఢిల్లీ అప్పీల్ చేయగా...బీసీసీఐ అంబుడ్స్‌మన్ మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని సమర్థించారు. నేడు ఢిల్లీ కీలకమైన పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తలపడాల్సివుండగా... పంత్ బరిలోకి దిగడం లేదు. రిషభ్ పంత్ గైర్హాజరులో అక్షర్ పటేల్ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని కోచ్ రికీ పాంటింగ్ వెల్లడించారు. మరో వైపు శుక్రవారం చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌పై కూడా రూ. 24 లక్షల జరిమానా పడింది. టైటాన్స్ జట్టులోని ఇతర సభ్యులకు కూడా ఒక్కొక్కరికి రూ. 6 లక్షల చొప్పున జరిమానా విధించారు.

మళ్లీ ఓడిన నాదల్



రోమ్: గాయంనుంచి కోలుకొని మళ్లీ కోర్టులోకి అడుగు పెట్టిన తర్వాత రాణించలేకపోతున్న టెన్నిస్ దిగ్గజం రాఫెల్ నాదల్‌కు మరో పరాజయం ఎదురైంది. గత వారమే మాడ్రిడ్ ఓపెన్‌లో ఓడిన నాదల్ ఇప్పుడు ఇటాలియన్ ఓపెన్ రెండో రౌండ్‌లోనే వెనుదిరిగాడు. ఈ క్లే కోర్టు టోర్నీలో 10 సార్లు చాంపియన్‌గా నిలిచిన నాదల్‌పై 6-1, 6-3 స్కోరుతో వరల్డ్ నంబర్ 9 హ్యూబర్ట్ హర్కాజ్ (పోలండ్) ఘన విజయం సాధించాడు. గత ఏడాదిన్నర కాలంలో నాదల్ టాప్-10 ర్యాంకుల్లో ఉన్న ఆటగాడితో తలపడటం ఇదే మొదటిసారి. 93 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో నాదల్ 4 గేమ్‌లే గెలవడం అతని పరిస్థితిని చూపిస్తోంది. తాజా ప్రదర్శన తాను ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడే విషయంపై సందేహాలు లేవనెత్తుతోందని మ్యాచ్ ముగిసిన తర్వాత నాదల్ వ్యాఖ్యానించాడు.


సెయిలింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌కు మాన్య



సాక్షి, హైదరాబాద్: నగరానికి చెందిన యువ సెయిలర్ మాన్య రెడ్డికి అరుదైన అవకాశం లభించింది. ఇంటర్నేషనల్ లేజర్ క్లాస్ అసోసియేషన్ 4 (లేజర్ 4.7) యూత్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఆమె ఎంపికైంది. జూన్ 22నుంచి 30 వరకు పోర్చుగల్‌లోని వియానా డి కాస్టెలో‌లో ఈ టోర్నీ జరుగుతుంది. 15 ఏళ్ల మాన్య గత కొంత కాలంగా సెయిలింగ్ పోటీల్లో నిలకడగా రాణిస్తోంది. హుస్సేన్ సాగర్ జలాల్లో సెయిలింగ్ నేర్చుకున్న ఈ అమ్మాయి తొలి జూనియర్ రెగెట్టాలోనే రజతం సాధించింది. జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో వరుస విజయాలు సాధించిన ఆమె ఇటీవల షిల్లాంగ్‌లో జరిగిన ర్యాంకింగ్ టోర్నీలో కాంస్యం గెలుచుకుంది. వరల్డ్ చాంపియన్‌షిప్ కోసం భారత్‌నుంచి ఎంపికైన ఇద్దరు సెయిలర్లలో ఒకరిగా మాన్యకు అవకాశం దక్కింది. ఈ టోర్నీ కోసం ప్రస్తుతం మాన్య సిద్ధమవుతోంది. అయితే వరల్డ్ చాంపియన్‌షిప్ స్థాయి టోర్నీలో పాల్గొనడం, ఇతర సన్నాహకాల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే తన ఈవెంట్ కోసం మాన్య స్పాన్సర్ల సహాయాన్ని ఆశిస్తోంది. ప్రయాణ, వసతి, ఎక్విప్‌మెంట్, శిక్షణ కోసం తనకు అండగా నిలవాలని ఆమె కోరుతోంది. ఈ నేపథ్యంలో మాన్యకు స్పాన్సర్‌షిప్ అందించాలని భావించే వారు maanyareddy20@gmail.com ద్వారా సంప్రదించవచ్చు.

పురుషుల రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి బెర్త్

ఫైనల్ చేరిన అమన్ సెహ్రావత్



ఇస్తాంబుల్: పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో పురుషుల విభాగంలో భారత్‌కు తొలి బెర్త్ లభించింది. క్వాలిఫయింగ్ టోర్నీలో అమన్ సెహ్రావత్ ఫైనల్‌కు చేరడంతో భారత్‌నుంచి ఒక రెజ్లర్ ఒలింపిక్స్‌లో పాల్గొనడం ఖాయమైంది. 57 కేజీల విభాగంలో అమన్ 12-2 స్కోరుతో హాన్ చాంగ్‌సాంగ్ (కొరియా)ను చిత్తు చేశాడు. మరో సెమీఫైనల్లో భారత రెజ్లర్ సుజీత్ (65 కేజీలు) 1-6 తేడాతో తుల్గా తుమూర్ (మంగోలియా) చేతిలో ఓటమిపాలయ్యాడు. అయితే అతని అవకాశాలు పూర్తిగా పోలేదు. నేడు మూడో స్థానంలో కోసం జరిగే ప్లే ఆఫ్ మ్యాచ్‌లో గెలిచినా సుమీత్ భారత్‌కు రెండో బెర్త్ అందిస్తాడు. మరో వైపు బరిలోకి దిగిన మిగిలిన నలుగురు భారత రెజ్లర్లకు మాత్రం చుక్కెదురైంది. వీరందరిలోకి అత్యంత అనుభవజ్ఞుడైన దీపక్ పూనియా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగాడు. 86 కేజీల విభాగంలో 4-6 తేడాతో చైనాకు చెందిన జూషెన్ లిన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. జూషెన్ ఆ తర్వాత క్వార్టర్స్‌లో పరాజయంపాలవడంతో పూనియా ‘రెపిచెజ్’ ఆశలు కూడా గల్లంతయ్యాయి. 74 కేజీల విభాగంలో జైదీప్ 0-3తో తైమురాజ్ సల్కజనోవ్ (స్లొవేకియా) చేతిలో క్వార్టర్ ఫైనల్లో ఓడిపోగా...దీపక్ (97 కేజీలు) 1-5తో ఒమర్‌బిబిరోవిచ్ (మాసిడోనియా) చేతిలో, ఆంథోనీ జాన్సన్ (జమైకా) చేతిలో సుమీత్ మాలిక్ (125 కేజీలు) పరాజయంపాలయ్యారు.

సంచార జాతుల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్

ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న



సాక్షి, అమరావతి: సంచార జాతుల జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపారని ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవడం సంచార జాతుల కర్తవ్యమని శనివారం ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంచార జాతులను పట్టించుకున్న నాథుడే లేడని, సీఎం జగన్ ఒక్కరే తమ గోడు విని నేనున్నానని భరోసా ఇచ్చారన్నారు. తోలుబొమ్మలాటల, దేవర, ఎల్లమ్మల, ముత్యాలమ్మల వాండ్ల, నక్కల కులస్తులకు కులధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వలంటీర్లతో నేరుగా సంక్షేమ పథకాలను సంచార జాతులకు చేర్చారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంచార జాతులకు చెందిన 32 కులాలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో సంచార జాతులకు సీఎం జగన్ నవరత్నాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ పద్ధతిలో 4,90,091 మందికి రూ.1,288.45 కోట్ల లబ్ధిని చేకూర్చారని వివరించారు. ఇంతలా సంక్షేమాన్ని అందించిన జగన్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు.

గిరిజనులకు మేలు చేసిన జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం..

వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్

సాక్షి, అమరావతి: గిరిజనులకు మేలు చేసిన వైఎస్ జగన్‌ను మరలా సీఎంగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్‌నాయక్ గిరిజనులను కోరారు. తాడేపల్లిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక గిరిజనుల అభివృద్ధే ప్రధాన అజెండాగా పాలన చేశారని, తన మంత్రిమండలిలో గిరిజనులైన పాముల పుష్ప శ్రీవాణి, పీడిక రాజన్న దొరలకు ఉప ముఖ్యమంత్రులుగా అవకాశం కల్పించినట్టు తెలిపారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత దేశంలో ఒక్క సీఎం జగన్‌కే దక్కిందన్నారు. టీటీడీ పాలక మండలి, శ్రీశైలం దేవస్థానం పాలకమండలిలో మొట్టమొదటి సారిగా గిరిజనులను సభ్యులుగా నియమించి సీఎం జగన్ గిరిజనుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారని చెప్పారు. సీఎం జగన్ 500 జనాభా కలిగిన 165 గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించారని, అటవీ, రెవెన్యూ భూములను సాగు చేసుకుంటున్న 1,56,655 కుటుంబాలకు 3,26,982 ఎకరాల భూమిని రాష్ట్రంలోని గిరిజన లబ్ధిదారులకు పంపిణీ చేశారని తెలిపారు. చంద్రబాబు హయాంలో మంత్రిమండలిలో గిరిజనులకు అవకాశం కల్పించకుండా అన్యాయం చేయడమే కాకుండా గిరిజనుల అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంభించారని విమర్శించారు.

జననేత కోసం

కోటి మంది స్టార్ క్యాంపెయినర్లు

దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదు

- వైఎస్సార్‌సీపీ తరఫున గడపగడపకూ ప్రచారం చేసిన సామాన్యులు
- సైనికుల్లా 47 వేల బూత్‌లలో 2.5 లక్షల మంది కార్యకర్తల బృందం
- ప్రతిపక్షాలకు వణుకు పుట్టించిన ‘జగన్ కోసం సిద్ధం’ కార్యక్రమం

సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ‘జగన్ కోసం సిద్ధం’ గడప గడపకు ప్రచారంలో కోటి మందికి పైగా ప్రజలు ‘స్టార్ క్యాంపెయినర్లు’గా మారి వైఎస్సార్‌సీపీకి పూర్తి మద్దతునివ్వడం ఓ రికార్డుగా నిలిచింది. దేశ చరిత్రలో తొలిసారి ఒక రాజకీయ పార్టీ సామాన్యులను తన ‘స్టార్ క్యాంపెయినర్లు’గా చేసింది. ‘వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మీకు మంచి జరిగితే.. మీ బిడ్డ అందించిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందితే.. మీరే నాకు ‘స్టార్ క్యాంపెయినర్లు’గా ఉండాలని కోరుతున్నా’ అంటూ సామాన్య ప్రజలనే తన సంక్షేమ పథకాలకు స్టార్ క్యాంపెయినర్లుగా చేసుకున్నారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ‘ఇతర పార్టీలకు ఉన్నట్టు వైఎస్సార్‌సీపీకి సినీ తారలు లేరు, పెద్దపెద్ద పేర్లు ఉన్నవారు లేరు. నా స్టార్ క్యాంపెయినర్లు నా ప్రజలే’ అని స్పష్టంగా పేర్కొన్న ఏకైక నాయకుడు సీఎం జగన్. ఆయన మాటలతో కోటి మందికి పైగా సామాన్య ప్రజలు ఆ పార్టీకి ‘స్టార్ క్యాంపెయినర్లు’గా మారారు. వారందరూ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. మరోవైపు రాష్ట్రంలోని 47 వేల బూత్‌లలో 2.50 లక్షల మంది సభ్యులతో ఏర్పడ్డ కార్యకర్తల బృందాలు నిర్విరామంగా జగన్ సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేసేందుకు ఉత్సాహంగా పని చేయడం ద్వారా ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్లస్, 2024 మేనిఫెస్టో వాగ్దానాలను రెండు వారాల పాటు ఇంటింటికీ తిరిగి పార్టీ నాయకులు, అభ్యర్థులు, పార్టీ సభ్యులు, స్టార్ క్యాంపెయినర్లు కలిసి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. మే 2న ప్రారంభించిన ఈ ప్రచార కార్యక్రమం రాష్ట్రమంతటా వాడవాడలా సూపర్‌హిట్ అయ్యింది.



విజయనగరంలో మహిళా స్టార్ క్యాంపెయినర్లు చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

ఆ పిలుపే ప్రభంజనమై..

ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ అందించిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సీఎం జగన్, రాజకీయ ప్రముఖులు బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి 12 మంది పేర్లతో పాటు మరో 12 మంది సామాన్యుల పేర్లు నమోదు చేశారు. కానీ.. సీఎం జగన్ సిద్ధం బహిరంగ సభల్లో సామాన్యులను తన స్టార్ క్యాంపెయినర్లుగా మారాలంటూ ఇచ్చిన పిలుపును అందుకుని కోటి మంది ముందుకొచ్చారు. స్టార్ క్యాంపెయినర్లుగా మారేందుకు ఆసక్తి ఉన్న వారు 9612096120 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, ప్రత్యేకమైన స్టార్ క్యాంపెయినర్ ఐడీతో ఎస్ఎంఎస్ నిర్ధారణను అందుకోవాలని పార్టీ సూచించింది. అనంతరం పార్టీ కోసం పని చేసిన వారి అంకితభావానికి ప్రతీకగా స్టార్ క్యాంపెయినర్ ఐడీ కార్డ్ జారీ చేసింది. రాష్ట్రం కోసం సీఎం జగన్ విజన్‌ను ప్రజలకు తెలిపే లక్ష్యంగా స్టార్ క్యాంపెయినర్ బుక్‌లెట్‌ను ఇంటింటికీ పంచిపెట్టారు. దానితోపాటు, కార్యకర్తలకు సిద్ధం పెన్, సిద్ధం బ్యాడ్జిని అందజేశారు. మొబైల్, డోర్ స్టిక్కర్‌లు, ఫొటో ఫ్రేమ్ పెట్టుకునేలా వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో టేబుల్ క్యాలెండర్‌ను ప్రతి ఒక్కరికి అందించి నవరత్నాలు ప్లస్‌ను వివరించారు. ఓ వైపు మండుతున్న ఎండలు.. మరోవైపు కుండపోత వర్షం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా నలుమూలలకు సీఎం జగన్ సందేశాన్ని దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై పవన్ సమాధానం చెప్పాలి

- ఇటీవల కొనుగోలు చేసిన స్థలానికి ఒరిజినల్ పత్రాలు ఇవ్వలేదా?
- రాష్ట్రంలో అమలులో లేని ఆ యాక్ట్‌పై చంద్రబాబును పవన్ ప్రశ్నించాలి
- వైఎస్సార్ సీపీ నేత పోతిన మహేష్

పటమట (విజయవాడ పశ్చిమ): ఇటీవల మంగళగిరిలో స్థలం కొనుగోలు చేసిన పవన్‌కళ్యాణ్‌కు రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇచ్చినవి ఒరిజినల్ పత్రాలా లేక డూప్లికేట్ పత్రాలా సమాధానం చెప్పాలని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేయని చట్టాన్ని.. ఉందని ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబును పవన్ ప్రశ్నించాలని కోరారు. శనివారం విజయవాడలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు 31 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చారని, అంత ఘనత దేశ చరిత్రలో ఎవరికీ లేదన్నారు. ఆ ఇళ్ల స్థలాలను అడ్డుకోవాలని చూసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడుతో వైఎస్ జగన్ ఉన్నత స్థాయికి తీసుకువెళ్తే.. చంద్రబాబు వాటిని మూసివేయటానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రాష్ట్రంలో అమలులో లేదన్నారు. కానీ.. ఆ చట్టం అమల్లోకి వచ్చిందంటూ చంద్రబాబు మభ్యపెట్టేందుకు పెద్దఎత్తున కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబు మెదడుకు ఆపరేషన్ చేయాలి



రాష్ట్రంలో పోర్టులు, మెడికల్ కాలేజీలు, పరిశ్రమలు, విజయవాడలో కట్టిన రిటైనింగ్ వాల్స్ అందరికీ కనిపిస్తుంటే.. చంద్రబాబు కంటికి కనిపించటం లేదని మహేష్ అన్నారు. ఇటీవల ఆయన కంటికి కాకుండా మైండ్‌కి ఆపరేషన్ చేసి ఉంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చెబుతున్నది ‘సూపర్ సిక్స్’ కాదని.. సూపర్ స్కామ్ అని ఎద్దేవా చేశారు. గత పాలనలో చంద్రబాబు రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఇతర పథకాలను ఎగ్గొట్టారని.. అదే రీతిలో సూపర్ సిక్స్‌ను కూడా గాలిలో కలిపేస్తారని విమర్శించారు. అందుకే టీడీపీ మేనిఫెస్టోకు బీజేపీ దూరంగా ఉందన్నారు. అమరావతి రైతుల కోసం ర్యాలీ చేస్తానని చెప్పిన పవన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ,ప్రత్యేక హోదా పాచిపోయిన లడ్డూ అని చెప్పిన పవన్ నేడు ఆ లడ్డూ ఏ ఫ్రిజ్‌లోంచి తీసిచ్చారో చెప్పాలన్నారు.

రంగా విగ్రహాలు కన్నీరు పెడుతున్నాయి

పవన్ వైఖరి వల్ల వంగవీటి రంగా విగ్రహాలు కన్నీరు పెట్టుకుంటున్నాయని మహేష్ అన్నారు. హత్య చేసిన వాడు నివాళులు అర్పిస్తుంటే రంగా విగ్రహాలు క్షోభిస్తున్నాయన్నారు. పవన్ నిజ స్వరూపాన్ని కాపులు గ్రహించాలన్నారు. పిఠాపురంలో ఇంతవరకు ఒక్క కాపు పెద్దని కూడా వారాహి వాహనంపై ఎక్కించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రజలు విచక్షణతో ఆలోచించి కూటమికి బుద్ధి చెప్పాలని, జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు.

నాకు రాజకీయాలతో పనిలేదు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ప్రభుత్వానికి పన్నులు చెల్లించే స్థాయిలో ఉన్న తనకు రాజకీయాలతో పనిలేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. శనివారం కాకినాడలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ.. కబ్జాదారుల నుంచి నేల తల్లిని కాపాడే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. కాకినాడ సిటీలో వనమాడి కొండబాబును, తంగెళ్ల ఉదయ్‌ను గెలిపించడానికి తాను రాలేదని, ప్రజలను గెలిపించడానికి వచ్చానని చెప్పుకొచ్చారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గూండాగిరీ, బెదిరింపులు, గంజాయి, పేకాట క్లబ్‌లు, బ్లేడ్‌బ్యాచ్‌లను పెంచి పోషించడమే కాకుండా, కాకినాడకు రక్షణగా ఉన్న మడ అడవులను ధ్వంసం చేసే వ్యక్తి అని ఆరోపించారు. అడ్డగోలుగా డబ్బులు సంపాదించి మనల్ని భయపెడుతున్నారని, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. మనం భయం గుప్పెట్లో ఇరుక్కుపోయామన్నారు. తనకు అటువంటి భయాలు లేవని, ప్రజలు కూడా భయాలు వదిలేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డి సంగతి చూస్తానని, తాట తీస్తానని, నీ బాస్ జగన్‌మోహన్ రెడ్డికి చెప్పుకో అంటూ వీరంగం వేశారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే కాకపోతే, తీసుకోవడానికి సినిమాలున్నాయని అన్నారు. అవసరమైతే రోడ్డు పైకి వచ్చి పోట్లాడతానన్నారు.




రోడ్ షోలో ప్రసంగిస్తున్న పవన్ కళ్యాణ్

బీసీలు గెలవాలంటే జగన్ మళ్లీ సీఎం కావాల్సిందే..

- కుట్రలు, కుతంత్రాలు, భౌతికదాడులతో జగన్ విజయాన్ని అడ్డుకోలేరు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



సాక్షి, హైదరాబాద్: ఏపీలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కేవలం సీఎం వైఎస్ జగన్ వల్లే సాధ్యమవుతోందని, బీసీలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మరోసారి జగన్‌ను సీఎంను చేసుకోవాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై వైఎస్సార్‌సీపీపై కుట్రలు, కుతంత్రాలు, దాడులు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ప్రతిపక్ష పార్టీలన్నీ కూటమి ఏర్పడినా సీఎం జగన్‌ను ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నాయని ధ్వజమెత్తారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా వైఎస్సార్‌సీపీ గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గం ఏర్పేడులో ఎన్నికల ప్రచారంలో ఉన్న తనపై ప్రతిపక్ష పార్టీలు కుట్ర పూరితంగా రాళ్లతో దాడి చేయించారని, అలాంటి దాడులకు తనకు కొత్త కాదన్నారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న ఆయన శనివారం ‘సాక్షి’తో మాట్లాడారు. దేశ చరిత్రలో బీసీల పక్షాన నిలిచి, వెనుకబడిన వర్గాలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రజలను కేవలం ఓటర్లుగా చూసే వ్యక్తి చంద్రబాబు అయితే, తన సొంత కుటుంబ సభ్యులుగా చూసే వ్యక్తి వైఎస్ జగన్ అని చెప్పారు. రాష్ట్రంలో బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు రావాలంటే జగన్ మరోసారి సీఎం కావాలన్నారు. విద్య ద్వారానే బలహీన వర్గాలకు గౌరవం పెరుగుతుందని భావించిన సీఎం జగన్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. 18 ఎమ్మెల్సీ పదవుల్లో బీసీలకు 11 సీట్లు కేటాయించారని తెలిపారు. 25 మంది మంత్రుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 17 పదవులిచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో బీసీలకు 11 ఎంపీ సీట్లు, 48 అసెంబ్లీ సీట్లు ఇచ్చారని.. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మొత్తం 100 సీట్లు ఇచ్చారని వివరించారు. ఇది దేశంలోనే ఓ రికార్డు అని, బీసీ, ఎస్సీ, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లోనూ బీసీలకు ఇంతటి ప్రాతినిధ్యం దక్కలేదన్నారు.


'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+8+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 50

SUNDAY Special | ఆదివారం 12-5-2024


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



బీజేపీ గెలిస్తే తదుపరి ప్రధాని అమిత్ షా

బీజేపీ మళ్లీ గెలిస్తే మోదీ.. అమిత్ షాను తదుపరి ప్రధానిని చేస్తారని, ఉత్తరప్రదేశ్ సీఎం ఆదిత్యనాథ్‌ను మార్చేస్తారని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చెప్పారు. ప్రతిపక్ష నేతలందరినీ జైల్లో పెట్టి నియంతృత్వ పాలన తీసుకు రావాలన్నదే మోదీ లక్ష్యమన్నారు.

- వివరాలు 6లో



సౌండ్ వచ్చేవరకు బటన్ నొక్కాలి

రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి కోసం ఒక ఈవీఎం మీద, పార్లమెంటు కోసం మరో ఈవీఎం మీద బటన్ నొక్కాలి. బీప్ సౌండ్ వస్తేనే మీరు ఓటు వేసినట్లు లెక్క. ఓటు సరిగా పడిందో, లేదో పక్కనే ఉండే వీవీప్యాట్‌లో చెక్ చేసుకోండి.

- వివరాలు VIIIలో



సాయంత్రం 4.25 గంటలకు కాకినాడ జిల్లా పిఠాపురంలో సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

ఢిల్లీ అండతో.. అడ్డుకుంటున్నారు

చిలకలూరిపేట, కైకలూరు, పిఠాపురం ఎన్నికల సభల్లో సీఎం జగన్

- అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, రైతన్నలు, పిల్లల ఉసురు పోసుకుంటున్న చంద్రబాబు కూటమి
- హస్తిన పెద్దలకు దాసోహం అంటూ పథకాలను ఆపుతున్నారు
- పోలింగ్ ముగిసిన మర్నాడు.. 14న ఖాతాల్లోకి డబ్బులు వేస్తామంటున్నారు.. జగన్ బటన్లు నొక్కినా ఖాతాల్లోకి రాకుండా ఆటంకాలు కల్పిస్తున్నారు
- 2014లో వంచించిన బాబుకు దత్తపుత్రుడు మరోసారి కత్తి అందించి వెన్నుపోటు పొడవమంటున్నాడు
- మీ బిడ్డ కోరుకునేది మీ అందరి సంతోషాన్నే.. మీ జగన్‌కు ఓటు.. ఇంటింటి అభివృద్ధి కొనసాగింపు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అడ్డగోలుగా దుష్ప్రచారం
- బాలకృష్ణ, పవన్ కొన్న స్థలాలకు ఒరిజినల్ పత్రాలు ఇవ్వలేదా?

11లో



- కొల్లేరు సర్వే దాదాపు పూర్తి.. మిగులు భూములు పేదలకిస్తాం
- మీరు మీ బిడ్డకు 60 నెలలు అధికారమిస్తే 57 నెలలకే గొంతు నొక్కేస్తున్నారు
- జగన్ ఎలాంటివాడో ఐదేళ్లుగా ఏటా నా అక్కచెల్లెమ్మలు చూస్తున్నారు
- దత్తపుత్రుడికి ఓటేస్తే పిఠాపురంలో ఉంటాడా?
- కార్లు మార్చినట్టు భార్యల్ని మార్చేసే ఆయన ఎమ్మెల్యే అయితే ఎవరికి న్యాయం చేస్తాడు?
- ఏ అక్కచెల్లెమ్మకు అయినా కష్టం వస్తే ఆయన్ను కలవడం సాధ్యమేనా?
- గీతమ్మను గెలిపించండి.. డిప్యూటీ సీఎంను చేసి నా పక్కనే కుర్చీలో కూర్చోబెట్టుకుంటా

ఇంటింటి అభివృద్ధి కొనసాగిద్దాం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- మనం నొక్కిన బటన్లు 130.. చేతికే ఇచ్చిన డబ్బులు రూ.2.70 లక్షల కోట్లు.. మీ అందరికీ సంతోషాలను పంచిన మీ ప్రభుత్వాన్ని మరోసారి దీవించండి
- పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవడమే
- ఇది చరిత్ర చెబుతున్న సత్యం.. ఆయన చెప్పేవన్నీ సాధ్యం కాని హామీలే
- మళ్లీ మన ఇంటికే అన్నీ రావాలంటే.. మీ బిడ్డ ప్రభుత్వమే మళ్లీ రావాలి

11లో

జగన్ కోసం జనం సిద్ధం



ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రచారపర్వం

- తన పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని ప్రజలకు వివరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- రాబోయే ఐదేళ్లలో మరింత మంచి చేస్తానంటూ ప్రజలకు హామీ
- మీ బిడ్డ ప్రభుత్వంవల్ల మీకు మంచి జరిగి ఉంటే ఓటేసి ఆశీర్వదించాలంటూ ప్రజలకు వినమ్రంగా సీఎం విజ్ఞప్తి
- జగన్ ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన జనం
- మరోవైపు.. తన హయాంలో చేసిన మంచేమీ లేకపోవడంతో బాబు నోట తిట్లు, శాపనార్థాలు
- ఘోర పరాజయం ఖాయమవడంతో తీవ్ర నిరాశ, నిస్పృహలో చంద్రబాబు, పవన్
- నంద్యాలలో చివరి సభలోనూ జగన్‌పై నోరుపారేసుకున్న చంద్రబాబు.. అదే బాటలో పవన్
- ప్రధాని మోదీని రప్పించినా కన్పించని జనస్పందన
- టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తును తిరస్కరిస్తున్నారనడానికి ఇదే తార్కాణం
- ప్రచారపర్వంలోనే పోటీ ఏకపక్షమేనని.. వైఎస్సార్‌సీపీ ఘన విజయం తథ్యమని తేల్చిన జనం

12లో

అభ్యర్థుల ఆస్తులపై సీఎం రమేశ్ కన్ను..!



- ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో సమాచార సేకరణ
- ఆస్తులు తాకట్టు పెట్టుకుని ఎమ్మెల్యే అభ్యర్థులకు నిధులు
- అధిక వడ్డీకి అప్పులు ఇప్పిస్తున్న వైనం.. అది కూడా తన సన్నిహితుల వద్ద నుంచే
- ఆందోళనలో కూటమి అభ్యర్థులు

4లో

మహిళల భద్రతకు 'పచ్చ'ముప్పు

వారి వ్యక్తిగత వివరాలన్నీ టీడీపీ 'వుయ్' యాప్‌లోకి..

వ్యక్తిగత గోప్యత చట్టానికి విరుద్ధంగా ఎల్లో గ్యాంగ్ కుట్ర

- ప్రజాప్రాతినిధ్య చట్టం, ఐటీ చట్టాల ఉల్లంఘన.. ఓటర్ల వివరాలను అక్రమంగా సేకరించిన చంద్రబాబు ముఠా
- ఈ సమాచారం బూత్ కమిటీలకు చేర్చిన టీడీపీ
- దీంతో ఆ వివరాలు ఆకతాయిలు, వీధి రౌడీలు, మహిళలపై దాడులకు పాల్పడే వారు, ఇతర నేరచరితులకు అందుబాటులోకి..
- తద్వారా ఫోన్లుచేసి వేధించడం.. ఫొటోల మార్ఫింగ్ వంటి సైబర్ నేరాలకు ఆస్కారం
- ఈ యాప్‌ను ఎన్నికల సంఘం తొలగించాలంటున్న మేధావులు
- మహిళలను భయపెట్టండి
- వారి ఓటింగ్ శాతాన్ని తగ్గించండి.. టీడీపీ శ్రేణులకు చంద్రబాబు డైరెక్షన్

2లో





రఘురామ, గంటాకు బ్యాంకుల షాక్

- రుణాల ఎగవేత కేసులో ఆస్తులు వేలం
- రఘురామకృష్ణరాజుకు చెందిన ఇండ్ భారత్‌కు చెందిన రూ.361.96 కోట్ల ఆస్తుల వేలం
- వచ్చే నెల 13న వేలం వేస్తున్నట్లు ఎస్సీఎల్టీ ప్రకటన
- గంటా శ్రీనివాసరావుకు చెందిన ప్రత్యూష కంపెనీ ఆస్తులు వేలం వేస్తున్న ఇండియన్ బ్యాంక్
- రూ.400.37 కోట్లు రుణం తీసుకొని ఎగవేసిన ప్రత్యూష కంపెనీ
- విశాఖలోని వాణిజ్య భవనాన్ని రూ.2.84 కోట్లకు వేలం వేస్తున్నట్లు ప్రకటన
- టీడీపీ అసెంబ్లీ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో ఉన్న రఘురామ, గంటా

5లో

బాబూ.. నీ హామీల అమలు ఎలా సాధ్యం?

తొలి ఏడాదే వాటికి రూ. 1.65 లక్షల కోట్లు అవసరం



- ఉద్యోగుల జీతాలు, ప్రభుత్వ తప్పనిసరి వ్యయం రూ.2.10 లక్షల కోట్లు
- అంత డబ్బు సమీకరించడం సాధ్యమా?
- పథకాలు, ప్రభుత్వ ఖర్చులకు తొలి ఏడాదే రూ.3.75 లక్షల కోట్లు కావాలి
- రాష్ట్ర ఆదాయం మొదటి ఏడాదిలో రూ.2.03 లక్షల కోట్లు మాత్రమే
- అంటే తొలి ఏడాదే రూ.1.72 లక్షల కోట్లు అదనంగా కావాలి
- ఎఫ్ఆర్‌బీఎం రూల్స్ ప్రకారం తొలి ఏడాది రూ.60 వేల కోట్ల అప్పుకే అనుమతి
- మిగిలిన సొమ్ము సమకూర్చాలంటే ప్రభుత్వ ఆస్తులు అమ్మాలి, లేదా జనాన్ని పన్నులతో బాదాలి
- ఇవి కుదరవనుకుంటే ఉద్యోగుల జీతాలు పూర్తిగా ఇవ్వటం మానెయ్యాలి
- ప్రజలను మోసం చేయడానికే ఈ హామీలిచ్చినట్లు సుస్పష్టం

13లో

మైనార్టీ రిజర్వేషన్ల రద్దుకే బాబు, పవన్ మద్దతు

- బీజేపీ మెప్పుకోసం ఊసరవెల్లి రాజకీయం
- 4 శాతం రిజర్వేషన్లపై ముస్లింలకు అండగా సీఎం జగన్
- ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్



సాక్షి, అమరావతి: మైనార్టీ రిజర్వేషన్ల రద్దుకే చంద్రబాబు, పవన్ మద్దతిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మహ్మద్ అబ్దుల్ హఫీజ్‌ఖాన్ ఆరోపించారు. మతాలకు సంబంధం లేకుండా అన్ని కులాల్లోనూ వెనుకబడిన వర్గాలుంటాయని.. అదే విధంగా ముస్లింలలోనూ అభివృద్ధిలేక, అణగారిన కుటుంబాలున్నాయని, వారికిచ్చే నాలుగు శాతం రిజర్వేషన్‌ను మతం ఆధారంగా చూడకూడదన్నారు. ఈ విషయంలో మీ పక్కన అండగా నిలబడి మాట్లాడతానన్న దమ్మున్న నేత వైఎస్ జగన్ అని ఆయన చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం హఫీజ్‌ఖాన్ మీడియాతో మాట్లాడారు. మైనార్టీలపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లది కపటప్రేమ అని.. బీజేపీ మెప్పు కోసం ఎంతకైనా తెగించే ఊసరవెల్లి రాజకీయం వారిదని మండిపడ్డారు. ఆయనింకా ఏమన్నారంటే.. 4 శాతం రిజర్వేషన్లపై ముస్లింలకు సీఎం జగన్ అండగా ఉన్నారు. మట్టిబుర్రతో పవన్ ఆ రిజర్వేషన్లు అక్కర్లేదంటున్నారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం జగన్ రూ.23 వేల కోట్లు ఖర్చుపెట్టారు. 2024 ఎన్నికల్లో జగన్ మళ్లీ సీఎం కావాలని ముస్లింలు కోరుకుంటున్నారు. ముస్లింలలో వెనుకబడిన వారిని పైకి తేవాలనే లక్ష్యంతోనే రిజర్వేషన్‌ను కొనసాగిస్తామని సీఎం జగన్ స్పష్టంగా చెప్పారు. నిజానికి.. ముస్లింలకు చంద్రబాబు చేసిందేమీలేదు. ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ మాత్రం 2014 నుంచి 2019 వరకు ఏం చేసిందీ చెప్పుకునే పరిస్థితి లేదు. ముస్లింలు వృద్ధిలోకి రాకూడదనేది బాబు భావజాలం. ఏడాదికోసారి రంజాన్ పండక్కి పుచ్చిపోయిన సరుకులు ఒకట్రెండు అందిస్తే వాటితో సరిపుచ్చుకోవాలన్నది ఆయన ఉద్దేశం. ముస్లిం మైనార్టీలు విద్య, వైద్యం, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగకూడదనేది చంద్రబాబు ఆలోచన. రిజర్వేషన్లను రద్దుచేయబోమని బీజేపీతో అనిపించే దమ్ము పవన్, బాబులకు ఉందా? బాబు, పవన్ ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా నమ్మేందుకు ముస్లిం సోదరులెవరూ సిద్ధంగా లేరు.

మహిళల భద్రతకు 'పచ్చ'ముప్పు

వారి వ్యక్తిగత వివరాలన్నీ టీడీపీ 'వుయ్' యాప్‌లోకి.. ■ వ్యక్తిగత గోప్యత చట్టానికి విరుద్ధంగా ఎల్లోగ్యాంగ్ కుట్ర

సాక్షి, అమరావతి : చంద్రబాబుకు జీవన్మరణ సమస్యగా మారిన ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఆయన మునుపెన్నడూలేని రీతిలో బరితెగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అక్రమాలకు పన్నాగం పన్నుతూ యావత్ మహిళల భద్రతకు పెనుముప్పుగా మారారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు టీడీపీ రూపొందించిన 'వుయ్ యాప్' రాష్ట్రంలో మహిళల రక్షణకు ప్రమాదంగా పరిణమించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, ఐటీ చట్టాలను ఉల్లంఘించి రూపొందించిన ఈ యాప్ మహిళల భద్రత పాలిట పెనుగండంగా మారింది. తీవ్ర ఆందోళన కలిగిస్తున్న టీడీపీ 'వుయ్ యాప్' బాగోతం కథాకమామిషు ఏమిటంటే..

వ్యక్తిగత సమాచారం అంతా 'పచ్చ'ముఠా గుప్పెట్లో

రాష్ట్రంలో ఓటర్ల వివరాలన్నింటినీ చంద్రబాబు ముఠా అక్రమంగా సేకరించింది. గతంలో అధికారంలో ఉండగా నిర్వహించిన ప్రజా సాధికార సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని టీడీపీ సేవామిత్ర యాప్‌కు అనుసంధించారు. ప్రస్తుతం కూడా టీడీపీ అదే రీతిలో ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ నుంచి ఓటర్ల వివరాలను అక్రమంగా సేకరించింది. ఓటర్ల పేర్లు, చిరునామాలు, వయసు, ఆధార్ నంబర్లు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల నంబర్లతో పాటు ఫొటోలు.. ఇలా పూర్తి వివరాలను వుయ్ యాప్‌లో పొందుపరిచారు. వాటిలో రాష్ట్రంలోని 2.10 కోట్ల మహిళా ఓటర్ల వివరాలు వారి ఫొటోలతో సహా ఉండటం గమనార్హం. అంటే.. రాష్ట్రంలో 18 ఏళ్లు దాటిన యువతులు, మహిళల పూర్తి వ్యక్తిగత సమాచారం అంతా టీడీపీ గుప్పెట్లోకి వచ్చిందన్న మాట. ఈ సమాచారాన్ని వుయ్ యాప్ ద్వారా టీడీపీ బూత్‌కమిటీలకు చేర్చింది. దీంతో ఆకతాయిలు, వీధి రౌడీలు, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడేవారు, ఇతర నేరచరితులకు ఈ వివరాలన్నీ అందుబాటులోకి వచ్చినట్లే.

వేధింపులకు అవకాశం.. భద్రతకు ముప్పు

టీడీపీ పాల్పడుతున్న ఈ అక్రమాలు రాష్ట్రంలోని మహిళల భద్రతకు పెనుముప్పుగా పరిణమించాయి. ఎందుకంటే ఆకతాయిలు మహిళల ఫోన్



నంబర్లకు ఫోన్లుచేసి వేధించొచ్చు.. ఫొటోలను ఎవరైనా మార్ఫింగ్ చేసి సైబర్ నేరాలకు పాల్పడొచ్చు.. వారి బ్యాంకు ఖాతాలను హ్యాకింగ్ చేసి ఆర్థిక నేరాలకు పాల్పడొచ్చు.. ఇలా.. ఎటువంటి నేరాలకైనా పాల్పడేందుకు ఆ యాప్ అవకాశం కల్పిస్తోంది. టీడీపీ కుట్ర కచ్చితంగా రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుకు భంగకరం. వ్యక్తిగత గోప్యత హక్కుకు ప్రమాదకరం. ఈ నేపథ్యంలో.. వుయ్ యాప్ పేరుతో టీడీపీ ఎన్నికల అక్రమాలకు పాల్పడటంతోపాటు రాష్ట్రంలోని మహిళల భద్రతకు పెను ప్రమాదాన్ని తీసుకొచ్చిందని మేధావులు, రాజకీయ పరిశీలకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల కమిషన్ (ఈసీ)తోపాటు పోలీసు యంత్రాంగం తక్షణం స్పందించి ఈ యాప్‌ను తొలగించాలని కోరుతున్నారు. చంద్రబాబుతోపాటు వుయ్ యాప్ రూపొందించిన వారిపై కుట్ర కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మహిళలే లక్ష్యంగా బాబు కుట్ర..

ఇక ఎన్నికల ప్రచారం ముగియడంతో రాష్ట్రంలోని ఎన్నికల ముఖచిత్రం ఏమిటన్నది చంద్రబాబుకు స్పష్టమైంది. ప్రజలంతా వైఎస్సార్‌సీపీపట్ల పూర్తి సానుకూలంగా ఉన్నారన్నది తేలిపోవడం.. మహిళా ఓటర్లు సీఎం జగన్‌కు నీరాజనాలు పడుతున్నారని అన్ని జాతీయ సర్వేలతో సహా స్పష్టంచేస్తుండటంతో ఆయన రగిలిపోతున్నారు. ఎందుకంటే.. రాష్ట్రంలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లుండగా.. వారిలో మహిళా ఓటర్లే 2.10 కోట్ల మంది ఉన్నారు. తన ఐదేళ్ల పాలనలో జగన్ మహిళలకు పెద్దపీట వేశారు. డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా మొత్తం రూ.2.83 లక్షల కోట్ల మేర లబ్ధి వారికి చేకూర్చి దేశంలోనే కొత్త చరిత్రను సృష్టించడంతో సీఎం జగన్‌కు మహిళలు జేజేలు పలుకుతున్నారు. దీంతో మహిళల ఓట్లపై చంద్రబాబు దాదాపుగా ఆశలు వదిలేసుకోవడం.. టీడీపీ శ్రేణులు నైరాశ్యంలో కూరుకుపోవడంతో మహిళా ఓటర్లే లక్ష్యంగా బాబు విధ్వంసానికి కుట్ర పన్నారు.

విధ్వంసాలకు బాబు స్కెచ్

మరోవైపు.. ఓటమి భయంతో అసలే బెంబేలెత్తుతున్న చంద్రబాబు మహిళా ఓటర్లు పేరెత్తితే రగిలిపోతున్నారు. వారంతా ముక్తకంఠంతో సీఎం జగన్‌కే మద్దతు ప్రకటిస్తుండడంతో బాబుకు కంటి మీద కునుకు కరువైంది. దీంతో ఆయన విధ్వంసకర కుట్రకు తెరతీశారు. పోలింగ్ సందర్భంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా దాడులు, దౌర్జన్యాలకు స్కెచ్ వేశారు. మహిళల ఓట్లు ఎలాగూ సాధించలేం కాబట్టి వారి ఓటింగ్ శాతాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్రంలో పెను విధ్వంసం సృష్టించేందుకు తెగబడుతున్నారు. ఇందులో భాగంగా రాబోయే 24 గంటల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చంద్రబాబు పన్నాగం పన్నారు.

వారి ఓటింగ్ శాతం తగ్గించడమే లక్ష్యం

సాధారణంగా ప్రతి ఎన్నికల్లోనూ మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటారు. పోలింగ్ ప్రశాంతంగా, సక్రమంగా సాగితే మహిళల ఓటింగ్ శాతం అమాంతంగా పెరుగుతుంది. అందుకే మహిళల ఓటింగ్ శాతాన్ని తగ్గించడమే చంద్రబాబు లక్ష్యంగా చేసుకున్నారు. ఇందుకోసం పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు రాష్ట్రవ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడమని చంద్రబాబు పార్టీ శ్రేణులను ఆదేశించారు. అందుకోసం స్థానికంగా ఉండే టీడీపీ రౌడీలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి గూండాలు, రౌడీ మూకలను రప్పించినట్లు సమాచారం. ఎక్కడపడితే అక్కడ దాడులకు తెగించాలని.. తద్వారా ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగి.. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు సృష్టించాలన్నది చంద్రబాబు పన్నాగం. పోలీసుల లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం.. వీలైతే పోలీసు కాల్పుల వరకూ పరిస్థితి తీసుకొచ్చి శాంతిభద్రతలు అదుపుతప్పేలా చేయాలని ఆయన టీడీపీ శ్రేణులకు స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఇందులో భాగమే ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు. అవి..

- తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సాక్షాత్తూ రాష్ట్ర హోంమంత్రి తానేటి వనితపైనే టీడీపీ గూండాల దాడి.
- మాచర్లలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమాదేవి, మాజీ ఎంపీపీ దాసరి చాడేశ్వరిలపై టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తన అనుచరులతో దాడిచేయించడం..
- ఇక కర్నూలు జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి భార్య, తనయుడిపై టీడీపీ గూండాలు దాడి.

అడ్డుకట్ట వేయాల్సింది ఈసీ, పోలీసులే

ఈ నేపథ్యంలో.. పోలింగ్ ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ (ఈసీ), పోలీసు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. సమస్యాత్మక నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహణ కోసం వెబ్‌కాస్టింగ్, వీడియో రికార్డింగ్ తదితర చర్యలు తీసుకుంటున్నా.. అవి పోలింగ్ బూత్‌ల వద్ద పరిస్థితిని మాత్రమే పర్యవేక్షణకు ఉద్దేశించినవి. కానీ, సామాన్య మహిళా ఓటర్లు తమ ఇళ్ల నుంచి పోలింగ్ బూత్‌లకు వచ్చే మార్గాల్లోనూ.. ఇతర ప్రాంతాల్లోనూ దాడులకు తెగబడేందుకు కుట్ర పన్నుతున్న టీడీపీ గూండాలను కట్టడి చేయాలంటే ఆ చర్యలు సరిపోవు. కాబట్టి ఈసీ, పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండి.. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా.. మహిళలు అత్యధికంగా ఓటింగులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రెచ్చగొట్టి దాడులకు తెగబడాలి..

పోలింగ్ బూత్‌లకు వెళ్లే మహిళలను ఆకతాయిలతో రెచ్చగొట్టి.. అసభ్య పదాలతో దూషించి.. వారు దానిపై ప్రశ్నించగానే టీడీపీ గూండాలు ఘర్షణలకు దిగి.. దాడులకు తెగబడేలా చేయాలన్నది చంద్రబాబు బ్లూప్రింట్. ఈ కుట్రను పక్కాగా అమలుచేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ అభ్యర్థులు, నేతలు తమ మందీమార్బలాన్ని, గూండాలను సమీకరించుకుని.. వారికి కర్రలు, కత్తులతోపాటు ఇతర ఆయుధాలను కూడా అందించి పోలింగ్‌ను భగ్నం చేసేందుకు తద్వారా మహిళల ఓటింగ్‌ను తగ్గించేందుకు సన్నద్ధమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది.



ఎవరి వల్ల మంచి జరిగిందో ఆలోచించి ఓటు వేయండి

ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి



సాక్షి, అమరావతి: 'అధికారంలో ఎవరుంటే మీకు మంచి జరిగిందో.. ఎవరుంటే ఈ మంచి కొనసాగుతుందో అనే విషయాన్ని ఆలోచించి.. కుటుంబసభ్యులందరితో కలిసి మాట్లాడుకొని ఓటు వేయండి' అని ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్(ట్విట్టర్)లో ఒక వీడియో పోస్టు చేశారు. 'ఓటర్లకు ఒక్కటే ఒకటి అప్పీల్ చేస్తున్నా. గతంలో నాకు ఓటు వేయని వారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఓటు వేయకపోవటానికి వారికి రకరకాల కారణాలు ఉండవచ్చు. కులం కావచ్చు.. వాళ్లకున్న పార్టీల అఫిలియేషన్ కావచ్చు. ఏమైనా కారణాలు కావచ్చు. వాళ్లందరికీ కూడా నేను విజ్ఞప్తి చేసేది ఒక్కటే. ఒక్కసారి ఇంటికి వెళ్లి మీ భార్యతో మాట్లాడండి. మీ ఇంట్లో ఉండే అవ్వాతాతలతో మాట్లాడండి. మీ ఇంట్లో ఉన్న పిల్లలతో కూడా మాట్లాడండి. చిన్న పిల్లలు కదా.. ఓటు లేదు కదా.. అని వారిని పక్కన పెట్టొద్దు. వాళ్ల అభిప్రాయం కూడా తెలుసుకోండి. ఇంట్లో ఉన్న ఆడపడుచులతో కూడా మాట్లాడండి. అందరితో మాట్లాడి.. ఎవ్వరి వల్ల మీకు మంచి జరిగింది? ఎవ్వరు ఉంటే ఈ మంచి కొనసాగుతుంది? అనే ఒకే ఒక్క అంశం మీ ఓటును గైడ్ చేసేదిగా ఆలోచన చేసి ఓటు వేయండి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సూచించారు.

'ఏబీవీ' అవినీతి నిజం

ఆయన అవినీతికి ఆధారాలున్నాయని నిర్ధారించిన కేంద్ర హోం శాఖ

- అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి
- కేసు నమోదు చేసి దర్యాప్తుకు సిద్ధమవుతున్న ఏసీబీ
- ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో బిగుసుకుంటున్న ఉచ్చు
- చంద్రబాబు ఆదేశాల మేరకు నిఘా పరికరాల కొనుగోలుకు ప్రణాళిక
- కేంద్ర భద్రత చట్టాలను ఉల్లంఘించి కొనుగోలుకు నిర్ణయం
- తన కుమారుడి కంపెనీ పేరిట అవినీతి దందా



సాక్షి, అమరావతి: చంద్రబాబు కుట్రల్లో భాగస్వామిగా ఉన్న అత్యంత వివాదాస్పద ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ)కి ఉచ్చు బిగుసుకుంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో చట్టాలను నిర్భీతిగా ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా ఆయన చేసిన అవినీతి పాపం పండింది. చంద్రబాబుకు రాజకీయ లబ్ధి కలిగించేందుకు దేశ భద్రత చట్టాలకు విరుద్ధంగా ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఆయన అవినీతికి పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని కేంద్ర హోంశాఖ నిర్ధారించింది. ఏబీ వెంకటేశ్వరరావుపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి విచారించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిచ్చింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఈ నెల 2న జారీ చేసిన ఉత్తర్వులు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఏబీ వెంకటేశ్వరరావు అవినీతి వ్యవహారాలపై తీవ్రంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆయన్ని సస్పెండ్ చేసింది. ఇప్పుడు కేంద్ర హోం శాఖ కూడా ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తునకు అనుమతించడం ప్రాధాన్యం సంతరించుకుంది. దేశంలోనే సంచలనం సృష్టించిన ఈ వ్యవహారం కథ కమామిషు ఇదీ..

బాబు కుట్రల్లో భాగస్వామి

2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ప్రభుత్వంలో ఏబీ వెంకటేశ్వరరావు రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగించాల్సిన నిఘా వ్యవస్థను ఆయన దుర్వినియోగం చేసి, చంద్రబాబు రాజకీయ ప్రయోజనాలు కలిగించేందుకు అడ్డదారులు తొక్కారు. వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేసి టీడీపీలో చేరేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాదు.. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలోని ఓటర్ల వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని టీడీపీకి చెందిన సేవా మిత్ర యాప్‌నకు అనుసంధానం చేసి, డేటా చౌర్యానికి పన్నిన పన్నాగంలోనూ ప్రధాన పాత్రధారిగా మారారు. 2019 ఎన్నికల్లో టీడీపీకి అడ్డదారిలో విజయం చేకూర్చాలన్న కుట్రల్లో కీలకంగా వ్యవహరించారు. అందుకోసం వైఎస్సార్‌సీపీ కీలక నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయాలన్న చంద్రబాబు ఆదేశాలతో పకడ్బందీ పన్నాగం పన్నారు.

ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాల కొనుగోలు కుట్ర

వైఎస్సార్‌సీపీ నేతల ఫోన్ల ట్యాపింగ్ కోసం ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాలు కొనాలని ఇంటెలిజెన్స్ చీఫ్ హోదాలో ఏబీ వెంకటేశ్వరరావు నిర్ణయించారు. ఇందుకోసం నిబంధనలను ఉల్లంఘించారు. నిఘా పరికరాలు కొనుగోలుకు ముందుగా కేంద్ర రక్షణ శాఖ అనుమతి తప్పనిసరి. కానీ కేంద్ర రక్షణ, హోం శాఖలకు తెలియకుండానే ఈ వ్యవహారాన్ని ముగించాలని ఆయన నిర్ణయించారు. రాష్ట్ర పోలీసు శాఖ ఆధునీకరణ ముసుగులో మానవ రహిత వాహనం (యూఏవీ), ఏరోస్టాట్ పరికరాలు, ఇతర నిఘా పరికరాలను రూ.25.50 కోట్లతో కొనాలని నిర్ణయించారు. ఈ వ్యవహారంలోనూ ఆయన కుమారుడు చేతన సాయి కృష్ణ కంపెనీకి టెండరు కట్టబెట్టడం ద్వారా అవినీతికి తెరలేపారు. ఏబీవీ కుమారుడు చేతన సాయి కృష్ణ, అతని స్నేహితుడు భాగస్వామిగా 2017 జులై 11న ఆకాశ్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని విజయవాడలో ఏర్పాటు చేశారు. అనంతరం ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్‌టీ ఇన్‌ఫ్లేమబుల్ ఆబ్జెక్ట్ లిమిటెడ్ (ఆర్‌టీఎల్‌టీఏ) అనే కంపెనీ ద్వారా నిఘా పరికరాలు కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నారు. అనంతరం 2017 డిసెంబర్ 19న ఆర్‌టీఎల్‌టీఏ కంపెనీ భారత్‌లో తమ ప్రతినిధిగా ఏబీవీ కుమారుడు చేతన సాయికృష్ణను నియమించడం గమనార్హం. అంటే ఏఆర్‌టీఎల్‌టీఏ కంపెనీ ముసుగులో ఏబీ వెంకటేశ్వరావు తన కుమారుడి కంపెనీకి టెండర్లు కట్టబెట్టాలని పథకాన్ని పక్కాగా అమలు చేశారు. అందుకోసం టెండర్ నిబంధనలను ఉల్లంఘించారు.

కచ్చితంగా అవినీతి దందానే అని నిర్ధారించిన సీవీసీ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏబీ వెంకటేశ్వరరావు వ్యవహారం పూర్తిగా వెలుగులోకి వచ్చింది. దేశ భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉన్న నిఘా పరికరాలను కేంద్ర రక్షణ శాఖ అనుమతి లేకుండా కొనడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. అవినీతి నిరోధక చట్టాన్ని కూడా ఉల్లంఘించిన ఏబీవీపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఆయన్ని సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించింది. ఐపీఎస్ అధికారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలంటే కేంద్ర హోం శాఖ అనుమతి తీసుకోవాలి. అందుకే నిఘా పరికరాల కొనుగోలులో ఏబీ వెంకటేశ్వరావు అవినీతిపై కేంద్ర హోం శాఖ అనుమతి కోరుతూ నివేదిక ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ నివేదికను కేంద్ర హోం శాఖ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) పరిశీలనకు పంపింది. ఆ వ్యవహారాన్ని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించింది. ఏబీ వెంకటేశ్వరరావు అవినీతికి పాల్పడినట్టు నిర్ధారించి, ఆయనపై చర్యలు తీసుకునేందుకు అనుమతించాలని పేర్కొంటూ ఈ ఏడాది ఏప్రిల్ 15న కేంద్ర హోం శాఖకు నివేదించింది. అంటే ఆయన అవినీతికి పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలున్నాయని నిరూపితమైంది. దాంతో ఏబీ వెంకటేశ్వరరావుపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 13(1)(ఎ), రెడ్ విత్ సెక్షన్ 15, 7(ఎ) కింద కేసు నమోదు చేసేందుకు కేంద్ర హోం శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిచ్చింది. ఆయనపై ఏసీబీ త్వరలోనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఏబీవీకి నోటీసులు జారీ చేసి విచారణకు హాజరుకావాలని ఆదేశించే అవకాశాలున్నాయని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి.

ప్రలోభాలకు లొంగకండి

- టీడీపీ కూటమి డబ్బులిచ్చినా.. ఓటు మాత్రం మనకే వేయండి
- ప్రతి ఓటూ ముఖ్యమే... రెండు బటన్లూ ఫ్యాన్ గుర్తుపైనే నొక్కండి
- ఓటర్లకు వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ వినతి

సాక్షి, అమరావతి: 'టీడీపీ కూటమి ప్రలోభాలకు లొంగకండి.. మీ బిడ్డ ప్రభుత్వం వల్ల మీ కుటుంబానికి జరిగిన మంచిని కొలమానంగా తీసుకోండి. తెలుగుదేశం కూటమి మిమ్మల్ని రకరకాల ప్రలోభాలకు గురిచేస్తుంది. డబ్బులూ ఇస్తారు. డబ్బులు తీసుకున్నా... ఓటు మాత్రం మీకు మంచి చేసిన మీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే వేసి మీ బిడ్డ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. 'ఫ్యాన్' గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి అని ఓటర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థించారు. రాష్ట్రంలో 2014–19 మధ్య టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఖజానా నుంచి దోచేసిన డబ్బులు మనవేనని.. ప్రలోభపెట్టేందుకు ఆ నోట్ల కట్టలిస్తారని చెప్పారు. తీసుకున్నా... ఓటు వేసేటప్పుడు మాత్రం ఆలోచించి.. మంచి చేసిన మీ బిడ్డ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. 'ఫ్యాన్' గుర్తుపై రెండు బటన్లు నొక్కి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

జగన్‌కు ఓటేయకపోతే నష్టపోతాం

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయంచేసిన నాయకుడాయన

- ఉత్తరాదిలో మోదీకి వ్యతిరేకత.. అందుకే దక్షిణాదిపై కన్ను
- మనువాదవర్గంతో చంద్రబాబు జతకట్టడం దురదృష్టకరం
- జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ మాజీ చైర్మన్



సాక్షి, అమరావతి: స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం జరిగింది, రాజ్యాంగ హక్కులు దక్కింది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమేనని, అదీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాకే సాధ్యమైందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య చెప్పారు. ఉత్తరాదిలో మోదీ ప్రాభవం తగ్గిపోవడంతో ఆయన దృష్టి దక్షిణాది రాష్ట్రాలపై పడిందన్నారు. అలాంటి మనువాదులతో చంద్రబాబు జతకట్టడం దురదృష్టమని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌కు ఓటేయకపోతే అధికంగా నష్టపోయేది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలేనని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై జస్టిస్ ఈశ్వరయ్య స్పందన ఆయన మాటల్లోనే..

అగ్రవర్ణాల కుట్రలకు బీసీ, ఎస్సీ, ఎస్టీలు బలి

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటరానివారుగా, ఆదివాసీలుగా, అగ్రకులాల సేవకులుగానే కాకుండా వారినొక వస్తువుగా చూశారు. వారికి ఎలాంటి అధికారాలుగానీ, హక్కులుగానీ ఇవ్వకుండా విధ్వంసం జరిగింది. మనువాదుల చాతుర్వర్ణ వ్యవస్థ ఆధారంగా వివక్షకు గురిచేశారు. విద్యావంతులై పాలనలో భాగస్వాములైతే తమ ఆధిపత్యం దెబ్బతింటుందనే కుట్రతో అలాంటి సమాజాన్ని సృష్టించే ప్రయత్నం జరిగింది. ఈ నేపథ్యంలో సామాజిక స్పృహ గల బుద్ధుడు, వేమన, నారాయణగురు, పెరియార్ రామస్వామి, జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్ వంటి యుగపురుషుల త్యాగంతో భారత రాజ్యాంగం ఏర్పడింది.

జగన్ పాలనలోనే రాజ్యాంగ ఫలాలు అందాయి

బడుగు, బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సామాజిక, ఆర్థిక న్యాయం, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం అందించాలన్న దృక్పథంతో రాసిన భారత రాజ్యాంగాన్ని అక్షరాలా అమలు చేస్తోంది జగన్ ప్రభుత్వం. ఎన్ని కష్టాలకు ఓర్చి అయినా ఎదురులేని స్వచ్ఛమైన, శక్తిమంతమైన సంకల్పంతో రాజ్యాంగ ఫలాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందించే కృషి జరిగింది. విద్యాలయాల అభివృద్ధి, నాణ్యమైన విద్యాబోధనతో ఏపీ విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా ఇంజనీర్లు, సైంటిస్టులు, డాక్టర్లను తయారు చేసేందుకు ఆయన అవిశ్రాంతంగా పని చేస్తున్నారు. బడుగు, బలహీనవర్గాల భవిష్యత్తును సుసంపన్నం చేసేందుకు పెట్టుబడి కింద భావించి బడ్జెట్‌లో నిధులు ఖర్చు పెడుతున్నారు. 2019లో ఆయన మేనిఫెస్టోను చూసి అసాధ్యమన్నారు. కానీ.. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన జగన్ చట్టసభల్లోను సామాజికన్యాయం కలిగేలా ముందడుగు వేశారు. తన కుల, వర్గ ప్రయోజనాలూ ఖాతరు చేయకుండా సమానత్వం పాటించి రాజ్యసభ, ఎమ్మెల్సీ స్థానాల్లో, కార్పొరేషన్ల పదవుల్లో 50 శాతం బీసీలకు అవకాశం కల్పించారాయన.

జగన్‌కు ఓటేస్తేనే బీసీలకు మనుగడ

మనువాద, చాతుర్వర్ణ, ఆర్ఎస్ఎస్, బీజేపీలతో చంద్రబాబు జతకట్టడం దురదృష్టకరం. బీసీలను మోసం చేయడంలో భాగంగానే బాబు, పవన్‌కళ్యాణ్ బీజేపీతో చేతులు కలిపారు. రాజ్యాంగ ఫలాలను దక్కకుండా కుదిరిన ఈ పొత్తును ఏపీ ప్రజలు చిత్తుచేయాలి. అతిజాగ్రత్తగా ఆలోచించి దుష్టచతుష్టయాన్ని నిరోధించాలి. జగన్‌ను బీసీలే రక్షించుకోవాలి. జగన్‌కు ఓటేయకపోతే మోసపోతాం. ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలను కూడా పూర్తి స్థాయిలో గెలిపిస్తే ఢిల్లీ పీఠం కదులుతుంది. జగన్ గెలిస్తే బీసీల బతుకులు బాగుపడుతాయి. కూటమి అధికారంలోకి వస్తే బీసీలు అంధకారంలోకి వెళ్తారు. ఈ యుద్ధంలో బీసీలే గెలుస్తారని, జగన్‌ను మరో మారు గెలిపిస్తారని నమ్ముతున్నాను.

అలాంటి నాయకుడిపై కొందరు తప్పుడు అభిప్రాయాలను సృష్టించే యత్నం చేస్తున్నారు. ఆ అభిప్రాయానికి గురై తప్పుచేస్తే మనకు మనమే నష్టం చేసుకున్నట్టు అవుతుంది. ధనం, విద్య, అధికార బదలాయింపు కోసం, పేదలు సంపన్నులు కావడానికి, విద్యావేత్తలు కావడానికి, ఆరోగ్యవంతులు కావడానికి పనిచేస్తున్న జగన్‌కు ఓటేయకపోతే ఏపీలోని బీసీలను దేశంలో ఎవరూ నమ్మరు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న మోదీ

ఉత్తర భారతదేశంలో కూడా మోదీకి వ్యతిరేకత ఉంది. అక్కడ ఓడిపోతున్నందునే దక్షిణ భారతదేశంలో అబద్ధాలు మాట్లాడుతూ విలువల్లేని పార్టీలతో జతకట్టి, ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. ఆయనకు మంత్రివర్గంపై, ప్రతి పక్షంపై, ప్రజలపై నమ్మకం లేదు. రిజర్వేషన్లు, కులగణనకు వ్యతిరేకమైన, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నా, బీసీల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నా, సామాజిక వెనుకబాటుకు గురైన ముస్లింల రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెబుతున్నా, మతకలహాలు, అంతర్యుద్ధం, రక్తపాతం ద్వారా పబ్బం గడుపుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు.. అని జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

హింసాత్మక సంఘటనలు జరగకుండా 295 కంపెనీల బలగాలతో పహారా

- పోలింగ్ ముగిసేవరకు రాష్ట్రంలో అమల్లోకి 144వ సెక్షన్.. అయిదుగురికి మించి గుమికూడరాదు
- భారీగా డూప్లికేట్, డెట్ ఓట్ల తొలగింపుతో ఈసారి ఓటింగ్ 83 శాతానికి చేరవచ్చు
- ప్రతి పోలింగ్‌స్టేషన్‌లో మహిళలు, వృద్ధులు/దివ్యాంగులు, పురుషులకు ప్రత్యేక లైన్లు
- పెద్దవారికి సాయంచేసే సహాయకులకు ఒకరికి ఒకసారే అనుమతి
- పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదు
- ఆరు నియోజకవర్గాలు తప్ప మిగిలిన అన్నిచోట్ల ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 11 గంటలపాటు పోలింగ్
- అనుమతి పొందిన పత్రికా ప్రకటనలు తప్ప ఎటువంటి ప్రచారానికి అనుమతి లేదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా 1,06,145 మందితో భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసి, మే 13న ఓటింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఆయన శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో 197 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను ఎన్నికల కోసం వినియోగిస్తే ఈ ఎన్నికల్లో 295 కంపెనీలకు చెందిన 26,550 మంది సాయుధుల్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనకుండా పురుషులు, మహిళలు, వృద్ధులు/దివ్యాంగులకు మూడు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులతో నియంత్రించనున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో 79 శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 82 నుంచి 83 శాతం పోలింగ్ నమోదవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. భారీస్థాయిలో డూప్లికేట్ ఓట్లు, చనిపోయినవారి ఓట్లు తొలగించడంతో పాటు కొత్తగా తొలిసారి ఓటువేస్తున్న వారు పదిలక్షల మందికిపైగా ఉండటంతో పోలింగ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ స్టేషన్‌కు 200 మీటర్ల వరకు ఓటరుకు తప్ప మిగిలిన వారికి ప్రవేశంఉండదని స్పష్టం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేయడానికి సహకరించడానికి ఒక సహాయకుడిని ఒకసారి మాత్రమే అనుమతిస్తామన్నారు.

11 గంటల పాటు పోలింగ్

రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లో.. ఆరు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నిచోట్ల ఉదయం ఏడుగంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు అంటే 11 గంటలపాటు ఓటింగ్‌కు అనుమతించనున్నట్లు తెలిపారు. అరకు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నక్సలైట్ల ప్రభావం ఉన్న పాలకొండ, కురుపాం, సాలూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం ఐదుగంటల వరకు, అరకు, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం నాలుగుగంటల వరకు ఓటింగ్‌కు అనుమతించనున్నట్లు వివరించారు. పోలింగ్ సిబ్బంది ఆదివారం సాయంత్రానికే పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని చెప్పారు. సోమవారం ఉదయం ఐదుగంటల నుంచే పోలింగ్‌కు ఏర్పాట్లు చేసి ఏడుగంటలకు ఓటింగ్ ప్రారంభించాలని పేర్కొన్నారు. ఏజెంట్ల సమక్షంలో 90 నిమిషాలు మాక్ పోలింగ్ నిర్వహించి సీల్‌వేసిన అనంతరం ఏడు గంటలకు ఓటింగ్ ప్రారంభిస్తామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ముగ్గురు ఏజెంట్లకు అనుమతి ఇస్తామని, కానీ పోలింగ్ స్టేషన్‌లోకి ఒక ఏజెంటుకు మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. పోలింగ్ స్టేషన్‌లోకి సెల్‌ఫోన్లు, మారణాయుధాలు అనుమతించరని తెలిపారు. సెల్‌ఫోన్లు తీసుకొస్తే వాటిని బయటే వదిలి లోపలికి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.269 కోట్ల విలువైన నగదు, వస్తువులను సీజ్‌చేసినట్లు తెలిపారు. దీన్లో నగదు రూ.71 కోట్లు ఉన్నట్లు ఆయన చెప్పారు.

అమల్లోకి 144వ సెక్షన్

శనివారం సాయంత్రం ఆరుగంటల నుంచి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు రాష్ట్రంలో సైలెంట్ పీరియడ్ కొనసాగుతుందని, ఈ సమయంలో రాష్ట్రంలో 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. అయిదుగురి కంటే ఎక్కువమంది గుమికూడరాదని, ఎటువంటి రాజకీయ ప్రచారాలు, ర్యాలీలు చేయకూడదని స్పష్టం చేశారు. కానీ రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందిన ప్రకటనలు పత్రికల్లో ఇవ్వడానికి అనుమతిస్తామన్నారు. ఇకనుంచి ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ జూన్ 1న చివరిదశ ఎన్నికలు ముగిసే వరకు ప్రచారం చేయకూడదని చెప్పారు.

పోలింగ్ సిబ్బందికి 14న ప్రత్యేక క్యాజువల్ లీవ్

ఆదేశాలు జారీచేసిన సీఈఓ ముఖేష్‌కుమార్ మీనా

సాక్షి, అమరావతి: ఈనెల 13న జరిగే ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వర్తించే సిబ్బందికి ఆ మరుసటి రోజు అనగా 14వ తేదీ మంగళవారం ప్రత్యేక క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీచేశారు. సంబంధిత లీవ్ శాంక్షనింగ్ అథారిటీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీ ఎన్జీవో, ఏపీ జేఏసీ ఉద్యోగసంఘాల విజ్ఞప్తి మేరకు ఈనిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవోలు), ఇతర పోలింగ్ సిబ్బంది (ఓపీవో)కి 14న ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ వర్తిస్తుందని వివరించారు. పోలింగ్ విధులకు రిజర్వ్‌డ్ సిబ్బందిగా డ్రాఫ్ట్ చేసిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ వర్తించదని స్పష్టం చేశారు. వాస్తవంగా ఎవరైతే పోలింగ్ విధులు నిర్వర్తిస్తారో వారికి మాత్రమే ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ వర్తిస్తుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు ఈ ఆదేశాలను రిటర్నింగ్ అధికారులందరికీ తెలిపి, 13న పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రిని అప్పగించిన తర్వాత పీవో, ఏపీవో, వోపీవోలకు పిఓ,ఎపిఓ, ఓపీవోలకు డ్యూటీ సర్టిఫికెట్లు జారీచేసి 14న ఈ ప్రత్యేక క్యాజువల్ లీవ్ (ఆన్ డ్యూటీ) సౌకర్యాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు సంబంధిత లీవ్ శాంక్షనింగ్ అథారిటీలకు ఈ ఆదేశాలను సర్క్యులేట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

సీఎం జగన్ రుణం తీర్చుకునే సమయమిది

వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడి పిలుపు

సాక్షి, అమరావతి: దివ్యాంగులను ప్రతి సంక్షేమ పథకంలో అర్హులుగా చేర్చిన సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందెల కిరణ్‌రాజ్ పిలుపునిచ్చారు. ప్రతి దివ్యాంగుడు ఈ 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ రుణం ఓటు ద్వారా తీర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం సమీపంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దివ్యాంగులకు విద్యలో పెద్దపీట వేస్తూ వారి చదువుకు ఎటువంటి అవాంతరాలు లేకుండా విద్యాలయాల్లో 5% రిజర్వేషన్ ఈ ఐదేళ్లలో కల్పించారని గుర్తు చేశారు. దివ్యాంగ ఉద్యోగ నియామకాల్లో పదోన్నతుల్లో 4% రిజర్వేషన్ అమలు చేశారని చెప్పారు. దివ్యాంగ ఉద్యోగులకు అదనంగా 7 ప్రత్యేక సెలవులు కేటాయించారన్నారు. కూటమి అబద్ధ హామీలను దివ్యాంగులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

నేడు రాష్ట్రంలో భారీ వర్షాలు

- రేపటి నుంచి నాలుగు రోజులు విస్తారంగా వానలు
- గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతున్నాయి. కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉత్తర కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం నుంచి నాలుగు రోజులపాటు కోస్తాంధ్ర, రాయలసీమల్లో విస్తారంగా వానలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం నాటి నివేదికలో తెలిపింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఆదివారం అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే ఈ నెల 13 నుంచి విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. వర్షాలతోపాటు ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే ప్రమాదం ఉంది. పిడుగుల బారిన పడకుండా ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచించింది. అదే సమయంలో గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. మారిన వాతావరణ పరిస్థితులు, వర్షాల నేపథ్యంలో పగటి ఉష్ణోగ్రతలు క్షీణిస్తున్నాయి. శనివారం రాష్ట్రంలో పలుచోట్ల 39 డిగ్రీలు లోపు, ఒకట్రెండు చోట్ల 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న వారం రోజులు దాదాపు ఇవే ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశాలున్నాయి.



సాక్షి
ఆదివారం | 12 | మే | 2024
విజయవాడ | www.sakshi.com

క్లుప్తంగా...

క్రిస్టియన్ల మద్దతు వైఎస్సార్‌సీపీకే

ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జనరాజపల్లి స్టీవెన్

పామర్రు: క్రిస్టియన్ల పూర్తిస్థాయి మద్దతు వైఎస్సార్ సీపీ అభ్యర్థులకేనని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జనరాజపల్లి స్టీవెన్ స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా పామర్రులోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దళితులు, క్రైస్తవులకు సీఎం జగన్ సుపరిపాలన అందించి వారిని ఆదుకున్నారన్నారు. ఇంగ్లిష్ మీడియం విద్య, వైద్య సేవలు, ఇంటికే వైద్య సేవలను అందిస్తూ ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య పరిరక్షణ అందించారని తెలిపారు. సీఎం జగన్ అడుగు జాడల్లో నడుస్తూ నియోజకవర్గంలో సంక్షేమపాలన అందించిన స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చంద్రబాబు హయాంలో ఉద్యోగులకు గౌరవం లేదు

ఏపీ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కె.దేవదాసు



సాక్షి, అమరావతి: పెన్షనర్ల సంఘాల పేరుతో కొందరు చంద్రబాబుకు భజన చేయడం ఆశ్చర్యంగా ఉందని ఏపీ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కోన దేవదాసు పేర్కొన్నారు. బాబు గెలిస్తే మూడు నెలలకు ఒకసారి జీతాలు, 3 నెలలకొకసారి పెన్షన్లు వస్తాయన్న విషయం మరువొద్దన్నారు. పెన్షనర్ల సంఘం మద్దతు సీఎం వైఎస్ జగన్‌కే అని తెలిపారు. తాడేపల్లిలో శనివారం దేవదాసు మీడియాతో మాట్లాడుతూ 'బాబు హయాంలో ఉద్యోగులకు అసలు గౌరవం లేదు. టీడీపీ భజన చేసే ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులారా... అంగన్‌వాడీ వర్కర్లను బాబు గుర్రాలతో తొక్కించిన విషయం మరిచిపోయారా? సీపీఎస్ ఉద్యోగులు, ఆశా వర్కర్లపై చంద్రబాబు ప్రభుత్వం పెట్టిన కేసులు సంగతి మర్చిపోయారా? రోజు రాత్రి పది గంటల వరకు సమీక్షలు పెట్టి సీఎం స్థాయి వ్యక్తి మీడియా మెప్పు కోసం అందరిముందు ఉద్యోగులను తిట్టిన విషయం మర్చిపోయారా? ఇంత దారుణంగా చంద్రబాబు ఉద్యోగులను ఏడిపిస్తే ఏ ముఖం పెట్టుకుని ఇప్పుడు ఆయన్ను సమర్థిస్తున్నారు. చంద్రబాబు ఉద్యోగులను అవమానిస్తే, సీఎం జగన్ గౌరవించి అక్కున చేర్చుకుని పెద్దపీట వేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌పై ఓటు వేసి, వేయించి గెలిపించాల్సి అవసరం ఉంది' అని ఆయన చెప్పారు.

ఫ్యాను గుర్తుకే మా ఓటు

నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు యానాదయ్య



సాక్షి, అమరావతి: దేశంలో ఎక్కడా లేని విధంగా నాయీ బ్రాహ్మణులకు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరంగా అత్యున్నత అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఒక్క సీఎం జగన్ అని చెప్పక తప్పదని ఏపీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు సిద్దవటం యానాదయ్య అన్నారు. శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నాయీబ్రాహ్మణులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో నాయీబ్రాహ్మణులంతా కీలకంగా వ్యవహరించాలని.. అందరూ తమ ఓటు హక్కును వినియోగించాలని, వైఎస్సార్‌సీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై రెండు బటన్లు నొక్కి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, వాటిని పరిష్కరిస్తానని సచివాలయానికి పిలిపించి అవమానించిన విషయం ప్రతి ఒక్క నాయీబ్రాహ్మణులు గుర్తుంచుకోవాలన్నారు. 'జగనన్న వచ్చాడు.. అన్నీ ఇచ్చాడు. జగనన్న మళ్లీ వస్తాడు.. ఇంకా అడిగినవన్ని ఇస్తారు' అని ఆయన పేర్కొన్నారు. నాయీబ్రాహ్మణులకు షాప్ ఉన్న వారికి నాలుగు విడతలుగా ఒక్కొక్కరికి రూ.40 వేల చొప్పున మొత్తం రూ.200 కోట్లను సీఎం జగన్ అందజేశారని చెప్పారు.

పథకాలను అడ్డుకున్న టీడీపీని ఓడించండి

గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు శంకర్‌నాయక్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల డబ్బులు చేరకుండా ప్రతిపక్ష టీడీపీ అడ్డుకోవడం దుర్మార్గమని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్‌నాయక్ తప్పుబట్టారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సాకుతో పేదలకు అందే సంక్షేమ పథకాలను చంద్రబాబు తన మనుషులతో అడ్డుకోవడం దారుణమని తెలిపారు. ఓటమి భయంతోనే చంద్రబాబు తన మనుషులతో ఫిర్యాదులు చేయించి ప్రజలకు సకాలంలో సంక్షేమ ఫలాలు అందకుండా చేయడం తగదని పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులు అంతా సీఎం వైఎస్ జగన్ వెంటే ఉన్నారని, మళ్లీ ఆయన్నే సీఎంగా చేసుకునేందుకు ఓటేస్తారని శంకర్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు.

భూ ఆక్రమణల్లో బకాసురుడు సీఎం రమేశ్

కంచెలేసి భూయజమానులను అడ్డగించారు.. పెన్నా నదిని, కలమల్ల వాగును ఆక్రమించారు



వాగుకు రక్షణ గోడ నిర్మించి దానిపై ఫెన్సింగ్ వేయడంతో మూసుకుపోయిన దారి



దీంతో వాగులో రైతులు ఏర్పాటు చేసుకున్న దారి



రక్షణ గోడ, ఫెన్సింగ్ తొలగించడంతో ఏర్పడిన దారి

అతడు.. భూఆక్రమణల్లో బకాసురుడు. అరాచకాల్లో రజాకార్లు కూడా ఆయన ముందు దిగదుడుపే. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో తన గురువు చంద్రబాబుకు తగ్గ శిష్యుడు. చివరకు సొంత గ్రామస్తులు, బంధువులు కూడా ఆయన అంతులేని ధనదాహార్తికి చితికిపోయారు. తన ఆక్రమణలకు అడ్డూ అదుపు లేదు. నదీ, వాగు అనే అభ్యంతరాలు లేవు. దొరికినదాన్నల్లా కబ్జా చేయడమే. సారా వ్యాపారం నుంచి మొదలై చంద్రబాబు అనుంగు శిష్యుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టి వాటినీ కలుషితం చేసిన ఆ చీడ పురుగు.. సీఎం రమేశ్. సొంత గ్రామస్తులు ఛీ కొడుతున్న ఆయన అక్రమాలు, అరాచకాలు తెలిస్తే కళ్లు తేలేయకమానరు.

- కాంట్రాక్టుల పేరిట రూ.వందల కోట్లను కొల్లగొట్టారు
- సాయం ముసుగులో స్థిరచరాస్తులను దోచేశారు
- టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల బెదిరింపులకు పాల్పడ్డారు
- న్యాయస్థానాల్లో వ్యాజ్యాలున్నా లెక్కచేయరు
- సీఎం రమేశ్, ఆయన సోదరుడు సురేశ్ రజాకార్ల కన్నా దుర్మార్గులు
- వైఎస్సార్ జిల్లా పోట్లదుర్తి గ్రామస్తుల మండిపాటు

పోట్లదుర్తి నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

సీఎం రమేశ్, ఆయన సోదరుడు సురేశ్ నాయుడు రజాకార్ల కన్నా దుర్మార్గులని వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామస్తులు ధ్వజమెత్తారు. అదే గ్రామానికి చెందిన సీఎం రమేశ్, ఆయన సోదరుడు అరాచకాలకు బలికాని వర్గమంటూ లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. వారి ఆవేదన, ఆక్రందన వింటే ఈ కాలంలోనూ ఇన్ని దురాగతాలు ఎలా చేయగలుగుతున్నారనే ఆశ్చర్యం కలుగుతుంది. అన్ని వ్యవస్థలను అంతలా ఎలా మేనేజ్ చేయగలుగుతున్నారని అవాక్కవ్వక తప్పదు. సొంత గ్రామస్తులకు వారు బతికుండగానే నరకం చూపిన సీఎం రమేశ్ ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ తరఫున అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడేం చేయబోతున్నారో ఊహించడానికే కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో సీఎం రమేశ్ స్వగ్రామంలో ఆయన 'వ్యవహారాలు' తెలుసుకోవడానికి 'సాక్షి' పోట్లదుర్తిలో పర్యటించింది.

సారా వ్యాపారంతో మొదలెట్టి..

సీఎం రమేశ్ కుటుంబం సారా వ్యాపారంతో మొదలైంది. టీడీపీలో చేరి చంద్రబాబుతో చెలిమి చేశాక ఇక ఆయన వెనుతిరిగి చూడలేదు. బాబు సహకారంతో రెండుసార్లు రాజ్యసభ సభ్యుడు అయ్యారు. అన్నిరకాల అక్రమాలు, అడ్డగోలు వ్యవహారాల్లో ఆరితేరి రూ.వేల కోట్లకు పడగలెత్తారనే ఆరోపణలున్నాయి. బయట కాంట్రాక్టులు, కంపెనీల వ్యవహారాలను అలా ఉంచినా.. సొంత గ్రామంలో మచ్చుకు కొన్నింటిని పరిశీలిస్తే వామ్మో రమేశ్ అనకుండా ఉండలేం.

వాగులు, నదుల్ని చెరబట్టి..

ప్రొద్దుటూరు నుంచి ఎర్రగుంట్లకు వెళ్లే మార్గంలో పెన్నానది ఒడ్డున పోట్లదుర్తి ఉంది. పెన్నాకు– గ్రామానికి మధ్యలో కలమల్ల వాగు పోతోంది. సీఎం రమేశ్ అటు నదిని, ఇటు వాగును ఆక్రమించి ఫెన్సింగ్ వేశారు. ఆ భూమిని ఆక్రమించుకున్నారు. తన భూములకు చుట్టూ తీగతో ఫెన్సింగ్ వేయడం ద్వారా ఇతర రైతుల పొలాలకు రాకపోకలు లేకుండా చేశారు. పెన్నా నది, కలమల్ల వాగులకు రక్షణ గోడలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులు దక్కించుకున్న సీఎం రమేశ్ కుటుంబం వాటిపై ఎవరూ నడవకుండా అడ్డంకులు సృష్టించింది. చివరకు పశువులు, మూగజీవాలు నీరు తాగడానికి కూడా వీల్లేకుండా చేసింది. స్థానికులు నిరసనలు వ్యక్తం చేసినా సీఎం రమేశ్ రాక్షసంగానే వ్యవహరించారు.

రైతులే అమ్ముకునేలా చేసి..

తమ భూములున్న చోట పరిసరాల్లో కొందరి భూములు కొనుగోలు చేసి ఫెన్సింగ్ తీయించడం, ఆ తరువాత ఇతరులకు అడ్డంకులు కల్పించడం, వాటిని సొంతం చేసుకోవడం సీఎం రమేశ్, ఆయన సోదరుడి స్టైల్. పోనీ ఆ భూములను అక్కడున్న వాస్తవ ధర ప్రకారం తీసుకుంటారా అంటే అదీలేదు. ఎకరం రూ.పది లక్షల నుంచి రూ. ఇరవై లక్షలకు పైగా విలువ చేసే భూమిని రూ.నాలుగు నుంచి ఆరేడు లక్షలకు రైతులే స్వయంగా వచ్చి అమ్ముకుపోయేలా వారిని అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తారు. భూములను తక్కువకు ఇచ్చేలా బెదిరింపులకు పాల్పడటం షరా మామూలని పలువురు సొంత బంధువులే వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాం పాలన ముగిసే సమయానికి పోట్లదుర్తి పరిసరాల్లో మూడు వందల ఎకరాలకు పైగా భూములను సీఎం రమేశ్ తన వశం చేసుకున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అనేక పట్టా భూములను బినామీ పేర్లతో ఉంచారని తెలుస్తోంది.

గొడ్డును బాదినట్లు బాదాడయ్యా



మా అన్నదమ్ముల మధ్య పొలం విషయంలో తేడాలు వచ్చాయి. న్యాయం చెప్పమని సురేశ్ నాయుడు వద్దకు వెళ్లాం. ఎంతకూ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మరో పెద్దమనిషి వద్దకు వెళ్లానని తెలుసుకుని ఇంటికి పిలిపించి గొడ్డును బాదినట్లు బాదాడు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని బెదిరించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇప్పుడు మళ్లీ బెదిరిస్తున్నారు. మా ప్రభుత్వం రాగానే నీ అంతుచూస్తానని బెదిరిస్తున్నారు.

– కలమల్ల బాదుల్లా, పోట్లదుర్తి

బంధువులమైనా వదిలిపెట్టడం లేదు..

సీఎం రమేశ్, మేము అంతా దగ్గర బంధువులమే. మా భూములను తక్కువ ధరకు తీసేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. దీనిపై కోర్టుల్లో వ్యాజ్యాలు నడుస్తున్నాయి. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పోలీసులకు చెప్పినా ప్రయోజనం లేదు. అయినా మా పోరాటం ఆపేది లేదు.

– సీఎం రమేశ్ బంధువులు

సీఎం రమేశ్ అక్రమాలు, అరాచకాలు

- పెన్నా నది ఒడ్డున లిక్కర్ ఫ్యాక్టరీ నెలకొల్పుతానని, గ్రామంలోని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని నమ్మబలికి సుమారు 40 ఎకరాలను పేదవర్గాల నుంచి సేకరించారు. అందులో అధునాతన అతిథిగృహాన్ని కట్టారు.
- గ్రామంలో మోడల్ స్కూలు కట్టిస్తానని నమ్మబలికి ఎకరం రూ. కోటి విలువచేసే భూమిని కేవలం 11 లక్షలకే తీసుకుని గ్రామస్తులను మోసం చేశారు. ఆ భూముల్లో ఆకుకూరలు, కూరగాయలు పండేవని, భూయజమానులకు నిత్యం ఆదాయం ఉండేదని గ్రామస్తులు చెబుతున్నారు. భూమి ఇవ్వడానికి నిరాకరించిన వారిని పోలీసుల పేరిట బెదిరించి మరీ తీసుకున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.
- చంద్రబాబు పాలన 1999–2004 మధ్య ఎన్టీఆర్ కాలనీల పేరిట 294 (ఉమ్మడి ఏపీ అసెంబ్లీ స్థానాల సంఖ్య)గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్ధిదారులకు ఆ ఇళ్ల హక్కుపట్టాలు రానీయకుండా సీఎం రమేశ్ తన కుటుంబీకుల వద్దే ఉంచుకుని రుణాల రూపంలో లబ్ధి పొందారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వాటిని అమ్మడానికి, ఇతరులకు అద్దెకు ఇవ్వడానికి వీల్లేకుండా పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు.
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్కూల్ పిల్లలకు యూనిఫాం పేరిట కొనసాగిన పథకాన్ని సీఎం రమేశ్ తనకు అనుకూలంగా వినియోగించుకున్నారు. మహిళా టైలర్లకు తెలియకుండా వారి పేరిట బ్యాంకు అకౌంట్లు, పాన్ కార్డులు తీసుకుని టైలరింగ్ ఛార్జీలను ఆయా అకౌంట్లలో వేయించేవారు. అధికారులతో కుమ్మక్కయి బ్యాంకు లావాదేవీలు తనకు అనుకూలంగా కొనసాగించుకోవడంతో టైలర్లు తమకు తెలియకుండానే ఆదాయపన్ను పరిధిలోకి చేరారు. దీంతో వారు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు.
- గ్రామస్తులు ఎవరైనా అత్యవసరాల కోసం డబ్బు తీసుకున్నా.. పెద్ద మొత్తం అయ్యేవరకు వేచిఉండి ఆ ప్రాంశరీ నోట్లను తిరిగి రాయించేవారు. ఆ తర్వాత ఆర్థికంగా వారిని పూర్తిగా కుంగదీసేవారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు, భూములు ఇలా ఏవో ఒకటి లాగేసుకోవడం అన్నదమ్ములకు రివాజని స్థానికులు వివరించారు. సీఎం రమేశ్ సోదరుడు సురేశ్‌తో నిత్యం కలిసి ఉండే సోమశేఖరరెడ్డి తన అవసరాల కోసం రూ.40 వేలు తీసుకోగా కొన్నేళ్ల తర్వాత రూ. ఎనిమిది లక్షలకు పైగా తిరిగి చెల్లించాలని, లేదంటే తనకు భూమి రాసిచ్చేయాలని ఒత్తిడి చేశారు. దీంతో సోమశేఖరరెడ్డి కుటుంబం దెబ్బతింది. అదేవిధంగా జబ్బుపడిన తన బిడ్డ వైద్యం కోసం ఒక పేద దళిత వ్యక్తి రూ.2 వేలు తీసుకోగా లక్షకు పైగా చెల్లించాలని అతడిని ఒత్తిడి చేశారు. సీఎం రమేశ్ సోదరుల దౌర్జన్యాలకు చివరకు వారి సొంత చిన్నాన్న కుటుంబం కూడా ఆర్థికంగా చితికిపోయింది.
- ప్రొద్దుటూరులో ద్విచక్రవాహనాల స్కీమ్ పేరిట సీఎం రమేశ్ మోసం చేశారు. ప్రొద్దుటూరులో వ్యాపారులను, చుట్టుపక్కల గ్రామాల వారిని నిండా ముంచారు.
- గ్రామానికి అంతటికి సోలార్ ఎనర్జీ వచ్చేలా చేస్తానని చెప్పి మోసగించారు.
- పశువులు గ్రాసం కోసం ఇబ్బందిపడకుండా వసతి ఏర్పాటుచేస్తానని చెప్పి ప్రభుత్వ సొమ్ము దిగమింగారు.
- నీరు – చెట్టు పథకంలోనూ రూ.కోట్ల రూపాయలు దిగమింగారు.
- ఆర్‌టీపీపీకి వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డును కొంతమేర ఆక్రమించుకుని సీఎం రమేశ్ అపార్ట్‌మెంట్ నిర్మాణం చేపట్టారు. తన ఇంటి కోసం రోడ్డును ఓ వైపునకు పొడిగించి భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం కూడా లేకుండా చేశారు. తమ ఇంటి ముందు ఉన్న పది అడుగుల రోడ్డును ఆక్రమించడంతో పరిసరాల్లోని తమకు దగ్గరి నడక మార్గం లేక చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని స్థానికులు వాపోయారు.

అభ్యర్థుల ఆస్తులపైనా కన్ను!



సీఎం రమేశ్

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: అనకాపల్లిలో మైనింగ్‌పై కన్నేసి.. ఇక్కడ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేశ్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థుల ఆస్తులపైనా కన్నేసినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థులకు నిధుల కొరత ఉండటూ.. వారికి నిధుల సమీకరణ పేరుతో వారి ఆస్తులను తాకట్టు పెట్టుకునేందుకు సీఎం రమేశ్ ఆసక్తి చూపుతున్నట్టు సమాచారం. ఎమ్మెల్యే అభ్యర్థులు తమ వంతు వాటా నిధులను తన టీమ్ సభ్యులకు చూపించాకే ఆయన తన వాటా నిధులను విడుదల చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా తమ వద్ద నిధులు లేవంటే.. వారి ఆస్తి పత్రాలు తీసుకుని అప్పులిప్పిస్తున్నట్టు చెబుతున్నారు. అది కూడా అధిక వడ్డీకి తన సన్నిహితుల వద్ద నుంచే సీఎం రమేశ్ అప్పులిప్పిస్తుండటం అభ్యర్థుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఫోర్జరీ వ్యవహారంలో ఆయనపై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. ఈ వ్యవహారం తెలిసిన ఎమ్మెల్యే అభ్యర్థులందరూ తాజా పరిణామాలతో భయాందోళనకు గురవుతున్నారు. అధిక వడ్డీకి తీసుకున్న ఈ మొత్తాలను సకాలంలో చెల్లించలేదన్న సాకుతో తమ ఆస్తులను తీసేసుకుంటే తమ పరిస్థితి ఏమిటని కూటమి అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

ఆస్తుల చిట్టాతో భయపెడుతున్న వైనం

వాస్తవానికి కొందరు తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థులు ఎంపీ కోటా నుంచి వచ్చిన నిధులతోనే ఎన్నికలు కానిచ్చేదామనుకున్నారు. ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.13 కోట్ల మేర సీఎం రమేశ్ నిధులు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణకు ఈ నిధులు సరిపోతాయని.. తమ వంతు వాటా నిధులు అవసరం లేదని ఎమ్మెల్యే అభ్యర్థులు భావించారు. అయితే, మీ వాటా నిధులు ఎక్కడున్నాయో చెప్పాలని.. తన టీమ్ పరిశీలిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థులను సీఎం రమేశ్ డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. మీ వంతుగా మీ వద్ద రూ.10 కోట్ల మేర ఉన్నాయని తన టీమ్ నిర్ధారించాకే తన కోటా రూ.13 కోట్లు విడుదల చేస్తానని ఆయన తేల్చిచెప్పినట్టు సమాచారం. ఈ క్రమంలో చోడవరం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి తన వద్ద నిధులు లేవని.. తనకు పెద్దగా ఆస్తులు కూడా లేవని చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో సదరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆస్తుల మొత్తం వివరాలను డాక్యుమెంట్స్‌తో సహా సీఎం రమేశ్ ఆయన ముందు ఉంచడంతో విస్తుపోవడం ఆ అభ్యర్థి వంతైందని చెబుతున్నారు. ఇందులో కొన్ని ఆస్తులను తాను అమ్మివేశానని.. ప్లాట్లుగా విభజించి విక్రయించినట్టు ఆ అభ్యర్థి చెప్పడంతో తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)ని కూడా సీఎం రమేశ్ ఆయనకు చూపించినట్టు తెలుస్తోంది. ఇంతగా తమ ఆస్తులు, వాటి పత్రాలను కూడా ఆయన సేకరించడం పట్ల అభ్యర్థులు ఒకింత ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం.

అధిక వడ్డీకి తాకట్టు..

అనకాపల్లి ఎంపీ స్థానం పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులకు చెందిన ఆస్తి పత్రాలన్నింటినీ సీఎం రమేశ్ సేకరించినట్టు చెబుతున్నారు. తమ వద్ద నిధులు లేవన్న అభ్యర్థులకు.. ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులిప్పించే ఏర్పాట్లను కూడా ఆయన చూసుకుంటున్నారు. 'నీ ఆస్తి పత్రాలను తీసుకెళ్లి.. వైజాగ్‌లో ఫలానా వారిని కలిసి వడ్డీకి నిధులు తీసుకో' అని వారిని ఆదేశిస్తున్నట్టు సమాచారం. తమ ఆస్తుల చిట్టాను సేకరించి.. వాటిని ఎక్కడ తాకట్టు పెట్టాలో కూడా సీఎం రమేశ్ చెబుతుండటంతో అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ ఆస్తుల చిట్టాను ఎందుకు సేకరించారు? వాటిని తీసుకెళ్లి ఫలానా వారి వద్దనే తాకట్టు పెట్టాలని ఎందుకు ఒత్తిడి చేస్తున్నారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఆస్తి పత్రాలను తాకట్టు పెట్టుకుని అధిక వడ్డీకి అప్పులు ఇస్తున్న వారంతా సీఎం రమేశ్‌కు చెందినవారే కావడంతో వీరి అనుమానాలు రెట్టింపవుతున్నాయి. ఎన్నికల తర్వాత తమ ఆస్తులు తమకు దక్కుతాయా? ఈ అప్పు పేరుతో తీసుకున్న పత్రాలను తీసుకెళ్లి సొంతం చేసుకుంటారా అనే భయాందోళనకు గురవుతున్నట్టు సమాచారం. ఏది ఏమైనప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ఆస్తుల చిట్టాను మొత్తం విప్పుతుండటంతో అభ్యర్థుల్లో ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా నెలకొందని టీడీపీ వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి.

ఆన్‌గోయింగ్ స్కీమ్‌లను ఈసీ ద్వారా అడ్డుకున్న బాబు

- కూటమి ఓడిపోతుందని తెలిసి చంద్రబాబులో అసహనం
- విద్యాశాఖ మంత్రి బొత్స



సాక్షి, విశాఖపట్నం: ఐదేళ్లుగా తమ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలుచేస్తున్న ఆన్‌గోయింగ్ సంక్షేమ పథకాలను ఎన్నికల కమిషన్ ద్వారా చంద్రబాబు అడ్డుకుంటున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. చంద్రబాబుకు పేదలంటే చులకనభావమని, పేదలను ఇబ్బందిపెడుతూ పైశాచిక ఆనందం పొందుతుంటారని అన్నారు. రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజలు ఏమైనా పట్టించుకోని బాబు... తన దత్తపుత్రుడు పవన్, ఉత్తపుత్రుడు లోకేశ్ గెలిస్తే చాలనుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖలోని లాసన్స్‌బే కాలనీలో ఉన్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులుతో కలిసి బొత్స సత్యనారాయణ శనివారం మీడియాతో మాట్లాడారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఓడిపోతున్నాయని తెలిసి బాబు అసహనానికి గురవుతూ.. సహనం కోల్పోయి అసభ్యకరమైన భాష మాట్లాడుతున్నారని బొత్స మండిపడ్డారు. 'గురివింద గింజ చందంగా బాబు తీరు ఉంది. మేం ఉన్నది కుటుంబ పార్టీ అంటూ విమర్శ చేస్తున్నారు... అసలు బాబు ఉన్నది కుటుంబ పార్టీ కాదా..? ఎన్టీఆర్ కుటుంబానికి వెన్నుపోటు పొడిస్తే చేజిక్కిన పార్టీ కదా.... మా కుటుంబం గురించి మాట్లాడుతున్న బాబుకు ఆయన కుటుంబంలో ఐదుగురు పోటీ చేస్తున్న విషయం తెలియలేదా..?' అని మంత్రి బొత్స ప్రశ్నించారు.

మా టార్గెట్ 175 గెలవడమే..

తాము అనేక పోరాటాలు చేసి గెలిచామని, లోకేశ్ లాగా అడ్డదారిలో తాము పదవులు పొందలేదని మంత్రి బొత్స అన్నారు. 'నేను ఒక జాతీయ పార్టీకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా.. ఎంపీగా, 15 ఏళ్లు మంత్రిగా పనిచేశాను. అలాంటి నాకు ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించే స్థాయి లేదా..? ఒక శుంఠ లోకేశ్‌కు ఏం స్థాయి ఉందని సీఎం జగన్‌పై విమర్శలు చేస్తున్నాడు. ఆ శుంఠ లోకేశ్ మాత్రం సీఎం గురించి విమర్శలు చేస్తే తప్పులేనప్పుడే నేను ప్రధాని గురించి మాట్లాడితే తప్పేంటి..? టీడీపీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. మా సీఎం జగన్ టార్గెట్ 175కి 175 అసెంబ్లీ సీట్లు గెలవడమే..' అని మంత్రి బొత్స స్పష్టంచేశారు. తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సంబంధించి టీచర్లలో మెజారిటీ శాతం తమకే వేశారని ఆయన చెప్పారు. ఎన్నికలకు ముందు తాము సీపీఎస్‌ను రద్దు చేస్తామని చెప్పామని, కానీ అది సాధ్యం కాకపోవడంతో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ ఇస్తామని చెప్పామని, దానికి ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు పలికారని తెలిపారు.

వంగవీటి రంగా ఆశయం టీడీపీ పతనం

- రంగాను హత్య చేసిన వర్గానికే రాధా ప్రచారం చేయడం దారుణం
- వైఎస్సార్‌సీపీ నేత వంగవీటి నరేంద్ర



సాక్షి, అమరావతి: పేదల ఆరాధ్య దైవం వంగవీటి మోహనరంగా ఆశయం టీడీపీ పతనమేనన్న విషయం అందరూ గుర్తుంచుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత వంగవీటి నరేంద్ర స్పష్టం చేశారు. ఏ సామాజిక వర్గం రంగాను హత్య చేసిందో, ఆ వర్గానికి రాధా ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నా తండ్రిని చంపింది టీడీపీనే అని రాధా చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు. 'నీ తండ్రి త్యాగాన్ని టీడీపీకి తాకట్టు పెట్టావు రాధా? కాపు జాతి నిన్ను క్షమించదు' అని హెచ్చరించారు. 'టీడీపీతో నువ్వు కలవడం వల్ల రంగా అభిమానులు సిగ్గుతో తలదించుకుంటున్నారు. రంగా కుటుంబాన్ని సొంత సోదర కుటుంబంగా వైఎస్సార్ ఆనాడు చూశారు. వైఎస్ జగన్‌పై నెపం నెట్టి రాధా వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లిపోయారు. టీడీపీ వేదికలపై నుంచి రాధా చేసే వ్యాఖ్యలు చూస్తుంటే సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోంది. రంగా పేరును పవన్ వాడుకున్నారుగానీ, ఏనాడైనా రంగా ఆశయాల కోసం పని చేశారా? రంగాను హత్య చేసిన బాబుతో రాధా, పవన్ జత కట్టడం దారుణం. టీడీపీ ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గం మహిళలపై జరిగిన దాష్టీకాలు పవన్ కళ్యాణ్‌కు కనిపించలేదా? సోషల్ మీడియా వేధింపులతో మరణించిన గీతాంజలి విషయంలో పవన్ ఎందుకు స్పందించలేదు? అని ప్రశ్నించారు. కుటుంబాలను వదిలేసి జెండాలు మోసిన వీరమహిళలకు పవన్ కనీసం టికెట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలానికి రియల్ హీరో వైఎస్ జగన్ అని, కాపులతో పాటు అన్ని సామాజిక వర్గాల సంపూర్ణ మద్దతు ఆయనకేనని నరేంద్ర స్పష్టం చేశారు.

జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి కొనసాగింపు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్యవైశ్య రాష్ట్ర నేతల స్పష్టీకరణ



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మునీర్ అహ్మద్, రాబర్ట్ సునీల్, యోనారాజు, సురేష్, ఖలీల్ తదితరులు

సాక్షి, అమరావతి: కుల, మత, ప్రాంత, రాజకీయాలకతీతంగా సంక్షేమాన్ని అందించిన సీఎం జగన్ వెంటే ప్రజలంతా ఉన్నారని పలు సామాజికవర్గాలకు చెందిన కీలక నేతలు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్యవైశ్య, నగరాలకు చెందిన రాష్ట్ర నేతలు విజయవాడలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ముస్లిం ఐక్య కార్యాచరణ (జేఏసీ) రాష్ట్ర కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడే జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్, పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోవాడ రాబర్ట్ సునీల్ మాట్లాడుతూ మహా కూటమి మాయలో పడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో మణిపూర్ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా యోనారాజు మాట్లాడుతూ బాబు ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు, టీడీపీ నేతలు తినేందుకే పథకాలు అమలయ్యాయని విమర్శించారు. పొరపాటున టీడీపీ మాయా కూటమిని నమ్మితే ఈ రాష్ట్రంలో అట్టడుగు వర్గాలు 'మూతికి ముంత..మొలకు ఆకు' కట్టుకుని తిరగాల్సి వస్తుందని యోనారాజు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మేదర సురేష్ కుమార్ మాట్లాడుతూ బాబు కూటమికి అమ్ముడుపోయిన మందకృష్ణ... తానేటి వనితపైన, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్యపైన టీడీపీ మూకలు హత్యాయత్నం చేస్తే ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. ముస్లిం అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ ఖలీల్ అహ్మద్, ఆటోమొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ కోశాధికారి ఎస్.హుస్సేనీ బాబా, ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షుడు డి.వీరరాఘవ ఉదయకుమార్, బాబూ జగజ్జీవన్‌రావు సమితి రాష్ట్ర అధ్యక్షుడు శబరి, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాతూరి సతీష్, ఆర్యవైశ్య నేతలు మాట్లాడారు.

• ప్రకాశం జిల్లా కొండపిలోని పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో కొండపి బోర్డు చరిత్రలో పొగాకు రికార్డు ధర పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. పొగాకు గరిష్ఠ ధర రూ.300, కనిష్ఠ ధర రూ.205, సరాసరి ధర రూ. 261.49 పలికింది. వేలంలో 20 మంది వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సీజన్‌లో రైతులకు లభించిన అత్యధిక ధర ఇదే.

రఘురామ, గంటాకు బ్యాంకుల షాక్

రుణాల ఎగవేత కేసులో ఆస్తులు వేలం



- రఘురామకృష్ణరాజుకు చెందిన ఇండ్ భారత్‌కు చెందిన రూ.361.96 కోట్ల ఆస్తుల వేలం
- వచ్చే నెల 13న వేలం వేస్తున్నట్లు ఎన్సీఎల్టీ ప్రకటన
- గంటా శ్రీనివాసరావుకు చెందిన ప్రత్యూష కంపెనీ ఆస్తులు వేలం వేస్తున్న ఇండియన్ బ్యాంక్

సాక్షి, అమరావతి: రుణాలు తీసుకొని ఎగవేసిన కేసుల్లో ఉండి, భీమిలి అసెంబ్లీ స్థానాల నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రఘురామకృష్ణరాజు, గంటా శ్రీనివాసరావుకు ఎన్నికలకు రెండు రోజుల ముందు బ్యాంకులు గట్టి షాక్ ఇచ్చాయి. బ్యాంకుల నుంచి భారీగా రుణాలు తీసుకొని ఎగవేసిన కేసుల్లో ఆస్తులను వేలం వేయడానికి నోటీసులు జారీ చేశాయి. ఉండి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణరాజు ఇండ్ భారత్ థర్మల్ పవర్ లిమిటెడ్ పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంకు, దాని అనుబంధ బ్యాంకుల నుంచి సుమారు రూ.1,383 కోట్లు రుణాలు తీసుకున్నారు. ఇందులో రూ. 826.17 కోట్ల రుణాన్ని కంపెనీ అవసరాలకు వాడకుండా వేరే ఖాతాల్లోకి మళ్లించి బ్యాంకుల్ని మోసగించారు. వడ్డీ కూడా చెల్లించలేదు. ఈ వ్యవహారం తెలిసి బ్యాంకులు సీబీఐని ఆశ్రయించడంతో ఆయన మోసాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై బ్యాంకులు దివాళా పిటిషన్ దాఖలు చేయడంతో రూ.361.96 కోట్ల విలువైన ఆస్తులను వేలం వేస్తూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) హైదరాబాద్ శాఖ పత్రికా ప్రకటనలు జారీ చేసింది. ఇండ్ భారత్ థర్మల్‌కు చెందిన బ్యాలెన్స్ షీట్‌లో ఉన్న ఆస్తులు రూ.180.98 కోట్లు, తమిళనాడు టూటికోరిన్‌లో ఉన్న 311.72 ఎకరాల ఫ్యాక్టరీ స్థలాలు రూ.164.73 కోట్లు, కర్ణాటకలోని కార్వార్ ప్రాంతంలో ఉన్న 129.73 ఎకరాలు రూ.11.74 కోట్లు, ఇతర సెక్యూరిటీలు, ఆర్థిక ఆస్తులకు రూ.4.51 కోట్లు రిజర్వ్ ప్రైస్‌గా నిర్ణయించింది. ఈ ఆస్తులకు సంబంధించిన జూన్ 13న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేలం వేయనున్నట్లు ఎన్సీఎల్టీ ఆ ప్రకటనలో పేర్కొంది.

రూ.400.37 కోట్లు ఎగవేసిన గంటా శ్రీనివాసరావు

మాజీ మంత్రి, భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు బ్యాంకుల నుంచి భారీగా రుణాలు తీసుకొని తిరిగి చెల్లించకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి సుమారు రూ.400.37 కోట్ల రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి బ్యాంకులు ఐదేళ్లుగా పోరాడుతున్నాయి. గంటాకు చెందిన ప్రత్యూష గ్రూపు కంపెనీలు ఈ రుణం తీసుకొని, ఇంతవరకు ఒక్క వాయిదా కూడా చెల్లించలేదు. దీంతో ఇండియన్ బ్యాంకు ఆస్తుల స్వాధీనానికి రంగంలోకి దిగింది. విశాఖ నగరం గంగుల వారి వీధిలోని సర్వే నెంబర్ 13లో ఉన్న వాణిజ్య భవనాన్ని వేలానికి పెట్టింది. జూన్ 7 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు వేలం జరుగుతుంది. ఈ భవనం రిజర్వు ధరను రూ.2.84 కోట్లుగా బ్యాంకు నిర్ణయించింది.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: తిరుమల శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ రవీంద్రబాబు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, తమిళనాడు రాష్ట్ర మంత్రి సీవీ గణేషన్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.




ఆలయం వెలుపల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ రవీంద్రబాబు దంపతులు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా

కాణిపాకంలో కర్ణాటక, మధ్యప్రదేశ్ న్యాయమూర్తులు

కాణిపాకం(చిత్తూరు జిల్లా): కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామిని కర్ణాటక, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇంద్రేష్, జస్టిస్ వెంకటరమణ శనివారం దర్శించుకున్నారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం న్యాయమూర్తులకు పండితులు వేద ఆశీర్వచనం పలుకగా, అధికారులు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.



జస్టిస్ వెంకటరమణ, జస్టిస్ ఇంద్రేష్‌కు స్వామివారి చిత్రపటాలు అందజేస్తున్న ఆలయ అధికారులు



ఎన్నికల కోసమే బాబు ల్యాండ్ టైట్లింగ్ స్టంట్

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు

గుడ్లవల్లేరు: ల్యాండ్ టైట్లింగ్ పేరిట చంద్రబాబు చేసేదంతా ఎన్నికల స్టంటేనని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ స్టేట్ మాజీ కన్వీనర్ చిత్తర్వు నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్రిటీషు కాలం నాటి సర్వే తర్వాత దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఏపీలో వందేళ్ల తర్వాత రైతుల మధ్య ఎలాంటి విబేధాలు లేకుండా ఉండేందుకు రీ సర్వే చేయించిన సీఎం వైఎస్‌జగన్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించటమే తప్ప పాలనా లోటుపాట్లపై ఒక ప్రతిపక్ష నేతగా ఏనాడూ ఒక్క సలహా కూడా ఇవ్వలేని బాబు ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణికి తెగబడ్డారన్నారు. చంద్రబాబు తన వర్గాన్ని బాగు చేసుకునేందుకు ప్రజల సంక్షేమాన్ని వదిలేసి పాలనా సమయమంతా అమరావతి అనే భ్రమలోనే బతికేస్తున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీకి అందించిన సంక్షేమాభివృద్ధితో ఈ ఎన్నికల్లో తన కూటమికి ఓటమి తప్పదని గమనించిన బాబు తన ఫ్రెస్ట్రేషన్‌ను ప్రజలపై రుద్దుతున్నాడన్నారు. పేదల సంక్షేమం పట్టని బాబు కేవలం బూటకపు హామీలు, గ్లోబల్ ప్రచారాన్ని నమ్ముకున్నందున.. ఏపీ ప్రజలు ఏనాటికీ విశ్వసించరని చెప్పారు. ఈ ఎన్నికల్లో 175సీట్లతో జగనే ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పరచ నున్నారని చిత్తర్వు చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు అల్లూరి లక్ష్మణరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, పార్టీ నాయకులు కొమ్మనబోయిన రవిశంకర్, పంచుమర్తి సాయి, ఏసురాజు, పవన్, రాజు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిత్తర్వు నాగేశ్వరరావు

భీమవరంలో కోర్టు భవనాలకు శంకుస్థాపన

హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు • రూ.80.60 కోట్లతో నిర్మించనున్న భవన సముదాయం

భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్మించనున్న కోర్టు భవనాల సముదాయానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి శనివారం శంకుస్థాపన చేశారు. భీమవరం పట్టణంలోని పాత సివిల్ కోర్టు ప్రాంగణంలో రూ.80.60 కోట్ల వ్యయంతో 14 భవనాల సముదాయాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. అనంతరం స్థానిక ఆనంద్ ఇన్ ఫంక్షన్ హాల్‌లో భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నినల జైసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి చింతలపూడి పురుషోత్తం కుమార్, భీమవరం మూడో అదనపు కోర్టు ఇన్‌చార్జి జడ్జి డి.సత్యవతి, సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మోగల్ల వెంకట రమణారావు, పాకా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శేషసాయి, కృష్ణమోహన్ దంపతులు

సుజనాచౌదరి బరితెగింపు చూస్తే ఆశ్చర్యమేస్తోంది

- గెలిపిస్తే బ్యాంకులను ఇంకా దోచుకుంటారా?
- అధికార భాషా సంఘం అధ్యక్షుడు, న్యాయవాది పి. విజయబాబు

భవానీపురం (విజయవాడ పశ్చిమ): తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కూడా దాదాపు రూ.5,700 కోట్ల ప్రజాధనాన్ని బ్యాంకుల నుంచి తీసుకుని.. ఆ రుణాల్ని ఎగ్గొట్టి దర్జాగా తిరుగుతున్న సుజనాచౌదరి బరితెగింపును చూస్తే ఆశ్చర్యమేస్తోందని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు, న్యాయవాది పి.విజయబాబు పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి వచ్చి మీరంతా ఓట్లు వేయండని అడగటం అంటే బ్యాంకుల్ని ఇంకా కొల్లగొడతానని చెప్పటమా అని ప్రశ్నించారు. స్థానిక విద్యాధరపురంలోని వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణ నుంచి ఇక్కడకు వచ్చి ఈ ప్రాంత సరిహద్దులు కూడా తెలియని వ్యక్తి నేనిక్కడ ఉంటా. మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటా. నన్ను గెలిపించుకోండి. దోచుకుంటానని చెబితే నమ్మే వారెవరూ ఇక్కడ లేరు' అన్నారు.

దొంగకు ఓటు అడిగే నైతిక హక్కు ఉందా?

'విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద బస్‌లో ఎవరైనా రూ.100 కొట్టేస్తే వాడిని పట్టుకుని చితక్కొడతాం. అటువంటిది ఏకంగా రూ.5,700 కోట్లు మేరకు బ్యాంకును నిండా ముంచేసిన సుజనాచౌదరికి ఇక్కడకు వచ్చి ఓటు అడిగే నైతిక హక్కు ఉందా' అని విజయబాబు ప్రశ్నించారు. రూ.వేల కోట్లు లూటీ చేసిన సుజనాచౌదరి అఫిడవిట్‌లో కేవలం రూ.34 లక్షలే ఉన్నాయని పేర్కొనటం గమనార్హమన్నారు. అంటే ఎన్నికల సంఘాన్ని కూడా మోసం చేసిన సుజనాచౌదరి భాగోతాన్ని ఓటర్లకు తెలియజేయడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పేదవాడు షేక్ ఆసిఫ్‌ను గెలిపించుకుంటే పిలిస్తే పలుకుతాడని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది నరహరిశెట్టి శ్రీహరి, న్యాయవాదులు వివేకానందమూర్తి, నరహరిశెట్టి జ్యోతి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



సుజనాపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనం క్లిప్పింగ్‌ను చూపుతున్న విజయబాబు

మా సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకే

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రాసెస్ రాజు



పామర్రు: వైఎస్సార్‌సీపీకి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రాసెస్ రాజు తెలిపారు. కృష్ణా జిల్లా పామర్రులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించే సీఎం జగన్ నిర్ణయాలకు కట్టుబడి పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. 500 మంది జనాభా కలిగిన దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తిస్తామని వైఎస్ జగన్ మేనిఫెస్టోలో పెట్టారని, అందుకుగాను దళితులందరూ మద్దతుగా నిలిచి వైఎస్సార్‌సీపీకి అఖండ మెజార్టీని అందించాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా బీజేపీ చెబుతుందని, దీని వలన ఎక్కువగా నష్టపోయేది దళితులే అని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ గెలిస్తే మణిపూర్‌లో ఇప్పడేం జరుగుతుందో అదే దేశం మొత్తం జరిగే ప్రమాదం ఉందని అందుకే దళితులందరూ మేల్కొనాలని పిలుపునిచ్చారు. మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గెత్తం విజయ్‌కుమార్, దళిత పారిశ్రామిక వేత్త పెనమాల నాగకుమార్ పాల్గొన్నారు.

వ్యాన్ బోల్తా.. రూ.7 కోట్లు పట్టివేత

- హైదరాబాద్ నుంచి మండపేట వెళ్తున్న మినీ వ్యాన్
- మండపేట టీడీపీ అభ్యర్థి కోసం తరలిస్తున్నట్టు అనుమానం



నల్లజర్ల: తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి ఎర్రకాలువ బ్రిడ్జి సమీపాన శనివారం జరిగిన ప్రమాదం.. అక్రమంగా తరలిస్తున్న రూ.7 కోట్లను బయటపెట్టింది. ఈ సొమ్మును డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు కోసం తరలిస్తున్నట్టు అనుమానిస్తున్నారు. కొవ్వూరు డీఎస్పీ రామారావు కథనం ప్రకారం.. హైదరాబాద్ నాచారం నుంచి మండపేటలోని మాధవి ఎడిబుల్ ఆయిల్స్ సంస్థకు కెమికల్ పౌడర్ బస్తాలతో మినీ వ్యాన్ వెళుతోంది. అనంతపల్లి ఎర్రకాలువ బ్రిడ్జి సమీపాన వెనుకనుంచి లారీ ఢీకొనడంతో ఈ వ్యాన్ బోల్తా పడింది. అందులో కెమికల్ పౌడర్ బస్తాలతో పాటు ఏడు అట్టపెట్టెలు బయట పడ్డాయి. వాటిని చించి చూసిన స్థానికులు నగదును గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ రామారావు ఆధ్వర్యాన పోలీసులు, ఫ్లయింగ్ సర్వైలెన్స్ బృందం (ఎఫ్ఎస్‌టీ) సభ్యులు గోపాలపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శివజ్యోతి, నల్లజర్ల తహసీల్దార్ కృష్ణారావు, సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ వెంకటసురేష్, ఎఫ్ఎస్‌టీ కో ఆర్డినేటర్ లావణ్య, జె.గణేష్, రాజ్‌కుమార్ తదితరులు ఈ అట్టపెట్టెలను సమీపంలోని టోల్‌ప్లాజా వద్దకు తీసుకెళ్లి, మెషిన్లపై నగదును లెక్కించారు. మొత్తం రూ.7 కోట్లు ఉన్నట్లు నిర్ధారించి, ఈ సొమ్మును ఆదాయపన్ను అధికారులకు అప్పగించారు. మినీ వ్యాన్ మండపేట సమీపంలోని ద్వారపూడికి చెందిన చిన్నం రమేష్‌రెడ్డిదిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యాన్ డ్రైవర్ కలిదిండి వీరభద్రరావును హైవే అంబులెన్స్‌లో గోపాలపురం సీహెచ్‌సీకి తరలించారు. మాధవి ఎడిబుల్ ఆయిల్స్ అధినేత వేగుళ్ళ మాధవీబాబు టీడీపీ సానుభూతిపరుడు. ఆయన ద్వారా ఈ సొమ్మును అక్కడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావుకు అందించనున్నట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

కమలాపురం/అవనిగడ్డ: వైఎస్సార్ జిల్లా కమలాపురంలో ఖలీల్, చైతన్య, నూరి బాషా, ఆదిల్, ప్రసాద్, సుబ్బయ్య, మౌలాలి, ఖాసిం, నూర్, రమణ తదితర 150 కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. కృష్ణా జిల్లా నాగాయలంక మండల పరిధిలోని పర్రచివర, బిల్లిగ్రాంనగర్‌కు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు, సానుభూతిపరులు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్



టీడీపీ, జనసేన నుంచి వచ్చిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

• బీజేపీ మళ్లీ గెలిస్తే..

తదుపరి ప్రధాని అమిత్ షా!

వచ్చే ఏడాది మోదీ పదవి నుంచి వైదొలుగుతారు

- 2 నెలల్లో యోగినీ మార్చేస్తారు
- ప్రతిపక్షనేతలంతా జైలుకే
- కేజ్రీవాల్ ఘాటు వ్యాఖ్యలు



సాక్షి, న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ మళ్లీ విజయం సాధిస్తే నరేంద్ర మోదీ.. అమిత్ షాను తదుపరి ప్రధానమంత్రిని చేస్తారని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను మార్చేస్తారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీలో సీనియర్ నేతల రాజకీయ జీవితానికి ముగింపు పలికిన మోదీ 'ఒక దేశం, ఒకే నాయకుడు' పేరిట ప్రమాదకరమైన మిషన్‌ను ప్రారంభించారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం మళ్లీ వస్తే ప్రతిపక్ష నేతలంతా జైలుకు వెళ్లక తప్పదని అన్నారు. మమతా బెనర్జీ, ఉద్ధవ్ ఠాక్రే, తేజస్వీ యాదవ్, స్టాలిన్, పినరయి విజయన్ తదితరులను మోదీ ప్రభుత్వం కచ్చితంగా జైలుకు పంపిస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష నేతలను జైల్లో పెట్టి నియంతృత్వ పాలన తీసుకురావాలన్నదే ప్రధాని లక్ష్యమని చెప్పారు. బీజేపీలోని తన ప్రత్యర్థులను రాజకీయంగా అంతం చేయాలని మోదీ భావిస్తున్నారని పేర్కొన్నారు. మధ్యంతర బెయిల్‌పై విడుదలైన తర్వాత కేజ్రీవాల్ శనివారం ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిచే అవకాశం లేదని స్పష్టం చేశారు. జూన్ 4 తర్వాత 'ఇండియా' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక నిపుణులతో, ప్రజలతో మాట్లాడానని, ఎన్నికల్లో బీజేపీకి ఓడిపోవడం ఖాయమని పేర్కొన్నారు. కేంద్రంలో ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వంలో 'ఆప్' చేరుతుందని, ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా సాధిస్తామని హామీ ఇచ్చారు. కేజ్రీవాల్ ఇంకా ఏం చెప్పారంటే..

ఎందుకు రాజీనామా చేయలేదంటే...

ముఖ్యమంత్రి పదవి నాకు ముఖ్యం కాదు. నాపై కేసు నమోదైన తర్వాత సీఎం పదవికి రాజీనామా చేయకపోవడం వెనుక కారణం ఉంది. ఢిల్లీలో భారీ మెజార్టీతో మేము గెలిచాం. అందుకే మాపై కక్షగట్టారు. తప్పుడు కేసులో ఇరికించి, నన్ను బలవంతంగా పదవి నుంచి దింపేయడానికి కుట్ర జరిగింది. కుట్రను ఛేదించి, బీజేపీపై పోరాటం కొనసాగించడానికే పదవికి రాజీనామా చేయొద్దని నిర్ణయించుకున్నా. జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిస్తా. ప్రజాస్వామ్యాన్ని ఖైదు చేస్తే పరిపాలన ఆగదు. హేమంత్ సోరెన్ జార్ఖండ్ సీఎం పదవికి రాజీనామా చేయకుండా జైలు నుంచే పాలన నడిపిస్తే బాగుండేది. దొంగలు, దోపిడీదారులకు బీజేపీ అడ్డాగా మారింది. అవినీతిపై పోరాటం ఎలా చేయాలో ప్రధాని మోదీ నిజంగా నేర్చుకోవాలనుకుంటే నన్ను చూసి నేర్చుకోవాలి. అవినీతిపరులను మేము జైలుకు పంపించాం. ఈ విషయంలో మా మంత్రులనూ వదిలిపెట్టలేదు'' అని కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

అమిత్ షా కోసం ఓట్లడుగుతున్న మోదీ

''ఇండియా కూటమికి ప్రధానమంత్రి అభ్యర్థి లేడని బీజేపీ నేతలు అంటున్నారు. ఒకవేళ బీజేపీ మళ్లీ గెలిస్తే తదుపరి ప్రధానమంత్రి ఎవరవుతారో ఆ పార్టీ నాయకులు చెప్పాలి. వచ్చే ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. 75 ఏళ్లు దాటిన నేతలు పదవుల నుంచి తప్పుకోవాలన్న నిబంధనను మోదీ తీసుకొచ్చారు. ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ, సుమిత్రా మహాజన్ వంటి నేతలను పక్కనపెట్టారు. శివరాజ్‌సింగ్ చౌహాన్, వసుంధరరాజే సింధియా, మనోహర్ లాల్ ఖట్టర్, రమణ్ సింగ్ వంటి నాయకుల రాజకీయ జీవితానికి మోదీ ముగింపు పలికారు. ఇక తర్వాతి వంతు యోగి ఆదిత్యనాథ్‌దే. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎన్నికల్లో గెలిస్తే రెండు నెలల్లోనే యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితానికి తెరపడుతుంది. ఉత్తరప్రదేశ్‌లో మరొకరిని ముఖ్యమంత్రిని చేస్తారు. యోగిని రాజకీయాల నుంచి శాశ్వతంగా బయటకు పంపిస్తారు. వచ్చే ఏడాది మోదీ కూడా పదవి నుంచి తప్పుకుంటారు. అమిత్ షాను ప్రధానమంత్రిని చేస్తారు. మోదీ ఇప్పుడు అమిత్ షా కోసం ఓట్లు అడుగుతున్నారు. మోదీ ఇచ్చిన గ్యారంటీలను అమిత్ షా నెరవేరుస్తారా? ఒక దేశంలో ఒకే నాయకుడు ఉండాలన్నదే మోదీ విధానం. ఇదే నియంతృత్వం. నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించడం నా ఒక్కడితో సాధ్యం కాదు. అందుకు 140 మంది కోట్ల ప్రజల మద్దతు, ఆశీర్వాదం కావాలి''

హనుమాన్ ఆలయంలో పూజలు

అరవింద్ కేజ్రీవాల్ శనివారం సెంట్రల్ ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట భార్య సునీత, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ఉన్నారు. హనుమాన్‌జీ ఆశీస్సులు పొందడం చాలా సంతోషంగా ఉందని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

ఐదేళ్లూ మోదీయే

- 75 ఏళ్లు దాటితే తప్పుకోవాలని బీజేపీ రాజ్యాంగంలో లేదు
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా దేశాన్ని నరేంద్ర మోదీయే ముందుకు నడిపిస్తారని కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా స్పష్టంచేశారు. 75 ఏళ్ల వయసు దాటిన తర్వాత పదవి నుంచి తప్పుకోవాలంటూ వయోపరిమితి అనేది తమ పార్టీ రాజ్యాంగంలో లేదని అన్నారు. అమిత్ షా శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ గెలిస్తే వచ్చే



ఏడాది నరేంద్ర మోదీ పదవి తప్పుకుంటారని, అమిత్ షాను తదుపరి ప్రధానమంత్రిని చేస్తారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ''అరవింద్ కేజ్రీవాల్‌కు, ఆయన కంపెనీకి, ప్రతిపక్ష ఇండియా కూటమికి ఒక్క విషయం చెప్పదల్చుకున్నా. నరేంద్ర మోదీకి 75 ఏళ్లు నిండితే మీరు సంతోషించాల్సిన అవసరం లేదు. 75 ఏళ్లు దాటితే పదవి నుంచి తప్పుకోవాలని బీజేపీ రాజ్యాంగంలో ఎక్కడా రాసి పెట్టిలేదు. మోదీ పూర్తికాలం పదవిలో కొనసాగుతారు. దేశాన్ని ముందుకు నడిపిస్తూనే ఉంటారు. ఈ విషయంలో మా పార్టీలో ఎలాంటి గందరగోళం లేదు'' అని అమిత్ షా తేల్చిచెప్పారు.



ఎన్నికల విచిత్రం

ఈమె జార్ఖండ్‌లోని రాంచీ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిని యశస్వినీ సహాయ్. శనివారం రాంచీలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓ చిన్నారిని ఎత్తుకుని నిద్రపుచ్చారు. మొదటిసారిగా ఎన్నికల బరిలోకి దిగిన యశస్విని కేంద్ర మాజీ మంత్రి సుబోధ్ కాంత్ సహాయ్ కుమార్తె.

కేజ్రీవాల్ రోడ్ షో

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం దక్షిణ ఢిల్లీ, తూర్పు ఢిల్లీ నియోజకవర్గాల్లో రోడ్ షో నిర్వహించారు. మధ్యంతర బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన తర్వాత కేజ్రీవాల్ మొట్టమొదటి రోడ్ షో ఇదే కావడం విశేషం. జూన్ 4 తర్వాత దేశ భవిష్యత్తు, దశ దిశ మారబోతున్నాయని ఆయన చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు.

నాలుగో దశ ప్రచారానికి తెర

- 10 రాష్ట్రాలు, యూటీల్లో 96 స్థానాలకు ఎన్నికలు
- 13న జరగనున్న పోలింగ్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల నాలుగో దశలో 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 స్థానాలకు ప్రచారం శనివారంతో ముగిసింది. అవినీతి, నిరుద్యోగం, పేట్రేగిన ధరలకు తోడు అదానీ, అంబానీల నుంచి కాంగ్రెస్‌కు టెంపోల కొద్దీ నల్లధనం తరలింపు ఆరోపణలు, దక్షిణాది భారతీయులు ఆఫ్రికన్లలా కనిపిస్తారన్న శ్యామ్ పిట్రోడా జాత్యహంకార వ్యాఖ్యానాలు, అయ్యర్ పాక్ అణుబాంబు మాటలపై బీజేపీ, కాంగ్రెస్ పరస్పర దూషణలు నాలుగోదశ ప్రచారానికి మరింత వేడిని అందించాయి.

బరిలో దిగ్గజాలు..

సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్(యూపీలోని కనౌజ్), కేంద్ర మంత్రులు గిరిరాజ్‌సింగ్ (బిహార్‌లోని బెగుసరాయ్), నిత్యానంద్ రాయ్(బిహార్‌లోని ఉజియాపూర్), కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి(పశ్చిమబెంగాల్‌లోని బహరాంపూర్), బీజేపీ నాయకురాలు పంకజ ముండే(మహారాష్ట్రలోని బీడ్) తదితరులు మే 13న జరిగే నాలుగోదశ పోలింగ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. 2021నాటి లఖింపూర్‌ఖేరీ రైతుల మరణాల కేసులో నిందితుడైన ఆశిశ్ తండ్రి, కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రా ఈసారి యూపీలోని ఖేరీ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం కోసం చెమటోడుస్తున్నారు.

నాడు 40 చోట్ల ఎన్డీఏ విజయం

నగదుకు ప్రశ్నలు ఉదంతంలో పార్లమెంట్ సభ్యత్వం నుంచి బహిష్కరణకు గురైన తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రా మరోసారి బెంగాల్‌లోని కృష్ణానగర్ నుంచి పోటీకి నిలబడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ స్థానంలో నేషనల్ కాన్ఫరెన్స్ తరఫున షియా నేత అఘా సయ్యద్ రుహుల్లా మెహ్దీ, పీడీపీ తరఫున వహీద్ పారా, ఆప్ తరఫున అష్రాఫ్ మీర్ పోటీచేస్తున్నారు. ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ బామ్ చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడంతో బీజేపీ అభ్యర్థి శంకర్ లాల్వానీ గెలుపు దాదాపు ఖాయమైంది. ఇక్కడ 'నోటా'కు ఓటేయాలని కాంగ్రెస్ ప్రచారంచేసింది. నాలుగోదశలో పోలింగ్ జరుగుతున్న ఈ 96 స్థానాల్లో 2019 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 40 చోట్ల విజయం సాధించింది. ఐదో దశ మే 20న, ఆరో దశ మే 25న, ఏడో దశ జూన్ ఒకటిన జరగనున్నాయి. అన్నింటికీ కౌంటింగ్ జూన్ 4వ తేదీన చేపడతారు. ఒడిశాలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు నాలుగుదశల్లో జరగనున్నాయి. వీటిలో తొలి దశలో 28 స్థానాలకు సంబంధించిన ప్రచారం సైతం శనివారమే ముగిసింది.

కాంగ్రెస్‌కు కనీసం 50 సీట్లు కూడా రావు

ప్రతిపక్ష పార్టీ హోదా కూడా దక్కదు

- ఒడిశా, జార్ఖండ్ ఎన్నికల సభల్లో ప్రధాని మోదీ వ్యాఖ్య

ఫూల్‌బాణీ/బోలాంగిర్/బార్‌గఢ్/ఛాత్రా: కాంగ్రెస్ పార్టీ కనీసం 50 చోట్ల కూడా గెలవబోదని ప్రధాని మోదీ జోస్యం చెప్పారు. విజయం కాదుకదా కనీసం ప్రతిపక్ష పార్టీ హోదా కూడా దక్కదని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం ఒడిశా, జార్ఖండ్‌లోని ఫూల్‌బాణీ, బోలాంగిర్, బార్‌గఢ్, ఛాత్రాలలో ఎన్నికల ప్రచారసభల్లో మోదీ ప్రసంగించారు. ''లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు కావాల్సిన కనీసం 10 శాతం సీట్లు కూడా కాంగ్రెస్ సాధించబోదు. వాళ్లు కనీసం 50 సీట్లు కూడా గెలవలేరు' అని అన్నారు. రాహుల్ గాంధీని పరోక్షంగా ప్రస్తావిస్తూ.. 'గాంధీ యువరాజు 2014 నుంచి అదే స్క్రిప్ట్ చదువుతున్నారు. నా మాటలు రాసిపెట్టుకోండి. ఎన్డీఏ అన్ని



రికార్డులను బద్దలుకొట్టి 400 సీట్లు సాధిస్తుంది'' అని అన్నారు.

సొంత ప్రజల్నే కాంగ్రెస్ భయపెడుతోంది

మణిశంకర్ అయ్యర్ 'అణుబాంబు' వ్యాఖ్యలను మోదీ ప్రస్తావించారు. 'పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉందని సొంత ప్రజల్నే కాంగ్రెస్ భయపెడుతోంది. వర్షువల్‌గా ఇప్పటికే చనిపోయిన కాంగ్రెస్ నేతలు ప్రజల గుండెల్లో నిండిన దేశస్ఫూర్తిని చంపేస్తున్నారు. సొంత అణుబాంబుల నిర్వహణ బాధ్యతలు కూడా పాక్‌కు చేతకావట్లేదు. అందుకే అణుబాంబులను అమ్మేద్దామని భావిస్తోంది. బాంబులను అమ్ముదామన్నా కొనేవారు లేరు. అవి ఎంత నాసిరకానివో ఇతర దేశాలకు తెలుసు. జమ్మూకశ్మీర్ విషయంలో కాంగ్రెస్ తీసుకున్న బలహీనమైన నిర్ణయాల వల్ల ఆ ప్రాంతం ఆరు దశాబ్దాలు ఉగ్రవాదాన్ని ఎదుర్కొంది. కాంగ్రెస్ హయాంలో భారత్ ఎన్నోసార్లు ఉగ్రదాడుల బారినపడింది. కఠిన నిర్ణయాలకు బదులు చర్చలకు మొగ్గుచూపింది'' అని ధ్వజమెత్తారు.

పాండియన్‌పై విసుర్లు

తమిళనాడుకు చెందిన మాజీ ఉన్నతాధికారి పాండియన్‌పై మోదీ విమర్శలు గుప్పించారు. ''పట్నాయక్ తన ప్రభుత్వ బాధ్యతలను ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చేశారు. బయటివ్యక్తి(ఔట్‌సైడర్) పాండియన్ ఒడిశాను పాలిస్తున్నారు. ముఖ్యమంత్రిని మించి సూపర్ సీఎం పాలిస్తున్నారు. ఒడిశా బిడ్డలు, కూతుళ్లకు సొంత ప్రభుత్వాన్ని నడుపుకునే సత్తా లేదా? రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునే దమ్ము ఇక్కడి వారికి లేదా?'' అని ప్రశ్నించారు.

నవీన్ పట్నాయక్ జిల్లాల పేర్లు చెప్పగలరా?

''ఒడిశాకు ఇన్నేళ్లు సీఎంగా ఉన్న నవీన్ పట్నాయక్‌కు ఇదే నా సవాల్. ఆయన ఒడిశాలోని అన్ని జిల్లాలు, జిల్లా కేంద్రాల పేర్లను ఏ పేపర్‌లో చూడకుండా, ఎవరి సాయం లేకుండా ఒడియా భాషలో చెప్పగలరా?. పేర్లే చెప్పలేని వ్యక్తి పేదల బాధలెలా తీర్చగలరు? ప్రజా సమస్యలను ఎలా అర్థం చేసుకోగలరు?'' అని మండిపడ్డారు.



శుక్రవారం అర్ధరాత్రి దాటాక లద్దాఖ్‌లో కనువిందు చేసిన కాంతి వలయాలు

వినువీధిలో రంగుల వలయాలు

అబ్బురపరిచిన అరోరా వెలుగులు | ప్రపంచవ్యాప్తంగా కనువిందు చేసిన వైనం

చుట్టూరా తెల్లగా పరుచుకున్న హిమాలయాలు. పైన లేత ఎరుపు రంగు కాంతులు. ఈ వింత వెలుగులు లద్దాఖ్‌లోని హాన్లే వినువీక్షణ కేంద్రం వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఆకాశ వీధిలో ఇలా కనువిందు చేశాయి. చూపరులను కన్ను తిప్పుకోనివ్వకుండా కట్టిపడేశాయి. భూ అయస్కాంత క్షేత్రం గుండా ప్రసరించే కాంతి సౌర తుఫాన్ల కారణంగా చెదిరిపోవడం వల్ల ఆకాశంలో ఇలాంటి అందమైన కాంతులు ఏర్పడుతుంటాయి. ఆర్కిటిక్, అంటార్కిటిక్‌లోని ఎత్తైన ప్రాంతాల నుంచి అత్యంత స్పష్టతతో కన్పించే ఈ అద్భుత కాంతి వలయాలకు అరోరా అని పేరు. ఇవి ఏర్పడే దిక్కును బట్టి అరోరా బొరియాలిస్ (ఉత్తర కాంతులు), అరోరా ఆస్ట్రలిస్ (దక్షిణ కాంతులు) అని పిలుస్తారు. ఇవి చాలా రంగుల్లో అలరిస్తాయి. అయితే లద్దాఖ్‌లో కనువిందు చేసినవి అత్యంత అరుదైన ఎరుపు రంగు కాంతులు. అత్యంత మనోహరంగా ఉండటమే గాక ఎక్కువసేపు స్థిరంగా కన్పించడం ఈ ఎరుపు కాంతుల ప్రత్యేకత. లద్దాఖ్‌తో పాటు అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, యూరప్‌లో జర్మనీ, డెన్మార్క్, స్విట్జర్లాండ్, పోలండ్ తదితర దేశాల్లో అరోరాలు కనువిందు చేశాయి.

ఐదు తీవ్ర సౌర తుపాన్లు

సూర్యుని ఉపరితలంపై ఏఆర్13664గా పిలిచే చోట గత బుధవారం నుంచి అత్యంత తీవ్రతతో కూడిన ఐదు తుపాన్లు సంభవించాయి. తద్వారా అపార పరిమాణంలో విడుదలైన శక్తి కణాలు ఈ వారాంతం పొడవునా సౌరవ్యవస్థ గుండా ప్రయాణించనున్నాయి. ఆ క్రమంలో భూ అయస్కాంత క్షేత్రంతో ప్రతిచర్య జరిపే క్రమంలో అవి చెదిరిపోతూ ఆకాశంలో ఈ అందాల కాంతి వలయాలను సృష్టించాయి. గత రెండు దశాబ్దాల్లో అత్యంత తీవ్రతతో కూడిన సౌర తుపాన్లు ఇవేనని సైంటిస్టులు చెబుతున్నారు. దీన్ని అసాధారణ పరిణామంగా అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ అభివర్ణించింది. 2003లో ఇలాంటి సౌర తుపాన్ల కారణంగా స్వీడన్లో పలు ప్రాంతాల్లో విద్యుదుత్పత్తి, సరఫరాలకు అంతరాయం కలిగింది. దక్షిణాఫ్రికాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోయాయి. – వాషింగ్టన్

ఎలక్షన్ బీట్

చిన్న పిల్లాడిలా ఏడుస్తున్నారు

ప్రధాని మోదీపై ప్రియాంకా గాంధీ వ్యాఖ్యలు

నందుర్బార్: ప్రధాని మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. ప్రపంచంలోనే గొప్ప నేతంటూ మోదీని బీజేపీ నేతలు ఆకాశానికి ఎత్తేస్తుండగా ఆయన మాత్రం తనను వేధిస్తున్నారంటూ చిన్నా పిల్లాడిలా ఏడుస్తున్నారన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మాదిరిగా ధైర్యసాహసాలను అలవర్చుకోవాలని ప్రియాంక ఉద్బోధించారు. శనివారం ప్రియాంక మహారాష్ట్రలోని నందుర్బార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మాట్లాడారు. 'అవినీతిపై ఒంటరి పోరాటం సాగిస్తున్నట్లు మోదీ చెప్పుకుంటున్నారు. ఆయన వద్దే అధికారం యావత్తు కేంద్రీకృతమై ఉంది. మోదీ అందరి కంటే గొప్పనేత అనీ, ప్రపంచ నేతల మద్దతు ఆయనకు ఉందని బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. కానీ, మోదీ మాత్రం తనను లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్షాలు వేధింపులకు పాల్పడుతున్నాయంటూ ఎన్నికల సభల్లో చిన్న పిల్లాడిలా ఏడుస్తున్నారు. ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకోవాలి. కానీ, ఆయనే స్వయంగా ఇబ్బందులను చెప్పుకుంటున్నారు. ధైర్యంగా ఉండాలి మోదీజీ, ఇది ప్రజా జీవితం. ప్రధాని పదవిని తక్కువ చేయొద్దు' అని హితవు పలికారు. 'దుర్గామాతలా వ్యవహరించిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నుంచి నేర్చుకోండి. ఆమె పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేశారు. ఆమె మాదిరిగా ధైర్యం, కృతనిశ్చయం కలిగి ఉండండి. కానీ, జాతి వ్యతిరేకి అంటూ ఇందిరను తిట్టిపోసే మీరు, ఆమె నుంచి నేర్చుకునేందుకు ఏముంటుంది?' అని ప్రియాంక అన్నారు. ప్రధాని మోదీ శుక్రవారం నందుర్బార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో..తనను సజీవంగా సమాధి చేయాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయంటూ వ్యాఖ్యానించడం తెలిసిందే.

బిలియనీర్ల చేతుల్లో కీలుబొమ్మ మోదీ

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎద్దేవా

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ టెంపో బిలియనీర్ల చేతుల్లోని కీలుబొమ్మ రాజు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్‌కు టెంపోల్లో డబ్బు మూటలు అందుతున్నాయంటూ మోదీ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. ''నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కాదు. ఆయనొక కీలుబొమ్మ రాజు. ఈ కీలుబొమ్మ తీగలు టెంపో బిలియనీర్ల చేతుల్లో ఉన్నాయి'' అంటూ శనివారం 'ఎక్స్'లో రాహుల్ పోస్టు చేశారు. లోక్‌సభ ఎన్నికలపై పార్టీల అగ్రనేతలు ప్రజల సమక్షంలో చర్చించాలని, అభిప్రాయాలు పంచుకోవాలంటూ మాజీ న్యాయమూర్తులు జస్టిస్ మదన్ బి.లోకూర్, జస్టిస్ అజిత్ పి షా, ఎన్.రామ్ చేసిన ప్రతిపాదనను రాహుల్ గాంధీ స్వాగతించారు. ఇది చక్కటి ఆలోచన అని ప్రశంసించారు. ఎన్నికలపై బహిరంగ చర్చకు తాను, తమ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే సిద్ధంగా ఉన్నామని శనివారం 'ఎక్స్'లో వెల్లడించారు.

ఎన్నికలను అనుకూలంగా మార్చుకుంటోంది

జమ్మూకశ్మీర్ యంత్రాంగంపై మెహబూబా ముఫ్తీ ధ్వజం

శ్రీనగర్: లోక్‌సభ ఎన్నికలను నచ్చినట్లుగా నిర్వహించుకునేందుకు జమ్మూకశ్మీర్ యంత్రాంగం ప్రయత్నిస్తోందని పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగానే తమ పార్టీ కార్యకర్తలు, నాయకులను అరెస్టుల పేరుతో యంత్రాంగం వేధిస్తోందని ఆరోపించారు. శనివారం ఆమె పీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సోమవారం పోలింగ్ జరిగే శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని పుల్వామాలో శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి అధికారులు సెక్షన్–144 కింద నిషేధాజ్ఞలు విధించడంపై ఆమె మండిపడ్డారు. ప్రచారపర్వం ముగిసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ఆంక్షలను అమలు చేయడం ఎన్నడూ జరగలేదన్నారు.

ప్రతి వీధిలోనూ రామభక్తులున్నారు

అసదుద్దీన్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన నవనీత్ కౌర్

న్యూఢిల్లీ: ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, బీజేపీ నేత, మహారాష్ట్రలోని అమరావతి నియోజకవర్గ అభ్యర్థి నవనీత్ కౌర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తన తమ్ముడు అక్బరుద్దీన్ ఒవైసీ ఫిరంగిలాంటి వ్యక్తి, అతడిని చాలా కష్టంగా నియంత్రణలో పెడుతున్నా అంటూ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై నవనీత్ కౌర్ శనివారం స్పందించారు. అలాంటి ఫిరంగులను తన ఇంటి ముందు అలంకరణగా ఏర్పాటు చేసుకున్నానని చెప్పారు. రామభక్తులు, మోదీ సింహాలు దేశంలో దేశవ్యాప్తంగా ప్రతి వీధిలో తిరుగుతున్నాయని పేర్కొన్నారు. ''నేను ఒక సైనికుడి బిడ్డను. తన తమ్ముడిని అదుపులో పెట్టుకున్నానని అసదుద్దీన్ ఒవైసీ అంటున్నారు. అది చాలా మంచి పని. ఎందుకంటే రామభక్తులు, మోదీ సింహాలు ప్రతి వీధిలోనూ తిరుగుతున్నాయి.. జాగ్రత్త. నేను త్వరలో హైదరాబాద్‌కు వస్తున్నా'' అని నవనీత్ కౌర్ చెప్పారు.

కేంద్రం ప్రతిపక్షాలను వేధిస్తోంది: కల్పన

మేదినీనగర్(జార్ఖండ్): బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను వేధించేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని జేఎంఎం నేత, జార్ఖండ్ మాజీ సీఎం భార్య కల్పనా సోరెన్ ఆరోపించారు. వేధింపు రాజకీయాలతోనే తన భర్త జైలుపాలయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా దేశాన్ని తప్పుదోవ పట్టించారంటూ ప్రధాని మోదీపై నిప్పులు చెరిగారు. ఆదివాసీలు, గిరిజనులను అంటరాని వారిగా మోదీ భావిస్తున్నారన్నారు. మోదీ నిజ స్వరూపం తెలిసిందని, ఆయన్ను గద్దెదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జార్ఖండ్‌లోని పలాములో జరిగిన ఎన్నికల ర్యాలీలో కల్పన మాట్లాడారు.

వెళ్లిపోవాల్సిందే

రఫా ప్రజలకు మరోసారి ఇజ్రాయెల్ అల్టిమేటమ్

రఫా(గాజా స్ట్రిప్): గాజా దక్షిణాన ఉన్న చిట్టచివరి పెద్ద పట్టణం రఫాలో లక్షలాది మంది జనం ప్రాణాలు అరచేత పట్టుకుని పారిపోవాల్సిన పరిస్థితి దాపురించింది. రఫాను ఖాళీచేసి వెళ్లాలని జనాలకు ఇజ్రాయెల్ సైనికబలగాలు మరోసారి ఆదేశించాయి. ఉత్తర దిశ నుంచి మొదలెట్టి దక్షిణం దిశగా భూతల దాడులతో ఆక్రమణలు, దాడులను ఇజ్రాయెల్ సైన్యం కొనసాగిస్తోంది. అమెరికా, ఇతర మిత్రదేశాలు దూకుడు తగ్గించాలని మొత్తుకుంటున్నా ఇజ్రాయెల్ తన దాడులను ఆపట్లేదు. హమాస్ సాయుధుల ప్రతిదాడులతో శనివారం రఫా శివారుప్రాంతాలు భీకర రణక్షేత్రాలుగా మారిపోయాయి. రఫా తూర్పున మూడింట ఒక వంతు భూభాగంలో జనాలను ఇజ్రాయెల్ ఇజ్రాయెల్ ఇప్పటికే ఖాళీచేయించింది. రఫా మొత్తాన్ని ఖాళీచేయించే దుస్సాహసానికి దిగితే మానవతా సాయం చాలా కష్టమవుతుందని, అమాయక పౌరుల మరణాలు మరింత పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తంచేసింది.

రాజ్‌భవన్‌లో అడుగుపెట్టను

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

సప్తాగ్రామ్: పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆనంద బోసుపై టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గవర్నర్ ఇంకా పదవిలో కొనసాగుతున్నారని మండిపడ్డారు. ఆయన ఎందుకు రాజీనామా చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం సప్తాగ్రామ్‌లో ఎన్నికల ప్రచారం మమతా బెనర్జీ మాట్లాడారు. గవర్నర్ పదవిలో ఆనంద బోసు కొనసాగినంత కాలం తాను రాజ్‌భవన్‌లో అడుగుపెట్టబోనని తేల్చిచెప్పారు. ఒకవేళ గవర్నర్‌ను కలవాలనుకుంటే వీధుల్లోనే కలుస్తానని అన్నారు. మహిళలపై వేధింపులకు గవర్నర్ సమాధానం చెప్పాలన్నారు. గత నెల 24న, ఈ నెల 2న గవర్నర్ ఆనంద బోసు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ మహిళా ఉద్యోగి గతవారం కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను తప్పు చేయలేదని గవర్నర్ అన్నారు. పూర్తి వీడియోలను గవర్నర్ బహిర్గతం చేయలేదని మమత ఆరోపించారు.

అఫ్గాన్‌లో ఆకస్మిక వరదలు..

300 మందికి పైగా మృతి

ఇస్లామాబాద్: అఫ్గానిస్తాన్ ఉత్తరప్రాంతంలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాలు, వరదలతో 300 మందికి పైగా ప్రజలు మృతి చెందినట్లు ఐరాస ఆహారం విభాగం తెలిపింది. వెయ్యి వరకు నివాసాలు ధ్వంసం కాగా వందల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారని పేర్కొంది. బాధితులకు ఆహారం అందజేస్తున్నట్లు శనివారం తెలిపింది. బఘ్లాన్, బాదాక్షాన్, ఘోర్, హెరాట్, టఖార్ ప్రావిన్స్‌ల్లో ఎక్కువ నష్టం సంభవించినట్లు తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. బఘ్లాన్‌లో 131 మంది, టఖార్‌లో 20 మంది మరణించారని వెల్లడించింది. డజన్ల కొద్దీ గల్లంతయ్యారని కూడా తెలిపింది. బఘ్లాన్‌లో వరదల్లో చిక్కుకుపోయిన వారిని వైమానిక దళం సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోందని తెలిపింది. 100 మందికి పైగా క్షతగాత్రులను సైనిక ఆస్పత్రులకు తరలించినట్లు రక్షణ శాఖ వివరించింది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 12 । మే । 2024



చారిత్రక పురి.. అభివృద్ధే గురి
మేజర్ పంచాయతీగా ఉన్న కొండపల్లి 2021లో మునిసిపాలిటీగా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. ▸8లో



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.



	కనిష్ఠం	గరిష్ఠం
మచిలీపట్నం	29	36
గుడివాడ	28	38
నందిగామ	27	37.9
జగ్గయ్యపేట	28	38

న్యూస్‌రీల్

దుర్గగుడికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానం, ఆలయ బంగారు తాపడం పనులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు శనివారం రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్ ఎర్రామంజిల్‌కు చెందిన బండారు విశ్వనాథ్ కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఈ సందర్భంగా నిత్యాన్నదానానికి రూ. లక్ష, బంగారు తాపడం పనులకు మరో రూ. లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేసింది. విజయవాడ కరెన్సీ నగర్‌కు చెందిన చిటమట కనకాంబరం పేరిట సి. ఏడుకొండలు నిత్యాన్నదానానికి రూ. 1,00,116 విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

ఉద్యోగులకు మెరుగైన సేవలు




రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): విజయవాడ డివిజన్ పర్సనల్ బ్రాంచ్ అధికారుల వినూత్న కార్యక్రమాలతో రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అత్యుత్తమ సేవలు అందుతున్నాయని విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ పేర్కొన్నారు. పర్సనల్ బ్రాంచ్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'స్ట్రాటజిక్ వింగ్'ను డీఆర్ఎం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో పర్సనల్ బ్రాంచ్ విభాగం కొత్తగా స్ట్రాటజిక్ వింగ్ ఏర్పాటు చేసిందన్నారు. అందులో ముఖ్యంగా కారుణ్య నియామకాలు, మెడికల్ డీకేటగరైజ్డ్ ఉద్యోగుల స్క్రీనింగ్, సెలక్షన్స్, సెకండరీ ఫ్యామిలీ పెన్షన్ తదితర కీలకమైన సమస్యలపై ఈ వింగ్ ప్రత్యేకంగా దృష్టిపెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందన్నారు. సీనియర్ డీపీఓ కట్టా ఆనంద్, పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేద సంస్కృతిని పరిరక్షించుకోవాలి



విజయవాడ కల్చరల్: వేద సంస్కృతిని పరిరక్షించుకోవాలని వేద పండితులు విష్ణుభొట్ల లక్ష్మీనారాయణ సలక్షణ ఘనపాటి అన్నారు. కృష్ణామండల వేద విద్వత్ ప్రవర్థక సభ ఆధ్వర్యంలో లబ్బీపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 76 వార్షిక వేద సభలు, వేద విద్యార్థులకు పరీక్షలను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సర్వవేదాలకు ఆధారభూతమైనవి మన వేదాలుగా అభివర్ణించారు. 76ఏళ్లుగా వేద సభలను నిర్వహిస్తున్న నిర్వాహకుల కృషిని ఆయన అభినందించారు. కృష్ణామండల వేద విద్వత్ ప్రవర్థక సభ ఇచ్చే పట్టాకు జాతీయ స్థాయి గుర్తింపు ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఘనాపాటీలు క్రమాపాటీలు నాలుగు వేదాలను పఠించారు. చర్చాగోష్ఠులను నిర్వహించారు. 125 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వేద సభల నిర్వాహకులు మాగంటి వేణుగోపాల్, మద్దూరి యజ్ఞనారాయణ వాజపేయ సోమయాజి, మేనేజర్ శర్మ పర్యవేక్షించారు.

మూతపడిన మద్యం దుకాణాలు



నందిగామ: సార్వత్రిక ఎన్నికల్లో ఈనెల 13న పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలు మూతపడ్డాయి. అధికారులు శనివారం సాయంత్రం ఆయా మద్యం దుకాణాలకు తాళం వేసి సీల్ వేశారు. తిరిగి పోలింగ్ తర్వాత తెరచుకోనున్నాయి.

ప్రచార పర్వం



ఆత్మీయ అభివాదం.. వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. శనివారం వాంబే కాలనీలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



అభివృద్ధికి ఓటేయండి.. వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి దేవినేని అవినాష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం గుణదల ప్రాంతంలో జరిగిన రోడ్ షోలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



ఆదరించండి.. అండగా ఉంటా.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. శనివారం ఎంపీ అభ్యర్థి కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేతతో కలసి వించిపేట నైజాంగేటు సెంటర్ నుంచి చేసిన రోడ్ షోలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. - వించిపేట

పోలింగ్‌కు పక్కా ఏర్పాట్లు

ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీరావు



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు, చిత్రంలో సీపీ రామకృష్ణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో, ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. నగరంలోని ఎన్నికల మీడియా కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ పోలింగ్‌కు చేసిన ఏర్పాట్లను వివరించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌కు సంబంధించి జిల్లాలోని 1,792 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలింగ్ పార్టీల ఏర్పాటుతో పాటు నియోజకవర్గాల వారీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఈవీఎం, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను ఆదివారం పంపిణీ చేస్తామన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి కొరత లేదని, 13 వేల మందికి పైగా సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు జీపీఎస్ అనుసంధానం చేసిన 459 వాహనాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. 176 సెక్టార్ల పరిధిలోని 186 రూట్లను ఏర్పాటు చేశామని.. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకల్లా పోలింగ్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. సాయంత్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగే అవకాశం ఉన్న కేంద్రాల వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో మొదట పార్లమెంటు నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఉంటాయన్నారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో 17 మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 20 మంది పోటీలో నిలవడంతో ఆయా చోట్ల రెండు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించనున్నట్లు తెలిపారు.

16లక్షల మందికి వీఐఎస్ పంపిణీ..

జిల్లాలో 17.04లక్షల ఓటర్లు ఉన్నారని, వీరిలో 16.86 లక్షల మందికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్)లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాల వల్ల వీఐఎస్ పంపిణీ జరగని వారి సమాచారంతో ఏఎస్‌డీ (ఆబ్సెంటీ, షిఫ్టెడ్, ఎక్స్‌పైర్డ్, డూప్లికేట్) జాబితాలను పోలింగ్ స్టేషన్ల వారీగా తయారు చేస్తున్నామన్నారు.

పటిష్ట ఏర్పాట్లు..

జిల్లాలో పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. గుర్తించిన పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 65-70 శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందన్నారు. ఈవీఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల సమయంలో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామని, సెక్టార్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ)లతో పాటు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు చొప్పున బెల్ ఇంజినీర్లు అందుబాటులో ఉంటారన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లు సిద్ధం..

పోలింగ్ పూర్తయిన అనంతరం జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ జరిగిన చోటే రిసెప్షన్ కేంద్రాలు ఉంటాయని.. అక్కడి ఇంటర్మీడియెట్ స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఈవీఎంలను భద్రపరుస్తామని కలెక్టర్ చెప్పారు. అదే విధంగా విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి నోవా, నిమ్రా కళాశాలల్లో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. నోవా, నిమ్రా కళాశాలల్లో 27 స్ట్రాంగ్ రూమ్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

జిల్లాలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ కార్యాచరణను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో 144 సెక్షన్ అమలుతో పాటు అన్ని లిక్కర్ దుకాణాలు మూసివేసి ఉంటాయన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 332 లొకేషన్స్‌ను క్రిటికల్‌గా గుర్తించామని, అదే విధంగా 267 లొకేషన్లను శాంతిభద్రతల పరంగా క్రిటికల్‌గా గుర్తించామన్నారు. ఈ ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, నాగాలాండ్ స్పెషల్ పోలీస్ తదితర సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. 400 వరకు స్ట్రైకింగ్ ఫోర్స్ పనిచేయనున్నట్లు తెలిపారు. 5 వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది, 13 కంపెనీల ఆర్మ్‌డ్ ఫోర్స్‌తో పాటు 1,300 మంది ఎన్ఎస్ఎస్, 100 మంది ఎన్‌సీసీ వలంటీర్లు కూడా సేవలందించనున్నట్లు వివరించారు.

సికింద్రాబాద్-విశాఖ మధ్య ప్రత్యేక రైలు



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): వేసవి సెలవుల్లో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు, విజయవాడ మీదుగా సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైలును నడపనున్నట్లు విజయవాడ డివిజన్ పీఆర్ఓ నుస్రత్ మండ్రుపక్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక రైలు (07097) ఈ నెల 12న ఆదివారం రాత్రి 7.45 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి, మధ్య రాత్రి 12.38 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరిగి రాత్రి 12.40 గంటలకు బయలుదేరి, సోమవారం ఉదయం 5.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07098) 13న సోమవారం రాత్రి 7.50 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి, మధ్య రాత్రి 1 గంటకు విజయవాడ చేరుకుంటుంది. తిరిగి 1.05కి బయలుదేరి, మంగళవారం ఉదయం 8.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్‌లలో ఆగుతుంది.

ముగిసిన ప్రచారం.. ప్రలోభాలు ఆరంభం

సాక్షి ప్రతినిధి, విజయవాడ: మైకులు మూగబోయాయి. శనివారం సాయంత్రం సరిగ్గా 6గంటలకు ఎన్నికల ప్రచారం సమాప్తమైంది. ప్రధాన పార్టీల అధినేతలు, అభ్యర్థులు ప్రచారాలతో హోరెత్తించారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక సమరంలో ప్రధాన ఘట్టం పోలింగ్‌కు సమయం ఆసన్నమవడంతో అంతటా టెన్షన్ వాతావరణం ఉంది. ఈ క్రమంలో కొంతమంది అభ్యర్థులు ప్రలోభాల పర్వానికి తెర తీశారు. సుమారు 58 రోజుల పాటు ప్రజల్లో ఉంటూ ఓటర్లను ఆకర్షించేందుకు అనేక పాట్లు పడిన అభ్యర్థులు తాము గెలిస్తే చేసేది ఏమిటో చెప్పుకోలేక డబ్బులతో ఎన్నికల్లో గట్టెక్కాలని ప్రలోభాల వల విసురుతున్నారు. అందుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. మొత్తం ఓటర్లలో 70 శాతం మందికి పైగా డబ్బు పంచేందుకు నిర్ణయించుకున్నారని సమాచారం. కొంత మంది శుక్రవారం నుంచే డబ్బు పంపిణీ ప్రారంభించి 50 శాతం పూర్తి చేసుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కొంత మంది అభ్యర్థులు ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.3 వరకు నగదు పంపిణీ చేస్తున్నారని సమాచారం. డబ్బు పంపిణీలో కొంత మంది ఎన్ఆర్ఐలు కీలకంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

మైలవరం ఎన్నికల పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్ సింగ్ బాలి

భవానీపురం(విజయవాడపశ్చిమ): మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి పేర్కొన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల మైక్రో అబ్జర్వర్ల పరిచయం, అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ సింగ్ బాలి మాట్లాడుతూ.. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ సమయం కన్నా 90 నిముషాల ముందుగానే అక్కడికి చేరుకోవాలని సూచించారు. మాక్ పోలింగ్‌ను అబ్జర్వ్ చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో శాంతియుతంగా పోలింగ్ నిర్వహించటంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించాలని, పోలింగ్ సమయంలో ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే ఆర్వో లేదా పరిశీలకులను గానీ తెలియజేయాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత రిపోర్ట్‌ను తప్పనిసరిగా నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్ల నోడల్ ఆఫీసర్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ సుమన్, ఎల్‌డీఎం ప్రియాంక పాల్గొన్నారు.

పద్మశాలీలకు అండగా వైఎస్ జగన్ ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ చేనేత విభాగ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ వానపల్లి త్రిమూర్తులు



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలోని పద్మశాలి కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చి అండగా నిలిచిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ వానపల్లి త్రిమూర్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మశాలి చేనేత కుటుంబాలకు రెండు ఎమ్మెల్సీలను కేటాయించి గౌరవించారని తెలిపారు. పోతుల సునీత, మురుగుడు హనుమంతరావులు ఎమ్మెల్సీలుగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే మంగళగిరి సీటును చేనేత కుటుంబానికి చెందిన మురుగుడు లావణ్యకు, ఎమ్మిగనూరు సీటును బుట్టా రేణుకకు ఇచ్చారన్నారు. ఐదు బీసీ కార్పొరేషన్ల చైర్మన్లుగా ఆప్కో, పద్మశాలి, దేవంగ, తొగట, సాలికుర్ని, సాలి కార్పొరేషన్లను ఇచ్చి గౌరవించారని తెలిపారు. చేనేత కులాలను రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఇవ్వటమే కాకుండా ఆయా వర్గాలకు ఐదేళ్లలో రూ.3,706 కోట్ల కోట్లు ఖర్చు చేశారన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏటా 24 వేల రూపాయలు చొప్పున ఐదేళ్లలో ఇప్పటికే 1.20 లక్షల రూపాయలు అందించారని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి..

ఆప్కోకు గత ప్రభుత్వ పాత బకాయిలు రూ.103 కోట్లతో సహా మరో రూ.468 కోట్లు ఇప్పటికే చెల్లించారని చెప్పారు. మంగళగిరి, వెంకటగిరి, చీరాలలో చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేసి ఎంతో మంది చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించారన్నారు. ప్రతి చేనేత కుటుంబానికి వర్క్ అండ్ హౌస్‌గా ఇల్లు నిర్మించుకోవడానికి సహకరించి రాష్ట్రంలో ఉన్న ప్రతి పద్మశాలి చేనేత సంఘీయునికి అండగా నిలిచారని వివరించారు. ఐదేళ్లలో అడుగడుగునా పద్మశాలీలకు అండగా నిలిచిన వైఎస్ జగన్ ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ అభ్యర్థులందరినీ అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

రాష్ట్ర అభివృద్ధిపై విద్యార్థులు దృష్టి సారించాలి

రాష్ట్ర జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ శివశంకరరావు



తాడేపల్లి రూరల్: విద్యార్థులు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని, తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు మన రాష్ట్రంలో లభిస్తాయని రాష్ట్ర జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ బి. శివశంకరరావు అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ శనివారం నిర్వహించిన డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిపై ఆలోచించాలన్నారు. సాంకేతిక విద్యావిధానంలో సృజనాత్మకత, పరిశోధనా సరళి అవసరమని, నాణ్యమైన విద్యావిధానం విద్యార్థులకు అందుబాటులో ఉండటం సంతోషకరమన్నారు. కేఎల్‌యూలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, ప్రపంచస్థాయి మౌలిక వసతులు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ మాట్లాడుతూ గత 43ఏళ్లుగా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి దేశ విదేశాల్లో స్థిర పడ్డారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో 4,000, అంతర్జాతీయ స్థాయిలో 26, ఇంటర్న్‌షిప్‌లు 29 మంది ఉద్యోగాలు సాధించారని వివరించారు. డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు నమోదైన అత్యధిక ప్యాకేజీ వార్షిక జీతం రూ.33.15 లక్షలుగా వివరించారు. ఉద్యోగ కల్పన డీన్ డాక్టర్ ఎస్‌బీవీ ప్రసాద్ మాట్లాడుతూ 2005 నుంచి 18ఏళ్లుగా వందశాతం ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నామని, ప్రతి ఒక్క విద్యార్థికి ప్లేస్‌మెంట్ వచ్చేలా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విల్‌శ్రీ గ్రూప్ చైర్మన్ ఎం.డి. విల్లియం కేర్ మానికొండ మాట్లాడుతూ కేఎల్‌యూలో అధునాతన లేబొరేటరీలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత అవకాశాలు లభించేలా వర్సిటీ అధ్యాపకులు కృషి చేయడం అభినందనీయన్నారు. అనంతరం యూనివర్సిటీ వీసీ, తదితరులు రాష్ట్ర జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ బి.శివశంకరరావును ఘనంగా సత్కరించారు. ప్రొ వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్టూడెంట్స్ ప్రొగ్రెషన్ నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ప్లేస్‌మెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ఎస్.బి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





ఓట్ల పండుగకు పయనం

సాధారణంగా సంక్రాంతి పండుగకు పట్టణ ప్రాంతంలోని వారంతా పల్లె బాట పడుతుంటారు. కానీ ఈ ఏడాది ఓట్ల పండుగ రావడంతో పట్టణాలు, నగరాల్లో స్థిరపడిన వారంతా సొంతూరి బాట పట్టారు. ఐదేళ్లకు ఓసారి వచ్చే ఈ ఓట్ల పండుగ మే13న కావడంతో ఆరోజు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పయనమయ్యారు. దీంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిక్కిరిశాయి. శనివారం ప్రయాణికులతో కిటకిటలాడిన విజయవాడ బస్టాండ్ లోపలి దృశ్యాలను చిత్రాల్లో చూడొచ్చు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

క్లుప్తంగా

2,400 మద్యం బాటిళ్ల స్వాధీనం



వెల్లంకి(వీరులపాడు): మద్యం అక్రమ రవాణాకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని వెల్లంకి గ్రామ సమీపంలోని ఎర్రగుట్ట వద్ద అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిళ్లను శనివారం ఎస్‌ఈబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం అక్రమంగా నిల్వ చేశారనే సమాచారం రావటంతో సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. మొత్తం రూ.3.50 లక్షల విలువ చేసే 50 కేసుల్లో 2,400 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిర్మానుష్య ప్రదేశంలో ఉన్నాయని అక్కడ ఎవరూ లేకపోవటంతో దర్యాప్తు చేస్తున్నామన్నారు. దాడిలో ఎస్‌ఐ నాగేంద్రకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. పట్టుబడిన మద్యం టీడీపీ నాయకులకు చెందినదిగా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో కావటంతో ఓటర్లకు పంచేందుకు తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



కురుమద్దాలి(పామర్రు): విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై కురుమద్దాలి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి బల్లిపర్రు గ్రామానికి చెందిన కలపాల చంద్(24), బి.నాగేశ్వరరావులు తమ బైక్‌పై కురుమద్దాలి గ్రామానికి జాతీయ రహదారిపై వెళ్తున్నారు. ఈ క్రమంలో కురుమద్దాలి వద్దకు రాగానే బైక్ లారీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో చంద్ రోడ్డుపై పడిపోవడంతో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక వ్యక్తి నాగేశ్వరరావుకు గాయాలు అవ్వడంతో మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పామర్రు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

డివైడర్‌ను ఢీ కొన్న కారు.. వ్యక్తి మృతి

గౌరవరం(జగ్గయ్యపేట): డివైడర్‌ను కారు ఢీ కొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గౌరవరం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన రెడ్డి సాయిప్రసాద్(58) తన ముగ్గురు కుటుంబ సభ్యులతో కలిసి ఏలూరు ఫంక్షన్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా గ్రామంలోని జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా కారు పంచర్ అయ్యింది. దీంతో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న ప్రసాద్ కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారు. చిల్లకల్లు ఎస్‌ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చారిత్రక పురి.. అభివృద్ధే గురి

ఐదేళ్లలో మారిన కొండపల్లి రూపురేఖలు

- 2021లో పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా రూపాంతరం
- దాదాపు రూ.80.16 కోట్లతో అభివృద్ధి పనులు
- మరో రూ. 207.35 కోట్లతో 67,515 మందికి సంక్షేమం
- విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట



కొండపల్లిలోని రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల భవనం



కొండపల్లి బొమ్మల కళాకారులకు నిర్మించిన నూతన శిక్షణ భవనం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): దాదాపు 700 ఏళ్ల చరిత్ర కలిగి కొండపల్లి ప్రస్తుతం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోంది. 1956 నుంచి 2020 వరకు మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న కొండపల్లిని.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 2021 జనవరిలో ఇబ్రహీంపట్నం, కొండపల్లి జంట గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా ఏర్పాటు చేశారు. చరిత్రకు ఆనవాళ్లుగా కొండపల్లి ఖిల్లా, బొమ్మల పరిశ్రమ, విద్యుత్ వెలుగులు విరజిమ్మే నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్, కొండపల్లి ఇండస్ట్రియల్ డెవలప్ ఏరియా(ఐడీఏ) ఆప్మెల్ సంస్థ, దూరదర్శన్ కేంద్రం, రైల్వే స్లీపర్ల తయారీ సంస్థ, పట్టణ ఒడ్డున కృష్ణమ్మ పరవళ్లు ఈ ప్రాంతానికి తలమానికంగా నిలిచాయి. గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని కొండపల్లి.. ఈ ఐదేళ్లలో ప్రగతి పథాన పయనిస్తోంది.

విద్య, వైద్యం అద్భుతః..

ఐదేళ్ల కాలంలో విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. ఇప్పటికే రెండు పీహెచ్‌సీలు ఉన్న కొండపల్లిలో ప్రతి 30 వేల జనాభాకు ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం చొప్పున ఒక్కొక్కటి రూ.96.50 లక్షల చొప్పున రూ.1.93కోట్లతో రెండు అర్బన్ యూపీహెచ్‌సీలు నిర్మించింది. రూ.2 కోట్లతో బొమ్మల పరిశ్రమ అభివృద్ధి, ఎన్టీటీపీఎస్, ఐడీఏలో పనిచేసే అసంఘటిత కార్మికుల ఆరోగ్య ప్రయోజనాల కోసం రూ.54 లక్షలతో ఈఎస్‌ఐ వైద్యశాల నిర్మించింది. నాడు – నేడు పథకంలో రూ.6 కోట్లతో 14 పాఠశాలలు, ఏపీ గిరిజన గురుకుల బాలికల సంక్షేమ హాస్టల్, బీసీ గురుకుల సంక్షేమ బాలుర హాస్టల్ అభివృద్ధి చేశారు. జెడ్పీ బాలికల పాఠశాలలో జూనియర్ కళాశాల మంజూరు చేసి అదనపు గదులు నిర్మించింది. పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియాన్ని చేరువ చేసింది.

చేరువైన పాలన..

73,580 మంది జనాభా కలిగిన కొండపల్లిలో పరిపాలనా సౌలభ్యం కోసం 10 వార్డు సచివాలయాలు నిర్మించారు. 340 మంది వలంటీర్లు, 90 మంది సచివాలయ ఉద్యోగుల ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయి. ఐదేళ్లలో ప్రజల నుంచి 31,357 అర్జీలు స్వీకరించి 28,186 అర్జీలు పరిష్కరించారు. అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపునేస్తం, లానేస్తం, తదితర పథకాలు 73,580 మంది జనాభాలో 67,515 మందికి రూ.207.35 కోట్లు నగదు డీబీటీ ద్వారా అందాయి.

రూ.80.16 కోట్లతో అభివృద్ధి పనులు..

- గత ఐదేళ్లలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా విడుదలైన రూ.80.16 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.
- ఎస్సీ సబ్‌ప్లాన్ రూ.75 లక్షలతో ఆర్సీఎం కాలనీలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేశారు.
- ప్రభుత్వ నిధులు రూ.4 కోట్లతో 10 నూతన సచివాలయాలు నిర్మించారు. 14, 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్ రూ.10.70 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు జరిగాయి.
- ప్రభుత్వ నిధులు రూ.1.50 కోట్లతో పైప్‌లైన్ ఆధునికీకరణ పనులు జరిగాయి.
- అమృత్ 0.2 నిధులు రూ.1.45కోట్లతో గజరాజు చెరువు, రూ.1.93 కోట్లతో రెండు వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, రూ.కోటితో 4 కమ్యూనిటీ భవనాలు నిర్మించారు.
- నాడు – నేడు పథకం నుంచి రూ.6 కోట్లతో 14 పాఠశాలలు, బాలికలు, బాలుర హాస్టల్స్ అభివృద్ధి చేశారు.
- రూ.54 లక్షలతో ఈఎస్‌ఐ వైద్యశాల నూతన భవన నిర్మాణం చేశారు.
- జగనన్న కాలనీల్లో రూ.1.50 కోట్లతో విద్యుత్ సదుపాయం కల్పించారు. 3,120 మందికి స్థలాలు కేటాయించగా, ఇళ్లు పూర్తి చేసిన 2,709 మందికి రూ.48.79 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది.
- ఇవికాక మరో రూ.63 కోట్లతో ఇంటింటికీ తాగునీటి పథకం పనులు టెండర్ దశలో ఉన్నాయి.

ఐదేళ్లలో రెట్టింపు అభివృద్ధి..



రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కొండపల్లి రూపురేఖలు మారాయి. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు ఉచితంగా పొందగలుగుతున్నారు. రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సదుపాయం మెరుగైంది. మరో ఐదేళ్లు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నా.

– డి.మల్లికార్జునరావు, స్థానికుడు, ఇబ్రహీంపట్నం

విద్య, వైద్య రంగాల్లో మార్పులు..



కొండపల్లి మునిసిపాలిటీ అయ్యాక విద్య వైద్య రంగాలు మెరుగుపడ్డాయి. రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక ఈఎస్‌ఐ వైద్యశాల నిర్మించారు. ఏ అనారోగ్య సమస్య వచ్చినా యూపీహెచ్‌సీల్లో వైద్య సేవలు, మెడికల్ టెస్ట్‌లు పక్కాగా నిర్వహిస్తున్నారు. నాడు – నేడులో భాగంగా చేసిన పాఠశాలల అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది.

– పచ్చిగోళ్ల పండు, స్థానికుడు, కొండపల్లి

విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్



వేమిరెడ్డిపల్లి(విస్సన్నపేట): విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. వేమిరెడ్డిపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామిదాసు విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల్లో విశ్వసనీయతను సంపాదించారన్నారు. స్థానికుడినైన తనను, కేశినేని శ్రీనివాస్ (నాని)ని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ పంతంగి విజయకుమారి, ఎంపీటీసీ వి.సత్యనారాయణచారి, సొసైటీ అధ్యక్షుడు రాయల వెంకట సత్యనారాయణ, స్థానిక నాయకులు నెక్కళపు సుబ్బారావు, నెక్కళపు శివయ్య, సూరా వెంకట్రామయ్య, రాష్ట్ర ఎస్టీ నాయకుడు భూక్యా రాము పాల్గొన్నారు.

మినీ లారీ ఢీ కొని వ్యక్తి మృతి

నందిగామ: జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నందిగామ మండలంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం నందిగామ మండలం అంబారుపేట గ్రామానికి చెందిన తోడేటి పెద్ద శేషగిరి(58) బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ 65వ నంబర్ జాతీయ రహదారి దాటుతున్న సందర్భంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతున్న ఓ మినీ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన శేషగిరిని స్థానికులు అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను సేకరిస్తున్నామని సీఐ హనీష్ తెలిపారు.

పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన



పామర్రులో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

పామర్రు: సాధారణ ఎన్నికల సందర్భంగా 77–పామర్రు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ శనివారం రాత్రి పరిశీలించారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆర్వో బి.శ్రీదేవి తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఆదివారం ఉదయం ఆయా అసెంబ్లీ నియోజవర్గాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వచ్చి పోలింగ్ మెటీరియల్ తీసుకుని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తారని చెప్పారు. పామర్రు నియోజకవర్గంలో 238 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రూట్లు, పోలింగ్ కేంద్రాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ సకాలంలో జరగాలని, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ఆహారం, కనీస వసతులు కల్పించాలని రిటర్నింగ్ అధికారికి కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పామర్రు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బూసి శ్రీదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల బందోబస్తుకు సంసిద్ధం

- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ అస్మి



కోనేరుసెంటర్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల బందోబస్తుకు పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు. అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఎవరైనా వ్యవహరిస్తే అటువంటి అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికలను పురస్కరించుకుని శనివారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో ఇప్పటికే ప్రత్యేక బలగాలు విధుల్లో ఉన్నాయన్నారు. జిల్లా పోలీసులతో పాటు మిలటరీ బలగాలు, రిటైర్డ్ పోలీసు అధికారులు, ఎక్స్ సర్వీస్‌మెన్‌ల సేవలను వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 2,611 కేసులు నమోదు చేసి, 10,026 మందిని బైండోవర్ చేశామన్నారు. 51 మందిపై నాన్ బెయిలబుల్ వారెంట్‌లు అమలు చేశామని తెలిపారు. జిల్లాలో 1686 పోలింగ్ కేంద్రాలు ఉండగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నగదు, మద్యం, ఇతర సామగ్రి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి..

జిల్లాలో 2,172 మంది సిబ్బందిలో 2,064 మంది పోలీసులు పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎస్పీ తెలిపారు. 160 లైసెన్స్‌లు కలిగిన వ్యక్తుల నుంచి 133 ఆయుధాలను డిపాజిట్ చేశామని, మిగిలిన 27 బ్యాంకులు, ఇతర సెక్యూరిటీ ప్రాంతాల్లో ఉంచామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్నికల నియమావళిని ఉల్లంఘనపై 18 కేసులు నమోదు చేయటంతో పాటు రూ.7,23,17,075లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న రూ.94,30,467ల విలువైన మద్యాన్ని పట్టుకున్నామన్నారు. 464 కేజీల గంజాయితో పాటు రూ.1,69,93,843ల విలువ కలిగిన ఆభరణాలు, రూ.29,82,135ల ఖరీదు చేసే వివిధ రకాల వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తంగా 1,605 కేసులకు సంబంధించి రూ..10,56,90,810లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కును జిల్లా ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు

జూపూడి(ఇబ్రహీంపట్నం): ఇటీవలి కాలంలో వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరిన తురకా దుర్గారావు తన బంధువులు వారం తిరగకముందే ఆ పార్టీని వీడి సొంతగూడికి వచ్చేశారు. మైలవరం నియోజవకర్గ పార్టీ పరిశీలకులు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి, మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, దుర్గగుడి కమిటీ సభ్యుడు చింకా శ్రీనివాసరావు, కలతోటి కొండలరావు, బాణావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వం

సదా మీ సేవలో..



వైఎస్సార్ సీపీ గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నందివాడ మండలంలోని జనార్దనపురం(జొన్నపాడు) గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని కోరారు. – నందివాడ

అండగా ఉంటా..



వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు(కృష్ణమూర్తి) పల్లెతుమ్మలపాలెం, పాతేరు, పోలాటితిప్ప గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాలకు అండగా ఉంటానని.. అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. – కోనేరుసెంటర్


పామర్రులో ఫ్యాన్ జోరు



వైఎస్సార్ సీపీ పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ శనివారం చేపట్టిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి విశేషంగా స్పందన లభించింది. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభించిన భారీ బైక్ ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. – పామర్రు



ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేద్దాం- మన జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకువద్దాం



తూర్పు నియోజకవర్గ ఓటరు మహాశయులారా ఆలోచించండి

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గత **58 నెలల్లో రూ.673 కోట్ల** అభివృద్ధి పనులు జరిగాయి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, పార్కులు, రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఫ్లై ఓవర్లు, విద్యుత్ సబ్ స్టేషన్లు మరియు **రూ.924 కోట్లు** సంక్షేమ పథకాలు రూపంలో అందాయి.

అభివృద్ధి ఇలా రూ.673 కోట్లు

- రీటైనింగ్ వాల్ కి వెచ్చించిన మొత్తం రూ.370 కోట్లు
- కృష్ణమ్మ జల విహారం పార్క్ కోసం రూ.12.50 కోట్లు
- బెంజ్ సర్కిల్ రెండో ఫ్లై ఓవర్ రూ.110 కోట్లు
- మూడు సబ్ స్టేషన్లు రూ.21 కోట్లు
- మనబడి నాడు - నేడు రూ.20 కోట్లు
- మౌలిక సదుపాయాల కోసం కాలనీ ల్లో రూ.140 కోట్లు

- భ్రమరాంబపురంలో ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ - ప్రభుత్వాసుపత్రిలో నాడు - నేడు ద్వారా రూ. **170 కోట్లు**
- 19వ డివిజన్లో షాది ఖానా నిర్మాణం - సూపర్ స్పెషాలిటీ బ్లాక్ కు ఇచ్చినవి రూ. **30 కోట్లు**
- రెల్లీస్ కాలనీలో ఇళ్ళ పట్టాల పంపిణీ - ఇళ్ల స్థలాల **32,211** పంపిణీ కోసం రూ. **300 కోట్లు**
- అన్ని పేటల వారికి కలిపి రామలింగేశ్వర నగర్ లోని స్మశానవాటిక కోసం **80 లక్షల**తో అభివృద్ధి చేయటం జరిగింది

గత 58 నెలలుగా నియోజకవర్గంలోని ప్రతి గడపను సందర్శించి ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న శ్రీ అవినాష్ దేవినేని గారికి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం... మరింత అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సాధించుకుందాం.

పథకం	లబ్ధిదారులు	పొందిన మొత్తం
వైయస్ఆర్ పింఛన్ కానుక	21596	375.47
వైయస్ఆర్ చేయూత	34661	కోట్లు
వైయస్ఆర్ ఆసరా	30602	64.99 కోట్లు
వైయస్ఆర్ సున్నా వడ్డీ	3869	119.17 కోట్లు
వైయస్ఆర్ బీమా	678	20.40 కోట్లు
జగనన్న తోడు	22443	6.39 కోట్లు
జగనన్న చేదోడు	9639	22.44 కోట్లు
వైయస్ఆర్ కళ్యాణ మస్తు	111	9.64 కోట్లు
అర్చకులు, ఇమామ్, పాస్టర్లు	30	83.25 లక్షలు
వైయస్ఆర్ కాపు నేస్తం	7651	36 లక్షలు
వైయస్ఆర్ ఈబీసీ నేస్తం	4256	11.48 కోట్లు
వైయస్ఆర్ లా నేస్తం	125	6.39 కోట్లు
వైయస్ఆర్ నేతన్న నేస్తం	5	1.50 కోట్లు
వైయస్ఆర్ వాహనమిత్ర	7485	1.20 లక్షలు
జగనన్న అమ్మ ఒడి	20235	7.49 కోట్లు
జగనన్న విద్యాదీవెన	16294	28.33 కోట్లు
జగనన్న వసతిదీవెన	18430	27.09 కోట్లు
వైయస్ఆర్ మత్స్య కార భరోసా	114	17.85 కోట్లు
విద్యార్థులకు ట్యాబ్ లు	2515	11.40 లక్షలు
వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ	32189	8.30 కోట్లు
ఆరోగ్య ఆసరా	2478	67.78 కోట్లు
సీఎంఆర్ఎఫ్ / ఎల్ఓసి	327	1.22 కోట్లు

మొత్తం 900.38 కోట్లు

అవినాష్ దేవినేని అనే నేను

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే

2వ డివిజన్
- లూర్ధ్ నగర్ బెత్లహం నగర్ నుండి వచ్చే వర్షపు నీటి మరియు మురికి నీటి సమస్య నుండి కుమ్మరి బజారుకు శాశ్వత పరిష్కారం కల్పిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ఇల్లు పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.
- కార్మిక నగర్ ప్రాంతంలో ఉన్న లైబ్రరీని అభివృద్ధి చేస్తాము.
- యారం వారి వీధిలో గల అంబేద్కర్ భవన్ కు అన్ని హంగులతో అభివృద్ధి చేస్తాము.

3వ డివిజన్
- డివిజన్ ప్రాంతంలోని పంట కాలువ సమస్యను పరిష్కరిస్తాము.
- రజకుల చెరువు పరిధిలో ఉన్న ఇళ్ళ పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.
- ESI హాస్పిటల్ మరియు పులికట్ట ప్రాంతంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాము.
- కొండ ప్రాంతంలో ఉన్న ఇళ్ళ పట్టాలను రెగ్యులర్ చేయిస్తాము.
- గుణదల కొండ ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తాము.

4వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలను అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న పార్కులు మొత్తం అభివృద్ధి చేసి లైట్లు వేయిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను పరిష్కరిస్తాము.

5వ డివిజన్
- క్రీస్తు రాజపురం కొండపైన మంచినీళ్ళ ట్యాంక్ కట్టిస్తాము.
- 5వ డివిజన్ లోని కొండ ప్రాంతం అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ఇల్లు పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.

6వ డివిజన్
- 6వ డివిజన్ లోని కొండ ప్రాంతం అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ఇళ్ళ పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.

7వ డివిజన్
- 7వ డివిజన్ లోని కొండ ప్రాంతం మొత్తం అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.

8వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న మంచినీళ్ళ పైప్ లైన్లు పునరుద్ధరిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- ఇబ్రాయిల్ పేట ప్రాంతంలో కరెంటు సదుపాయం కల్పిస్తాము.

9వ డివిజన్
- డివిజన్ పరిధిలో కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

10వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ ప్రాంతంలో ఉన్న వాసవి నగర్ రోడ్డు ను తార్ రోడ్డుగా వేయిస్తాము.

11వ డివిజన్
- డ్వాక్రా మహిళల మీటింగ్ కొరకు గది ఏర్పాటు చేయిస్తాము.
- APIIC కాలనీ & P&T కాలనీ ప్రాంతంలో వర్షం నీళ్లు నిలవకుండా తగు చర్యలు తీసుకుంటాము.

12వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో అవసరమైన ప్రతిచోట మంచినీళ్ల పైప్ లైన్లు వేయిస్తాము.
- డ్రైనేజ్ లోడ్ ఎక్కువ ఉన్నచోట కొత్త డ్రైనేజ్ పైప్ లైన్లు వేయిస్తాము.

13వ డివిజన్
- డివిజన్ పరిధిలో జిమ్స్ సౌకర్యం కల్పిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్ల మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

14వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో అవసరమైన ప్రతిచోట మంచినీళ్ల పైప్ లైన్లు వేయిస్తాము.
- దర్శిపేట ప్రాంతం నుండి చేపల మార్కెట్ వరకు కొత్త స్టోమ్ వాటర్ డ్రైన్స్ కట్టిస్తాము.

15వ డివిజన్
- డివిజన్ పరిధిలో నూతన హైస్కూల్ నిర్మిస్తాము.
- రామలింగేశ్వర్ నగర్ లోని గాంధీ కాలనీ నుండి గాయత్రి రోడ్డు వరకు కింద ప్రాంతంలో నివసిస్తున్న బీఫామ్ పట్టాదారులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.
- దేవుడి మాన్యంలో వెంకటేశ్వర స్వామి గుడి మరియు కళ్యాణ మండపం కట్టిస్తాము.

16వ డివిజన్
- సత్యనారాయణ నగర్ ప్రాంతంలో మంచినీళ్ల సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

17వ డివిజన్
- డివిజన్ ప్రాంతంలో ఉర్దూ స్కూల్ కట్టిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

18వ డివిజన్
- రాణి గారి తోట గుడ్ మార్నింగ్ టీ స్టాల్ ప్రాంతంలో అండర్ పాస్ వేయిస్తాము.


19వ డివిజన్
- పకీర్ గూడెం ప్రాంతంలో డ్వాక్రా సంఘం సభ్యుల మీటింగ్ కొరకు రూమ్ కట్టిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ ప్రాంతంలో కమ్యూనిటీ రూమ్ కట్టించి పేవర్ బ్లాక్ వేయిస్తాము.

20వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ కు కొత్త బిల్డింగ్ కట్టిస్తాము.
- డివిజన్ ప్రాంతంలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.
- అమెరికన్ హాస్పిటల్ దగ్గర అండర్పాస్ వేయించి రెండవ వంతెన కట్టిస్తాము.
- కరకట్ట ప్రాంతంలో అవుట్ఫాల్ డ్రైన్స్ పునరుద్ధరిస్తాము.

21వ డివిజన్
- డివిజన్ ప్రాంతంలో కళ్యాణమండపం కట్టిస్తాము.
- డివిజన్ పరిధిలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.

22వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ధోబీ ఖానాలో రజకుల అవసరం మేరకు షెడ్ ఏర్పాటు చేస్తాము.





శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు
వైయస్సార్సీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి

AC:81/MCMC/2024 Certificate No. 53/2024

నమూనా బ్యాలెట్

1 అవినాష్ దేవినేని — నీలం రంగు బటన్

2.
3.
4.
5.
6.
7.
8.
9.
10.

1 అవినాష్ దేవినేని నమూనా బ్యాలెట్ లో 1వ నెంబర్

ఫ్యాను గుర్తుకే మన ఓటు

ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అవినాష్ దేవినేని గార్ని అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన



అవినాష్ దేవినేని

విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి యాదవ మహాసభ నేత పచ్చిపాల



జగ్గయ్యపేటఅర్బన్: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పచ్చిపాల నాగేశ్వరరావు వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయన శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సమక్షంలో చేరారు. ఉదయభాను ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పచ్చిపాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానాలు నచ్చి తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. పెనుగంచిప్రోలు దేవస్థానం చైర్మన్ పదవి, పేట మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కూడా యాదవ సామాజిక వర్గానికి ఇవ్వడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఉదయభాను ఇస్తున్న ప్రాధాన్యత స్ఫూర్తిదాయకం అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఈ విధంగా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కుంభం వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కోసూరి ప్రహ్లాద్, మండల బీసీ నాయకుడు మార్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా ఎన్నికల ప్రచారం



విజయవాడస్పోర్ట్స్: ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహించి విజయవాడ ప్రజల దృష్టిని ఆకర్షించాడీ యువకుడు. కృష్ణలంకకు చెందిన శివకుమార్ తన ద్విచక్ర వాహనాన్ని పూర్తిగా వైఎస్సార్‌సీపీ స్టిక్కర్లతో చుట్టేశాడు. ఆ పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను వాహనం ముందు అమర్చి వీధుల్లో చక్కర్లు కొడుతూ ప్రజల దృష్టిని ఆకర్షించాడు. వెల్డింగ్ వర్కర్‌గా జీవనం సాగిస్తున్న తాను సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితుడనై.. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకుని పార్టీ తరఫున స్వచ్ఛందంగా ప్రచారం చేసినట్లు శివకుమార్ చెప్పారు.

ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైద్య విప్లవం

- ఐదేళ్లలో ప్రభుత్వాస్పత్రుల్లో రెండు రెట్లు పెరిగిన రోగులు
- విజయవాడలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్, మచిలీపట్నంలో వైద్య కళాశాల
- నాడు-నేడుతో పీహెచ్‌సీల ఆధునికీకరణ, ఎన్‌క్యూఏసీ సర్టిఫికేషన్
- యూపీహెచ్‌సీలకు నూతన భవనాలు, ఆధునిక పరికరాలు
- ఫ్యామిలీ ఫిజీషియన్, ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్య సేవలు
- ప్రతి సచివాలయంలో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్
- పెద్ద ఎత్తున వైద్యులు, సిబ్బంది నియామకాలు
- ఉమ్మడి కృష్ణాలో ఐదేళ్లలో వైద్య రంగంలో జరిగిన వృద్ధిపై కథనం



విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్

మేజర్ అభివృద్ధి

బందరులో వైద్య కళాశాల : రూ.550 కోట్లు	విజయవాడ ఎస్ఎస్ బ్లాక్ : రూ.30 కోట్లు
పీహెచ్‌సీల ఆధునికీకరణకు : రూ.120 కోట్లు	యూపీహెచ్‌సీ నూతన భవనాలకు : రూ.25 కోట్లు

సిద్ధార్థ వైద్య కళాశాలల్లో నాడు-నేడు పనులకు : రూ.170 కోట్లు

లబ్బీపేట(విజయవాడతూర్పు): గడిచిన ఐదేళ్లలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు జరిగాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాస్పత్రుల వరకూ వాటి రూపురేఖలు మారిపోయాయి. అత్యాధునిక సౌకర్యాల కల్పనతో పాటు, వైద్యులు, సిబ్బంది నియామకాలు పెద్ద ఎత్తున జరిగాయి. ప్రభుత్వాస్పత్రికి వెళితే నాణ్యమైన వైద్యం అందుతుందని ప్రజలకు భరోసా కలిగింది. ఈ ఐదేళ్లలో ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య రెండు రెట్లు పెరగడమే అందుకు నిదర్శనం.

ఓపీ ఇలా.....

విజయవాడ జీజీహెచ్

2019- 1200(రోజుకు)

ప్రస్తుతం

-3500

విజయవాడలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్


సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌కు 2019లో రూ.30 కోట్లు విడుదల చేయడంతో నిర్మాణం పూర్తి చేసుకుంది. దీంతో పాటు ఎంఆర్ఐ స్కాన్, క్యాథ్‌ల్యాబ్, అడ్వాన్స్‌డ్ సీటీ స్కాన్ వంటి పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీంతో కార్డియాలజీ, న్యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, న్యూరోసర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్ సర్జరీ వంటి విభాగాల్లో సేవలు అందుబాటులోకి రాగా, గుండె సర్జరీలు కూడా నిర్వహిస్తున్నారు.

నాడు-నేడుతో ఆధునికీకరణ

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 90 పీహెచ్‌సీలు, 8 సీహెచ్‌సీలను నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించారు. మందులు పూర్తి స్థాయిలో ఉండేలా చూడటంతో పాటు, ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండేలా నియామకాలు చేపట్టారు. దీంతో పీహెచ్‌సీల్లో నాణ్యమైన వైద్య సేవలకు గాను ఉమ్మడి కృష్ణాలో 42 పీహెచ్‌సీలకు నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికేషన్‌లు లభించడం గమనార్హం. వాటిలో కృష్ణాలో 28, ఎన్టీఆర్ జిల్లాలో 12, ఏలూరు జిల్లాలో రెండు పీహెచ్‌సీలకు ఉన్నాయి. పీహెచ్‌సీల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకున్నారు.

దేశానికే ఆదర్శం ఫ్యామిలీ ఫిజీషియన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. నెలలో రెండు రోజులు మండలంలోని ఒక గ్రామంలో స్వయంగా వైద్యులు వెళ్లి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, మంచంలో ఉన్న రోగుల ఇంటికే వెళ్లి పరీక్షలు చేయడం, ఆరోగ్యశ్రీలో చికిత్స పొందిన రోగుల ఫాలో అప్ వంటి సేవలు అద్భుతంగా అందుతున్నాయి. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి వ్యాధులతో పాటు, గర్భిణులు బాలింతలు, చిన్నారులకు ఇది ఒక వరంలా మారింది. అంతే కాదు ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ద్వారా గ్రామాలకే స్పెషలిస్టు వైద్యులను పంపి పరీక్షలు చేయడం వైద్య రంగంలో ఒక సరికొత్త అధ్యాయంగా నిలుస్తుంది.



యూపీహెచ్‌సీలకు ఆధునిక హంగులు

ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో 63 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు ఉన్నాయి. ఒక్కో భవనానికి రూ.కోటి వెచ్చించి 19 యూపీహెచ్‌సీలకు నూతన భవనాలను నిర్మించారు. అన్ని యూపీహెచ్‌సీల్లో ఆధునిక వ్యాధి నిర్ధారణ పరికరాలను అందుబాటులోకి తేవడంతో పాటు, సిబ్బందిని నియమించారు. ఒక్కో యూపీహెచ్‌సీలో వైద్యుడితో పాటు, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్ , ఫార్మసిస్టు, లాస్ట్‌గ్రేడ్ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్నారు. వాటిలో 63 రకాల పరీక్షలు, 172 రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.



జి.కొండూరు మండలం కవులూరు విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద సేవలు అందిస్తున్న వైద్యులు(ఫైల్)



విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులోకి వచ్చిన ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రం

రూ.550 కోట్లతో వైద్య కళాశాల

ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక వైద్య కళాశాల ఏర్పాటులో భాగంగా మచిలీపట్నంలో రూ.550 కోట్లతో వైద్య కళాశాల ఏర్పాటు చేశారు. ఎన్ఎంసీ అనుమతి కూడా లభించడంతో 2023-24 విద్యా సంవత్సరంలో 150 ఎంబీబీఎస్ సీట్లకు అడ్మిషన్లు జరిగాయి. అక్కడి జిల్లా ఆస్పత్రిని బోధనాస్పత్రిగా మార్చి పెద్ద ఎత్తున సౌకర్యాలు కల్పించడమే కాకుండా, వైద్యుల నియామకాలు చేపట్టారు.

వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు

ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఒక వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. అందులో బీఎస్సీ నర్సింగ్ చదివిన వారిని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పేరుతో నియామకాలు చేపట్టారు. వారికి బేసిక్ లైఫ్ సపోర్టు విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రథమ చికిత్స ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఎవరికైనా అనారోగ్యం చేస్తే అక్కడికే వెళితే ప్రథమ చికిత్సతో పాటు పలు మందులు ఇస్తారు. అవసరమైన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిఫార్సు చేస్తారు. అవసరమైతే టెలి మెడిసిన్ విధానంలో చికిత్స చేస్తారు.

వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందింది



రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందింది. ప్రభుత్వాస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. సూపర్ స్పెషాలిటీ సేవలు సైతం అందిస్తుండటంతో పేద, మధ్యతరగతి రోగులు నాణ్యమైన సేవలు పొందగలుగుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ఏర్పాటు చేశారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా స్పెషలిస్టు వైద్యులను గ్రామాలకు పంపడం అద్భుతమైన కార్యక్రమం. రాష్ట్రంలో 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు చారిత్రాత్మకం.

-డాక్టర్ ఎంవి రెహమాన్, పూర్వ అధ్యక్షుడు , ఐఎంఏ, విజయవాడ

అభివృద్ధి పథంలో తిరువూరు



తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం



ప్రారంభానికి సిద్ధమైన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్

తిరువూరు: గత ఐదేళ్లలో తిరువూరు నగర పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు, పలు అభివృద్ధి పనులకు రూ.20 కోట్ల మేర నిధులను ప్రభుత్వం ఖర్చు చేసింది. పట్టణంలో రూ.80 లక్షల వ్యయంతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కా భవన నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. ఈ కేంద్రం ద్వారా పట్టణంలో 50వేల మందికి సత్వర వైద్యసేవలందించే అవకాశం ఉంది. ప్రస్తుత నగర పంచాయతీ పాలకవర్గం నిర్ణయం మేరకు ప్రజల దాహార్తి తీర్చడానికి విజయవాడ ఎంపీ ల్యాడ్స్ నుంచి ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) రూ.30 లక్షలు కేటాయించి 5 ట్యాంకర్లు, ట్రాక్టర్లను నగర పంచాయతీకి అప్పగించారు. మరో రూ.10లక్షలతో నగర పంచాయతీ ఒక ట్రాక్టరు, 3 ఇంజన్లను కొనుగోలు చేసింది. అన్ని వార్డుల్లో ప్రతిరోజూ ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందిస్తున్నారు.

గడపగడపకు నిధులతో సీసీ రహదారులు

తిరువూరు పట్టణంలోని అన్ని వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో రహదారులు అభివృద్ధి చేశారు. ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లను నిర్మించారు. పట్టణంలోని 10 వార్డు సచివాలయాల్లోనూ గడపగడపకు మన ప్రభుత్వం నిధులు ఖర్చు చేశారు. అన్ని వార్డుల్లో వీధిదీపాల ఏర్పాటుకు రూ.38 లక్షలతో విద్యుత్ స్తంభాలు వేశారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.1.69 కోట్లతో పైపులైన్ల మరమ్మతులు, కొత్త లైన్ల నిర్మాణం, వీధి దీపాలు కొనుగోలు చేశారు. మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల మరమ్మతులకు, పీటీ కొత్తూరు నుంచి పాత తిరువూరుకు పైపులైను నిర్మాణానికి రూ.25లక్షలు ఖర్చు చేశారు.



ఎంపీ నిధులతో కొనుగోలు చేసిన ట్యాంకర్లు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు (ఫైల్)



తిరువూరు పట్టణంలో అభివృద్ధి చేసిన పిల్లల పార్కు

జలజీవన్ మిషన్ నిధులతో 1200 కుళాయిల ద్వారా ఇంటింటికీ మంచినీరందించే ఏర్పాట్లు చేస్తున్నారు. 14వ ఆర్థిక సంఘ నిధులు రూ.9 కోట్లతో పట్టణంలోని పలు వార్డుల్లో రహదారులు, డ్రయిన్లు నిర్మించారు. దీర్ఘకాలంగా చీకట్లో మగ్గుతున్న శివారు ప్రాంతాలైన పీటీకొత్తూరు, తంగిళ్ళబీడుకు వెళ్లే రహదారుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేసి స్థానికులకు ఇబ్బందులు తొలగించారు.



తిరువూరులోని వార్డుల్లో నిర్మించిన సీసీ రహదారులు

చెత్త రీసైక్లింగ్‌తో సమస్యల పరిష్కారం

తిరువూరు పట్టణంలో ప్రతిరోజూ వచ్చే 5 టన్నులకు పైగా చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు ప్రత్యేక యూనిట్‌ను నగర పంచాయతీ నెలకొల్పింది. ఈ యూనిట్‌లో వర్మికంపోస్టు తయారీకి అవసరమైన యంత్రసామగ్రిని సమకూర్చారు. రైతులకు పొలాల్లో సేంద్రియ ఎరువుగా వర్మికంపోస్టు వాడకాన్ని ప్రోత్సహించడానికి ఈ రీసైక్లింగ్ యూనిట్ దోహదపడుతోంది. త్వరలో పూర్తిస్థాయిలో ఈ యూనిట్‌ను వినియోగంలోకి తీసుకురానున్నారు.

కూటమిని కూలదోస్తేనే ప్రజా సంక్షేమం



కంకిపాడు సెంటరులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న జోగి రమేష్



కంకిపాడు సభకు హాజరైన జనసందోహం

- చంద్రబాబు అండ్ కో తో రాష్ట్రానికి నష్టం
- వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం, సంతోషం
- రోడ్‌షోలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జోగి రమేష్

కంకిపాడు: మాయమాటలు చెప్పే కూటమిని కూలదోస్తేనే ప్రజా సంక్షేమ రాజ్యం అధికారంలోకి వస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ పెనమలూరు అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కంకిపాడు పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రోడ్ షో, బస్టాండు కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. సభలో జోగి రమేష్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ కానీ, అంతకు ముందు కానీ ఏ రోజైనా చంద్రబాబు ప్రజా సంక్షేమం గురించి ఆలోచించాడా? అని ప్రశ్నించారు. దోచుకోవటం, దాచుకోవటం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అమరావతి పేరుతో భ్రమరావతి చూపాడని ధ్వజమెత్తారు. అభివృద్ధి పేరుకే కాగితాల్లో ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందుతోందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి రాకుండా చేసేందుకు చంద్రబాబు, పవన్, మోదీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వారి మాయమాటలు నమ్మొద్దని హితవు పలికారు. ఓటు అనే ఆయుధంతో కూటమిని బంగాళాఖాతంలో కలిపేయాలని పిలుపునిచ్చారు. అమ్మ ఒడి, మొదలు సంక్షేమ పాలన మళ్లీ అందాలంటే జగనన్న సీఎం కావాలని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని విజ్ఞప్తిచేశారు.

బోడె...నువ్వు సంస్కార హీనుడివి

తాను ఏనాడూ టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్ కుటుంబాన్ని దూషించలేదని మంత్రి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. తనకు సభ్యత, సంస్కారం ఉన్నాయన్నారు. కానీ బోడె ప్రసాద్ ఒక మెట్టు దిగజారి తన భార్య, కుమారులను దూషిస్తూ సభ్యత మర్చిపోయి సంస్కారహీనుడిగా వ్యవహరిస్తున్నారన్నారు. బోడె సతీమణి తనకు సోదరి వంటిదని ఆ కుటుంబాన్ని తాను ఏ నాడూ దూషించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలు అందిస్తుందనటానికి బోడె కుటుంబం ఓ ఉదాహరణ అన్నారు. ఆ కుటుంబానికి సైతం సంక్షేమ పథకాలు అందాయని, అదీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అంటే అని అన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పెనమలూరు అసెంబ్లీ స్థానానికి తనను, మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి సింహాద్రి చంద్రశేఖర్‌రావును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత చలసాని స్మిత గౌతమ్, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, సర్పంచ్ బాకీ రమణ, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, ఎంపీటీసీలు చిట్టూరి ప్రసాద్, కోనా కిషోర్, నగర, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు నక్కా శ్రీనివాసరావు, నందిపాటి బిందుమాధవి, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చంద్రబాబు కుట్రలను ప్రజలంతా గమనించాలి

- రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలి
- గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నాని
- మండలంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

నందివాడ: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేస్తున్న కుట్రలను ప్రజలందరూ గమనించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. మండలంలోని జనార్దనపురం(జొన్నపాడు) గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడాలి నానిపై పార్టీ శ్రేణులు పూల వర్షం కురిపిస్తూ, గజమాలలతో ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే కొడాలి నాని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌ను, గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొడాలి నాని మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి చేసిన సీఎం జగన్‌కు ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. ఇంటింటికీ వెళ్లి పేదలకు పెన్షన్లు అందిస్తున్న వలంటీర్ వ్యవస్థను చంద్రబాబు అండ్ కో ఆపేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు చంద్రబాబు ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 2014లో కూటమి మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు మోసం చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం మళ్లీ సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేసేందుకు మరోసారి చంద్రబాబు రెడీ అయ్యారన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ కందుల దుర్గాకుమారి, వైస్ ఎంపీపీ కొప్పుల జయరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, పార్టీ నాయకులు కొండపల్లి కుమార్‌రెడ్డి, మలిరెడ్డి రవిరెడ్డి, కొండపల్లి రంగారెడ్డి, కొల్లారెడ్డి మధురెడ్డి, మలిరెడ్డి నాగిరెడ్డి, కోటే నాగేశ్వరరావు, బట్టిపాటి శ్రీనివాసరెడ్డి, కుందల నాగరాజు, తోట నాగరాజు, మొండ్రు వెంకటేశ్వరరావు, చింతాల నాగూర్, పరిమి అమృతబాబు, పామర్తి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పూలవర్షంతో ఎమ్మెల్యే కొడాలి నానికి స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు





ఇక అంతా మీ చేతుల్లోనే...

ఓ రెండు వారాలపాటు మేం మీ చెవులు చిల్లులు పడేటట్టు ఊదరగొట్టాం...మమ్మల్ని క్షమించండి...మా పని ముగిసిపోయింది...ఇక అంతా మీ చేతుల్లోనే ఉంది. అందరం చెప్పినవన్నీ ఓపిగ్గా విన్నారు. తెలివైన నిర్ణయం తీసుకోండి. మీకు మేలు చేసే నాయకులనే ఎన్నుకోండి. -సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



కైకలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం



పిఠాపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

ఢిల్లీ అండతో.. అడ్డుకుంటున్నారు

చిలకలూరిపేట, కైకలూరు, పిఠాపురం ఎన్నికల సభల్లో సీఎం జగన్





ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌లను గెలిపించాలని కోరుతున్న సీఎం వైఎస్ జగన్

గీతమ్మను గెలిపిస్తే డిప్యూటీ సీఎంను చేస్తా..

నాకు అక్క లాంటి వంగా గీతమ్మను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించండి. నా అక్కను డిప్యూటీ సీఎంగా చేసి పిఠాపురానికి పంపిస్తానని మీ అందరికీ మీ బిడ్డ మాటిస్తున్నాడు. మీ కోసం, మీ అభివృద్ధి కోసం పంపిస్తా. మీకు మంచి చేయడం కోసం పంపిస్తా. అక్కను గెలిపించండి. నా పక్కనే డిప్యూటీ సీఎంగా కూర్చోబెట్టుకుని మీ అందరికీ మంచి చేయిస్తా. కూటమి ప్రలోభాలకు మోసపోవద్దని మీ అందరినీ సవినయంగా కోరుతున్నా. జరుగుతున్న మంచి కొనసాగేలా మీ బిడ్డ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి.

దత్తపుత్రుడికి ఎందుకు ఓటేయకూడదంటే..

పిఠాపురంలో పోటీ చేస్తున్న ఈ దత్తపుత్రుడికి ఎందుకు ఓటు వేయకూడదో కూడా చెబుతా. 2014లో ఇదే చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ కలిసి ఉన్నప్పుడు.. గద్దెనెక్కాక బాబు హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిస్తే ఆయనకు ఆ కత్తి అందించిన వీళ్లకు భాగస్వామ్యం లేదా? ఇప్పుడు కూడా సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మరోసారి మేనిఫెస్టో ఇచ్చాడు. మీ బిడ్డ ఎంతో కష్టపడితే, గతంలో ఎప్పుడూ జరగని విధంగా పారదర్శకంగా పథకాలను అందిస్తుంటే ఏటా రూ.70 వేల కోట్లు ఖర్చు అవుతోంది. చంద్రబాబు తన మేనిఫెస్టోలో ఏకంగా రూ.1.65 లక్షల కోట్లు ఏటా ఇస్తానని నమ్మబలుకుతున్నాడు. అది సాధ్యం కాదని ఆ కూటమికీ తెలుసు. తెలిసి తెలిసీ అదే చంద్రబాబుకు మళ్లీ కత్తి అందించి రైతన్నలను పొడవండి.. పిల్లలను పొడవండి.. అక్కచెల్లెమ్మలను పొడవండి.. అవ్వాతాతలను పొడవండంటున్నాడంటే ఈ మనిషి రేపొద్దున ఎమ్మెల్యే అయితే ఎవరికి న్యాయం చేస్తాడు? ఎవరికి మేలు చేస్తాడు? ఒక్కసారి అందరూ ఆలోచన చేయండి.

> “లాండ్ టైటిలింగ్ యాక్ట్, రిజిస్ట్రేషన్లపై ఎంత దుష్ప్రచారాలు చేస్తున్నారో మీరే చూస్తున్నారు. చంద్రబాబు వియ్యంకుడు బాలకృష్ణ మొన్ననే విశాఖలోని రుషికొండలో భూములు కొన్నాడు. దత్తపుత్రుడు మంగళగిరిలో భూములు కొన్నాడు. నేను వీళ్లిద్దరినీ అడుగుతున్నా. భూములు కొన్నప్పుడు మీకు ఒరిజినల్ రిజిస్టర్డ్ డీడ్స్ ఇచ్చారా? లేక జిరాక్స్ కాపీలు ఇచ్చారా? రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు చేసుకున్న 9 లక్షల మందికి మనం ఒరిజినల్ రిజిస్టర్డ్ డీడ్స్ ఇస్తే.. జిరాక్స్ కాపీలు ఇస్తున్నారని, వాళ్ల భూములను జగన్ కొట్టేస్తున్నాడంటూ దారుణంగా దుష్ప్రచారాలు చేస్తున్న వీళ్లంతా అసలు మనుషులేనా?”
>
> – చిలకలూరిపేట, పిఠాపురం సభల్లో సీఎం జగన్

సాక్షి ప్రతినిధి, గుంటూరు/సాక్షి ప్రతినిధి, ఏలూరు/సాక్షి ప్రతినిధి, కాకినాడ: వివిధ పథకాలతో నేరుగా లబ్ధి చేకూరుస్తూ మీ బిడ్డ బటన్లు నొక్కిన డబ్బులు అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, రైతన్నలు, విద్యార్థులకు అందకుండా చంద్రబాబు కూటమి ఢిల్లీ పెద్దలతో కుట్రలు చేసి దుర్మార్గంగా అడ్డుకుంటోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ కూటమి ఢిల్లీ నుంచి ఎన్నికల కమిషన్ దాకా వీళ్లకున్న పలుకుబడిని ఉపయోగించి ప్రజల గొంతు నొక్కేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజు నుంచి ప్రజలకు మంచి చేసేందుకు మీ బిడ్డ బటన్లు నొక్కుతూనే ఉన్నాడని, ఇప్పటికి 130 సార్లు బటన్లు నొక్కాడని గుర్తు చేశారు. అలాంటి రొటీన్‌గా జరుగుతున్న కార్యక్రమాన్ని 57 నెలలకే అడ్డుకుని గొంతు నొక్కుతున్నారని ధ్వజమెత్తారు. ‘రెండు నెలల క్రితం వరకు నేరుగా ఇంటివద్దకే వచ్చి అవ్వాతాతలకు పెన్షన్లు ఇచ్చేవారు. ఆ పెన్షన్ వల్ల ఎక్కడ మీ బిడ్డకు మంచి పేరు వస్తుందోనని కుట్రపూరితంగా వలంటీర్లను అవ్వాతాతల ఇంటికి వెళ్లకుండా అడ్డుకుని వారి ఉసురు పోసుకుంటున్నారు. ఏ ప్రభుత్వాన్నైనా 60 నెలల కోసం ఎన్నుకుంటారు. అలాంటిది మన ప్రభుత్వాన్ని 57 నెలలకే గొంతు పట్టుకుని పిసికే కార్యక్రమం చేస్తున్నారు. మీ బిడ్డ బటన్లు నొక్కిన సొమ్ము అందకుండా ఢిల్లీ పెద్దలతో కుట్రలు చేసి అడ్డుకుంటున్నారు. ఈ డబ్బులు ఎన్నికలు అయిపోయాక ఇస్తారట! పోలింగ్ ముగిసిన మర్నాడు 14వ తారీఖున ఇస్తారట! ఇది కుట్ర కాదా? అయినా ఫర్వాలేదు. నాకు కావాల్సింది నా అక్కచెల్లెమ్మల మొహాల్లో సంతోషం. వారి పిల్లల చదువులకు మంచి జరగడం నాకు కావాలి. నాకు కావాల్సింది రైతన్నల మొహాల్లో సంతోషం. నాకు కావాల్సింది ఇదే! వాళ్లు నొక్కుతున్నది మీ బిడ్డ గొంతు కాదు.. నా అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, రైతన్నలు, పిల్లల గొంతులనే. జగన్ ఎలాంటివాడో నా అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు ఐదేళ్లుగా ఏటా చూస్తూనే ఉన్నారు. మీ బిడ్డ తప్పు చేయలేదు. మీ జగన్ మీ కోసం బటన్లు నొక్కాడు. ఇవి ఎన్నికల కోసం నొక్కిన బటన్లు కావు’ అని పేర్కొన్నారు. ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్నది కులాల మధ్య యుద్ధం కాదని, రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోందని స్పష్టం చేశారు. పెత్తందార్లతో జరుగుతున్న ఈ యుద్ధంలో మీ జగన్ పేదల పక్షాన పోరాడుతున్నాడని గుర్తు చేశారు. కొల్లేరు ప్రాంతంలో సర్వే దాదాపుగా పూర్తైందని, మీ బిడ్డ ప్రభుత్వం మళ్లీ రాగానే మిగులు భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట కళామందిర్ సెంటర్, ఏలూరు జిల్లా కైకలూరు, కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఉప్పాడ సెంటర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్ ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రతి గడపకూ 59 నెలలుగా అందిన పథకాలు, ఇంటింటి అభివృద్ధిని కొనసాగించేందుకు ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

పైశాచిక ఆనందం..

ఈ మధ్య అత్యంత హేయంగా జరుగుతున్న కుట్రలు చూస్తుంటే వీళ్లు మనుషులేనా అనిపిస్తోంది. ఢిల్లీ నుంచి వాళ్లకున్న రికమండేషన్లు, అధికారంతో మొన్నటి వరకూ అవ్వాతాతలకు ఇంటికొచ్చి ఇచ్చిన పెన్షన్లను దారుణంగా ఆపించారు. ఆ అవ్వాతాతలు రోడ్డున పడి ఎండలో తిరిగి అగచాట్లు పడుతుంటే చంద్రబాబుకు, ఆయన కూటమికి ఎంత శాడిస్టిక్ ప్లెజర్ (పైశాచిక ఆనందం)? ఈ కుట్రలు ఇంకా కొనసాగిస్తూ మీ బిడ్డ 60 నెలల పాలన పూర్తి కాక ముందే 57 నెలలకే గొంతు నొక్కుతున్నారు.

కార్లు మార్చినట్టుగా..

ఐదేళ్లకొకసారి కార్లు మార్చినట్టుగా భార్యలను మార్చే ఈ పెద్దమనిషిని అక్కచెల్లెమ్మలు ఎవరైనా నమ్ముతారా? ఒకసారి జరిగితే పొరపాటు, రెండోసారి జరిగితే గ్రహపాటు, మరి అదే మూడోసారీ, నాలుగోసారీ అంటే అది అలవాటు కాదా? ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఏ అక్కచెల్లెమ్మయినా కలిసే పరిస్థితి ఉంటుందా? ఇలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి దగ్గరకు వెళ్లి తమకు సాయం చేయమని అడగగలరా? అసలు ఈ పెద్ద మనిషికి ఓటు వేస్తే పిఠాపురంలో ఉంటాడా? ఆ మధ్య జలుబు చేస్తే అప్పటికప్పుడు హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఈ పెద్ద మనిషికి ఇప్పటికే గాజువాక, భీమవరం అయిపోయాయి. ఇప్పుడు పిఠాపురం వంతు. ఇలాంటి వ్యక్తికి ఓటేస్తే మీకు నిజంగా న్యాయం జరుగుతుందా? ఒక్కసారి ఆలోచించండి.

ఇంటింటి అభివృద్ధి కొనసాగిద్దాం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఈ మంచిని కొనసాగిద్దాం..

> “మీ బిడ్డ ఐదేళ్ల పాలనలో కేలండర్ ఇచ్చి మరీ ఏ నెలలో ఏ పథకాన్ని అందిస్తామో మీకు ముందుగానే చెప్పాడు. రైతుభరోసా, అమ్మఒడి, చేయూత.. ఇలా ఫలానా పథకాన్ని ఫలానా నెలలో ఇస్తామని చెప్పి ఏటా క్రమం తప్పకుండా ఐదేళ్లలో మీ అందరికీ మేలు చేశాడు. ప్రతి ఇంటికి మంచి చేశాడు. మన ఇంటికి జరుగుతున్న ఈ మంచిని పొరపాటున చంద్రబాబు ప్రలోభాలతో మోసపోయి పోగొట్టుకోవద్దని ప్రతి ఒక్కరికీ విన్నవించుకుంటున్నా. అధికారం దక్కితే చంద్రబాబు చేసే మాయలు, మోసాలు ఎలా ఉంటాయో 2014లో మీరంతా చూశారు”
>
> – సీఎం వైఎస్ జగన్



చిలకలూరిపేటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

దీవించండి..

నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను మీరంతా ఆశీర్వదించి గొప్ప మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా.

కొల్లేరు మిగులు భూముల పంపిణీ..!

కొల్లేరు సమస్య పరిష్కారం కావాలంటే మళ్లీ మీ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉండాలి. నేను ఇచ్చిన మాట ప్రకారం జయమంగళ వెంకటరమణ అన్నను ఎమ్మెల్సీగా చేశా. కొల్లేరు ప్రాంతంలో సర్వే దాదాపుగా పూర్తైంది. రిపోర్టు కూడా సిద్ధమైన వెంటనే మిగులు భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తాం. మీ బిడ్డే మీ దగ్గరకు వచ్చి ఆ పంపిణీ కార్యక్రమం చేస్తాడు.

సాక్షి ప్రతినిధి, గుంటూరు/సాక్షి ప్రతినిధి, ఏలూరు/సాక్షి ప్రతినిధి, కాకినాడ: మీ జగన్‌కు మీరు వేసే ఓటు.. ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపు అని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు విన్నవించారు. మీ అందరికీ మంచి చేస్తూ, సంతోషాలను పంచుతూ 130 సార్లు బటన్లు నొక్కి రూ.2.70 లక్షల కోట్లు పారదర్శకంగా నేరుగా మీ చేతికే అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత ఐదేళ్లుగా చేసిన మంచిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట, ఏలూరు జిల్లా కైకలూరు, కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు.

నిర్ణయాత్మక ఎన్నికలివి..

మరో 36గంటల్లో ఎన్నికల సమరం జరగనుంది. ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి కావు. రాబోయే ఐదేళ్లు మీ ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలివి. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు, ఇంటింటి అభివృద్ధి. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవడమే. ఆయన్ను నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమే. ఇది చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం. సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోకి అర్థం ఇదే. గత 59 నెలలుగా మీ బిడ్డ ఎప్పుడూ చూడని విధంగా పాలనలో మార్పులు తెచ్చాడు. 130సార్లు బటన్లు నొక్కి ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ చేశాడు. గతంలో ఎప్పుడైనా ఇలా బటన్లు నొక్కి మంచి చేసిన ప్రభుత్వాలు ఉన్నాయా? 14 ఏళ్లు పరిపాలించిన చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికైనా ఏ ఒక్క మంచి అయినా గుర్తుకొస్తుందా? రాష్ట్రంలో గతంలో నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఉంటే మీ బిడ్డ వచ్చాక ఏకంగా 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కొత్తగా ఇచ్చాడు. నా తమ్ముళ్లు, చెల్లెమ్మలే 1.35 లక్షల మంది మన సచివాలయాల్లోనే ఉద్యోగాలు చేస్తూ కనిపిస్తున్నారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావిస్తూ 99 శాతం హామీలను అమలు చేసి విశ్వసనీయతను చాటుకున్నాం. గడప గడపకూ మన మేనిఫెస్టోను పంపించి మీరే టిక్ పెట్టాలని అక్కచెల్లెమ్మలను కోరాం. మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలను మచ్చుకు కొన్ని గడగడా చెబుతా.

విద్యా విప్లవాలు..

నాడు–నేడుతో బాగుపడ్డ గవర్నమెంటు బడులు, ఇంగ్లిష్ మీడియం, 6వ తరగతి నుంచే ఐఎఫ్‌పీలతో డిజిటల్ బోధన, 8వ తరగతికి రాగానే ప్రతి పిల్లాడి చేతిలో ట్యాబ్‌లు, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, సబ్జెక్టు టీచర్లతో పాటు సీబీఎస్‌ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, బైలింగ్యువల్ టెక్ట్స్ బుక్స్, బడులు తెరవగానే విద్యాకానుక, రోజుకో రుచికరమైన మెనూతో గోరుముద్ద, చదువులను ప్రోత్సహిస్తూ అమ్మఒడి, ఉన్నత చదువులు అభ్యసించే 93శాతం మంది విద్యార్థులకు పూర్తి ఫీజుల చెల్లింపు, అంతర్జాతీయ యూనివర్సిటీలతో మన కాలేజీల అనుసంధానం, ఆన్‌లైన్ సర్టిఫైడ్ కోర్సులు, తప్పనిసరి ఇంటర్న్‌షిప్ లాంటి విద్యా విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా?

అక్కచెల్లెమ్మలకు అండగా..

అక్కచెల్లెమ్మల కోసం ఆసరా, సున్నావడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వారి పేరిటే 31లక్షల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు, అవ్వాతాతలకు ఇంటికే రూ.3 వేలు పెన్షన్, ఇంటి వద్దకే పౌరసేవలు, రేషన్, పథకాలు, రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఉచిత పంటల బీమా, నష్టపోతే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటిపూటే 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతన్నలను చేయిపట్టుకుని నడిపించే ఆర్బీకేలు లాంటి విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలను గతంలో ఎప్పుడైనా చూశారా? స్వయం ఉపాధికి తోడుగా ఉంటూ వాహనమిత్ర, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, తోడు, చేదోడు, లా నేస్తం లాంటి పథకాలు గతంలో ఉన్నాయా? వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని ఆరోగ్యశ్రీని విస్తరించి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్నాం. కోలుకునే సమయంలో ఆరోగ్య ఆసరా, గ్రామంలోనే విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, టెస్టులు చేసి మందులు కూడా ఇచ్చేలా ఆరోగ్య సురక్ష తెచ్చాం. ప్రజల ఆరోగ్యంపై ఇంత ధ్యాస పెట్టిన ప్రభుత్వాలను గతంలో చూశారా?

గ్రామ స్వరాజ్యం..

ఏ గ్రామాన్ని చూసినా 600 రకాల సేవలందిస్తున్న సచివాలయాలు, ప్రతి 60 – 70 ఇళ్లకు ఇంటికే వచ్చి సేవలందించే వలంటీర్లు, నాడు–నేడుతో బాగుపడ్డ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ఫైబర్ గ్రిడ్, నిర్మాణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీలు, అక్కచెల్లెమ్మల భద్రత కోసం మహిళా పోలీసులు, ఆపదలో ఆదుకునే దిశ యాప్ లాంటివి మీ బిడ్డ పాలనలో సాకారం చేశాడు.

మళ్లీ ఇంటికే అన్నీ రావాలంటే..

పేదల తలరాతలు మారాలంటే ఫ్యాను గుర్తుకే ఓటేయాలి. వలంటీర్లు మళ్లీ ఇంటికే రావాలన్నా, అవ్వాతాతల పెన్షన్ మళ్లీ ఇంటికే రావాలన్నా, బటన్లు నొక్కిన పథకాల సొమ్ము మళ్లీ నా అక్కచెల్లెమ్మల ఖాతాలకి రావాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, లంచాలు, వివక్ష లేని పాలన కొనసాగాలన్నా, పేదల తలరాతలు మారాలన్నా, మన పిల్లల చదువులు, బడులు బాగుపడాలన్నా, మన వ్యవసాయం, మన ఆసుపత్రులు మెరుగుపడాలన్నా ఫ్యాను గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో మన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి. మంచి చేసిన ఫ్యాన్ ఇంట్లోనే ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ సింక్‌లోనే ఉండాలి.

2014 బాబు విఫల హామీలు

- రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ అయ్యాయా?
- రూ.14,205 కోట్ల పొదుపు సంఘాల రుణాల్లో ఒక్క రూపాయి అయినా మాఫీ చేశాడా?
- ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామన్నారు. ఎవరికైనా రూపాయి ఇచ్చాడా?
- ఇంటికో ఉద్యోగం లేదంటే నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు. ఈ లెక్కన ఐదేళ్లలో ఏ ఇంటికైనా రూ.1.20 లక్షలు ఇచ్చాడా?
- అర్హులందరికీ 3సెంట్లు స్థలం, పక్కా ఇళ్లు ఇస్తామన్నాడు. ఏ ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చాడా?
- రూ.10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్, చేనేత పవర్ లూమ్స్ రుణాల మాఫీ హామీ అమలైందా?
- ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశాడా?
- సింగపూర్‌ని మించి అభివృద్ధి, ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మాణం జరిగిందా? చిలకలూరిపేట, కైకలూరు, పిఠాపురంలో ఎవరికై నా కనిపిస్తున్నాయా?
- ప్రత్యేక హోదా తేకపోగా అమ్మేశాడు.
- అదే ముగ్గురు ఇప్పుడు మళ్లీ కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు అంటూ నమ్మబలుకుతున్నారు.




చిలకలూరిపేటలో ముస్లింలతో సెల్ఫీ దిగుతున్న సీఎం జగన్


చిలకలూరిపేటలో సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో యువత కేరింతలు


చిలకలూరిపేటలో సీఎం జగన్‌కు అభివాదం చేస్తున్న ప్రజలు

జగన్ కోసం జనం సిద్ధం

తన పాలనలో సంక్షేమం, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని ప్రజలకు వివరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్



కైకలూరులో ఓ అభిమాని పోస్టర్ ప్రదర్శన


పిఠాపురంలో సీఎం జగన్‌ను కలిసిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం


కైకలూరులో సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో అక్కచెల్లెమ్మలు


పిఠాపురంలో సీఎం జగన్‌కు మద్దతుగా ప్లకార్డులు చూపుతున్న ప్రజలు


చిన్నతనంలో తనను వైఎస్ జగన్ ఎత్తుకున్న ఫొటోను చిలకలూరిపేట సభలో చూపిస్తున్న యువతి

సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికల ప్రచారపర్వం శనివారం సా.6 గంటలకు ముగిసింది. తన పాలనలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా చేసిన మంచిని వివరిస్తూ.. అధికారంలోకి వస్తే రాబోయే ఐదేళ్లలో మరింత మంచి చేస్తానని హామీ ఇస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. మీ బిడ్డ ప్రభుత్వం వల్ల మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటే 'ఫ్యాన్' గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఓటువేసి ఆశీర్వదించాలంటూ ఆయన వినమ్రంగా చేసిన విజ్ఞప్తికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 'జగన్ కోసం సిద్ధం' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 47 వేల పోలింగ్ బూత్‌ల పరిధిలో 2.50 లక్షల మంది బూత్ కన్వీనర్, సభ్యుల బృందం నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో.. కోటి మందికిపైగా ప్రజలు స్వచ్ఛందంగా స్టార్ క్యాంపెయినర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. ప్రజాక్షేత్రంలో సీఎం జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోవడానికి భయపడిన చంద్రబాబు.. పవన్‌కళ్యాణ్, బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. రాష్ట్రంలో 2014–19 మధ్య టీడీపీ–జనసేన–బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మంచేమీ లేకపోవడంతో చెప్పుకునేందుకు ఏమీలేక చంద్రబాబు, పవన్.. సీఎం జగన్‌పై తిట్లు, శాపనార్థాలకు పరిమితమయ్యారు.

కూటమి ప్రచార సభలు వెలవెల..

టీడీపీ–జనసేన పొత్తు కుదిరాక తాడేపల్లిగూడెంలో నిర్వహించిన జెండా సభకు.. బీజేపీతో 2 పార్టీలు జతకలిశాక ప్రధాని మోదీని రప్పించి చిలకలూరిపేటలో నిర్వహించిన ప్రజాగళం సభ జనంలేక వెలవెలబోయాయి. మూడు పార్టీల కలయికను అవకాశవాదంగా జనం భావించడం వల్లే ఆదిలోనే ఆ పొత్తును తిరస్కరించారనడానికి తాడేపల్లిగూడెం, చిలకలూరిపేట సభలే నిదర్శనమని అప్పట్లో రాజకీయ పరిశీలకులు చెప్పారు. ఇక ఎన్నికల షెడ్యూలు వెలువడ్డాక టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి తరఫున చంద్రబాబు, పవన్ సంయుక్తంగా.. వేర్వేరుగా నిర్వహించిన ప్రచార సభలకు జనం నుంచి స్పందన లభించలేదు. ఇది బాబు, పవన్‌లను నిరాశ, నిస్పృహకు గురిచేసింది. దాంతో సీఎం జగన్‌పై బూతులు, శాపనార్థాలతో వారు విరుచుకుపడ్డారు. నీ అమ్మ మొగుడు.. నీ అమ్మమ్మ మొగుడు.. సీఎం జగన్‌ను చంపితే ఏమవుతుందంటూ చంద్రబాబు తన స్థాయిని మరిచి, దిగజారి బూతులు అందుకుంటే.. పవన్‌కళ్యాణ్ మరో అడుగు ముందుకేసి వైఎస్సార్‌సీపీ నేతలను తరిమితరిమి కొట్టండి అంటూ రంకెలేశారు. చివరకు.. సాక్షాత్తూ ప్రధాని మోదీని రప్పించి.. రాజమహేంద్రవరం, అనకాపల్లి, కలికిరిలలో నిర్వహించిన సభలకు, విజయవాడలో నిర్వహించిన రోడ్‌షోకు ఆశించినంత జనస్పందన లభించలేదు. కళ్ల ముందు ఘోర పరాజయం కన్పిస్తుండటంతో చంద్రబాబు, పవన్ తమ నోటికి మరింతగా పని చెప్పారు. ప్రచారం ముగింపులో నంద్యాల సభలో సిగ్గెగ్గులు గాలికొదిలేసిన చంద్రబాబు.. సీఎంగా విశాఖపట్నంలో కాదు 'ఇడుపులపాయలో మీ నాన్న సమాధి వద్ద ప్రమాణం స్వీకారం చెయ్.. శ్మశానంలో చెయ్' అంటూ సీఎం వైఎస్ జగన్‌పై విరుచుకుపడటంతో జనం విస్తుపోయారు.

సిద్ధం.. సిద్ధం అంటూ హోరెత్తిన జనం..

సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి భీమిలి (ఉత్తరాంధ్ర), దెందులూరు (ఉత్తర కోస్తా), రాప్తాడు (రాయలసీమ), మేదరమెట్ల (దక్షిణ కోస్తా)లలో సీఎం జగన్ నిర్వహించిన 'సిద్ధం' సభలు జనసంద్రాలను తలపించాయి. ఉమ్మడి, తెలుగు రాష్ట్రాల చరిత్రలో రాప్తాడు, మేదరమెట్ల సభలు అతి పెద్ద ప్రజాసభలుగా నిలిచిపోయాయి. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సునామీ సృష్టించడం ఖాయమన్నది సిద్ధం సభల్లోనే వెల్లడైందని రాజకీయ పరిశీలకులు అంచనాకొచ్చారు. ఎన్నికల తొలివిడత ప్రచారంలో భాగంగా సీఎం జగన్ మార్చి 27న ఇడుపులపాయలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నుంచి 'మేమంతా సిద్ధం' పేరుతో ప్రారంభించిన బస్సుయాత్ర ఏప్రిల్ 24న టెక్కలి సమీపంలో ముగించారు. మొత్తం 22 రోజులు.. 23 జిల్లాలు.. 106 నియోజకవర్గాల్లో సాగిన ఈ యాత్రలో 16 చోట్ల జగన్ నిర్వహించిన బహిరంగ సభలు 'సిద్ధం' సభలను తలపించాయి. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నంలలో నిర్వహించిన రోడ్ షోలకైతే లక్షలాది మంది జనం బస్సుయాత్ర వెంట పరుగులు పెడుతూ.. మంచిచేసిన మిమ్మల్ని గెలిపించే పూచీ మాది అంటూ భరోసా ఇచ్చారు. ఎన్నికలప్పుడు అధికారంలోకి వస్తే నాయకులు హామీలు ఇవ్వడం సాధారణం. కానీ.. బస్సు యాత్రలో తద్భిన్నంగా మంచి చేసిన మిమ్మల్ని గెలిపించి.. సీఎంగా చేసుకునే పూచీ మాది అంటూ జనం సీఎం జగన్‌కు భరోసా ఇవ్వడాన్ని రాజకీయాల్లో అపూర్వ ఘట్టంగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఇలా బస్సుయాత్రతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని ఒక్కసారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్చేశారు.

ఏపీకి క్యూ

- హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు తరలివస్తున్న ఓటర్లు
- కిటకిటలాడుతున్న రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలు


పొందుగల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద బారులు తీరిన వాహనాలు

సాక్షి, హైదరాబాద్/దాచేపల్లి: ఓటర్లు ఓట్ల పండుగకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడాయి. హైదరాబాద్ నుంచి మన రాష్ట్రానికి వచ్చేవారిసంఖ్య భారీగా ఉంది. హైదరాబాద్ – విజయవాడ మార్గంలో టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. తెలంగాణ నుంచి పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలకు వస్తున్న వాహనాలతో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పొందుగల, తంగెడ చెక్‌పోస్టుల వద్ద పెద్ద క్యూలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు వచ్చే బస్సులు కిక్కిరిసి నడుస్తున్నాయి. రైళ్లలోను అదే పరిస్థితి కనిపిస్తోంది. రెండు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు అదనపు బస్సు సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. అనూహ్యంగా పెరిగిన రద్దీ మేరకు దక్షిణ మధ్య రైల్వే పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. ఈ నెల 11, 12, 13 తేదీల్లో ప్రయాణికులు రాకపోకలు సాగించే విధంగా సికింద్రాబాద్–విశాఖ సూపర్ ఫాస్ట్ స్పెషల్ ట్రైన్‌ను అందుబాటులో ఉంచింది. సికింద్రాబాద్ నుంచి కాకినాడ, మచిలీపట్నం, నర్సాపూర్, విశాఖ, తిరుపతి తదితర ప్రాంతాలకు నడుస్తున్న ప్రత్యేక రైళ్లను పొడిగించింది. తిరుపతి–లింగంపల్లి, తిరుపతి–సికింద్రాబాద్,విశాఖ–సికింద్రాబాద్, మచిలీపట్నం–బీదర్, కాచిగూడ–గుంటూరు,రేపల్లె–వికారాబాద్,గుంటూరు–తిరుపతి,గుంటూరు–విశాఖ, సికింద్రాబాద్–విజయవాడ, నర్సాపూర్–ధర్మవరం.. తదితర మార్గాల్లో రాకపోలు సాగించే 28 ప్రత్యేక రైళ్లలో అదనంగా ఏసీ, నాన్ ఏసీ బోగీలను ఏర్పాటు చేశారు. ఎన్నికలతో పాటు వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 18వ తేదీ వరకు ఈ అదనపు బోగీలు వినియోగంలో ఉంటాయి. దశాబ్దాలుగా హైదరాబాద్‌లో నివసిస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు తమ సొంత ఊళ్లతో పాటు హైదరాబాద్‌లోను ఓటు హక్కు ఉంటోంది. కానీ లక్షలాది మంది సొంత ఊళ్లోనే ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

శిల్పా రవిని గెలిపించండి

నంద్యాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి సినీ నటుడు అల్లు అర్జున్ మద్దతు

నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డితో కలిసి ప్రజలకు అభివాదం చేస్తున్న సినీహీరో అల్లు అర్జున్



బొమ్మలసత్రం: నంద్యాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ పిలుపునిచ్చారు. శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు అల్లు అర్జున్ తన భార్య స్నేహారెడ్డితో కలిసి శనివారం నంద్యాల వచ్చారు. ఆయనకు పట్టణ శివారులోని ఆటోనగర్ వద్ద అభిమానులు భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు. నంద్యాలలోని శిల్పా రవి నివాసానికి చేరుకుని వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులకు చాలాసేపు అభివాదం చేశారు. శిల్పా రవి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడారు. 'శిల్పా రవి నాకు మంచి మిత్రుడు. ఇన్నేళ్ల మా ఇద్దరి స్నేహంలో నన్ను ఎన్నికల ప్రచారం కోసం రావాలని ఏనాడూ రవి కోరలేదు. నేనే శిల్పా రవి కోసం ఏమైనా చేయాలనే ఆలోచనతో ఇక్కడికి వచ్చాను. రవి మంచి మనసు, ఆయన కుటుంబ సభ్యులతో ఉన్న సాన్నిహిత్యమే నన్ను ఇంత దూరం వచ్చేలా చేసింది. నా మనసుకు నచ్చిన స్నేహితులు ఏ ఫీల్డ్‌లో ఉన్నా వారి అభివృద్ధిని కోరుకుంటాను. నాకు పార్టీలతో సంబంధం లేదు. శిల్పా రవి మంచి మెజారిటీతో గెలవాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రతి ఒక్కరూ శిల్పా రవికి ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను...' అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ తనను గుర్తుంచుకుని అల్లు అర్జున్ ఇంతదూరం రావడం సంతోషంగా ఉందన్నారు.

అల్లు అర్జున్, శిల్పా రవిపై కేసు నమోదు

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని అల్లు అర్జున్, శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిలపై పోలీసులు కేసు నమోదుచేశారు. శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిని కలిసేందుకు అల్లు అర్జున్ హైదరాబాద్ నుంచి శనివారం నంద్యాలకు వచ్చారు. ఆయన వస్తున్నాడని తెలిసి ప్రజలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే శిల్పా రవి నివాసం వద్దకు తరలివచ్చారు. జనం గూమికూడేందుకు అనుమతి తీసుకోలేదని ఎమ్మెల్యే శిల్పా రవి, అల్లు అర్జున్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి నంద్యాల టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారిపై 188 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు.

'ల్యాండ్ టైట్లింగ్'పై న్యాయవాది తప్పుడు ప్రచారం

నంద్యాలలో చంద్రబాబు సమక్షంలో డ్రామా.. న్యాయవాది బండారం బట్టబయలు

సాక్షి, నంద్యాల: ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై టీడీపీ తప్పుడు ప్రచారం ఆపడంలేదు. శనివారం ఎన్నికల ప్రచారానికి నంద్యాలకు వచ్చిన చంద్రబాబు సమక్షంలోనే న్యాయవాది బాలాహాజీ ఈ చట్టంపై తప్పుడు ప్రచారం చేశారు. తన భూమి ఆన్‌లైన్ నుంచి మాయమైందని, న్యాయవాది అయిన తన భూమికే రక్షణ లేదని.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటో తలచుకుంటేనే భయమేస్తుందన్నారు. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామంలో సర్వే నంబర్ 245–1లో తనకు 63 సెంట్ల భూమి ఉందన్నారు. అయితే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ గురించి తెలిసి ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోగా తన భూమి మాయమైనట్లు చూపిస్తుందని పచ్చి అబద్ధాలు వల్లించాడు. ఇదే విషయమై తహసీల్దార్, ఆర్డీవో, జేసీలను కలిస్తే 'నీవు న్యాయవాదివి కదా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలులోకి వచ్చిన విషయం తెలియదా' అని తనను అడిగారన్నారు. తనకు ఏమైనా సమస్యలు ఉంటే హైకోర్టుకు వెళ్లాలని అధికారులు సూచించినట్లు చెప్పుకొచ్చాడు.

బయటపడిన బండారం..

అయితే బాలాహాజీ ఆరోపించిన విధంగా ఆయన సర్వే నంబర్‌ను చెక్ చేయడంతో అసలు బండారం బయటపడింది. ఆయన చెప్పిన సర్వే నంబర్‌లో భూమి దూదేకుల హుసేనమ్మ (బాలాహాజీ) పేరిటే ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఒక న్యాయవాదిగా ఉంటూ తప్పుడు ప్రచారం చేయడంపై బాలాహాజీపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేసినందుకు ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బాలాహాజీకి రూ.5,11,424 లబ్ధి

టీడీపీ సభలో మొసలికన్నీరు కార్చిన న్యాయవాది బాలాహాజీ తాను చెప్పిన భూమిపై ఈ ఐదేళ్లలో రైతు భరోసా ద్వారా రూ.61 వేల లబ్ధి పొందారు. ఇవేకాకుండా ఆయన కుమార్తెకు జగనన్న వసతి దీవెన ద్వారా రూ.40,500, జగనన్న విద్యాదీవెన ద్వారా రూ.2,87,560 లబ్ధి పొందారు. అలాగే వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.59,048, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.5,316, జగనన్న అమ్మఒడి ద్వారా రూ.58 వేలు.. ఇలా ఈ ఐదేళ్లలో మొత్తం రూ.5,11,424 లబ్ధి చేకూరడం విశేషం.

ఎన్నికల్లో విధ్వంసానికి టీడీపీ కుట్ర

- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి



నెల్లూరు (దర్గామిట్ట): రాజకీయంగా చైతన్యవంతమైన నెల్లూరు జిల్లాను, నెల్లూరు రాజకీయాల్ని నీచమైన స్థాయికి దిగజార్చిన ఘనత టీడీపీ అభ్యర్థులు పి.నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్ రెడ్డి, రూప్‌కుమార్‌లదని, నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో వీరంతా దుష్ట శక్తులుగా మిగిలిపోతారని నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి ధ్వజమెత్తారు. తన క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రదర్శిస్తున్న కుటిల రాజకీయాలను ప్రజలు తిప్పి కొడతారని స్పష్టం చేశారు. కుట్ర రాజకీయాల్లో భాగంగా హైదరాబాద్, విజయవాడ, కడప నుంచి సుమారు 1400 మంది సంఘ విద్రోహ శక్తులు, దొంగతనం, హత్యలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని తెచ్చి నారాయణ.. తన మెడికల్ కాలేజీ హాస్టల్లో ఉంచారని ఆరోపించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో శాంతిభద్రతల సమస్యలు సృష్టించి లాభపడాలని నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు చూస్తున్నారని తెలిపారు. సహజంగానే రౌడీ లక్షణాలున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి రూప్‌కుమార్ తోడై అత్యంత ధనవంతులైన నారాయణ, వేమిరెడ్డిల సహకారంతో నెల్లూరును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎన్నికల నియమావళి ప్రకారం బయట వ్యక్తులు ఎన్నికలు జరిగే సమయంలో ఆ ప్రాంతాల్లో ఉండకూడదని, ఈ విషయం ఉన్నతాధికారులందరికీ తెలుసన్నారు. కానీ అధికారులు ఎందుకు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని, ఇంటెలిజెన్స్ వర్గాలు వీరికి సమాచారం ఇవ్వలేదా అని ప్రశ్నించారు. దీనికి పూర్తి బాధ్యత కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్లేదని చెప్పారు.

పవన్‌కు చంద్రబాబు వెన్నుపోటు

తన సహచరులనే వెన్నుపోటు పొడిచే స్వభావం కల్గిన చంద్రబాబు ఈ ఎన్నికల్లో కూటమి భాగస్వామి, పవన్ కళ్యాణ్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. పవన్ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో ఆయనకు వ్యతిరేకంగా కొంత మందిని ఉసిగొల్పి ఆయనను ఓడించాలన్న లక్ష్యంతో చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు, అగ్రవర్ణ పేదలకు లబ్ధి చేకూర్చిన నేత జగన్ మాత్రమేనన్నారు.

వాజ్‌పేయిని ఒప్పించి రోడ్లేశా!

- సెల్‌ఫోన్లు తెచ్చిందీ నేనే
- నంద్యాల, చిత్తూరుల్లో చంద్రబాబు


జనంలేక వెలవెలబోతున్న చంద్రబాబు సభ

బొమ్మలసత్రం/సాక్షి, చిత్తూరు: హైదరాబాద్ అభివృద్ధికి తానే కారణమని.. అందువల్లే ఐటీ కంపెనీలు డబ్బులు సంపాదిస్తున్నాయని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. ప్రధాని వాజ్‌పేయిని ఒప్పించి అద్దంలాంటి రహదారులు వేయించానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు శనివారం నంద్యాల, చిత్తూరుల్లో బహిరంగ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్ముళ్లు సెల్‌ఫోన్ వాడుతున్నారంటే దానికి కారణం తానేనన్నారు. తెలుగు తమ్ముళ్లు నష్టపోతారని అమరావతిని రాజధానిగా ప్లాన్ చేశానన్నారు. హైదరాబాద్ కంటే అమరావతిని బెస్ట్ సిటీగా మార్చాలని భావించానని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆడవాళ్లు ఉద్యోగాలకెళ్తే మగవాళ్లు వంట చేసే రోజులు వస్తాయన్నారు. పోలవరం 72 శాతం పూర్తి చేసి.. ఆ నీటిని బనకచర్లకు అనుసంధానం చేయాలని చూశానన్నారు. తన చివరి శ్వాస ఉన్నంతవరకు పేదవాళ్ల అభివృద్ధి కోసమే పనిచేస్తానని తెలిపారు. రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చానన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి రెండింతలు అభివృద్ధి చేశానని వెల్లడించారు. కోవిడ్ సమయంలో కూడా వర్చువల్ సమావేశాలు పెట్టి ప్రజల కోసం పనిచేశానన్నారు. కాగా, నంద్యాలలో చంద్రబాబు సభ అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. ఆయన మాట్లాడుతున్నప్పుడే కార్యకర్తలు వెనుదిరిగారు.

చంద్రబాబు రోడ్ షోలో డిగ్రీ విద్యార్థి మృతి

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరంలో శుక్రవారం చంద్రబాబు నిర్వహించిన రోడ్డు షోలో అపశ్రుతి చోటు చేసుకుంది. చంద్రబాబు కాన్వాయ్‌లోని ఒక వాహనం ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న డిగ్రీ విద్యార్థి కాట్రగడ్డ సాయికృష్ణ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో కిందపడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయాలపాలైన అతడిని ఒక ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. కాట్రగడ్డ సాయికృష్ణను మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామానికి చెందిన విద్యార్థిగా గుర్తించారు.

బాబూ.. నీ హామీల అమలు ఎలా సాధ్యం?

- తొలి ఏడాదే వాటికి రూ. 1.65 లక్షల కోట్లు అవసరం
- ఉద్యోగుల జీతాలు, ప్రభుత్వ తప్పనిసరి వ్యయం రూ.2.10 లక్షల కోట్లు
- అంత డబ్బు సమీకరించడం సాధ్యమా?
- ప్రజలను మోసం చేయడానికే ఈ హామీలిచ్చినట్లు సుస్పష్టం

(సాక్షి, అమరావతి): మేనిఫెస్టో సహితంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన అలవికాని హామీలకు మొదటి సంవత్సరంలోనే ఎంత ఖర్చు అవుతుందో తెలుసా? అక్షరాలా లక్షా అరవై ఐదువేల కోట్లు. అంటే... రూ. 1.65 లక్షల కోట్లు. మరి అంత డబ్బు ఎక్కడి నుంచి తెస్తారు? అసలు రాష్ట్ర ఆదాయం ఎంత? అన్ని లక్షల కోట్లు సమకూరే అవకాశం ఉందా అంటే? ఈ ప్రశ్నలకు ఆర్థిక నిపుణులనెవరిని సమాధానమడిగినా అలాంటి ఛాన్సే లేదని స్పష్టంగా చెబుతున్నారు. అయినా చంద్రబాబు మాత్రం అధికారమే లక్ష్యంగా నోటికి వచ్చినట్లు వాగ్దానాలు ఇచ్చేశారు. ఎందుకంటే వాటిని అమలు చేసే ఆలోచన లేదు కాబట్టి నోటిమాటగా యథేచ్ఛగా ప్రజలకు మాయ హామీలు ఇచ్చేశారు. ప్రజలను మోసం చేయడం, వంచించడం ఈ వృద్ధ నేతకు వెన్నతో పెట్టిన విద్య కావడంతో ఈ ఎన్నికల్లోనూ అదే లైను ఎంచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆయన ఇచ్చిన హామీలు, ఇతర ఖర్చులు, ఎంత వరకు అప్పు చేయవచ్చు వంటి విషయాలను పరిశీలించిన నిపుణులు చంద్రబాబు హామీలు అమలు చేయడం అసాధ్యమని కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు. ఆ వివరాలు చూస్తే... చంద్రబాబు కాపీ కొట్టి ప్రకటించిన తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, పింఛన్లు వంటి వివిధ పథకాలకు 2024-2025 సంవత్సరంలో రూ.1.65 లక్షల కోట్లు అవసరమనేది ఆర్థిక నిపుణుల అంచనా. ఇక 2029 సంవత్సరానికి అది రూ.1.76 లక్షల కోట్లకు పెరుగుతుంది. ఇక



వీటితో పాటు ప్రభుత్వం తప్పనిసరిగా చేయాల్సిన ఖర్చులు, మూలధన వ్యయం ఎలాగూ ఉండనే ఉంటుంది. అంటే ఉద్యోగులు, పెన్షనర్ల జీత భత్యాలు, ప్రభుత్వం అప్పులపై కట్టాల్సిన వడ్డీలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు చేయాల్సిన ఖర్చు, ఇతర బిల్లులు, చెల్లింపులు వంటివన్నీ కలిపి ఏడాదికి రూ.2 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. 2024-2025లో ఇందుకోసం రూ.2.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తే, 2029 నాటికి అది రూ.2.85 లక్షలకు కోట్లకు పెరుగుతుందని నిపుణుల అంచనా. మొత్తంగా ఐదేళ్లలో రూ.12.23 లక్షల కోట్లు ఇందుకోసం అవసరమవుతుంది. మొత్తంగా చంద్రబాబు ప్రకటించిన పథకాలు, ప్రభుత్వ ఖర్చు కలిపి 2024-2025లో రూ.3.75 లక్షల కోట్లు అవసరమని అంచనా. 2028-29 నాటికి అది రూ.4.61 లక్షల కోట్లకు ఎగబాగనుంది. ఇంత ఖర్చును భరించే సామర్థ్యం రాష్ట్రానికి సాధ్యమయ్యే అవకాశమే లేదని ఆర్థిక వేత్తలు స్పష్టం చేస్తున్నారు.

ఖర్చు 3.75 లక్షల కోట్లయితే... ఆదాయం రూ.2.03 లక్షల కోట్లే

ప్రభుత్వానికి పన్నులు, పన్నేతర ఆదాయాలన్నీ కలిపి 2025లో రూ.2.03 లక్షల కోట్లు సమకూరే అవకాశం ఉంది. 2029 నాటికి ఈ ఆదాయం రూ.2.82 లక్షల కోట్లు పెరిగే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఆర్థిక నిపుణులు చెప్పేదేమిటంటే ఆదాయ-వ్యయాల మధ్య తేడా గరిష్ఠంగా 10-12 శాతం వరకూ ఉన్నా పర్వాలేదు. పరిస్థితి గాడి తప్పకుండా ఉంటుంది. పన్నుల వసూళ్లలో సమర్థతను పెంచుకోవటం, వ్యయాన్ని పక్కాగా నియంత్రించుకోవటం వంటి చర్యలతో ఈ మాత్రం వ్యత్యాసాన్ని అధిగమించే అవకాశం ఉంటుంది. అలాకాకుండా ఆదాయ - వ్యయాల మధ్య తేడా మరీ ఎక్కువగా ఉంటే చేతులెత్తేయటం తప్ప ఏ ప్రభుత్వం కూడా ఏమీ చేయలేదు. ఈ లెక్కన చూసుకుంటే చంద్రబాబు హామీలను బట్టి చూసినపుడు ప్రభుత్వ ఆదాయానికి.. పథకాలు, ఇతర ఖర్చులకు మధ్య వ్యత్యాసం 2024-2025 సంవత్సరంలో రూ.1.72 లక్షల కోట్లు ఉంటుంది. 2028-2029 నాటికి అది రూ.1.78 లక్షల కోట్లకు పెరుగుతుంది. ఇంత డబ్బును సమకూర్చుకోవాలంటే అప్పులు దొరికే అవకాశం ఉండదు. ప్రభుత్వ ఆస్తులను అమ్మడం, లేదా ఉద్యోగుల జీతభత్యాలను పూర్తిగా నిలిపేయటం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటివి చేయలేని పక్షంలో పథకాలను అమలు చేయటం మానేయాలి. అంటే... అయితే మేనిఫెస్టోను చెత్త బుట్టలో పడేసి జనాన్ని మోసం చెయ్యాలి... లేదంటే ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్ల వంటి తప్పనిసరి వ్యయాలను ఎగ్గొట్టాలి. ఇది అరాచకానికి దారి తీస్తుందనేది నిపుణుల మాట.

ఏడాదికి రూ.1.72 లక్షల కోట్ల అప్పులు తెస్తారా?

తాజా లెక్కల ప్రకారం చంద్రబాబు హామీలు అమలు చేయాలంటే ఏడాదికి రూ.1.72 లక్షల కోట్ల అప్పు తప్పనిసరిగా తేవాల్సి ఉంటుంది. ఈ అప్పులు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో (జీఎస్‌డీపీ)లో 10.5 శాతాన్ని దాటేస్తాయి. అది కూడా ఆయా సంవత్సరాల్లో రెండంకెల వృద్ధి రేటు సాధిస్తారు అని ఊహిస్తేనే. అలాకాకుండా వృద్ధి రేటు తగ్గితే పరిస్థితి మరింత అధ్వాన్నం. అసలు ఇంత అప్పు తేవడం నిజంగా సాధ్యమా అంటే కానే కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఏపీ ప్రభుత్వం ఇంతకుముందు ఎప్పుడూ ఈ స్థాయి అప్పు చేయలేదు. కాగ్ లెక్కలు, ఆర్‌బీఐ అంచనాలు, రాష్ట్ర బడ్జెట్ పత్రాలన్నింటినీ పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం 2019-2024 మధ్య సగటున రూ.44 వేల కోట్లకు మించి అప్పులు చేయలేదు. జీఎస్‌డీపీలో (రాష్ట్ర స్థూల ఉత్పత్తి) 3 శాతానికి మించి అప్పు చేయడానికి ఏ కేంద్ర ప్రభుత్వమూ అనుమతించదు. ఆ పరిమితిని పూర్తిగా ఉపయోగించుకుని... కేంద్రం అనుమతించిన మేరకు గరిష్ఠంగా అప్పులు తెచ్చినా తొలి ఏడాదే ఇంకా రూ.1.13 లక్షల కోట్లు కావాలి. ఐదేళ్లలో రూ.5.40 లక్షల కోట్లు సమకూరిస్తేనే చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయడం కుదురుతుంది. ఇవికాకుండా అమరావతి నిర్మాణం ఖర్చు మరో రూ.1.09 లక్షల కోట్లు. మొత్తం కలిపి రూ.6.50 లక్షల కోట్లను చంద్రబాబు ఎక్కడి నుంచి తెస్తారు? రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం కడుతున్న పన్నుల్ని నాలుగు రెట్లు పెంచి, ప్రభుత్వ ఆస్తులన్నింటినీ గతంలో ఎన్నడూ లేనివిధంగా అయినకాడికి అమ్మేస్తే కొంత మొత్తాన్ని సమకూర్చుకోవచ్చు. అంటే ప్రజలపై నాలుగు రెట్ల పన్నుల్ని చంద్రబాబు పెంచుతారా? లేకపోతే చంద్రబాబు హామీల అమలు కోసం ఏటా రూ.లక్ష కోట్లకు పైగా ఆస్తుల్ని అమ్మేస్తారా? ఇవేమీ సాధ్యమయ్యే అవకాశమే లేదు. అంటే చంద్రబాబు హామీలు అమలు చేయడానికి ఏమాత్రం ఛాన్సే లేదని నిపుణులు స్పష్టంగా చెబుతున్నారు. గతంలో రుణమాఫీ హామీని అమలు చేయకుండా ఎగ్గొట్టినట్లే ఈ హామీలను తుంగలో తొక్కడం తప్ప బాబుకు వేరే ఆప్షన్ లేదని, ఆయనను నమ్మి ఓటేస్తే జరిగేది అదేనని వారు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. నిజానికి ఈ సంగతులన్నీ జనానికి తెలుసు. ఎలాగంటే... బాబు ట్రాక్ రికార్డు అలాంటిది మరి. అందుకే అలవికాని హామీలిచ్చిన చంద్రబాబును ప్రజలు నమ్మడంలేదు.

మీ ఆస్తిపత్రాలు ఎవరి వద్ద ఉన్నాయి చంద్రబాబూ?

నీ ఆస్తి రిజిస్ట్రేషన్ చేసుకుంటే నీకు జిరాక్స్ ఇచ్చారా పవన్?

- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై విషం గక్కుతున్న చంద్రబాబు
- పక్క రాష్ట్రాల్లో మోదీపై విమర్శలు చేస్తే ఈసీ ఆంక్షలు విధిస్తుంది
- ఇక్కడ సీఎం జగన్‌ని చంపేయండి అంటున్నా మిన్నకుంటుంది
- మే 14 తర్వాత పథకాలు అమలు చేయండని తెలంగాణలో ఎందుకు చెప్పలేదు?
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి పేర్ని నాని

సాక్షి, అమరావతి: చంద్రబాబు ఆస్తిపత్రాలు ఎవరివద్ద ఉన్నాయని ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు. పవన్ తన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకుంటే జిరాక్స్ పేపర్లు ఇచ్చారా? అని నిలదీశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు విషం గక్కుతున్నారని చెప్పారు. పక్క రాష్ట్రాల్లో మోదీపై విమర్శలు చేస్తే ఈసీ ఆంక్షలు విధిస్తోందని, కానీ ఇక్కడ జగన్‌ని చంపేయండంటున్నా మిన్నకుంటుందని పేర్కొన్నారు. మే 14 తర్వాత పథకాలు అమలు చేయండని తెలంగాణలో ఈసీ ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రామోజీ, రాధాకృష్ణలు.. చంద్రబాబు కోసం ఎంతకైనా బరితెగిస్తున్నారని, తప్పుడు రాతలు రాస్తున్నారని చెప్పారు. పవన్‌కళ్యాణ్‌ను వాడుకుని జగన్‌కి కాపులను దూరం చేయాలని చంద్రబాబు అనుకుంటున్నాడని, దళితులను చీల్చడానికి మంద కృష్ణమాదిగను తెచ్చాడని, కానీ బీసీలను చీల్చుదామంటే వారు ప్రశ్నించడం మొదలు పెట్టారని వివరించారు. ఎన్నిచేసినా పెద్ద గీత జగన్ పక్కన చంద్రబాబు చిన్న గీతగానే మిగిలాడని, ఇక ఏమీ చేయలేక భూములపై విషప్రచారం మొదలుపెట్టారని చెప్పారు. ఇవన్నీ ఆగాలంటే, ప్రజలకు మేలు జరగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని కోరారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

దుష్టచతుష్టయం కుటిల పన్నాగాలు ఫెయిల్

ఎన్నికలు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పనితీరుపై జరగకూడదని రామోజీరావు, రాధాకృష్ణ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ దుష్ట పన్నాగాలు పన్నారనేది స్పష్టం అవుతోంది. జగన్ ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను చేపట్టిందని, అది దుర్మార్గమైన వ్యవస్థ అని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. వలంటీర్ వ్యవస్థ పెద్ద మాఫియా అని, వలంటీర్లు అమ్మాయిలను రెడ్‌లైట్ ఏరియాకు అమ్మేస్తున్నారని పవన్‌కళ్యాణ్ మాట్లాడారు. ఏపీలో అమ్మాయిలు మిస్సయ్యారని, కేంద్ర నిఘావర్గాలు తనకు చెప్పాయని దుష్ప్రచారం చేశారు. ఈ సంచులు మోసే వలంటీర్లు మగవాళ్లు ఇంట్లోలేని సమయంలో తలుపులు కొట్టి ఆడవాళ్లను లోబరుచుకుంటారని చంద్రబాబు మాట్లాడాడు. ఈనాడు, ఆంధ్రజ్యోతి వలంటీర్ వ్యవస్థపై నీచంగా వార్తలు రాశాయి. కానీ ప్రజల్లో



ఈ వ్యవస్థపై ఇసుమంతైనా నమ్మకం సడలలేదు. కోవిడ్ సమయంలో దేశంలోనే అత్యద్భుతంగా సేవలందించిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, రామోజీ, రాధాకృష్ణ హైదరాబాద్‌లో ఇళ్లల్లోంచి బయటకు రాలేదు. జగన్ ఇక్కడే ఉండి రూ.30 వేల కోట్లు కోవిడ్ కోసం ఖర్చుచేసి మందులు, వైద్యం అందించారు.

కులాలను వాడుకుని దెబ్బతీయాలని బోర్లా పడ్డారు

చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో ఈ రాష్ట్రానికి ఫలానా మేలు చేశానని చెప్పుకొనే పరిస్థితి ఉందా? చేసిందేమీ లేక కులాలను వాడుకుని జగన్‌ను దెబ్బతీయాలనే ప్రయత్నం చేశాడు. మహిళలనూ చీల్చుదామని చూశాడు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రూ.14 వేల కోట్ల రుణాలు బేషరతుగా మాఫీచేస్తానని, ప్రతి మహిళకు సెల్‌ఫోన్ కొనిస్తానని, పుట్టిన ప్రతి ఆడబిడ్డకు రూ.25 వేలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. రాష్ట్రంలో ఉన్న సుమారు మూడు కోట్లమంది మహిళలు సీఎం జగన్‌కు అండగా ఉన్నారు.

2019 నుంచీ ఎవరి ఆస్తిపత్రాలు వారి వద్దే..

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై వదంతులు సృష్టించారు. ఈ యాక్ట్ 2019లోనే వచ్చింది. ఇప్పుడు 2024లో దానిగురించి మాట్లాడుతున్నారు. 2019లో చట్టం వస్తే.. ఇప్పటివరకు చంద్రబాబు కొనుక్కున్న ఆస్తుల కాగితాలు అతని వద్దే ఎందుకు ఉన్నాయి? పవన్‌కళ్యాణ్ ఈ ఐదేళ్లలో మూడో, నాలుగో ఆస్తులు కొన్నారని చెబుతున్నారు. మరి ఆయన కాగితాలు ఆయన వద్దే ఎలా ఉన్నాయి? ఈ రాష్ట్రంలోని టీడీపీ, జనసేన నాయకులు కొనుక్కున్న ఆస్తుల ఒరిజనల్స్ ఎవరివి వారివద్ద ఎందుకున్నాయి?

బరితెగించిన చంద్రబాబు

తప్పుడు ప్రచారంపై ఎన్నికల కమిషన్ కేసులు పెడితే.. చంద్రబాబు బరితెగించి ఫుల్‌పేజీ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. ఆయనకు వ్యవస్థలంటే లెక్కలేదు. రాష్ట్రంలోని 26 వేల రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటివరకు ఆరువేల గ్రామాల్లోనే సర్వే జరిగింది. అక్కడ టీడీపీ వారు లేరా? సర్వే సందర్భంగా ఒక్కరన్నా ఆరోపణలు చేశారా? అసెంబ్లీలో చట్టం చేసేటప్పుడు టీడీపీ సమర్థించింది. ఇప్పుడు ఎన్నికల కోసం విషం చిమ్ముతోంది. చంద్రబాబు బీసీ సర్టిఫికెట్ ఇస్తే.. దానిపై ఆయన బొమ్మ ఉంటే ఆ బీసీ.. కమ్మ అయిపోతారా? పాసు పుస్తకం లోపల తహసీల్దారు సంతకం ఉంటుంది. పైన ఫొటో ముఖ్యమా? లోపల సంతకం ముఖ్యమా? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

చంద్రబాబుపై ఈసీకి ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని కించపరుస్తూ చంద్రబాబు చేస్తున్న దిగజారుడు విమర్శలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని వైఎస్సార్‌సీపీ బృందం కోరింది. శనివారం వెలగపూడిలోని సచివాలయంలో సీఈవో ముఖేష్‌కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటినుంచి చంద్రబాబు వాడిన భాష జుగుప్సాకరమన్నారు. తాజాగా విశాఖపట్నం, ఒంగోలు, ఉండి, ఏలూరు బహిరంగ సభల్లోనూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా చంద్రబాబు మాట్లాడారని పేర్కొన్నారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, ఏలూరు జిల్లాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై చెడు కథనాలు ప్రచురించిన ఈనాడుపైనా ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. వీటన్నింటినీ టీడీపీ పెయిడ్ వార్తలుగా



రాష్ట్ర సీఈవో ముఖేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు చేస్తున్న మల్లాది విష్ణు తదితరులు

పరిగణించాల్సిందిగా ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో ప్రతిపక్షాలు కనుమరుగవడం ఖాయమని స్పష్టం చేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి, నవరత్నాల కార్యక్రమాల అమలు కమిటీ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి, లీగల్ సెల్ సభ్యుడు కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు ఓటు వేయవద్దు

పాడేరు జనసేన నేతల తీర్మానం

సాక్షి, పాడేరు(అల్లూరి సీతారామరాజు జిల్లా): 'ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేయవద్దు. మన ఓట్లన్నీ నోటా గుర్తుకే వేయాలి' అని పాడేరు నియోజకవర్గ జనసేన నేతలు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గ ఐటీ ఇన్‌చార్జి అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు శనివారం సమావేశమయ్యారు. 'ఈ ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గంలో టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేయకుండా నోటాకు వేసి మన సత్తా చాటాలి' అని జనసేన నాయకులు, కార్యకర్తలు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడేరు ఎమ్మెల్యే సీటు టీడీపీకి, అరకు ఎంపీ సీటు బీజేపీకి ఇచ్చినప్పటికీ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆత్మగౌరవం చంపుకొని ఆయా పార్టీల



సమావేశంలో పాల్గొన్న జనసేన పాడేరు నియోజకవర్గ నేతలు

అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్నామని తెలిపారు. అయితే కూటమి నేతలు అహంతో ఉన్నారని, తమ నాయకత్వానికి భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాడేరులో జనసేన పటిష్టంగా ఉందని, పార్టీలో యువతీ, యువకులు అధికంగా ఉన్నారన్నారు. తమకు తగిన గుర్తింపు లేనందున ఆత్మగౌరవం చంపుకొని ముందుకు వెళ్లలేమని చెప్పారు. పార్టీ ఆదేశాలతో సంబంధం లేకుండా తమ ఓట్లు నోటాకు వేసి సత్తా చూపుతామని స్పష్టంచేశారు.

ఎన్నికల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

సాక్షి, అమరావతి: ఎన్నికల నేపథ్యంలో 13వ తేదీన ఓటు వేసేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న ప్రయాణికుల కోసం వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్టు ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనపు సర్వీసులు



నడుపుతున్నట్టు తెలిపారు. సాధారణ టికెట్ చార్జీలతోనే రోజూ నడిచే 339 సర్వీసులతో పాటు శనివారం 302, ఆదివారం మరో 205 ప్రత్యేక సర్వీసులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్లకు సులభతర ప్రయాణం కోసం 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు రోజువారీ నడిచే 1,683 సర్వీసులతో పాటు 1,048 ప్రత్యేక బస్సు సర్వీసులు కలిపి మొత్తం 2,731 బస్సులు సేవలందిస్తున్నాయని వివరించారు. ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేయించుకోవడంతో బస్సుల్లో సీట్లు నిండిపోయినట్టు తెలిపారు. బెంగళూరు నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రెగ్యులర్ సర్వీసులతో పాటు శనివారం రాత్రి 323 బస్సులు, ఆదివారం మరో 269 బస్సులు నడుస్తాయని తెలిపారు.

విజయవాడ నుంచి ప్రత్యేక సర్వీసులు

విజయవాడ నుంచి ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సమాయత్తమైనట్టు తెలిపారు. విజయవాడ నుంచి విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, నెల్లూరు, కాకినాడ, ఏలూరు, ఒంగోలు, గుంటూరు తదితర ప్రాంతాలకు రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు తిప్పుతామని తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చే ప్రయాణికులు అత్యధికంగా ఉండటంతో రద్దీని బట్టి మరికొన్ని బస్సులు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఓటువేసి తిరిగి ప్రయాణమయ్యే వారికోసం కూడా ఆయా తేదీల్లో రద్దీని బట్టి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లాల ప్రజారవాణా అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

అమెరికాలోని పాఠశాలల్లా ఏపీ స్కూళ్లు

వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్

సాక్షి,అమరావతి: ఏపీలో ప్రభుత్వ పాఠశాలలు అమెరికాలోని స్కూళ్లను తలపిస్తున్నాయని, దీని వెనుక సీఎం జగన్ కృషి ఎంతో ఉందని వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ వెంకట్ మేడపాటి కొనియాడారు. శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని



గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. పది దేశాల నుంచి వచ్చిన ఎన్ఆర్ఐలు 37నియోజకవర్గాల్లో బస్సుయాత్ర చేపట్టి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు, సీఎం జగన్‌కు మద్దతుగా ప్రచారం చేశారని తెలిపారు. 80 శాతానికి పైగా ప్రభుత్వంపై సానుకూల దృక్పథంతో ఉన్నట్లు తాము గుర్తించామని వెల్లడించారు. సీఎం జగన్ పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 26 లక్షల పైగా ఉద్యోగాలు వచ్చాయన్నారు.

క్లుప్తంగా...

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో నీట్-పీజీ మాక్ టెస్ట్!

సాక్షి, హైదరాబాద్: జనరల్ మెడిసిన్, రేడియాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, ఆప్తాల్మాలజీ, సైకియాట్రీ, అనస్థీషియాలజీ మొదలైన స్పెషలైజేషన్లలో వారి భవిష్యత్ కెరీర్‌లకు పునాది వేయడానికి ఔత్సాహిక వైద్యులకు నీట్-పీజీ చాలా కీలకమైన పరీక్ష. పీజీ మెడికల్ స్టడీస్ ప్రాముఖ్యతను గుర్తిస్తూ, సాక్షి మీడియా గ్రూప్ జూన్ 16, 2024న.. విద్యార్థులకు చేయూతనిచ్చేలా నిపుణుల ఆధ్వర్యంలో నీట్-పీజీ మాక్ పరీక్షను నిర్వహిస్తోంది. పరీక్షకు కొద్ది రోజుల ముందు వాస్తవ పరీక్షలాంటి వాతావరణంలో జరిగే సాక్షి మాక్ టెస్టులు రాయడం ద్వారా విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకుని, మరింత మెరుగుపరచుకోవచ్చు. ఈ మాక్ టెస్ట్ క్లినికల్ నాలెడ్జ్, ఎగ్జామ్-టేకింగ్ స్ట్రాటజీలను పదును పెట్టడంలో సహాయపడటమే కాకుండా, నిజమైన నీట్-పీజీలో రాణించడానికి అభ్యర్థుల సన్నద్ధతను నిర్ధారిస్తుంది. ఈ మాక్ పరీక్షకు ×మై ర్యాంక్ టెక్నాలజీ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోంది. ఆసక్తి గల అభ్యర్థులు రూ. 500 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి https://www.arenaone.in/mock/ neetpg ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. లాగిన్ హాల్ టికెట్ నెంబర్, పాస్‌వర్డ్ పరీక్షకు రెండు రోజుల ముందు అభ్యర్థి రిజిస్టర్ చేసుకున్న ఈ-మెయిల్ ఐడీ/ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది. మాక్ పరీక్ష ఆన్‌లైన్‌లో https://sakshimocktest.myrank.co.in లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎప్పుడైనా లాగిన్ అయి రాసుకోవచ్చు. పరీక్ష సమయం మూడు గంటల 30 నిముషాలు. అలాగే పరీక్ష ముగిసిన వెంటనే మీ స్కోర్‌ను కూడా మీరు చూసుకోవచ్చు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు: 99126 71555, 96660 13544, 96665 72244.

పెత్తందారులు, పేదల మధ్య ఎన్నికలివి

వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ కో-ఆర్డినేటర్ యార్లగడ్డ

సాక్షి, అమరావతి:రాష్ట్రంలో పెత్తందారులు, పేదల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ స్టేట్ కో-ఆర్డినేటర్ యార్లగడ్డ వెంకటరమణ అన్నారు. పేదల పక్షాన పోరాడుతున్న సీఎం జగన్ తిరిగి విజయం సాధించనున్నారని చెప్పారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అబద్ధాలు, అసత్యాలు చెప్పటం చంద్రబాబుకు అలవాటని, ప్రజలు ఆయనను నమ్మడం లేదని అన్నారు. మేధావులకే కాకుండా అతి సామాన్యులకు సైతం వైఎస్ జగన్ సీట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఏపీ భవిష్యత్‌ను నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు సీఎం జగన్ పక్షానే ఉన్నారని, బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఓటమి ఖాయయని స్పష్టం చేశారు.

పేదల పట్ల కనకమేడల తీరు దుర్మార్గం

టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌కు పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఉసురు తప్పకుండా తగులుతుందని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తి అన్నారు.

మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం

కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్

సాక్షి, అమరావతి: మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరితో కలిసి శనివారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో మిగిలిన అన్ని అగ్రవర్ణ కులాల మాదిరిగానే ముస్లింలకూ రిజర్వేషన్లు కేటాయిస్తామని షానవాజ్ హుస్సేన్ చెప్పారు.

15 ఏళ్లకు వైఎస్సార్ సమాధి గుర్తొచ్చిందా?

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ ధ్వజం

సాక్షి, అమరావతి: వైఎస్సార్ సమాధిని సందర్శించే నైతిక అర్హత కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ మండిపడ్డారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ×మహానేత, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించిన 15 ఏళ్ల తర్వాత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నాయకులు.. వైఎస్సార్ సమాధిని సందర్శించడం చూస్తుంటే రాజకీయాలెంత క్రూరంగా తయారయ్యాయో అర్థమవుతోంది. కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ పేరును సీబీఐ చార్జిషీట్‌లోకి ఎక్కించి.. అవమానించింది. వైఎస్సార్ రాజకీయ వారసుడైన వైఎస్ జగన్‌ను వేధించింది. అక్రమ కేసులు పెట్టించి 16 నెలల పాటు జైలు పాలు చేసింది. వైఎస్ జగన్‌ను రాజకీయంగా దెబ్బతీయాలనే ఏకైక ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసింది. వైఎస్సార్ ఎవరితోనైతే పోరాడారో చివరకు ఆ చంద్రబాబుతో పొత్తు పెట్టుకొని.. ఆయన్ని నెత్తిన పెట్టుకొని ఎన్నికలకు వెళ్లారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు వైఎస్సార్ సమాధి వద్దకు వచ్చి మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు' అని నాగార్జునయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంపీ నందిగం సురేష్‌పై టీడీపీ దాడి


నందిగం సురేష్ కారుపై కర్రతో దాడి చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

ఎంపీ కారుపై చెప్పులు, పిడిగుద్దులతో దాడికి దిగిన టీడీపీ కార్యకర్తలు

కిందకు దిగాలంటూ ఎంపీ సురేష్‌ను బూతులు తిట్టిన వైనం

దెబ్బతిన్న కారు.. పోలీసులకు ఫిర్యాదు

యద్దనపూడి:ప్రచారం నిమిత్తం వచ్చిన బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌పై పర్చూరు నియోజకవర్గ పరిధిలోని యద్దనపూడి మండలం చింతపల్లిపాడు వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం దాడికి తెగబడ్డారు. ఎంపీ ప్రయాణిస్తున్న కారును అడ్డగించి చెప్పులు విసిరారు. ఎంపీపైనా, వైఎస్సార్‌సీపీ శ్రేణులపైనా పిడిగుద్దులతో దాడికి దిగారు. సుమారు గంటపాటు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే.. మార్టూరు మండలం వలపర్ల ఎస్సీ కాలనీలో పర్యటన నిమిత్తం ఎంపీ నందిగం సురేష్ యద్దనపూడి నుంచి ర్యాలీగా మార్టూరు వైపు బయలుదేరారు. సాయంత్రం 3.45 సమయంలో చింతపల్లి చేరుకున్నారు. ఇంతలో టీడీపీ ఎన్నికల ప్రచార ర్యాలీ ఎదురుపడింది. దీంతో ఎంపీ తన వాహనంతో పాటు వెనుక వచ్చే వాహనాలను సైతం పక్కకు ఆపారు. ఎంపీ వాహనాన్ని గమనించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు సమీపానికి రాగానే ఒక్కసారిగా రెచ్చిపోయారు. చెప్పులు తీసి ఎంపీ కారు అద్దాలపై కొడుతూ కారులో ఉన్న ఎంపీని బూతులు తిట్టారు. నీ అంతు చూస్తామంటూ రాయడానికి వీలుపడని పదజాలంతో దూషించారు. టీడీపీ కార్యకర్తలు ఎంపీ కారుపైకిఎక్కి కాళ్లతో కారు పైభాగాన్ని తన్నుతూ వైఎస్సార్‌సీపీ శ్రేణులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అప్పటివరకు సంయమనం పాటించిన ఎంపీ సురేష్ కారు దిగి కారుపై ఉన్న వారిని కిందకు దిగాలని కోరారు. దీంతో ఒక్కసారిగా టీడీపీ కార్యకర్తలు జెండా కర్రలతో ఆయనపైన, అనుచరులపైన దాడికి పాల్పడ్డారు. టీడీపీ శ్రేణులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని గ్రహించిన ఎంపీ నందిగం సురేష్ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు టీడీపీ కార్యకర్తలను అడ్డుకుని పంపించి వేశారు. దాడి నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి చింతపల్లిపాడు నుంచి యనమదల మీదగా యద్దనపూడి పోలీస్‌స్టేషన్ వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లారు. అనంతరం సీఐ సీతారామయ్య, ఎస్సై జీవి చౌదరికి ఫిర్యాదు చేశారు. ఎంపీ ఫిర్యాదు మేరకు 15 మంది టీడీపీ నాయకులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఎంపీపై దాడి విషయం తెలుసుకున్న వందలాది మంది కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలంటూ నినాదాలు చేశారు. దాడి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు స్టేషన్‌కు చేరుకున్నారు.


పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

ఓటమి భయంతోనే దాడులు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం ఎంపీ నందిగం సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే టీడీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. తనపై జరిగిన దాడి ఘటనను వివరిస్తూ.. 'ఎన్నికల ప్రచారం కోసం చింతపల్లిపాడు మీదుగా మార్టూరు మండలం వలపర్ల వెళ్తుండగా టీడీపీ మూకలు దాడికి పాల్పడ్డాయి. చింతపల్లిపాడులో టీడీపీ ర్యాలీ జరుగుతుండటతో నా కారును పక్కన పెట్టుకుని ఉండగా.. కొంతమంది టీడీపీ నాయకులు నా కారును మోటార్ సైకిళ్లతో చుట్టుముట్టారు. కాళ్లతో నా కారును ఎగిరెగిరి తన్నటం ప్రారంభించారు. టీడీపీ కార్యకర్తలు నా కారును చుట్టుముట్టి నానాబూతులు తిట్టడం మొదలెట్టారు. దీంతో నేను కారు దిగి కారును ఎందుకు గుద్దుతున్నారని ప్రశ్నించగా.. వారిలో ఓ వ్యక్తి సీఎం జగన్‌ను దూషించటమే కాకుండా వాడు పోటీ చేయించేవాడు, నువ్వు పోటీ చేసేటంత వాడివా. నా కొడకల్లారా..' అంటూ తీవ్ర పదజాలంతో దూషించటం ప్రారంభించాడు. మరో నెల రోజులు ఆగండి. మా అమరావతి పవర్ ఏమిటో చూపిస్తా'మంటూ బూతులు తిట్టారు. వివాదాలు దేనికని భావించి పక్కకు తొలగండని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోకుండా కర్రలతో దాడికి ప్రయత్నించారు. దీనిని చూసి అక్కడకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రావటంతో కొంత వెనక్కి తగ్గారు. నేను ఇంకొల్లు సీఐకి సమాచారమిచ్చాను. ఈలోగా కొందరు మహిళలు నాకు రక్షణ వలయంగా నిలబడ్డారు అని చెప్పారు. 'టీడీపీ నాయకులు ఆడవాళ్లు అని కూడా చూడకుండా వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ విషయంపై గతంలో కూడా ఎస్సీ కాలనీ వాసులు తమపై రోజురోజుకూ దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. ఈ ఘటనతో టీడీపీ అరాచకాలను ప్రత్యక్షంగా చూశాను. ఇదేవిధంగా ఉంటే మమ్మల్ని ఓట్లు వేయినిస్తారా అని ఎస్సీలు చెప్పటం చూస్తుంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. ఇక్కడ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ద్వారా మాకు చాలా ప్రమాదం పొంచి ఉందని ప్రజలు చెబుతున్నారంటే ఇక్కడి పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలి' అని ఎంపీ నందిగం వివరించారు. టీడీపీ నాయకులు ఎన్ని అవరోధాలు, అవాంతరాలు సృష్టించినా 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో పర్చూరు ఎమ్మెల్యేగా యడం బాలాజీ, ఎంపీగా తాను, సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి గెలుపును ఆపటం ఎవరితరం కాదన్నారు. యడం బాలాజీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా భౌతిక దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. ఇలా రెచ్చగొట్టేలా దూషించటం, దాడులకు పాల్పడటం పిరికిపంద చర్యగా అభివర్ణించారు.

తెగబడ్డ టీడీపీ కార్యకర్తలు

- ఎన్టీఆర్ జిల్లా తిరుమలగిరిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడి
- చిన్నారితోపాటు మరో నలుగురికి తీవ్ర గాయాలు

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో శనివారం టీడీపీ కార్యకర్తలు పేట్రేగిపోయారు. ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడిచేశారు. దీంతో ఓ చిన్నారి, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు... తిరుమలగిరిలో వైఎస్సార్‌సీపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ర్యాలీ చేపట్టారు. గోపినేని పాలెం నాలుగు రోడ్ల సెంటర్‌కు వచ్చేసరికి టీడీపీ కార్యకర్తలు నడిరోడ్డుపై కుర్చీలో కూర్చుని కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సంయమనం పాటిస్తూ ర్యాలీ ముందుకు సాగేందుకు ప్రయత్నించారు. టీడీపీ వారి కవ్వింపు చర్యలు మరింత ఎక్కువకావడంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు స్పందిస్తూ 'ఇటీవల మీరు కూడా ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో మేము శాంతియుతంగా ఉన్నాం. మీరు మా ర్యాలీని అడ్డుకోవడం మంచిదికాదు..' అని చెబుతుండగానే... టీడీపీ కార్యకర్తలు గుమ్మా వెంకటేష్, హేమంత్, ముప్వ సైదులు, దండు సురేష్, ఇమ్మడి వెంకట్‌తోపాటు మరికొందరు ఘర్షణకు దిగారు. పక్కనే ఉన్న రాళ్లు, కర్రలతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, మహిళలు, చిన్నారులపై విచక్షణరహితంగా దాడిచేశారు. ఈ దాడిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చెన్నంశెట్టి సాంబశివరావు, పోతురాజు పెద్దవసంతరావు, లింగంశెట్టి వెంకటేష్, బాలత్ రమేష్‌లకు తల, కాళ్లు, చేతులపై తీవ్ర గాయాలయ్యాయి. వీరితోపాటు గొడవ జరిగే సమయంలో అటు వైపు వచ్చిన 12ఏళ్ల చిన్నారి లింగంశెట్టి లాస్యపై కూడా రాళ్లతో దాడిచేయడంతో ఆమె తలకు, కంటి భాగంలో తీవ్ర గాయాలుకావడంతో స్పృహ కోల్పోయింది. గాయపడినవారిని స్థానికులు జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పలు ద్విచక్ర వాహనాలను కూడా టీడీపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. కాగా, టీడీపీ కార్యకర్తలు చొక్కాలు చింపుకొని తమపై దాడి చేశారంటూ జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి రావడం విశేషం.


తీవ్ర గాయాలైన చిన్నారి లాస్య, సాంబశివరావు, బాలత్ రమేష్

దాడి అమానుషం: సామినేని

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు శాంతియుతంగా చేస్తున్న ర్యాలీపై టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో దాడి చేయడం అమానుషమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను పేర్కొన్నారు. గాయపడిన కార్యకర్తలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన హామీల అమలు

- కడప ప్రచార సభలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ
- అంతకు ముందు ఇడుపులపాయలో వైఎస్సార్ సమాధి వద్ద రాహుల్ నివాళి


వైఎస్సార్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్‌గాంధీ, షర్మిల

కడప వైఎస్సార్ సర్కిల్/వేంపల్లె: కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన హామీలన్నీ అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ చెప్పారు. ఏపీ ప్రజల ఆలోచనలు ఢిల్లీలో వినిపించేలా తీర్పునివ్వాలని కోరారు. శనివారం వైఎస్సార్ జిల్లాలో రాహుల్‌గాంధీ పర్యటించారు. విమానంలో కడపకు చేరుకొని.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు వచ్చారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలతో కలిసి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం తిరిగి కడపకు చేరుకొని పుత్తా ఎస్టేట్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'దివంగత వైఎస్సార్ నా తండ్రి రాజీవ్‌గాంధీకి సోదరుడు లాంటివారు. వైఎస్సార్ దేశానికే మార్గదర్శకులు. ఆయన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొనే.. నేను భారత్ జోడో యాత్ర చేశా. వైఎస్సార్ సామాజిక న్యాయం కోసం, ఏపీ హక్కుల కోసం పోరాడారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. రాష్ట్ర విభజన సమయంలో బీజేపీ ఎన్నో హామీలిచ్చింది. ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ప్లాంట్ ఇలా అన్ని విషయాల్లోనూ మోసం చేసింది. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తాం. 10 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు తదితర హామీలన్నీ నెరవేరుస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పేద మహిళను ఎంపిక చేసి ఆమె బ్యాంక్ ఖాతాలో ఏడాదికి రూ.లక్ష జమ చేస్తాం. సీబీఐ చార్జిషీట్‌లో కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ పేరు చేర్చలేదు. నా చెల్లెలు షర్మిలను గెలిపించండి' అని కోరారు.

ఏ ముఖం పెట్టుకుని నివాళులర్పించావు?

- రాహుల్ గాంధీకి వైఎస్సార్ మరణించిన 15 ఏళ్లకు గుర్తొచ్చారా?
- ఓ ఛానెల్ ఇంటర్వ్యూలో వైఎస్సార్‌టీపీ వ్యవస్థాపకుడు కొండా రాఘవరెడ్డి



కడప ఎడ్యుకేషన్: 'వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయి 15 సంవత్సరాల తర్వాత రాహుల్ గాంధీకి ఆయన గుర్తొచ్చారా? ఏ ముఖం పెట్టుకుని ఇడుపులపాయకు వచ్చి వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు' అని వైఎస్ఆర్‌టీపీ వ్యవస్థాపక సభ్యుడు, వైఎస్ఆర్ కుటుంబ సన్నిహితుడు కొండా రాఘవరెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడా వైఎస్ఆర్‌కు కనీసం నివాళులు కూడా అర్పించలేదని, ఇప్పుడు మాత్రం ఇడుపులపాయకు వచ్చి నివాళులర్పిస్తే ఎంతో చైతన్యం కలిగిన కడప ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కుమారుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని జైల్లో పెట్టి నామరూపాల్లేకుండా పోయిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. శుక్రవారం ఓ ప్రైవేటు ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. తండ్రిని పొట్టన పెట్టుకున్నారన్న అనుమానం ఉన్న పార్టీ, అన్న జగన్‌ను జైల్లో ఉంచిన పార్టీ, అమ్మను, కుటుంబాన్ని రోడ్డుపైకి ఈడ్చిన పార్టీ నాయకుడిని తెచ్చి నివాళులర్పించడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బాధించిందని అన్నారు. ఆనాడు ప్రతిపక్ష హోదా కూడా లేని కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపి, విజయ పథంలో నడిపించిన వైఎస్ఆర్ మరణం పట్ల నేటికీ ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయన్నారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వం ఆయన మృతి కేసును కేవలం 11 నెలల్లోనే మూసివేయడం పట్ల కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని చెప్పారు. పైలెట్ భాటియా మరణం, ఖననం తదితర అంశాలు నేటికీ మిస్టరీగా ఉన్నాయని తెలిపారు. రాజీవ్ గాంధీ మరణంపై 21 సంవత్సరాలు విచారణ కొనసాగిందని, వైఎస్ఆర్ మృతి కేసును ఎందుకు హడావుడిగా మూసివేశారని ప్రశ్నించారు. మురుసుమల్లి షర్మిల పాదయాత్ర చేసిన సమయంలో వైఎస్ఆర్ పేరును కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్‌లో చేర్చిందని, ఆయన మరణం తర్వాత కుటుంబాన్ని ఈడీ, ఇన్‌కంటాక్స్ కేసులతో ఇబ్బందులు పెట్టిందని చెప్పారని, అదే కాంగ్రెస్ పార్టీతో ఆమె ఏ ముఖం పెట్టుకుని కలిశారని నిలదీశారు.

సీఎం పదవి ఇమ్మన్న షర్మిల!

అన్న జగన్‌ను జైలులో ఉంచినా పరవాలేదు.. తనకు ముఖ్యమంత్రి పదవి ఇమ్మని షర్మిల అడిగినట్లు పలు పత్రికల్లో కథనాలు వచ్చాయని తెలిపారు. ఆనాడు పాదయాత్ర చేయమని ఎవరూ షర్మిలను అడగలేదన్నారు. తాను త్యాగం చేసినట్లు చెప్పుకుంటున్న షర్మిల.., నిజంగా త్యాగం చేసిన ఎమ్మెల్యేల గురించి ఏమంటుందని ప్రశ్నించారు. ఇప్పుడు చంద్రబాబు ప్యాకేజీకి అమ్ముడుపోయి, పసుపు చీర కట్టుకుని పసుపు పార్టీతో కలిసి పసుపు కాంగ్రెస్‌గా మార్చిన వ్యక్తి షర్మిల అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని వీడి, సోనియాగాంధీని ఎదిరించి సొంతంగా ఐదున్నర లక్షల మెజారిటీతో గెలిచిన చరిత్ర వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని చెప్పారు. షర్మిల 2021 ఫిబ్రవరి 9న అబద్ధాలు మొదలుపెట్టి, శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటన వరకు విషం కక్కుతుంటే దాన్ని పచ్చమీడియా ప్రమోట్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణను గొడ్డలితో నరికి ఐదున్నరకోట్ల ప్రజలను అధోగతి పాలు చేసిన వ్యక్తి షర్మిల అని అన్నారు. ఆమెకు ఓ ఆశయం లేదని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి మాట్లాడకుండా ఆస్తి, డబ్బు, కుటుంబ పంచాయితీలనో, చంద్రబాబు డబ్బులతో కొనేస్తే వచ్చిన పంచాయితీ గురించే మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. ఆమె రోజూ గంటలకొద్దీ ప్రెస్‌మీట్‌లు పెట్టడం మినహా చేసిందేమీ లేదన్నారు. షర్మిల మీటింగ్‌లకు పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి తుఫాన్ కార్లు పెట్టి జనాన్ని తరలిస్తున్నారని, షర్మిల వెనుక చంద్రబాబు ఉన్నారని ప్రజలు వెయ్యిశాతం నమ్ముతున్నారని చెప్పారు. కోర్టులో ఉన్న అంశాలపై మాట్లాడినందుకు నర్రెడ్డి సునీత జరిమానా కట్టాల్సి వచ్చిందన్నారు. రాజకీయం కోసం వివేకానందరెడ్డి జీవితాన్ని రోడ్డు మీదకు తెచ్చారని అన్నారు. కడప ప్రజలకు సంపూర్ణ క్లారిటీ ఉందని, లేనిది షర్మిల, సునీతలకే అని అన్నారు.

మోదీ పాలనతో భారత్ వికాసం

- ఏపీలో అవినీతి రాజ్యమేలుతోంది
- కూటమిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- తిరుపతి ఎన్నికల ప్రచారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా


ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్న జేపీ నడ్డా

తిరుపతి సిటీ/తిరుపతి అలిపిరి/ఆదోని టౌన్: కాంగ్రెస్‌ను ప్రజలు పక్కన పెట్టారని.. ప్రధాని మోదీ పాలనలో భారత్ వికసిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఆయన శనివారం తిరుపతిలో జనసేన, టీడీపీ నేతలు నాగబాబు, నారా లోకేశ్‌తో కలసి రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో జేపీ నడ్డా మాట్లాడుతూ.. ఆంధ్రలో కూటమి విజయం సాధిస్తుందన్నారు. తిరుపతికి ఐటీ, కేంద్ర విద్యాసంస్థలను ప్రధాని మోదీ అందించారని చెప్పారు. ఆంధ్రలో అవినీతి, ఇసుక, ల్యాండ్, బ్రాండ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. టీడీపీ నేత నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అవినీతి, అక్రమాలకు అడ్డులేకుండా పోయిందని విమర్శించారు. కూటమి అధికారంలోకి వస్తే నెలలోపే తిరుపతిలోని అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు. జనసేన నేత నాగబాబు మాట్లాడుతూ.. తిరుపతిని భూమన కుటుంబం దోచుకుంటోందని విమర్శించారు. కాగా, తిరుపతిలో టీడీపీ, బీజేపీ, జనసేన ఏర్పాటు చేసిన రోడ్‌షో, బహిరంగ సభకు ప్రజాదరణ కరువైంది.

రాజకీయాల్లో మోదీ మార్పు తెచ్చారు

కర్నూలు జిల్లా ఆదోనిలో కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదేళ్లలో ప్రధాని మోదీ రాజకీయాల్లో ఎంతో మార్పు తెచ్చారని చెప్పారు.

ఓటర్లను టీడీపీ ప్రలోభపెడుతున్నా పట్టించుకోని ఈసీ

- వైఎస్సార్‌సీపీ మహిళా నేత వాసిరెడ్డి పద్మ

సాక్షి, అమరావతి : ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ వుయ్ యాప్ ద్వారా ఓటర్ల వివరాలు సేకరించిందని వైఎస్సార్‌సీపీ మహిళా నేత, మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్ ఆధ్వర్యంలో ఈ సమగ్ర సమాచారం తీసుకున్నారని తెలిపారు. ఆ యాప్ ఓపెన్ చేస్తే అందులో ఒక బార్ కోడ్ కూడా ఉంటుందని, దాని ద్వారా టీడీపీ ఆన్‌లైన్‌లో డబ్బులు పంపే కుట్ర చేసిందని తెలిపారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు.

మళ్లీ జగన్‌కే గిరిజనులు మద్దతు

సాక్షి, అమరావతి: గిరిపుత్రులకు మంచి చేసిన గిరిజన బాంధవుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని.. మళ్లీ ఆయనను సీఎం చేసుకునేందుకు గిరిజనులు మద్దతుగా నిలుస్తున్నారని ఏపీ ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర శనివారం వెల్లడించారు. అర్హతే ప్రామాణికంగా గిరిజనులకు సీఎం వైఎస్ జగన్ సంక్షేమాన్ని అందించారన్నారు. గిరిజనులకు రాజకీయ పదవులతో పాటు ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసి అండగా నిలిచారన్నారు. టీటీడీ, శ్రీశైలం దేవస్థానం పాలకవర్గాలలో గిరిజనులకు మెంబర్ పదవులతోపాటు, గిరిజన మహిళకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చిన గొప్ప వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనులకు కేవలం రూ.5,125 కోట్లు ఖర్చు చేస్తే.. సీఎం వైఎస్ 59 నెలల పాలనలో రూ.19,125 కోట్లకుపైగా వెచ్చించారన్నారు.

ఆక్వా రైతుల మద్దతు వైఎస్సార్‌సీపీకే..

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఆక్వా రైతులంతా వైఎస్సార్‌సీపీకే జై కొడుతున్నారని అప్సడా కో-వైస్ చైర్మన్ వడ్డి రఘురామ్ స్పష్టం చేశారు. సంక్షోభంలో కూరుకుపోయిన ఆక్వా రంగాన్ని అన్నివిధాలుగా ఆదుకున్నారన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో సరైన ధర లేక, అప్పుల పాలై తీవ్రంగా నష్టపోయామని, సీఎం వైఎస్ జగన్ ఐదేళ్లుగా తమను కంటికి రెప్పలా చూసుకున్నారని ఆక్వా రైతులు స్పష్టంగా చెబుతున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలో రొయ్యలను అమ్ముకోలేక ఇబ్బందిపడిన తమకు వైఎస్ జగన్ అండగా నిలిచారన్నారు. మెజార్టీ ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అందిందని చెప్పారు.

ఎల్లో మీడియా పిచ్చి రాతల్ని ప్రజలు నమ్మరు

- వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి

సాక్షి, అమరావతి:సీఎం జగన్ ప్రభుత్వంపై ఎల్లో మీడియా అసత్య ప్రచారాలు చేస్తోందని.. ఆ రాతల్ని ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీని భుజానకెత్తుకున్న పచ్చ పత్రికలు సీఎం జగన్ మీద ఇష్టం వచ్చినట్లు కథనాలు రాస్తున్నాయని ధ్వజమెత్తారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధిని గణాంకాలతో సహా చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. అందుకు చంద్రబాబు సిద్ధమా? అని ప్రశ్నించారు. సీఎం జగన్ ఉద్యోగాల విప్లవం తెచ్చారని, రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా ఏకంగా 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 99శాతం హామీలు అమలు చేసి, అమలు చేసిన మేనిఫెస్టోను ప్రతి అక్కచెల్లెమ్మ ఇంటికి పంపించారని చెప్పారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి 2024
జైత్రయాత్ర
ఆదివారం
మే, 12

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి...

రంగంలోకి రానంత వరకూ కథ వేరు. అది పారిశ్రామికమైనా.. రాజకీయమైనా! ఒక సిమెంట్ కంపెనీని పెట్టి, అతి తక్కువ కాలంలో ఉత్పత్తి ఆరంభించి.. ఆరంభించిన ఏడాదిలోనే దాన్నొక అద్భుతమైన బ్రాండ్‌గా తీర్చిదిద్ది.. విదేశీ కంపెనీలు వాటా కోసం పోటీ పడ్డాయంటే.. అదీ చరిత్ర.

'సాక్షి' పత్రికకైనా అంతే. ఓ అసాధ్యాన్ని సాధ్యం చేస్తూ జరిగిన ఆరంభమే ఆ రంగంలో పాతుకుపోయిన పోటీ పత్రికల పునాదుల్ని పెకలించేసింది. ఎంతగా అంటే.. అంతా కలిసి అసలు 'సాక్షి'నే లేకుండా చేయాలని పన్నాగం పన్నేంతలా! అదీ చరిత్రంటే.

రాజకీయాల్లోకి జగన్ రావటంతోనే నియమాలూ మారాయి. అప్పటిదాకా మేనిఫెస్టో అంటే ఓ కాగితం. ఎన్నికల్లో గెలవటానికి ఏ అబద్ధమైనా చెప్పొచ్చనేది సహజ సూత్రం. జనాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చాక, అడిగేదెవరనేది నాటి నాయకుల ధైర్యం. దాన్ని సంస్కరించటంతో జగన్ ప్రస్థానం మొదలైంది. 2014 ఎన్నికల్లో రైతుల రుణాలన్నీ మాఫీ చేస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వటంతో.. ఆ హామీని రైతులంతా నమ్ముతున్నారనే విషయం వైఎస్సార్‌సీపీకి అర్థమైంది. మనమూ ఇవ్వాలంటూ జగన్‌పై పార్టీలో ఒత్తిడి పెరిగినా, అది అమలు చేయటం సాధ్యం కాదు కనక హామీ ఇవ్వలేనని నిక్కచ్చిగా చెప్పారాయన. పాపం.. బాబుని నమ్మి ఓట్లేసిన జనానికి ఆ తర్వాత తెలిసింది యథా ప్రకారం తామంతా మోసపోయామని. అందుకే 2019 ఎన్నికల్లో జగన్‌కు బ్రహ్మరథం పట్టారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చి, సాధ్యం కాని ఒకటి రెండింటికి కూడా కొంత వరకు పరిష్కారాన్ని కనుగొని.. దాన్ని నిజాయితీగా అంగీకరించిన వ్యక్తిత్వం జగన్‌ది. అందుకే తనకు తాను 99 మార్కులు వేసుకున్నారు.

కుటుంబానికన్నా ఎక్కువగా జనాన్ని ప్రేమించటం.. వారి విద్య, వైద్యం, గృహం వంటి కనీసావసరాలకు పెద్దపీట వేయటం.. ఆఖరి దశలోనూ ఎవరిపైనా ఆధార పడకుండా అవ్వాతాతలకు భరోసా ఇవ్వటం.. మహిళలు సొంత కాళ్లపై నిలబడేలా చేయటం ఇప్పుడు రాష్ట్రం చూస్తున్న కొత్త చరిత్ర. ఇప్పుడాయన ఓ స్వప్నాన్ని ఆవిష్కరిస్తున్నారు. విదేశీ వర్సిటీల్లో ప్రతిష్ఠాత్మకమైన కోర్సులు పూర్తి చేసిన రాష్ట్ర యువత.. బలమైన గ్రోత్ ఇంజిన్ లాంటి విశాఖ నగరం.. అక్కడ ఐకానిక్ బిల్డింగ్‌లు.. పెద్ద ఎత్తున వచ్చే ఐటీ, ఇతర పరిశ్రమలు.. కోస్తా తీరమంతటా విరాజిల్లే 'బ్లూ' ఎకానమీ. వచ్చే కొన్నేళ్లలో దీన్ని సాకారం చేయబోతున్నారు కూడా!.

విశ్వసనీయత..

మీ ఓటు దేనికి?


వంచన..


సీఎం జగన్ వ్యక్తిత్వం

సీఎం వైఎస్ జగన్ నిజాలే మాట్లాడతారు. **అబద్ధాలు చెప్పరు. చేయగలిగిందే చెప్పడం..** ఇచ్చిన మాటకు కట్టుబడటం.. **దాన్ని నిలబెట్టుకోవడం కోసం ఎందాకైనా** పోరాటం చేయడం.. జనంతో **మమేకమవడం సీఎం జగన్ విధానం.** మిగిలిన సమయాన్ని కుటుంబంతో గడుపుతారు. **ప్రైవేటు జీవితం అంటూ సీఎం** జగన్‌కు లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడూ.. **అధికారంలోకి వచ్చాక కూడా ఇదే** విధానం. తన తండ్రి, మహానేత వైఎస్ రాజశే**ఖరరెడ్డి మరణించాక.. ఆ వార్త విని** తాళలేక గుండె పగిలి మరణించిన వారి కుటుంబాలను ఓదార్చేందుకు ఓదార్పు యాత్ర చేపట్టారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కుమ్మక్కై, అక్రమ కేసులు బనాయించి.. 16 నెలలపాటు జైల్లో అక్రమంగా నిర్బంధించినా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం సీఎం జగన్ వెనక్కి తగ్గలేదు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో 14 నెలలపాటు ప్రజల్లోనే గడిపారు. అధికారంలోకి వచ్చాక.. రోజువారీ పరిపాలన.. సమీక్షలు, ప్రజలతో మమేకమవడం.. మిగిలిన సమయం కుటుంబంతో గడపడం సీఎం దినచర్య. కుటుంబ రాజకీయాలకు సీఎం జగన్ వ్యతిరేకం. వీటి వల్ల అనవసరమైన ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నది సీఎం జగన్ నిశ్చితాభిప్రాయం.

నిజాలే మాట్లాడటం సీఎం జగన్ విధానం

- చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం చంద్రబాబు పద్ధతి
- నైతిక విలువలతో రాజకీయాలు చేస్తున్న సీఎం జగన్
- ఫక్తు వ్యాపారంగా మార్చేసిన చంద్రబాబు
- సీఎం జగన్ ఇచ్చిన మాటపై నిలబడే రకం
- నమ్మించి నట్టేట ముంచడం చంద్రబాబు నైజం
- నిజమైన విజనరీ జననేత జగన్..
- ఎల్లో మీడియా చిత్రీకరించిన నకిలీ విజనరీ బాబు
- సంస్కరణలతో సీఎం జగన్ సుపరిపాలన
- చంద్రబాబు పాలన ఆద్యంతం అక్రమార్జన
- పరిపాలన దక్షతతో కరోనా మహమ్మారిపై జగన్ జయభేరి
- చంద్రబాబు ప్రచార పిచ్చితో హుద్‌హుద్ బాధితులకు ఇక్కట్లు.. విభజిత రాష్ట్రాన్ని దోపిడీతో ఆర్థికంగా ఛిద్రం చేసిన చంద్రబాబు
- బాబు తీరుతో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టిన ఘనత సీఎం జగన్‌దే
- ఈ ఐదేళ్లలో ఏ రంగం తీసుకున్నా స్పష్టమైన మార్పు


చంద్రబాబు వ్యక్తిత్వం

మచ్చుకైనా నిజాన్ని చెప్పకపోవడం.. ఒక **అబ**ద్ధాన్ని వంద సార్లు చెప్పడం ద్వారా నిజం **చేయ**వచ్చునన్నది చంద్రబాబు విధానం. సెల్ **ఫోన్‌**ను నేనే కనిపెట్టా.. కంప్యూటర్‌ను నేనే తెచ్చా.. **హైద**రాబాద్‌ను నేనే కట్టా.. అంటూ బీరాలు పలక**డమే** అందుకు నిదర్శనం. ఇచ్చిన మాటకు కట్టుబడకపోవడం.. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడవడంలో సహకరించిన కుటుంబ సభ్యులు హరికృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్వరరావు వంటి వారితోపాటు ఎవరినైనా నమ్మించి నట్టేట ముంచడం చంద్రబాబు నైజం. వారసత్వ రాజకీయాలకు.. కుటుంబ రాజకీయాలకు చంద్రబాబు ఆద్యుడు. సర్పంచుగా కూడా గెలవని తన కుమారుడు నారా లోకేశ్‌ను 2017లో ఏకంగా మంత్రిని చేసి.. నాలుగు కీలక శాఖలను కట్టబెట్టారు. వియ్యంకుడు బాలకృష్ణను హిందూపురం శాసనసభ స్థానం.. లోకేశ్ తోడల్లుడు భరత్‌ను విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దించారు.

-మిగతా III,IVలో

పెత్తందార్లపై యుద్ధం పేదలంతా సిద్ధం

గుసగుస

అన్న తెలివైనోడే..!



ప్రజారాజ్యం పార్టీ విలీనం, రాజకీయాల నుంచి నిష్క్రమణ, మళ్లీ సినిమాల్లో బిజీ.. ఇవన్నీ చూశాక నగటు మెగా అభిమానికి చిరంజీవిపైన కాస్త సానుభూతి ఉండేది. తాజాగా సీఎం రమేష్, తన సోదరుడు పవన్‌కల్యాణ్‌ల తరఫున వీడియో సందేశం రిలీజ్ చేసి మళ్లీ కెలుక్కుంటున్నారేమోనన్న భయం మొదలయింది. చివరికి తమ్ముడి కోసం అన్నయ్య పిఠాపురం ప్రచారానికి కూడా వెళ్తారని పొత్తు పార్టీలు సోషల్ మీడియాలో ఊదరగొట్టాయి. చివరికి చిరంజీవి మాత్రం తూచ్ అనేశారు. తాను పవన్ తరఫున పిఠాపురం ప్రచారానికి వెళ్తానని చెప్పలేదని, అదంతా మీడియా ప్రచారమే అని కొట్టిపారేశారు. అయితే తమ్ముడి జాతకం అన్నయ్యకు ముందే తెలిసిపోయిందట. పవన్‌తోపాటు, కూటమి కూడా బంగాళాఖాతంలో కలవక తప్పదని తేలిందట. దీంతో ప్రచారానికి వెళ్లి పరువు తీసుకునే కంటే.. ముందు జాగ్రత్తగా వెనక్కి తగ్గడమే బెటరనుకున్నారని అభిమానుల గుసగుస.

తగ్గేదే లే!



పుష్ప అంటే ఫ్లవరనుకుంటివా.. ఫైర్.. నీయవ్వ తగ్గేదేలే.. అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి ఇచ్చిన హైప్‌తో కూటమి నేతలు కుమిలి కుమిలి ఏడుస్తున్నారట. 'ఎమ్మెల్యే శిల్పా రవి వద్దన్నా నా అంతట నేనుగా అభినందించేందుకు నంద్యాలకు వచ్చా.. రవిని మంచి మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షిస్తున్నా'.. అంటూ బన్నీ ఇచ్చిన పిలుపు సోషల్ మీడియాలో హోరెత్తుతోంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కోసం సతీసమేతంగా విచ్చేసి, తన అభిమతాన్ని బాహాటంగానే చెప్పడంతో వైఎస్సార్‌సీపీ కేడర్, బన్నీ ఫ్యాన్స్ జై జగన్.. జైజై జగన్ నినాదాలతో హోరెత్తించారు. దీంతో చంద్రబాబు, పవన్‌లకు తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియని దుస్థితి వచ్చిందట.

డిసైడ్ చేసేది.. ఆమే!



రాష్ట్రంలోని 154 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే ఎక్కువ

70 స్థానాల్లో పురుషులకన్నా 4 వేల నుంచి 10 వేలకు పైగా అధికంగా మహిళా ఓటర్లు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల లబ్ధిదారుల్లోనూ మహిళలే అత్యధికం

వారందరి మొగ్గు 'ఫ్యాన్'వైపే అంటున్న రాజకీయ విశ్లేషకులు

సాక్షి, అమరావతి:

రాష్ట్రంలో రేపు జరగనున్న ఎన్నికల్లో 'విజేత'ను మహిళలే నిర్ణయించబోతున్నారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 154 స్థానాల్లో మహిళా ఓటర్లదే పై చేయి. ఇందులో ఏకంగా 70 నియోజకవర్గాల్లో పురుష ఓటర్ల కన్నా నాలుగు వేల నుంచి పది వేలకు పైగా మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. ఈ నియోజకవర్గాల్లో విజేతల తలరాతను మహిళా ఓటర్లే డిసైడ్ చేయనున్నారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్ర ఓటర్ల జాబితాల్లో మహిళల నిష్పత్తి పెరుగుతూనే ఉంది. 2014తో పోల్చి చూస్తే 2019లో మహిళా ఓటర్ల పోలింగ్ కూడా భారీగా పెరిగింది. అదేవిధంగా ఈ నెల 13న అసెంబ్లీకి, లోక్‌సభకు జరిగే పోలింగ్‌లో కూడా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనే అవకాశముందన్న అభిప్రాయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం వ్యక్తం చేసింది. పోలింగ్‌లో పాల్గొనే మహిళా ఓటర్ల సంఖ్యను పెంచేందుకు కూడా ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు నిర్వహించింది. దీంతో రాష్ట్రంలో 18 నుంచి 19 సంవత్సరాల వయసున్న యువతులు దాదాపు నాలుగు లక్షల మంది తమ ఓట్లు నమోదు చేసుకున్నారు. 2019లో మాదిరిగానే ఈసారి కూడా పల్లె, పట్నం అనే తేడా లేకుండా అన్ని చోట్లా పెద్ద ఎత్తున మహిళలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహంగా కనిపిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాల లబ్ధిదారుల్లో కూడా మహిళలే అత్యధికంగా ఉన్నందున.. వారంతా 'ఫ్యాన్'కు ఓటు వేయడానికి సిద్ధమైనట్లుగా కనిపిస్తోందని పేర్కొన్నారు. మహిళా కూలీల నుంచి చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారు, గృహిణులు, యువతులు వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనే వాతావరణం అన్ని నియోజకవర్గాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోందని చెబుతున్నారు. చేయూత, ఆసరా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలతో పాటు సొంతింటి కల నెరవేరిందంటూ మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 'నవరత్నాల ద్వారా మహిళలకు ఏకంగా రూ.2,83,866.33 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగింది. ఇందులో నేరుగా నగదు బదిలీ ద్వారా రూ.1,89,519.07 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా మరో రూ.94,347.26 కోట్లు ప్రయోజనం చేకూరింది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీకి బాహాటంగానే మద్దతు ప్రకటిస్తున్నారు. అందువల్ల వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించడం ఖాయం' అని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేశారు.

మహిళా ఓటర్లు అధికంగా ఉన్న 70 నియోజకవర్గాలు (పురుషుల కంటే ఎక్కువగా ఉన్న మహిళా ఓటర్ల సంఖ్య)

కాకినాడ సిటీ	10,334	అరకు వ్యాలీ	6,516	తెనాలి	9,167	నందికొట్కూరు	4,336	పుంగనూరు	4,355
మండపేట	5,975	పాడేరు	8,735	ప్రత్తిపాడు	8,993	నంద్యాల	7,392	గూడూరు	6,809
అనపర్తి	4,972	రంపచోడవరం	13,436	గుంటూరు వెస్ట్	7,118	అనంతపురం అర్బన్	5,596	సూళ్లూరుపేట	6,306
రాజమండ్రి సిటీ	9,871	భీమిలి	5,615	గుంటూరు ఈస్ట్	6,878	కడప	6,792	వెంకటగిరి	5,749
రాజమండ్రి రూరల్	6,232	విశాఖపట్నం ఈస్ట్	6,896	అద్దంకి	4,786	పులివెందుల	5,848	చంద్రగిరి	8,738
కొవ్వూరు	4,540	చోడవరం	5,686	పెదకూరపాడు	5,500	జమ్మలమడుగు	6,791	శ్రీకాళహస్తి	8,491
నిడదవోలు	4,779	అనకాపల్లి	6,568	చిలకలూరిపేట	9,620	ప్రొద్దుటూరు	7,815	సత్యవేడు	6,542
భీమవరం	7,410	యలమంచిలి	4,633	నరసరావుపేట	6,283	రాజంపేట	5,889	నగరి	5,363
తణుకు	5,624	నర్సీపట్నం	6,754	సత్తెనపల్లి	4,964				
తాడేపల్లిగూడెం	4,827	గన్నవరం	10,527	గురజాల	7,076				
దెందులూరు	6,079	మచిలీపట్నం	7,016	ఒంగోలు	9,080				
ఏలూరు	10,339	పామర్రు	5,707	కావలి	4,313				
పోలవరం	8,394	పెనమలూరు	10,169	కోవూరు	9,370				
ఇచ్ఛాపురం	4,871	విజయవాడ సెంట్రల్	7,966	నెల్లూరు సిటీ	5,949				
విజయనగరం	7,073	మైలవరం	8,189	నెల్లూరు రూరల్	7,546				
శృంగవరపు కోట	5,245	తాడికొండ	7,229	సర్వేపల్లి	6,384				
పాలకొండ	4,456	మంగళగిరి	11,488	కర్నూలు	8,814				
కురుపాం	4,964	పొన్నూరు	8,627	పాణ్యం	8,714				

రాష్ట్రంలో 2014 నుంచి 2024 వరకు ఎలక్టోరల్ రోల్ లింగ నిష్పత్తి పెరుగుదల ప్రతి వెయ్యి మంది పురుషులకు మహిళలు.

సంవత్సరం	లింగ నిష్పత్తి
2014	1,013
2019	1,021
2023	1,027
2024	1,036



అగ్రవర్ణ పేదలకు రూ.51,457.56 కోట్లు

- ఐదేళ్ల జగన్ పాలనలో భారీగా ఆర్థిక సాయం
- నేరుగా నగదు బదిలీ ద్వారా రూ.43,648.75 కోట్లు
- నాన్ డీబీటీ ద్వారా రూ.7,808.81 కోట్లు ప్రయోజనం
- వైఎస్సార్ పెన్షన్ కానుకలో 8.75 లక్షల మందికి రూ.11,958.41 కోట్లు
- జగనన్న అమ్మ ఒడిలో 5.99 లక్షల మందికి రూ.3,144.81 కోట్లు
- పేదలైతే చాలు నవరత్నాలతో అగ్ర వర్ణాలకు వెలుగులు
- వారికి ప్రత్యేకంగా కార్పొరేషన్ల ఏర్పాటు
- కులం, మతం చూడని ఏకైక సీఎం వైఎస్ జగన్
- గతంలో వారిని ఏ ప్రభుత్వం పట్టించుకోని వైనం
- తొలిసారి సీఎం జగన్ నిర్ణయంతో భారీ మేలు
- ఎన్నికల ముందు చంద్రబాబు మోసపూరిత హామీలు
- చంద్రబాబు హామీలను నమ్మి మోసపోయిన అగ్రవర్ణ పేదలు
- వారికి మేలు జరగాలంటే మళ్లీ జగన్‌తోనే సాధ్యం



సాక్షి, అమరావతి:

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కులం, మతం, వివక్ష అనేది ఎక్కడా మచ్చుకైనా కనిపించలేదు. ఇందుకు నవరత్నాల ద్వారా పథకాలు పొందిన లబ్ధిదారులే తార్కాణం. పేదలైతే చాలు వారు ఏ కులానికి చెందిన వారైనా ఆఖరికి తనకు ఓటు వేయని వారికి కూడా నవరత్నాల్లో ఆర్థిక ప్రయోజనం కల్పించారు. ఇందులో భాగంగానే సీఎం జగన్ తన ఐదేళ్ల పాలనతో అగ్ర వర్ణ పేదలందరికీ భారీగా ఆర్థిక ప్రయోజనం కల్పించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అగ్ర వర్ణ పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదు. తొలిసారిగా సీఎం జగన్ పాలనలో 2019 జూన్ నుంచి

-మిగతా IVలో

ఇక కొద్ది గంటల్లోనే పోలింగ్ మోసగాళ్లను తరిమేలా చేద్దాం ఓటింగ్

ప్రత్యర్థులుగా తలపడ్డా... చెక్కు చెదరని స్నేహం

ఎన్నికల ప్రచారం అనగానే ప్రత్యర్థులపై, అవతలి పార్టీపై విమర్శలు సహజం. చాలాసార్లు పరిస్థితి వ్యక్తిగతంగా తిట్ల దండకాల దాకా వెళ్తుంది. కానీ ప్రత్యర్థులిద్దరూ మంచి స్నేహితులైతే? 1952 తొలి లోక్‌సభ ఎన్నికల్లో అలాగే జరిగింది. స్నేహితులిద్దరూ ఒకే నియోజకవర్గం నుంచి పోటీ పడ్డారు. ప్రచారం చేసుకున్నారు. అయినా మంచి స్నేహితులుగానే మిగిలారు. వాళ్లే ప్రముఖ కాంగ్రెస్ నేత విఠ్ఠ గాడ్గిల్, పిజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ లీడర్ కేశవరావ్ జేధే. సోషలిస్ట్ వెటరన్ బాబా అధవ్ ఆ ప్రచారంలో పాల్గొన్నారు. అప్పటికాయనకు 22 ఏళ్లు. నాటి రోజులను గుర్తు చేసుకుంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

''గాడ్గిల్‌పై తిలక్ ప్రభావం ఎక్కువ. కాంగ్రెస్‌లో బ్రాహ్మణ శ్రేణి ప్రముఖునిగా ఉండేవారు. మరాఠ్వాడాకు చెందిన జేధే బహుజన ఉద్యమ భాగస్వామి. జ్యోతిరావు ఫూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్‌తో కలిసి పనిచేశారు. బ్రాహ్మణవాదానికి అతి పెద్ద విమర్శకుడు. 1920ల్లో వారిద్దరూ ప్రత్యర్థులు. స్వాతంత్ర్యోద్యమంలో జైలుపాలయ్యాక మంచి స్నేహితులయ్యారు. దళితుల కోసం పార్వతి ఆలయాన్ని తెరవడానికి 1929లో అంబేడ్కర్ నడిపిన ఉద్యమంలో పాలుపంచుకున్నారు. 1934లో రెండు కేంద్ర అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ తరఫున ఎన్నికయ్యారు. గాడ్గిల్ మద్దతుతో జేధే 1938లో మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1947లో కాంగ్రెస్‌ను వీడి పీడబ్ల్యూపీని స్థాపించారు. తొలి సార్వత్రిక ఎన్నికల్లో పుణే సెంట్రల్ నుంచి గాడ్గిల్‌పైనే పోటీ చేయాల్సి వచ్చింది. ప్రత్యర్థులుగా మారినా ప్రచారంలో పరస్పర దూషణల వంటివి అస్సలుండేవి కాదు. ప్రసంగాలూ స్నేహపూర్వకంగానే సాగేవి. ఒక్కోసారి అభ్యర్థులంతా ఒకే వేదిక నుంచి ప్రచారం చేసేవారు. మొదట జేధే, తరువాత గాడ్గిల్, చివరికి సోషలిస్టు పార్టీ అభ్యర్థి ఎస్.ఎం.జోషి మాట్లాడేవారు. ఒకరినొకరు నిందించుకోలేదు. పార్టీలను తిట్టుకోలేదు. కులపరంగా ఓట్లడగలేదు. కేవలం హామీలపైనే దృష్టి సారించి ప్రచారం చేశారు. గాడ్గిల్‌కు 102,692 ఓట్లు, జేధేకు 42,200 ఓట్లొచ్చాయి'' అని అధవ్ తెలిపారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

నాలుగో విడతలో... బెంగాల్‌లో ముక్కోణాలు



బరిలో పలువురు ప్రముఖులు

కృష్ణానగర్‌లో మహువా వర్సెస్ అమృత
బహ్రాంపూర్‌లో అధీర్, యూసఫ్ పఠాన్
ఎనిమిది లోక్‌సభ స్థానాల్లో 13న పోలింగ్

కీలక రాష్ట్రాల్లో ఒకటైన పశ్చిమ బెంగాల్లో నాలుగో విడతలో సోమవారం 8 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో 42 లోక్‌సభ స్థానాలకు గాను మూడు విడతల్లో 10 చోట్ల పోలింగ్ ముగిసింది. నాలుగో విడత అభ్యర్థుల్లో పీసీసీ చీఫ్ అధీర్ రంజన్ చౌదరి, తృణమూల్ ఫైర్‌బ్రాండ్ మహువా మొయిత్రా, మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ తదితర ప్రముఖులు బరిలో ఉన్నారు...

– సాక్షి, నేషనల్ డెస్క్

కృష్ణానగర్


• మహువా మొయిత్రా


• అమృతరాయ్

ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆసక్తికరమైన పోరుకు వేదికైన స్థానాల్లో కృష్ణానగర్ ఒకటి. పార్లమెంటులో మోదీ సర్కారుపై విరుచుకుపడే తృణమూల్ ఫైర్ బ్రాండ్ మహువా మొయిత్రా మళ్లీ బరిలో ఉండటమే అందుకు కారణం. ఆమె 2019లో తొలిసారి తృణమూల్ టికెట్ మీదే ఇక్కడ గెలిచి లోక్‌సభలో అడుగు పెట్టారు. లోక్‌సభలో అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా ప్రశ్నలడిగేందుకు నగదు, కానుకలు తీసుకున్నారన్న ఆరోపణలపై సభ నుంచి బహిష్కరణకు గురయ్యారు. అయినా ఆమెకే తృణమూల్ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ మళ్లీ అవకాశమిచ్చారు. ఈసారి మరింత మెజారిటీతో నెగ్గి లోక్‌సభలో అడుగు పెడతానని మొయిత్రా ధీమాగా ఉన్నారు. ఆమెపై బీజేపీ నుంచి స్థానిక రాజ కుటుంబం మహరాజా కృష్ణచంద్ర రాయ్ వంశీకురాలు అమృతరాయ్ పోటీలో ఉన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆమె బాగా పరిచయం. ఈ ఏడాదే బీజేపీలో చేరి టికెట్ సాధించారు. ఆమెకు మద్దతుగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇక సీపీఎం అభ్యర్థి ఎస్ఎం సాది ముస్లింలతో పాటు ఇతర వర్గాల్లోనూ మంచి పేరున్న నేత. మొయిత్రాకు పడే ముస్లిం ఓట్లను సాది గణనీయంగా చీల్చి ఫలితాన్ని ప్రభావితం చేయవచ్చని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ రెండో స్థానంతో సరిపెట్టుకుంది.

రాణాఘాట్


• జగన్నాథ్ సర్కార్


• ముకుత్ మణి అధికారి

బెంగాల్లో ఈ విడతలో ఎక్కువ ఆసక్తి నెలకొన్న స్థానాల్లో ఇదీ ఒకటి. సిట్టింగ్ ఎంపీ జగన్నాథ్ సర్కార్‌నే బీజేపీ మరోసారి పోటీకి నిలిపింది. ఆయన గత ఎన్నికల్లో తృణమూల్ అభ్యర్థి రూపాలి బిశ్వాస్‌పై 2.33 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2009, 2014ల్లో ఇక్కడ తృణమూల్‌దే విజయం. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఏర్పడిన ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఐదు చోట్ల బీజేపీ చేతిలో, రెండు తృణమూల్ ఖాతాలో ఉన్నాయి. అయితే రానాఘాట్ దక్షిణ్ ఎమ్మెల్యే ముకుత్ మణి అధికారి బీజేపీకి ఝలక్ ఇస్తూ లోక్‌సభ ఎన్నికల ముందు తృణమూల్‌లో చేరారు. ఆయననే పార్టీ అభ్యర్థిగా మమత బరిలోకి దింపారు. దాంతో పోరు ఆసక్తికరంగా మారింది. కానీ ముకుత్‌కు టికెటివ్వడంతో స్థానిక తృణమూల్ నేతలు భగ్గుమన్నారు. ఆయనకు మద్దతుగా ప్రచారానికి ముందుకు రావడం లేదు. బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన మథువా సామాజికవర్గ ప్రాబల్యం ఇక్కడ ఎక్కువ. సీఏఏ అమలుతో వీరికి భారత పౌరసత్వం రానుంది. ఇది బీజేపీకి బాగా కలిసొస్తుందని భావిస్తున్నారు. సీపీఎం తరఫున అలోకేశ్ దాస్ పోటీలో ఉన్నారు.

బర్ధమాన్ - దుర్గాపూర్


• కీర్తి ఆజాద్

దేశానికి ప్రపంచకప్ తెచ్చిపెట్టిన ఇద్దరు మాజీ క్రికెటర్లు బెంగాల్‌లో ఈ విడత బరిలో ఉండటం విశేషం. వారిలో ఒకరు 2007 టీ20 ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టు సభ్యుడు యూసఫ్ పఠాన్, మరొకరు 1983 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన 'కపిల్ డెవిల్స్'లో ఒకరైన కీర్తి ఆజాద్. వీరిద్దరూ తృణమూల్ అభ్యర్థులుగా బీజేపీకి సవాల్ విసురుతున్నారు. కీర్తి ఆజాద్ బీజేపీ మాజీ ఎంపీ. 2015లో సస్పెన్షన్‌కు గురై కాంగ్రెస్‌లో చేరారు. 2021లో తృణమూల్ గూటికి చేరారు. బర్ధమాన్–దుర్గాపూర్ లోక్‌సభ స్థానంలో రాష్ట్ర బీజేపీ మాజీ చీఫ్ దిలీప్ ఘోష్‌తో తలపడుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఏర్పడిన ఈ స్థానంలో ఓటర్లు ఏ పార్టీని రెండోసారి దీవించిన చరిత్ర లేదు. 2009లో సీపీఎం నేత సాదుల్ హక్ గెలవగా, 2014లో తృణమూల్ అభ్యర్థి ముంతాజ్ సంఘమిత్ర నెగ్గారు. 2019 ఎన్నికల్లో ముంతాజ్‌పై బీజేపీ నేత ఎస్ఎస్ అహ్లూవాలియా కేవలం 2,400 ఓట్లతో గట్టెక్కారు. ఈ విడత బీజేపీ అభ్యర్థి ఘోష్‌కు అజాద్ గట్టి పోటీ ఇస్తున్నారు. సీపీఎం ఇక్కడ సుకీర్తి ఘోషాల్‌ను నిలబెట్టింది.

బహ్రాంపూర్


• అధీర్ రంజన్ చౌదరి


• యూసఫ్ పఠాన్

పశ్చిమబెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌదరి 1999 ఎన్నికల నుంచి ఇక్కడ నాన్‌స్టాప్‌గా గెలుస్తున్నారు. ఈసారి తృణమూల్ నుంచి ప్రముఖ క్రికెటర్ యూసఫ్ పఠాన్ ఆయనకు సవాలు విసురుతున్నారు. నిర్మల్ కుమార్ సాహాకు బీజేపీ టికెట్ లభించింది. దాంతో ముక్కోణపు పోటీకి బహ్రాంపూర్ కేంద్రంగా మారింది. 1999కి ముందు వరుసగా మూడుసార్లు ఆర్ఎస్‌పీ నేత ప్రమోతెస్ ముఖర్జీ ఇక్కడ నెగ్గారు. ఈ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరు తృణమూల్ ఖాతాలోనే ఉన్నాయి. బహ్రాంపూర్‌లో 50 శాతం ముస్లింలే ఉన్నారు. వారంతా కాంగ్రెస్‌కే దన్నుగా నిలుస్తున్నారు. అందుకే ఈసారి అధీర్‌కు ఎలాగైనా చెక్ పెట్టేందుకు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పఠాన్‌ను తృణమూల్ ఎంచుకుంది. అయితే స్థానికేతరుడు కావడం ఆయనకు కాస్త మైనస్‌గా మారింది. ముస్లిం ఓట్లు కాంగ్రెస్, తృణమూల్ మధ్య చీలితే బీజేపీకి కలిసి వచ్చే అవకాశాలూ లేక పోలేదు.

భోల్పూర్


• ప్రియా షా


• అసిత్ కుమార్ మల్

బెంగాల్లోని బీర్భూమ్ జిల్లా పరిధిలో ఉన్న ఈ ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంలో ముక్కోణపు పోటీ నెలకొంది. బోల్పూర్‌తో పాటు బీర్భూమ్ లోక్‌సభ స్థానంలోనూ టీఎంసీ విజయంలో స్థానిక నాయకుడు అనుబ్రత మోండల్‌ది కీలక పాత్ర. పశువుల అక్రమ రవాణా కేసులో ఆయన రెండేళ్లుగా తిహార్ జైల్లో ఉండడం ఆ పార్టీ విజయావకాశాలను దెబ్బతీసేదే. అయినా భోల్పూర్‌లో మోండల్ పేరుతోనే టీఎంసీ ఓట్లడుగుతోంది! దివంగత లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ 1985 నుంచి 2009 వరకు ఏడుసార్లు ఇక్కడి ఎంపీగా ఉన్నారు. సిట్టింగ్ ఎంపీ అసిత్ కుమార్ మల్‌పైనే మరోసారి టీఎంసీ ఆశలు పెట్టుకుంది. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లూ ఆ పార్టీ ఖాతాలోనే ఉన్నాయి! ఇది తృణమూల్‌కు బాగా కలిసొచ్చే అంశం. బీజేపీ నుంచి ప్రియా షా పోటీ చేస్తున్నారు. 2014తో పోలిస్తే 2019లో బీజేపీకి ఇక్కడ ఓట్లు భారీగా పెరిగాయి. ఈసారి సీఏఏ తదితరాల దన్నుతో గెలిచి తీరతామని బీజేపీ నేతలంటున్నారు. సీపీఎం నుంచి స్థానికంగా బాగా పట్టున్న శ్యామలి ప్రధాన్ పోటీలో ఉన్నారు. భోల్పూర్ లోక్‌సభ స్థానం పరిధిలో సీపీఎంకు ఆదరణ కూడా ఎక్కువే. బీజేపీ, తృణమూల్ ఓట్లలో శ్యామలి వేటిని చీలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

బీర్భుమ్


• దేబతను భట్టాచార్య


• శతాబ్దీ రాయ్

2004 తర్వాత ఎస్సీ నుంచి జనరల్‌కు మారినప్పటి నుంచీ ఇక్కడ తృణమూల్ నేత, నటి శతాబ్దీ రాయ్ చక్రం తిప్పుతున్నారు. 2009 నుంచి ఆమే గెలుస్తూ వస్తున్నారు. అయితే 2014 ఎన్నికల నుంచి ఇక్కడ బీజేపీ బాగా పుంజుకుంది. 2019లో ఏకంగా 5.65 లక్షల ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. మాజీ ఐపీఎస్ అధికారి దేవాశిష్ ధార్‌ను అభ్యర్థిగా బీజేపీ ప్రకటించగా సాంకేతిక కారణాలతో పోటీకి అనర్హుడయ్యారు. దాంతో దేబతను భట్టాచార్య పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి మిల్టన్ రషీద్ పోటీలోకి ఉన్నారు. అవినీతి, మహిళలపై నేరాలు, సీఏఏ తదితర అంశాలు ఇక్కడి ఎన్నికలపై ప్రభావం చూపించనున్నాయి. టీఎంసీ నేత అనుబ్రత మోండల్ అందుబాటులో లేకపోవడం బీజేపీకి కొలిసొచ్చేదే. అయితే ఈ లోక్‌సభ పరిధిలోని ఏడు స్థానాల్లో ఆరు తృణమూల్ ఖాతాలోనే ఉన్నాయి.

ఆస్తుల్లో అమృతా రాయ్ టాప్

పశ్చిమబెంగాల్లో నాలుగో విడతలో బరిలో ఉన్న 75 మంది అభ్యర్థుల్లో 21 మంది కోటీశ్వరులు. కృష్ణానగర్ బీజేపీ అభ్యర్థి రాయ్ రూ.554 కోట్ల ఆస్తులతో తొలి స్థానంలో ఉన్నారు. తర్వాత అసన్‌సోల్ తృణమూల్ అభ్యర్థి, బాలీవుడ్ నటుడు శతృఘ్నసిన్హాకు రూ.210 కోట్లు ఉన్నాయి. రాణా ఘాట్ స్వతంత్ర అభ్యర్థి జగన్నాథ్ సర్కార్ తన వద్ద కేవలం రూ.3,586 ఉన్నట్టు చూపారు.

మట్టిమనిషి!



పరిచయం

జహనారా ఖాన్. పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ లోక్‌సభ స్థానంలో సీపీఎం అభ్యర్థి. బొగ్గు గని కార్మికుని కూతురు. రాజకీయాల్లో స్వశక్తితో ఎదిగిన సాదాసీదా మహిళ. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మట్టి బిడ్డ. జమూరియా అసెంబ్లీ స్థానం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు బాలీవుడ్ నటుడు శత్రుఘ్నసిన్హా, ఎస్ఎస్ అహ్లువాలియా వంటి దిగ్గజాలకు గట్టిపోటీ ఇస్తున్నారు...

– సాక్షి, నేషనల్ డెస్క్

చిన్న స్థాయి నుంచి...

జహనారా తండ్రి మైనింగ్ కార్మికుడు. సీపీఎం నాయకుడు. ఆమె జమూరియాలోని రాణిగంజ్ మహిళా కాలేజీలో చదువుకున్నారు. 1990లో డిగ్రీ పూర్తి చేశారు. ఇప్పటికీ ఈసీఎల్‌లో ఒక చిన్న పాత ఇంట్లో తోబుట్టువులతో కలసి ఉంటారామె. జహనారా వృత్తి రీత్యా టీచర్. వెనకబడిన కుటుంబాల్లోని చిన్నారులు, యువత జీవితాల్లో వెలుగు నింపేందుకు పాతికేళ్ల కిందే బాల్ బోధన్ శిక్షా నికేతన్ పేరిట హిందీ మీడియం స్కూలు ప్రారంభించారు. జమురియాలోని దక్షిణ పరాసియా మైనింగ్ ప్రాంతంలో ఉందీ స్కూలు. ఇందులో చదువుకున్న వాళ్లే ఇప్పుడు టీచర్లుగా స్వచ్ఛందంగా పని చేస్తుండటం విశేషం. అనంతరం తండ్రి రాజకీయ బాటలో నడిచి తొలుత సీపీఎం యువజన సంఘంలో పని చేశారు. జమూరియా మహిళా సంఘ నాయకురాలిగా ఎదిగారు. జమూరియా పంచాయతీ ప్రధాన్‌గా ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగుపెట్టారు. 2008లో జమురియా పంచాయతీ అధ్యక్షురాలయ్యారు. తృణమూల్ హవా సాగుతున్న 2011, 2016ల్లో వరుసగా రెండుసార్లు జమురియా నుంచి ఎమ్మెల్యేగా గెలవడం ఆమెకున్న ఆదరణకు నిదర్శనం. స్థానికంగానూ అత్యంత శక్తిమంతురాలైన నాయకురాలిగా ఎదిగారు. అయితే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో జమూరియా నుంచి విద్యార్థి నాయకురాలు అయిషీ ఘోష్‌కు సీపీఎం టికెటిచ్చింది. దాంతో జహనారా పార్టీ కార్యకలాపాలపై, పాఠశాలపై దృష్టి సారించారు. తొలిసారిగా ఇప్పుడు లోక్‌సభ బరిలో దిగుతున్నారామె. కార్మికుల కుటుంబాలు అధికంగా ఉండే అసన్‌సోల్‌లో ఆమె గెలుపు తథ్యమని సీపీఎం భావిస్తోంది.

పోరాడేవారే గెలుస్తారు...

నటులు, గాయకులతో ప్రజల జీవన పరిస్థితుల్లో మార్పు రాదంటారు జహనారా. కార్మికులు, ప్రజల పక్షాన పోరాడే సీపీఎం తప్పక విజయం సాధిస్తుందని ఆమె నమ్ముతున్నారు. ''రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలుతోంది. మహిళలు సురక్షితంగా లేరు. 2011 పార్క్ స్ట్రీట్ సంఘటన నుంచి, నేటి సందేశ్‌ఖాలీ వరకూ మహిళలు శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురవుతున్నారు. బెంగాల్ ఆడపిల్లలను తృణమూల్ ప్రభుత్వం సరుకులుగా మార్చింది. రాష్ట్రమంతటా మహిళలపై జరుగుతున్న అణచివేతపై నిరసన, ప్రతిఘటన అగ్నిజ్వాలగా మారుతోంది. సమస్యల పరిష్కారంలో తృణమూల్, బీజేపీలు విఫలమయ్యాయి'' అని విమర్శిస్తున్నారు. పదేళ్లుగా కోల్పోయిన అసన్‌సోల్ ప్రాభవాన్ని తిరిగి నిలబెట్టడం తన బాధ్యత అని చెబుతున్నారు.

అంతా ఓటర్ స్లిప్‌లోనే

దానిపై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు...

పోలింగ్ కేంద్రమెక్కడో, ఎలా వెళ్లాలో తెలుసుకోవచ్చు

తమ భవిష్యత్‌ను నిర్ణయించే పాలకులను ఎన్నుకోవడంలో కీలకమైన ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో ప్రజల్లో నిర్లిప్తత కనిపిస్తుంటుంది. చాలామంది చిన్న చిన్న ఇబ్బందుల కారణంగా ఓటేసేందుకు ఆసక్తి చూపించరు. ఫలితంగా లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటిదాకా 70 శాతం ఓటింగ్ కూడా నమోదు కాలేదు! పల్లెలతో పోలిస్తే పట్టణాల్లో ఓటింగ్ మరీ తక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు, మరింత మందిని పోలింగ్ కేంద్రాలకు రప్పించేందుకు ఎన్నికల సంఘం పలు చర్యలు తీసుకుంటోంది. వీటికి తోడు ఓటరు స్లిప్‌లపై క్యూఆర్ కోడ్‌లు ముద్రిస్తోంది. పోలింగ్ బూత్ ఎక్కడుంది మొదలుకుని ఓటింగ్‌కు సంబంధించిన సమస్త సమాచారాన్నీ కోడ్ సాయంతో ఇట్టే తెలుసుకోవచ్చు.

స్కాన్ చేస్తే పూర్తి సమాచారం

ఓటర్ స్లిప్‌లపై ఉండే క్యూఆర్ కోడ్‌ను మొబైల్‌తో స్కాన్ చేస్తే చాలు.. ఓటు ఏ పోలింగ్ బూత్‌లో ఉందో చెబుతుంది. అక్కడికెలా వెళ్లాలో కూడా గూగుల్ మ్యాప్ సాయంతో చూపిస్తుంది. ఇటీవలి కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బెంగళూరు పరిధిలో క్యూఆర్‌తో కూడిన ఓటర్ స్లిప్‌ల కారణంగా ఓటింగ్ బాగా పెరిగినట్టు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికార మనోజ్‌కుమార్ మీనా వెల్లడించారు. బెంగళూరు టీచర్స్ కాలనీ అసెంబ్లీ స్థానంలో 2020లో 66 శాతం నమోదైన పోలింగ్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 86 శాతానికి పెరిగిందన్నారు. ''చాలామంది ఓటర్లకు పోలింగ్ బూత్ ఎక్కడ ఉందో తెలియడం లేదు. ముఖ్యంగా పట్టణాల్లో ఈ పరిస్థితి ఉంటుంది. ప్రభుత్వ


Election Commission Of India
Epic Number:
(State): उत्तर प्रदेश (Uttar Pradesh)
Assembly constituency: 228-Hamirpur
(Name):
Father/Husband Name:
(Gender):
(Age):
(Part No):
(Part Name): PRIMARY SCHOOL BADANPUR
(Polling Date):
(Polling Timing):
(Polling Station): PRIMARY SCHOOL BADANPUR

భవనాలెక్కడున్నదీ తెలియకపోవడం ఇందుకు ప్రధాన కారణం. క్యూఆర్ కోడ్ దీనికి పరిష్కారం. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో 80 శాతానికి పైగా ఓటర్లకు క్యూఆర్ కోడ్ ఆధారిత ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేశాం'' అని ఆయన వివరించారు.

డిజిటల్ ఓటర్ స్లిప్

2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్ స్లిప్‌లను 'ఓటర్ హెల్ప్‌లైన్' యాప్ ద్వారా డిజిటల్‌గా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కూడా ఎన్నికల సంఘం కల్పించడం విశేషం. పోలింగ్ కేంద్రంలో సిబ్బంది డెస్క్ వరకు ఫోన్లను తీసుకెళ్లి ఈ డిజిటల్ ఓటర్ స్లిప్‌ను చూపించేందుకు అనుమతించారు. భవిష్యత్‌లో ఎన్నికలు మరింత డిజిటల్‌గా మారనున్నాయనేందుకు ఇది మరో సంకేతం.

ఆకర్షించే ఏర్పాట్లు

ఓటర్లను మరింతగా ఆకర్షించేందుకు ఈ విడత చాలా రాష్ట్రాల్లో థీమ్ ఆధారిత పోలింగ్ బూత్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. కేవలం మహిళా సిబ్బందితో కూడిన కేంద్రాలు, 30 ఏళ్లలోపు వయసున్న అధికారులతో యూత్ పోలింగ్ కేంద్రాలు, గిరిజన ప్రాంతాల్లో వారి ఇళ్లను పోలిన పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి తెస్తున్నారు. బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో పోలింగ్ కనాకష్టంగా 50 శాతం దాటుతుండటం తెలిసిందే. ఇలా చాలా తక్కువ ఓటింగ్ నమోదవుతున్న ప్రాంతాలపై ఈసీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆయా ప్రాంతాలకు బృందాలను పంపించి ఓటర్లలో చైతన్యానికి చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల సాయం కూడా తీసుకుంటోంది. బూత్ వద్ద చాంతాడంత క్యూలు చూసి అంతసేపు లైన్లో ఉండాలా అని చాలామంది అనుకుంటారు. దీనికి విరుగుడుగా పోలింగ్ బూత్ వద్ద క్యూను ఇంటి నుంచే మొబైల్‌లో తెలుసుకునేలా యాప్‌లను ఈసీ అభివృద్ధి చేసింది. ఆ బూత్‌ల సమీపంలో వాహనాల పార్కింగ్ వసతులున్నాయా, లేదంటే సమీపంలో ఎక్కడ పార్క్ చేసుకోవచ్చు వంటి సమాచారం కూడా వాటిలో అందుబాటులోకి తెచ్చింది. నడవలేని వృద్ధుల కోసం ఈ యాప్‌ల నుంచి వీల్‌చైర్ కూడా బుక్ చేసుకోవచ్చు. పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి అర్హతలు, అఫిడవిట్‌లో సమాచారం, వారిపై ఏవైనా క్రిమినల్ కేసులు నమోదయ్యాయా? ఆస్తులు, అప్పులు తదితర పూర్తి సమాచారాన్నీ తెలుసుకోవచ్చు.

– సాక్షి, నేషనల్ డెస్క్


ఇంద్రానగర్ గ్రామంలో తెలంగాణ, మహారాష్ట్ర ఓటరు ఐడీలు చూపిస్తున్న ఓటర్లు

రెండు రాష్ట్రాల్లోనూ ఓటు!

ఆదిలాబాద్, మహారాష్ట్ర సరిహద్దులో విచిత్రం

- 14 గ్రామాల వారికి రెండేసి ఓట్లు
- ఏప్రిల్ 19న మహారాష్ట్రలో ఓటేశారు
- రేపు తెలంగాణలోనూ వేయనున్నారు

ఒకే ఓటరుకు రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఓటు వేసే అవకాశం వస్తే? అవి కూడా రెండు రాష్ట్రాల పరిధిలోని స్థానాలైతే! అదెలా అనుకుంటున్నారా? చట్టబద్ధంగా అయితే అవకాశం లేదు. కానీ ఒకటో రెండో కాదు... ఏకంగా 14 గ్రామాల ప్రజలకు ఇలా రెండు రాష్ట్రాల పరిధిలో ఓటు హక్కుంది. ఒక్కొక్కరికి రెండు ఓటరు గుర్తింపు కార్డులున్నాయి. అంతే కాదు, రెండు రాష్ట్రాల తరఫునా సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా పొందుతున్నారు. ఈ గమ్మత్తేమిటో తెలుసుకోవాలంటే ఆదిలాబాద్ జిల్లా కెరమెరి, మహారాష్ట్రలోని జీవతి తాలూకాలకు వెళ్లాల్సిందే...

– సాక్షి, నేషనల్ డెస్క్

1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సందర్భంగా మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులో 14 గ్రామాలు ఎవరికి చెందాలన్నది ఎటూ తేలలేదు. ఇవి పరందోలి, అంతాపూర్ గ్రామ పంచాయితీల పరిధిలో 30 కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి. వాటిలో 6,000 మంది నివసిస్తున్నారు. వారికి రెండు రాష్ట్రాల తరఫున ఓటరు ఐడీ కార్డులు, ఆధార్‌లు, కులం సర్టిఫికెట్లు ఉన్నాయి. ఈ ఊళ్లలో స్కూళ్లు కూడా తెలుగు, మరాఠీ మాధ్యమాల్లో రెండేసి ఉంటాయి! ఈ గ్రామాలు అటు మహారాష్ట్రలోని చంద్రపూర్ లోక్‌సభ స్థానంతో పాటు ఇటు తెలంగాణలోని ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలోకి కూడా వస్తాయి!

సర్పంచ్‌లూ ఇద్దరు

పరందోలి, అంతాపూర్ గ్రామ పంచాయితీలకు ఇద్దరేసి సర్పంచ్‌లు ఉండటం మరో విశేషం. వీరు తెలంగాణ, మహారాష్ట్రలో వేర్వేరు పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ 14 గ్రామాల వారికీ రెండు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభివృద్ధి నిధులు కూడా వస్తుంటాయి. సంక్షేమ పథకాల ప్రయోజనాలూ అందుతున్నాయి.

రెండువైపులా ఓటు

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తాము రెండు రాష్ట్రాల్లోనూ ఓటు వేస్తూ వస్తున్నట్టు పరందోలి సర్పంచ్ లీనాబాయ్ బిరాడే మీడియాతో చెప్పడం విశేషం. ఆయనది మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ. ''రెండు రాష్ట్రాల్లోనూ ఒకే తేదీన పోలింగ్ ఉంటే మాకు వీలైన స్థానంలో ఓటేస్తాం. వేర్వేరు తేదీల్లో ఉంటే మాత్రం రెండు రాష్ట్రాల్లోనూ ఓటేస్తాం. రెండు రాష్ట్రాల నుంచి మాకు సౌకర్యాలు అందుతున్నాయి'' అని లీనాబాయ్ వివరించారు. చంద్రాపూర్ లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న తొలి విడతలో పోలింగ్ ముగిసింది. అందులో ఈ 14 గ్రామాల ఓటర్లు పాల్గొన్నారు. ఇప్పుడు సోమవారం నాలుగో విడతలో ఆదిలాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా ఓటేయనున్నారు!

ఒకచోట తొలగించండి...!

ఇలా రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో రెండుసార్లు ఓటేయడం సరికాదని ఎన్నికల అధికారులు అంటున్నారు. దీనిపై చంద్రాపూర్, ఆదిలాబాద్ జిల్లా అధికారులు ఇటీవలే వారితో సమావేశం కూడా నిర్వహించినట్టు చంద్రాపూర్ కలెక్టర్ వినయ్ గౌడ వెల్లడించారు. రెండుసార్లు ఓటేయడం చట్ట విరుద్ధమని ఆయా గ్రామాల ప్రజలకు చెప్పామన్నారు. స్థానిక నేతలు మాత్రం రెండు చోట్ల ఓటు వేయవద్దని తమకు చెప్పేముందు తమ గ్రామాలు ఏ రాష్ట్రం పరిధిలోకి వస్తాయో తేల్చాలని కోరుతున్నారు. ''మేము రెండుసార్లు ఓటు వేస్తున్నాం. ఇది చట్టవిరుద్ధమైతే సమస్యను పరిష్కరించాల్సిందిగా రెండు రాష్ట్రాలను ఎన్నికల సంఘం కోరాలి. ఒక నియోజకవర్గ పరిధి నుంచి మా ఓట్లను తొలగించమనండి. మాకు సమస్యేమీ లేదు. కాకపోతే మేము మహారాష్ట్రకు చెందుతామా, లేక తెలంగాణకా అన్నది తేల్చాలి'' అని పరందోలి సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు నింబదాస్ పతంగె అన్నారు.

''ఈ 14 గ్రామాల వారు మహారాష్ట్ర, తెలంగాణల్లో ఏదో ఒక్క చోటే ఓటేయాలి. ఇప్పటికే చంద్రపూర్ లోక్‌సభ స్థానం పరిధిలో ఓటేసిన వారిని మళ్లీ ఓటేయడానికి అనుమతించొద్దు. తెలంగాణ ప్రభుత్వానికి ఈ మేరకు సూచించాలని ఈసీని కోరాం''

– ఎస్.చొక్కలింగం, మహారాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం..

అంతర్జాతీయ స్థాయిలో ఏపీ చదువులు

టీడీపీ పాలనలో ప్రభుత్వ విద్య తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా నాటి టీడీపీ ప్రభుత్వ విధానాలుండేవి. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక అత్యంత ప్రధాన రంగాల్లో ఒకటిగా విద్యను గుర్తించారు. నాడు–నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చారు. ఇంగ్లిష్ మీడియం, బైజూస్ ట్యాబ్, డిజిటల్ విద్య, టోఫెల్, ఐబీ సిలబస్‌తో అంతర్జాతీయ స్థాయిలో ఏపీ విద్యా విధానం పరుగులు తీస్తోంది. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే జగన్ సీఎం కావాలి.

– జి.పెద్ద రసూల్, ఫిజిక్స్ లెక్చరర్, కర్నూలు జిల్లా

పేదింటి పెద్ద కొడుకు జగన్

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది. జగన్ జైత్రయాత్రకు బడుగు, బలహీన వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ల్యాండ్ టైట్లింగ్‌తో మాయ చేయాలని చూస్తున్న చంద్రబాబుకి తన పొత్తు పార్టీ నేత మోదీని అడిగే దమ్ములేదు. తాతల కాలంనాటి భూ వివాదాలకు చెక్ పెట్టేలాజగన్ రీ సర్వే చేయిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాలూజగన్ వెంటే.

– ధారా రవికిరణ్మయి, భట్టిప్రోలు, వేమూరు, బాపట్ల జిల్లా

విశ్వసనీయత.. వంచన..

మీ ఓటు దేనికి?



సీఎం జగన్



ఓదార్పు యాత్ర నుంచి ప్రజాసంకల్ప పాదయాత్ర వరకు నిత్యం జనంతో మమేకమవుతూ వచ్చిన వైఎస్ జగన్.. ప్రజా సమస్యలను, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించారు. విద్య, వైద్యం కోసం అధిక శాతం కుటుంబాలు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవడం వల్ల రుణాల ఊబిలో కూరుకుపోతున్నారని పసిగట్టారు. అధికారంలోకి వచ్చాక సమస్యలను పరిష్కరించి మెరుగైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా.. రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా రూపొందించుకున్న ప్రణాళికలను అమలు చేస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా డబ్బులను పేదలకు పంచి పెడుతున్నారని పెత్తందార్లు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు. సీఎం జగన్ ప్రారంభించిన ప్రతి పథకానికి ఒక లక్ష్యం ఉంది. ఆర్థిక వేత్తలంతా ఇదే సరైన విధానమని ప్రశంసిస్తున్నారు.

ఎవరు విజనరీ?

విద్యారంగం



- ప్రజాసంకల్ప పాదయాత్రలో పేదరికంతో పిల్లలను చదివించలేని తల్లిదండ్రుల పరిస్థితిని గమనించారు. ప్రతి ఇంట్లో ప్రతి అబ్బాయి.. అమ్మాయి ఉన్నత చదువులు చదివితే.. ఉద్యోగాలు, ఉపాధి పొందుతారని, అప్పుడు ఆ కుటుంబం పేదరికాన్ని అధిగమిస్తుందని భావించారు. మీ పిల్లలను బడికి పంపితే చాలు అమ్మ ఒడి పథకం కింద ఏడాదికి తల్లుల ఖాతాల్లో రూ.15 వేలు జమ చేస్తానని మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి.. కార్పొరేట్ స్థాయికి దీటుగా అభివృద్ధి చేశారు. ఇంగ్లిష్ మీడియం బోధనను, సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టారు.
- నాణ్యమైన పౌష్టికాహారాన్ని, మధ్యాహ్న భోజనం, చిక్కీని అందించేందుకు గోరుముద్ద పథకాన్ని ప్రారంభించారు. పాఠశాల తెరిచిన రోజే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్, బూట్లు, సాక్స్‌లను విద్యా కానుక కింద పిల్లలకు అందిస్తున్నారు. మూడో తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఇస్తున్నారు. తద్వారా పిల్లలను పాఠశాలలకు పంపడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి సగటు నమోదు నిష్పత్తి (జీఈఆర్) 2018 నాటికి 84.48 శాతం ఉంటే.. ఇప్పుడు వంద శాతానికి చేరుకుంది. అంటే.. బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలన్న లక్ష్యం సాధించారు. పిల్లల చదువుల కోసం సీఎం జగన్ తీసుకుంటున్న చర్యలను బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడుతున్న ప్రముఖ సంఘ సంస్కర్త, నోబెల్ శాంతిపురస్కార గ్రహీత, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత కైలాస్ సత్యార్థి దేశ, అంతర్జాతీయ వేదికలపై ప్రశంసించారు.
- అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు పోటీ పడేలా చేయాలనే లక్ష్యంతో సీఎం జగన్.. ఐబీ (ఇంటర్నేషనల్ బకలారియేట్) సిలబస్‌ను 2025 జూన్ నుంచి ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. 2035 నాటికి పదో తరగతి పరీక్షలు ఐబీ సిలబస్‌లో మన విద్యార్థులు రాస్తారు. ఆ తర్వాత ఉన్నత విద్యను ఐబీ సిలబస్‌లోనే ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి యూనివర్సిటీల ద్వారా ఆన్‌లైన్ విధానంలో అభ్యసించనున్నారు. ఆ సర్టిఫికెట్లతో బయటకొచ్చిన మన విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు కార్పొరేట్ సంస్థలు క్యూ కట్టడం ఖాయం.
- ప్రాథమిక స్థాయి నుంచి విద్యారంగాన్ని పటిష్టం చేస్తున్న సీఎం జగన్.. బీటెక్, ఎంటెక్, ఎంబీబీఎస్ వంటి ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యాదీవెన పథకం ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నారు. వసతి, భోజన ఖర్చుల కోసం వసతి దీవెన కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తున్నారు. దాంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చూశారు. బీటెక్, ఎంటెక్ వంటి ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు నైపుణ్యాలను పెంచుతూ శిక్షణ ఇస్తున్నారు. దాంతో 2022–23లో క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా గరిష్ఠంగా 1.80 లక్షల మంది విద్యార్థులు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందారు.

వైద్య రంగం



- ఇంట్లో ఒకరికి జబ్బు చేస్తే.. చికిత్స కోసం చేసిన అప్పులు తడిసి మోపెడై ఇబ్బందులు పడుతున్న లక్షలాది కుటుంబాలను పాదయాత్రలో గుర్తించిన జగన్.. అధికారంలోకి వచ్చాక నిర్జీవమైన ఆరోగ్యశ్రీకి జీవం పోశారు. ఆరోగ్యశ్రీలో చికిత్స విధానాలను 1,059 నుంచి 3,257కి పెంచారు. రూ.25 లక్షల వరకు వైద్య ఖర్చుల పరిమితిని పెంచారు. చికిత్స వ్యయం రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీని వర్తింపజేశారు. ఆరోగ్యశ్రీ కింద శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఆరోగ్య ఆసరా కింద నెలకు గరిష్ఠంగా రూ.5 వేలను సహాయంగా అందిస్తూ జీవనోపాధులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారు. తద్వారా ప్రజారోగ్యానికి భరోసా కల్పించారు.
- నాడు–నేడు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను కల్పించి, కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి చేశారు. ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు ఖాళీ ఉండడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుని.. 54 వేల పోస్టులను భర్తీ చేశారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ ఆవిష్కరణే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి.. ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.
- బీపీ, షుగర్, ఇతర అనారోగ్య సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి.. చికిత్సలు అందిస్తున్నారు. తద్వారా ప్రజలు గుండె, మెదడు, కిడ్నీ, క్యాన్సర్ వంటి ఇతర పెద్ద జబ్బుల బారిన పడకుండా నియంత్రిస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజ్ చొప్పున.. కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టారు. వందేళ్ల చరిత్రలో రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే.. మూడేళ్ల వ్యవధిలోనే కొత్తగా 17 కాలేజీలను అందుబాటులోకి తెస్తున్నారు. తాజాగా రాజంపేటలో మరో కాలేజీ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఐదు కాలేజీలు గతేడాది ప్రారంభమయ్యాయి. వచ్చే విద్యా సంవత్సరంలో మరో ఐదు కాలేజీలు ప్రారంభించనున్నారు.

వ్యవసాయ రంగం



- రాష్ట్రంలో 70 శాతం ప్రజల జీవనాధారం వ్యవసాయం. పాదయాత్రలో రైతులు పడుతున్న వెతలను కళ్లారా చూసిన వైఎస్ జగన్.. పంట పండినా, ఎండినా కర్షకులకు నష్టం లేకుండా చేయడం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చాలని నిర్ణయించారు. అధికారంలోకి వచ్చాక విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు గ్రామ స్థాయిలో ఆర్బీకే (రైతు భరోసా కేంద్రాలు) వ్యవస్థను తీసుకొచ్చారు.
- నకిలీలకు తావులేకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు ముంగిటకు అందించారు. ఇచ్చిన హామీ కంటే మిన్నగా రైతు భరోసా కింద ప్రతి ఏటా పెట్టుబడి సహాయం అందించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత పంటల బీమా, తొమ్మిది గంటలపాటు పగటిపూటే ఉచితంగా నాణ్యమైన విద్యుత్ అందించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం అందించి దన్నుగా నిలబడటం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా చేశారు. దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 16 శాతం ఉంటే.. రాష్ట్ర వ్యవసాయ రంగం వాటా 36 శాతంపైనే (దేశంలో రెండో స్థానం) ఉండటమే అందుకు తార్కాణం. రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేస్తున్న వ్యవసాయ విధానాలను ఐక్యరాజ్య సమితి, నీతి ఆయోగ్, నాబార్డు, ప్రపంచ బ్యాంకు ప్రశంసించాయి.

చంద్రబాబు

ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. ఏలేరు భూ కుంభకోణం నుంచి ఐఎంజీ భారత్ కుంభకోణం వరకు అనేక స్కాంలకు పాల్పడ్డారు. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడం కోసం చంద్రబాబును ఎల్లో మీడియా విజనరీగా చిత్రీకరిస్తూ వచ్చింది. దాన్ని అందిపుచ్చుకున్న చంద్రబాబు విభజన తర్వాత తానో విజనరీ అంటూ ఊదరగొడుతూ వస్తున్నారు. రామోజీరావుకు చెందిన ఈటీవీకి ఆ మధ్య ఇచ్చిన ఇంటర్వ్యూలో తానో విజనరీనని సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. అమరావతిలో ఐదు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గించేందుకు సెంట్రల్ కూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించానని చంద్రబాబు చెప్పడంతో మీడియా ప్రతినిధి నిర్ఘాంతపోయారు.

విద్యా రంగం



2014–19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పలుమార్లు వివిధ వేదికలపై మాట్లాడుతూ విద్య అన్నది ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించారు. నారాయణ వంటి ప్రైవేటు విద్యా సంస్థలు అడ్డగోలు ఫీజులతో దోచుకోవడం.. పంచుకోవడమే చంద్రబాబు విజన్. ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం జగన్ ఇంగ్లిష్ మీడియం బోధనను ప్రవేశపెడితే.. తెలుగు మీడియంలోనే బోధన సాగాలని అడ్డుకునే దుస్సాహసం చేసిన విజనరీ చంద్రబాబు. ఫీజు ఎంతైనా కేవలం రూ.35 వేల రీయింబర్స్ మాత్రమే చేస్తామంటూ చంద్రబాబు షరతులు విధించడంతో.. వేలాది మంది విద్యార్థులు మిగతా ఫీజు చెల్లించలేక ఉన్నత చదువులు మానేశారు.

వైద్య రంగం

మౌలిక సదుపాయాలు కల్పించకుండా.. ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వ ఆస్పత్రులను చంద్రబాబు భ్రష్టు పట్టించారు. ఆరోగ్యశ్రీని నీరుగార్చారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు చేసేందుకు ప్రైవేటు ఆస్పత్రులు నిరాకరించడంతో పేదలు తల్లడిల్లిపోయారు. వైద్యం కోసం లక్షలకు లక్షలు అప్పులు చేసిన లక్షలాది కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడేలా చేసిన విజనరీ చంద్రబాబు.

పారిశ్రామిక రంగం

రాష్ట్రంలో 2014–19 మధ్య చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా తీరం మన బలం.. 974 కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంతాన్ని ఉపయోగించుకుని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానంటూ బీరాలు పలికారు. కానీ.. ఐదేళ్లలో కనీసం ఒక్క పోర్టు కడతామని గానీ.. ఒక ఫిషింగ్ హార్బరైనా నిర్మిద్దామనిగానీ ఆలోచన చేయని విజనరీ చంద్రబాబు.

పారిశ్రామిక రంగం



- పాదయాత్రలో ఉద్యోగం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత కష్టాలను తెలుసుకున్న వైఎస్ జగన్.. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించి, నిరుద్యోగాన్ని తగ్గించాలని నిర్ణయించారు. అధికారం చేపట్టాక విప్లవాత్మక సంస్కరణల ద్వారా సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో ఏటా రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిపారు. ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య చిన్నతరహా పరిశ్రమలు)లకు ప్రోత్సాహకాలు ఇచ్చి, చేయిపట్టి నడిపించారు. దాంతో 2018–19 నాటికి రాష్ట్రంలో 1.9 లక్షలు ఉన్న ఎంఎస్ఎంఈలు ఇప్పుడు ఏడు లక్షలకు చేరుకున్నాయి.
- పారదర్శక పారిశ్రామిక విధానం వల్ల టాటాలు, బిర్లాలు, అదానీ, అంబానీ, భజంకా, భంగర్, సింఘ్వీ, మిట్టల్ వంటి పారిశ్రామిక దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు పోటీలు పడుతున్నాయి. ఐదేళ్లలో రూ.3,02,085 కోట్ల పెట్టుబడులు కార్యరూపం దాల్చాయి. టీడీపీ సర్కార్ హయాంలో కేవలం రూ.59,970 కోట్ల పెట్టుబడులే రావడం గమనార్హం. ఎంఎస్ఎంఈలు, భారీ పరిశ్రమల వల్ల కొత్తగా 15.88 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. రాష్ట్రంలో పీఎఫ్ ఖాతాల సంఖ్య 2018–19 నాటికి 44.85 లక్షలు ఉంటే.. 2022–23 నాటికి 60.73 లక్షలకు పెరగడమే అందుకు నిదర్శనం.
- రాష్ట్రానికి 974 కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంతం ఉంది. దీన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా పారిశ్రామికాభివృద్ధి వేగవంతం చేయడం కోసం సీఎం జగన్ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. కొత్తగా నాలుగు పోర్టులు (మూలపేట, కాకినాడ గేట్‌వే, మచిలీపట్నం, రామాయపట్నం), పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండ్ సెంటర్లను నిర్మిస్తున్నారు. మూడు పారిశ్రామిక కారిడార్లు (వైజాగ్–చెన్నై, చెన్నై–బెంగళూరు, హైదరాబాద్–బెంగళూరు), పది ఇండస్ట్రియల్ నోడ్స్‌ను నిర్మిస్తున్నారు. అప్పుడే రామాయపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో ఇండోసోల్ పరిశ్రమల ఉత్పత్తులను ప్రారంభించడం గమనార్హం.

సేవా రంగం

- హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాలతో పోటీ పడే నగరం రాష్ట్రంలో లేకపోయినా ఇన్ఫోసిస్, రాండ్‌స్టాడ్, అదానీ డేటా సెంటర్, బీఈఎల్, అమెజాన్ వంటి ఐటీ పరిశ్రమలను సీఎం జగన్ రాష్ట్రానికి రప్పించారు. ఐటీ పరిశ్రమల వల్ల 59 నెలల్లో రాష్ట్రంలో 47,908 మందికి ఉద్యోగాలు వచ్చాయి. విశాఖపట్నంలో రూ.పది వేల కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పిస్తే హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ నగరాలతో పోటీ పడే స్థాయికి చేరుకుంటుంది. అప్పుడు భారీ ఎత్తున విశాఖపట్నంకు ఐటీ పరిశ్రమలతోపాటు అంతర్జాతీయ ప్రతిష్టాత్మక హోటల్స్ వంటివి వస్తాయి. తద్వారా సేవా రంగం ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయం పెరుగుతుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఇది దోహదం చేస్తుంది.

సేవా రంగం

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలకు తెరతీశారు. దేశంలోకి విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఆ సమయంలోనే అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారు. కానీ.. హైటెక్ సిటీని తానే నిర్మించినట్లు చంద్రబాబు ఇప్పటికీ అబద్ధాలు వల్లె వేస్తుంటారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దినట్లు బీరాలు పలుకుతుంటారు. కానీ.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు అధికారం కోల్పోయే నాటికి 2003–04 నాటికి ఐటీ ఎగుమతుల విలువ కేవలం రూ.5,025 కోట్లు మాత్రమే. కానీ.. మహానేత వైఎస్సార్ అధికారం చేపట్టిన తర్వాత ఐటీ ఎగుమతులు ఏటా సుమారు రెట్టింపు వృద్ధిని నమోదు చేస్తూ 2009–10 నాటికి రూ.33,482 కోట్లకు చేరాయి. అంటే వైఎస్సార్ హయాంలో ఐటీ ఎగుమతులు 566 శాతం పెరిగాయి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తొమ్మిదేళ్ల పాలనలో 900 ఐటీ కంపెనీలు వస్తే.. వైఎస్సార్ ఐదేళ్ల పాలనలో ఏకంగా 1,400కు పైగా కంపెనీలు రావడం గమనార్హం. చంద్రబాబు హయాంలో ఐటీ రంగం ద్వారా 85,000 మందికి ఉపాధి లభిస్తే.. వైఎస్సార్ హయాంలో 2,85,000 దాటింది. విభజన తర్వాత రాష్ట్రంలో 2014–19 మధ్య ఐటీ పరిశ్రమల వల్ల వచ్చిన ఉద్యోగాల సంఖ్య కేవలం 27,643 మాత్రమే.


విశ్వసనీయత

సీఎం జగన్



- 'రాజకీయ నాయకుడు విశ్వసనీయత కోల్పోతే.. రాజకీయాలలో విశ్వసనీయత అన్న పదానికి అర్థం లేకపోతే రాజకీయాలు ఎందుకు చేయడం? ఎవరి **కోసం**? దేనికోసం?' అంటారు సీఎం జగన్. చనిపోయిన తర్వాత కూడా ప్రతి పేదవాడి ఇంట్లో తన ఫొటో.. ప్రతి పేదవాడి గుండెల్లో తాను బతికి ఉండాలన్నదే సీఎం జగన్ సిద్ధాంతం. అమలు చేయగలిగిన హామీలు మాత్రమే ఇవ్వడం.. ఇచ్చిన మాటకు కట్టుబడటం సీఎం జగన్ నైజం.
- విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు ప్రకటించిన సందర్భంలో.. వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేయోభిలాషులు పలువురు రూ.50 వేల వరకు రుణ మాఫీ ప్రకటించాలని వైఎస్ జగన్‌పై ఒత్తిడి తెచ్చారు. ఆచరణ సాధ్యం కాని హామీని తాను ఇవ్వలేనని అప్పట్లో వైఎస్ జగన్ తేల్చి చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన అలవికాని హామీల వల్ల కేవలం ఐదు లక్షల ఓట్ల తేడాతో వైఎస్ జగన్ అప్పట్లో అధికారంలోకి రాలేకపోయారు.
- 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారు. ఇది సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అన్న నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోవడానికి దారితీసింది. ప్రస్తుత ఎన్నికల్లో కూడా అమలు చేయదగిన హామీలతోనే ఎన్నికల మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు.

చంద్రబాబు



- మోసమే ఆస్తిగా.. వెన్నుపోటే పెట్టుబడిగా రాజకీయాల్లో ఎదిగిన నేత చంద్రబాబు. ఎన్నికలప్పుడు అలవికాని హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చాక 1999 ఎన్నికల్లో కోటి మందికి ఉపాధి, 35 లక్షల ఇళ్లు నిర్మిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. వాజ్‌పేయిపై వీచిన సానుభూతి పవనాల్లో అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు.
- విభజన నేపథ్యంలో చంద్రబాబు 2014 ఎన్నికల్లో వ్యవసాయ రుణాలు మాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, ఇంటికో ఉద్యోగం లేదా నెలకు రూ.2 వేల నిరుద్యోగ భృతి వంటి 650 హామీలు ఇచ్చారు. మోదీ ప్రభంజనంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన ఘనత ఈ పెద్దమనిషిదే. చెప్పిన మాటకు కట్టుబడి ఉండకపోవడం చంద్రబాబు నైజం. చంద్రబాబు అంటే మోసం చేస్తాడనే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది.

నైతిక విలువలు

సీఎం జగన్: నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేయాలన్నది సీఎం జగన్ విధానం. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించాక.. ఆ మరణవార్త విని గుండెలు పగిలి మరణించిన వారి కుటుంబాలను పరామర్శిస్తానని వైఎస్ జగన్ అప్పట్లో మాట ఇచ్చారు. ఓదార్పు యాత్ర చేపట్టడానికి కాంగ్రెస్ నిరాకరించడంతో ప్రజలకు ఇచ్చిన మాట కోసం, మహానేత వైఎస్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్‌సీపీని స్థాపించారు. వైఎస్సార్‌సీపీలో చేరాలంటే.. ఎవరైనా ఆ పార్టీ నుంచి సంక్రమించిన ఎమ్మెల్యే, ఎంపీ పదవులకు రాజీనామాలు చేయాలని షరతు విధించారు. అదే విధానానికి కట్టుబడ్డారు.

చంద్రబాబు: ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి 1995లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిందే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి. ఓటుకు నోటును అలవాటు చేసి రాజకీయాలను పక్కా వ్యాపారం చేసిన ఘనత చంద్రబాబుదే. దేశంలో తొలి సారిగా 1996 లోక్‌సభ ఎన్నికల్లో ఓటుకు నోటును ఎరగా వేసి.. ఆ తర్వాత అలవాటు చేసిన చరిత్ర బాబుది. విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చి.. వైఎస్సార్‌సీపీని దెబ్బ తీసేందుకు 23 మంది ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేయడమే కాకుండా, ఏకంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుకు కోట్లు కేసులో కోట్ల కట్టలు, ఆడియో వీడియో టేపులతో తెలంగాణ ప్రభుత్వానికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ చంద్రబాబు.. ఆ కేసు నుంచి తప్పించుకోవడానికి రాత్రికి రాత్రే హైదరాబాద్ నుంచి పారిపోయివచ్చి ఉండవల్లిలోని కృష్ణా నది కరకట్టపై ఉన్న అక్రమ కట్టడంలో తల దాచుకున్నారు. అంతెందుకు ఆర్నెల్ల క్రితం శాసనసభ్యుల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓటుకు కోట్లను ఎరవేశారు.



సంక్షేమ సూరీడు మళ్లీ రావాలి
పేదల ద్రోహికి మళ్లీ బుద్ధి చెప్పాలి

బాబు సంపద సృష్టి ట్రాష్



చంద్రబాబు సంపద సృష్టి అంతా శుద్ధ తప్పు. ఏపీ సహజ వనరుల భాండాగారం. పొడవైన తీర ప్రాంతం, పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. బాబు తన 14 ఏళ్ల పాలనలో ఎన్నడూ వీటి గురించి ఆలోచించలేదు. అదే జరిగుంటే స్వయం సమృద్ధి రాష్ట్రమయ్యేది. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక కరోనాతో రెండేళ్లు పోగా, మిగిలిన మూడేళ్లలో హార్బర్ల అభివృద్ధి జరుగుతోంది. జనం నమ్మకం జగన్.

– డా ఎస్.బహదూర్ అలీషా, కెమిస్ట్రీ ప్రొఫెసర్(రిటైర్డ్), వైఎస్సార్ జిల్లా


తెలంగాణాలో పింఛన్ అమలేదీ?



ఏపీలో కూటమి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల్లో 50 ఏళ్లు నిండిన వారికి రూ.4 వేలు పింఛన్ ఇస్తానంటూ చంద్రబాబు అలవికాని హామీలిస్తున్నారు. తెలంగాణ సీఎం, బాబు అనుచరుడు రేవంత్ కూడా ఇదే చెప్పి, అధికారంలోకి వచ్చారు. ఆరుమాసాలవుతున్నా ఇప్పటికీ పెంచిన పింఛన్‌కు దిక్కులేదు. అదే కోవకు చెందిన చంద్రబాబును నమ్మితే నట్టేట్లో మునిగినట్లే. బాబు మాయ మాటలు నమ్మకుండా, మనకు మంచి చేస్తున్న జగన్ ప్రభుత్వానికే ఓటేద్దాం.. పథకాల సక్రమ అమలుకు సాయపడదాం.

– ఎస్‌బీ నర్సింహారెడ్డి, మేనేజర్, ప్రైవేట్ సంస్థ, సోమనాథ్‌నగర్, అనంతపురం

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం..





జననేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీవితంలోని వివిధ ఘట్టాలను ఆవిష్కరిస్తూ భారీ కాన్వాస్‌పై రూపుదిద్దుకున్న అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్. (ఇన్‌సెట్)లో చిత్రకారుడు కందునూరి వెంకటేశ్

గ్రామ స్వరాజ్యం నుంచి సమసమాజం వరకు..

ఏపీ సీఎం వైఎస్ జగన్ వ్యక్తిగత, రాజకీయ జీవితం, పాలనపై అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్

జననేత జీవితాన్ని ఆవిష్కరించిన చిత్రరాజం

రెండు నెలలపాటు శ్రమించి రూపొందించిన ప్రముఖ చిత్రకారుడు కందునూరి వెంకటేశ్

పగిడిపాల ఆంజనేయులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగత, రాజకీయ జీవితాన్ని ఆవిష్కరిస్తూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట కొమ్ములవంచకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కందునూరి వెంకటేశ్ గీసిన అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్ విశేషంగా ఆకట్టుకుంటోంది. వైఎస్ జగన్ బాల్యం, విద్యాభ్యాసం మొదలు వివాహం, వ్యాపారం, రాజకీయ ప్రస్థానం దాకా... తండ్రి వైఎస్సార్ అకాల మరణం మొదలుకొని నాటి ప్రభుత్వం అక్రమ కేసులు మోపడం, ఓదార్పు యాత్ర, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, సీఎంగా ఏపీని అభివృద్ధి, సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దిన తీరు వరకు అనేక అంశాలను ఒకే చిత్రంలో వెంకటేశ్ ఆవిష్కరించారు.

జగన్ పాలనను చిత్రిక పట్టి..

ఐదున్నర అడుగుల పొడవు, ఐదున్నర అడుగుల వెడల్పు ఉండే కాన్వాస్‌పై సుమారు 2 నెలలపాటు ఆయిల్ కలర్స్‌తో ఈ అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్‌కు వెంకటేశ్ ప్రాణప్రతిష్ట చేశారు. 'ధర్మాన్ని ఆచరించేవాళ్లు భయాన్ని ఎరుగరు. ధర్మమే ధైర్యంగా జగన్ పరిపాలిస్తున్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆశయాలను, కలలను సాకారం చేసిన జననేత స్ఫూర్తిదాయక జీవితాన్ని ఆవిష్కరిస్తూ అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్ గీయడం నాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తా' అని వెంకటేశ్ చెప్పారు. గ్రామ స్వరాజ్యం నుంచి సమసమాజం దిశగా రాష్ట్రాన్ని నడిపించడమే ధ్యేయంగా సాగుతున్న వైఎస్ జగన్ పరిపాలనకు చిత్రిక పట్టినట్లు చెప్పారు.

సచివాలయ పల్లకీ.. సంక్షేమ బోయలు

'రాజకీయ రంగంలో మాట తప్పడం, మడమ తిప్పడం సహజంగా కనిస్తాయి. కానీ వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ ఫలాలను సామాన్యుల దరికి చేర్చారు. అందుకే ఈ చిత్రంలో గ్రామ స్వరాజ్యానికి ప్రతీకగా సచివాలయం అనే పల్లకీని మోసేందుకు సంక్షేమ పథకాల బోయలను ఏర్పాటు చేశా. ఈ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరుస్తున్న వాలంటీర్లను పథకాలకు కాపలాగా ఉన్న సైనికుడికి ప్రతీకగా పెట్టా. గాంధీ మహాత్ముడి అడుగు జాడల్లో నడుస్తూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశించినట్లుగా సమసమాజం దిశగా ఆయన ముందుకు సాగుతున్నారు' అని వెంకటేశ్ చెప్పారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి జగన్ అందిస్తున్న పథకాల స్ఫూర్తితో..

'వై.ఎస్. జగన్ జీవితాన్ని ఆవిష్కరిస్తూ గీసిన చిత్రం నాకు ఎంతో ప్రత్యేకమైంది. ఎందుకంటే నేను ఒక అణగారిన వర్గానికి చెందిన వ్యక్తిని. ముఖ్యమంత్రిగా జగన్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకాలు నేను ఈ చిత్రం గీసేందుకు స్ఫూర్తినిచ్చాయి.' అని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టిస్ట్ వెంకటేశ్ జేఎన్‌టీయూలో ఫైన్ ఆర్ట్స్ పూర్తి చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మొదలుకొని వివిధ రంగాలకు చెందిన ఎందరో ప్రముఖుల చిత్రాలను గీశారు. అగ్ర హీరోలు అమితాబచ్చన్, రజనీ కాంత్, ప్రభాస్ వంటి వారి నుంచి ప్రశంసలు అందుకున్నారు. అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్‌లో జాతీయ స్థాయి గుర్తింపు పొందారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా అడుగులు

డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ స్ విశ్రాంత వీసీ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్

తిరుపతి సిటీ: కరోనా మహమ్మారి రాష్ట్ర ప్రజలపై విలయతాండవం చేసిన రోజులను ప్రజలు మరచిపోలేదని, ఆ కష్టకాలంలో చంద్రబాబు అండ్ కో ప్రజల కంటికి కానరాలేదని డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విశ్రాంత వీసీ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయం ఆసన్నమవడంతో మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు ఎత్తులు, పైఎత్తులతో అమలు చేయలేని మేనిఫెస్టోతో ఓట్లు అడగడం సబబు కాదన్నారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి వలంటీర్ల వ్యవస్థతో కరోనా నుంచి కాపాడారని.. ఇది జగమెరిగిన సత్యమన్నారు. 2014–19 మధ్య రాష్ట్రంలో వైద్య రంగం నిర్వీర్యమైందని, సీఎం జగన్ గత 58 నెలల్లో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని సాక్షికి తెలిపారు.

- గత 58 నెలలుగా సీఎం జగన్ పాలననూ చూశారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు ఎంత అవసరమో ప్రజలకు తెలుసు.
- చంద్రబాబు పాలనలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకే జనం భయపడ్డారు.
- నేడు ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు వైద్యం అందుతోంది.
- ఆరోగ్యశ్రీని రూ.25 లక్షలకు పెంచి పేదలకు అత్యాధునిక వైద్యం అందిస్తున్నారు.
- డాక్టర్ల కొరత లేకుండా సీఎం జగన్, వైద్య ఆరోగ్య శాఖలో 53,126 పోస్టులు భర్తీ చేశారు. 17 కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారు.

అగ్రవర్ణ పేదలకు రూ.51,457.56 కోట్లు

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది మే వరకు అగ్రవర్ణ పేదలకు (కాపులను మినహాయించి) రూ.51,457.56 కోట్ల లబ్ధి చేకూర్చారు.

అగ్రవర్ణ పేదలకు ఈ ఐదేళ్లలో అందిన లబ్ధి

- నగదు బదిలీ ద్వారా – రూ.43,648.75 కోట్లు
- వైఎస్సార్ రైతు భరోసా కింద లబ్ధి పొందిన రైతులు – 9,97,728
- వారి ఖాతాలకు జమ అయిన నిధులు – రూ.7,025.42 కోట్లు
- నాన్ డీబీటీ ద్వారా అంటే ఆరోగ్య శ్రీ, జగనన్న గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న విద్యా కానుక, ఇళ్ల స్థలాల భూ సేకరణ వంటి పథకాలకు – రూ.7,808.81 కోట్లు
- నవరత్నాల ద్వారా లబ్ధి పొందిన అగ్రవర్ణ పేదలు అత్యధికంగా పట్టణ ప్రాంతవాసులే
- జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను అందించారు.
- మేనిఫేస్టోలో చెప్పిన మేరకు అన్ని అగ్ర కులాలకు (క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ) తదితరులకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు
- చంద్రబాబు పాలనలో పెన్షన్, రేషన్ కార్డు టీడీపీ వారికే అందేవి.
- ఆ తరువాత కులం ప్రాతిపదికన రేషన్ కార్డు, పెన్షన్ మంజూరు చేసేవారు.

2019 జూన్ నుంచి ఈ ఏడాది (2024) మే వరకు అగ్రవర్ణ పేదలకు నేరుగా నగదు బదిలీ ద్వారా అందిన లబ్ధి ఇలా.. (రూ.కోట్లలో)

పథకం	లబ్ధిదారులు	నగదు
జగనన్న అమ్మ ఒడి	5,99,945	3,144.81
జగనన్న వసతి దీవెన	3,00,789	592.34
జగనన్న విద్యా దీవెన	3,55,541	1,953.71
జగనన్న విదేశీ విద్యా దీవెన	184	72.69
వైఎస్సార్ రైతు భరోసా	9,97,728	7,025.42
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (రైతులు)	31,33,172	919.29
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	25,77,985	3,427.28
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	14,24,414	1,529.27
మత్స్యకార భరోసా	1,236	5.21
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ)	8,41,828	620.42
వైఎస్సార్ పెన్షన్ కానుక	8,75,066	11,958.41
వైఎస్సార్ ఆసరా	11,82,929	4,195.20
వైఎస్సార్ బీమా	13,782	176.53
వైఎస్సార్ నేతన్న నేస్తం	6,348	28.34
జగనన్న చేదోడు	18,959	60.29
వైఎస్సార్ లా నేస్తం	2,025	14.34
వైఎస్సార్ వాహన మిత్ర	15,941	82.71
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	3,59,388	232.65
ఎంఎస్ఎంఈ రీస్టార్ట్	12,459	1,387.88
అగ్రిగోల్డ్	2,48,903	216.74
అర్చకులకు ఒక సారి సాయం	33,803	16.97
తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రత్యేక కోవిడ్ సాయం	21,44,581	214.47
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4,95,269	1,876.97
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	5,33,654	2,051.38
వైఎస్సార్ కళ్యాణ మస్తు	1,134	9.77
ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా చెల్లింపు	3,13,785	1,810.07
జగనన్న తోడు (వడ్డీ)	1,54,230	25.59
నేరుగా నగదు బదిలీ మొత్తం	1,66,45,078	43,648.75
నగదేతర బదిలీ పథకాల ద్వారా సాయం వివరాలు ఇలా		
జగనన్న తోడు (రుణాలు)	1,62,593	759.25
జగనన్న గోరుముద్ద	3,74,728	656.60
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	5,22,011	1,446.46
జగనన్న విద్యా కానుక	6,71,379	454.77
ఇంటి స్థలాలు సేకరణ చదును వ్యయం	1,72,174	4,304.35
వైఎస్సార్ కంటి వెలుగు	14,35,238	26.56
8వ తరగతి పిల్లలకు బైజూస్‌తో ట్యాబ్‌లు	1,17,788	160.82
మొత్తం	34,55,911	7,808.81
నగదు, నగదేతర కలిపి మొత్తం	2,01,00,989	51,457.56

మీ ఓటు దేనికి?

నిబద్ధత..

సీఎం జగన్

ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతమైన (ఏవోబీ) వై.రామవరం మండలం చాపరాయిలో 2017 జూన్ 30న విష జ్వరాలు ప్రబలి 17 మంది గిరిజనులు మృత్యువాత పడ్డారు. కానీ.. ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పటి ప్రతిపక్ష నేత అయిన వైఎస్ జగన్ 2017 జూలై 1న పోలీసులు వారిస్తున్నా వినకుండా అటవీ ప్రాంతంలో సముద్ర మట్టానికి 1750 మీటర్ల ఎత్తులో ఉన్న చాపరాయికి వెళ్లారు. విష జ్వరాలు ప్రబలి 17 మంది గిరిజనులు కన్ను మూయడానికి దారితీసిన పరిస్థితులను వెలుగులోకి తెచ్చారు. తాను అధికారంలోకి వస్తే.. గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలను మెరుగు పరుస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంతోపాటు ఖాళీలను భర్తీ చేశారు. స్పెషలిస్టు డాక్టర్లను నియమించారు. గిరిజన ప్రాంతాల్లో ఐదు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, ఒక మెడికల్ కాలేజీని నిర్మిస్తున్నారు. సీఎం జగన్ నిబద్ధతకు ఇదో తార్కాణం మాత్రమే.

చంద్రబాబు

గోదావరి పుష్కరాల ప్రారంభోత్సవం రోజున అంటే 2015 జూలై 14న రాజమహేంద్రవరంలో అప్పటి సీఎం చంద్రబాబు ప్రచార పిచ్చితో స్నానాలు చేసేందుకు ఒకేసారి భక్తులను వదలడంతో తొక్కిసలాట జరిగి 29 మంది దుర్మరణం పాలయ్యారు. కనీసం ఈ దుర్ఘటనపై చంద్రబాబు పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదు. మీ ప్రచార పిచ్చితో 29 మందిని బలిగొన్నారు కదా.. అని చంద్రబాబును మీడియా ప్రశ్నిస్తే.. కుంభమేళాలో చచ్చిపోవడం లేదా.. గోదావరి పుష్కరాల్లోనే చచ్చిపోయారా? గోరంతలు కొండంతలు చేస్తారా? అంటూ రంకెలేయడం విస్మయానికి గురిచేసింది. ప్రచారపిచ్చితో 2022 డిసెంబర్ 29న కందుకూరులో ఇరుకు సందులో చంద్రబాబు సభ నిర్వహించడం వల్ల తొక్కిసలాటలో 9 మంది మరణించారు. అయినా సరే ఆ సభను నిర్వహించడం ద్వారా ప్రజల పట్ల తనకు ఎంత నిబద్ధత ఉందో చంద్రబాబు చాటి చెప్పుకున్నారు.

ఆర్థికవేత్త

సీఎం జగన్



సీఎం జగన్ అధికారంలోకి వచ్చే నాటికి అంటే 2019 మే 30కి ప్రభుత్వ ఖజానాలో రూ.వంద కోట్లు మాత్రమే మిగిలాయి. చంద్రబాబు దోపిడీతో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టిన సీఎం వైఎస్ జగన్.. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పరుగులు పెట్టించారు. పేదల ఖాతాల్లో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.70 లక్షల కోట్లను జమ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకున్న పేదలు జీవనోపాధిని మెరుగుపరుచు కోవడంతో పేదరికం తగ్గింది. రాష్ట్రంలో పేదరికం చంద్రబాబు హయాంలో 11.77 శాతం ఉంటే.. ఇప్పుడు 4.19 శాతానికి తగ్గింది. రాష్ట్ర తలసరి ఆదాయం చంద్రబాబు హయాంలో 2018–19లో రూ.1,51,173 ఉంటే.. సీఎం జగన్ హయాంలో 2022–23 నాటికి రూ.2,19,518కి పెరిగింది. కేంద్రం జీడీపీలో రాష్ట్ర వాటా చంద్రబాబు హయాంలో ఐదేళ్లూ సగటున 4.47 శాతం ఉంటే.. సీఎం జగన్ హయాంలో 4.82 శాతానికి పెరిగింది. చంద్రబాబు హయాంలో అప్పుల కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్ రేట్ 21.87 శాతం ఉంటే.. ఇప్పుడు 12.13 శాతానికి తగ్గింది. సంపద సృష్టించిందీ సీఎం జగనే. చంద్రబాబు హయాం (2014–19)లో మూల ధన వ్యయం ఏటా సగటున రూ.15,227 కోట్లు ఖర్చు చేస్తే.. సీఎం జగన్ గత ఐదేళ్లు ఏటా సగటున రూ.17,757 కోట్లు ఖర్చు చేశారు. కోవిడ్ ఆర్థిక సంక్షోభంలో ప్రజల ఖాతాలకు నగదు జమ చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజలు ఆకలితో అలమటించకుండా ఆదుకున్నారు.

చంద్రబాబు

ఆర్థిక శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చదివానని, తానో ఆర్థికవేత్తనని, సంపద సృష్టించానని చంద్రబాబు బీరాలు పలుకుతారు. ఇందులో చదువొక్కటే నిజం.. మిగతావన్నీ అసత్యాలే. ఎడాపెడా అధిక వడ్డీలకు రుణాలు చేయడం.. వాటిని అస్మదీయులతో కలిసి దోచుకోవడం, పంచుకోవడం.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే చంద్రబాబు ఆర్థిక విధానం.

సంస్కర్త (రిఫార్మర్)



సీఎం జగన్

విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన సీఎం జగన్.. పాలనలోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాలు–వలంటీర్ల వ్యవస్థ.. జిల్లాలను పునర్ వ్యవస్థీకరించడం ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ (నగదు బదిలీ) రూపంలో పేదల ఖాతాల్లో నేరుగా అత్యంత పారదర్శకంగా రూ.2.70 లక్షల కోట్లు జమ చేశారు. మరో అడుగు ముందుకేసి వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీన వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. పాలనా సంస్కరణల ద్వారా సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించారని నీతి ఆయోగ్ ప్రశంసించింది. ఇంజనీరింగ్ పనుల్లో రివర్స్ టెండరింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి.. చంద్రబాబు నిర్జీవంగా మార్చిన టెండర్ల వ్యవస్థకు జవసత్వాలు చేకూర్చి, ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.7,500 కోట్లు ఆదా చేశారు.

చంద్రబాబు

సంస్కరణ అంటే చంద్రబాబు దృష్టిలో ప్రభుత్వ రంగ సంస్థలను మూసేయడం.. ఉద్యోగులను రోడ్డున పడేయడం.. వాటిని అత్తెసరు ధరకే బినామీలకు కట్టబెట్టడం. ఉమ్మడి రాష్ట్రంలో 1999–2004 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్న కాలంలో నిజాం షుగర్స్, ఆల్విన్, హెచ్‌ఎంటీ వంటి 54 ప్రభుత్వ రంగ సంస్థలను మూసేసి.. వేలాది మంది ఉద్యోగులను రోడ్డున పడేశారు. వాటి ఆస్తులను అస్మదీయులకు కట్టబెట్టి దోచుకున్నారు. 2014–19 మధ్య టెండర్ల వ్యవస్థను నీరుగార్చి.. అస్మదీయ కాంట్రాక్టర్లకు సగటున 4.85 శాతం అధిక ధరలకు కట్టబెట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.20 వేల కోట్లకుపైగా నష్టం చేసిన చంద్రబాబు.. వాటిని కాంట్రాక్టర్లతో కలిసి దోచుకున్నారు. రూ.16 వేల కోట్లకుపైగా విలువైన పనులను నామినేషన్ పద్ధతిలో అస్మదీయులకు కట్టబెట్టి కమీషన్లు వసూలు చేసుకున్నారు.

పరిపాలన దక్షత



సీఎం జగన్

విభజిత రాష్ట్రాన్ని 2014–19 మధ్య చంద్రబాబు అడ్డగోలుగా దోచేసి ఛిన్నాభిన్నం చేశారు. కుంగి కుదేలైన రాష్ట్రాన్ని సీఎం జగన్ తన పరిపాలన దక్షతతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపారు. 2020 ఫిబ్రవరి నుంచి 2022 జనవరి వరకు కరోనా మహమ్మారి దాదాపు రెండేళ్లు ప్రపంచాన్ని గజగజ వణికించింది. ఈ మహమ్మారి విజృంభించినప్పుడే.. దానితో సహజీవనం చేయాల్సిందేనని.. ట్రేస్.. టెస్ట్.. ట్రీట్‌మెంట్ మినహా మరో మార్గం లేదని సీఎం జగన్ ప్రకటించారు. దీన్ని చంద్రబాబు సహా ఆయన ఎల్లో గ్యాంగ్ అప్పట్లో అపహాస్యం చేసింది. సీఎం జగన్.. వైద్యారోగ్య శాఖను సమర్థవంతంగా పని చేయించడం ద్వారా కరోనా మహమ్మారిని గట్టిగా ఎదుర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల ప్రాణాలను రక్షించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, సంక్షేమ పథకాలు ఆపకుండా.. పేదల ఖాతాల్లో నిధులు జమ చేశారు. దాంతో కోట్లాది మంది ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండాపోయింది. పరిపాలన దక్షతతో కరోనాను సీఎం జగన్ సమర్థవంతంగా ఎదుర్కొన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ, నీతి ఆయోగ్ ప్రశంసించాయి.

చంద్రబాబు

హుద్‌హుద్ తుఫాన్ 2014 అక్టోబర్ 12న విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలను అతలాకుతలం చేసింది. సర్వం కోల్పోయి.. ఆకలి కేకలతో ఉత్తరాంధ్ర దద్దరిల్లింది. తుఫాన్ తగ్గిన వెంటనే విశాఖపట్నంకు చేరుకున్న అప్పటి సీఎం చంద్రబాబు.. ప్రచార పిచ్చితో రంపం పట్టుకుని చెట్లను తొలగిస్తున్నట్లు ఫొటోలకు ఫోజులు ఇస్తూ.. సహాయక చర్యలు చేపట్టకుండా ఆటంకం కలిగించారు. బాధితులను ఆదుకోకుండానే హుద్‌హుద్ తుఫాన్‌ను జయించినట్లు ప్రగల్భాలు పలికారు. ప్రతిపక్షంలోకి మారాక 2020 మార్చిలో తాను అధికారంలో ఉంటే కరోనా మహమ్మారి వచ్చేదా.. అంటూ బీరాలు పలకడంతో ప్రజలు నిర్ఘాంతపోయారు.

సామాజిక సాధికారత



సీఎం జగన్

సామాజిక న్యాయం చేయడంలో సీఎం జగన్ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటూ అక్కున చేర్చుకునే సీఎం జగన్.. మంత్రివర్గంలో ఏకంగా 17 పదవులు (70 శాతం) ఆ వర్గాలకే ఇచ్చారు. ఐదు డిప్యూటీ సీఎం పదవులు ఉంటే.. నాలుగు పదవులు ఆ వర్గాల వారికే ఇచ్చారు. శాసనసభ స్పీకర్‌గా బీసీ.. శాసనమండలి చైర్మన్‌గా ఎస్సీ, డిప్యూటీ చైర్ పర్సన్‌గా మైనార్టీ మహిళకు అకాశం ఇచ్చారు. రాజ్యసభ, శాసన మండలి సభ్యులుగా సింహ భాగం ఆ వర్గాలకే అవకాశం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో అధిక శాతం పదవులు వారికే ఇచ్చారు. దేశ చరిత్రలో తొలి సారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు నామినేషన్ పనుల్లో, పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి మరీ ఆ వర్గాలకు పట్టం కట్టారు. డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా రూ.4.49 లక్షల కోట్ల ప్రయోజనం చేకూర్చితే.. అందులో అధిక భాగం వాటా ఆ వర్గాలకే దక్కింది. రాజకీయ, ఆర్థిక సాధికారతతో ఆ వర్గాలు సామాజిక సాధికారత సాధించాయి. సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ మరో అడుగు ముందుకేసి, 175 శాసన సభ, 25 లోక్‌సభ వెరసి 200 స్థానాల్లో వంద స్థానాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారినే బరిలోకి దించారు.

చంద్రబాబు

ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా.. అంటూ ఎస్సీలను.. తోకలు కత్తరిస్తా, తాటతీస్తా, జడ్జీలుగా పనికి రారంటూ బీసీలను.. దేశ ద్రోహం కేసులు బనాయించి ముస్లింలను.. కోడలు మగపిల్లాన్ని కంటానంటే అత్త వద్దంటుందా అంటూ మహిళలను అపహాస్యం చేసిన చంద్రబాబు సామాజిక అన్యాయానికి పాల్పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మంత్రివర్గంలో ఆ వర్గాలకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు.. ఒక్కరినంటే ఒక్క బీసీనిగానీ, ఎస్సీనిగానీ, ఎస్టీనిగానీ, మైనార్టీనిగానీ రాజ్యసభకు పంపలేదు. చివరకు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఆ వర్గాలకే టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చేసి సామాజిక విద్రోహానికి పాల్పడ్డారు.

– సాక్షి అమరావతి



మళ్లీ జగనన్న ఫ్యాన్‌దే జైత్రయాత్ర

ఆ పాత సైకిల్‌కు ఇక పాతర

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం..

దేశంలోనే నెం.1 సీఎం జగన్



సీఎం జగన్ ఐదేళ్లలో చిత్తశుద్ధితో ఎంతో మంచి పాలన అందించారు. కోవిడ్ కాలం రెండేళ్లలో కేవలం జగన్ వల్లే లక్షలాది మంది ప్రాణాలతో బయటపడ్డారు. దేశంలోనే నెం.1 సీఎంగా నిలిచారు. వాస్తవంగా చెప్పాలంటే జగన్ పరిపాలన కేవలం మూడేళ్లే. ఈ కాస్త సమయంలోనే స్కూళ్లను, ఆస్పత్రుల్ని అభివృద్ధి చేశారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటకు తెచ్చారు. జగన్ సంక్షేమ పథకాలు బడుగుల బతుకుల్ని మార్చాయి. పేదరిక నిర్మూలనకు ఎంతగానో సహకరించాయి.

- వి.ప్రభుకుమార్, ఎల్ఐసీ ఏబీఎం(రిటైర్డ్), రాజంపేట

ఇప్పుడు సింగపూర్ అవుతుందా?



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రం అప్పులపాలై శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలు, మేధావులు చంద్రబాబు మేనిఫెస్టోపై మాత్రం నోరు మెదపట్లేదు. ప్రస్తుత ప్రభుత్వం కంటే మూడురెట్లు అధికంగా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని హామీలిస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రం నయా సింగపూర్ అవుతుందా? బాబు బూటకపు హామీలను ప్రజలు నమ్మరు.

- హనుమంతు సాహస్, ఇంజినీరింగ్ విద్యార్థి, అనకాపల్లి జిల్లా

బాబు పాలనలో రైతుకు ఉరి (1995-2003)

9 ఏళ్ల చంద్రబాబు పాలనలో అడుగడుగునా అన్నదాతల ఆక్రందనలే.. ప్రపంచ బ్యాంకు చెప్పినట్లు ఆడిన బాబు వేలాది మంది రైతుల మెడకు ఉరితాళ్లు బిగించి.. సాగును చిన్నాభిన్నం చేశారు. ఉచిత విద్యుత్ ఇస్తే తీగలపై బట్టలు ఆరేసుకోవాలంటూ వైఎస్సార్‌ను ఎగతాళి చేశారు.

వైఎస్సార్ పాలన స్వర్ణయుగం (2004-2009)

తన పాదయాత్రలో రైతు కష్టం తెలుసుకుని.. ఆ రైతుకు ఏం కావాలో గుర్తించి అధికారంలోకి రాగానే వైఎస్సార్ రైతు రాజ్యానికి శ్రీకారం చుట్టారు. ఉచిత విద్యుత్, సాగుకు 9 గంటల విద్యుత్ సరఫరాతో రైతుల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారు.



మరోసారి బాబు షాక్ (2014-2019)

మరోసారి చంద్రబాబు పాలన. 2014-19 మధ్య చంద్రబాబు రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు. ఉచిత విద్యుత్ అందించినందుకు డిస్కంలకు **సబ్సిడీలు చెల్లించకుండా పెండింగులో పెట్టి అప్పుల భారం పెంచేశారు. విద్యుత్ కొనుగోలు, సరఫరా మధ్య అంతరాన్ని ట్రూఅప్ చార్జీల రూపంలో వసూలు చేయకుండా డిస్కంల వ్యవస్థను నాశనం చేశారు. విద్యుత్ కోతలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారు.**

జగన్ పాలనలో విద్యుత్ ధగధగలు (2019-2024)

జగన్ ప్రభుత్వం **రాకతో డిస్కంలకు** సబ్సిడీలు చెల్లించడం**తో పాటు.. విద్యుత్** కొనుగోలు - సర**ఫరా మధ్య అంతరాలు** ట్రూఅప్ రూపం**లో కొంత సర్దుబాటు** చేశారు. రైతుల**కు నాణ్యమైన 9 గంటల** విద్యుత్ కో**సం కొత్త ఫీడర్ల ఏర్పాటుతో** పాటు, పాతవాటి **సామర్థ్యం పెంచారు.** పేదలు, రైతులపై భారం ప**డకుండా ప్రభుత్వమే** సబ్సిడీ భరించి.. మొత్తం రూ.46,5**81 కోట్లను విద్యుత్** సబ్సిడీగా అందించారు. అంతరాయం **లేని విద్యుత్ సరఫరా** చేసేందుకు వీలుగా డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్ల **వ్యవస్థను బలోపేతం** చేశారు. విద్యుత్ వృథా కనీస స్థాయి**కి తగ్గించి, చోరీలకు** చెక్ పెట్టారు. పారదర్శక బిల్లుల విధానం **కోసం స్మార్ట్ మీటర్ల** ఏర్పాటు దిశగా సంస్కరణలు తీసుకొచ్చారు.

- బోణం గణేష్, సాక్షి, అమరావతి

బాబు షాక్‌కు.. జగన్ ట్రీట్‌మెంట్

జగన్ పాలనలో విద్యుత్ రంగంలో మెరుపులు

- 9 గంటల విద్యుత్ కోసం కొత్త ఫీడర్ల ఏర్పాటు
- ఇదివరకే ఉన్న ఫీడర్ల సామర్థ్యం పెంపు
- కొత్తగా 5 లక్షల వ్యవసాయ కనెక్షన్ల మంజూరు
- సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు రూ.3,099 కోట్ల వ్యయం
- రూ.3,400 కోట్లతో రెండు సోలార్ ప్రాజెక్టుల నిర్మాణం
- పునరుత్పాదక రంగంలో హెచ్‌పీసీఎల్‌తో రూ.10 వేల కోట్ల ఒప్పందం



బాబు చీకట్లను పారదోలిన జగన్

చంద్రబాబు 5 ఏళ్ల పాలనలో 3.5 లక్షల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయగా జగన్ ప్రభుత్వం 5 లక్షలకుపైగా వ్యవసాయ పంపుసెట్లు మంజూరు చేసింది. పెండింగులో ఉన్న వ్యవసాయ దరఖాస్తుదారులందరికీ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశారు. దరఖాస్తు చేసిన వెంటనే కొత్త కనెక్షన్లు ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 19.21 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలకు ఐదు లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. 39.64 లక్షల మంది లబ్ధిదారులకు (అగ్రికల్చర్, ఆక్వా, పశు సంవర్థక, ఎస్సీ, ఎస్టీ, బీసీలు, ఇతరులు) మొత్తం రూ.46,581 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించారు.

సోలార్, పవన విద్యుత్‌తో మంచిరోజులు

రూ.3,400 కోట్లతో కడపలో 750 మెగావాట్లు, అనంతపురంలో 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో హెచ్‌పీసీఎల్‌తో రూ.10 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుపై సీఎం సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. 500 మెగావాట్లు సోలార్ ప్లాంట్, మరో 500 మెగావాట్ల పవన విద్యుత్, 250 మెగావాట్ల పీఎస్‌పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ (100 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్)తో కలిపి వీటితో రానున్న రోజుల్లో 1,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అలాగే విద్యుత్ పంపిణీ సామర్థ్యం మెరుగు పడుతుంది. వేసవిలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో 260 మిలియన్ యూనిట్లకు పెరిగినా పక్కా ప్రణాళికతో కోతలు లేకుండా సరఫరా చేస్తారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను స్థిరంగా ఇవ్వడానికి యూనిట్ రూ.2.49తో సోలార్ పవర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చే గొప్ప అడుగు పడింది. దాదాపు 17 వేల మిలియన్ యూనిట్లకు సెకీతో ఒప్పందం చేసుకున్నారు. వ్యవసాయ విద్యుత్‌కు కావాల్సిన 13 వేల మిలియన్ యూనిట్లు పగటిపూటే మరో 25 ఏళ్లపాటు ఉండేలా చర్యలు తీసుకున్నారు. 2024 సెప్టెంబర్‌కు 3 వేల మెగావాట్లు, 2025 సెప్టెంబర్ నాటికి మరో 3 వేల మెగావాట్లు, 2026 సెప్టెంబర్ నాటికి మరో 1000 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుంది.

జగన్ పాలనలో వెలుగుల పంట

రైతులకు పగటిపూట 9 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంచారు. రూ.1,700 కోట్లతో ఫీడర్లను ఏర్పాటు చేసి రైతులకు పగటి పూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6,663 ఫీడర్ల ద్వారా వ్యవసాయ విద్యుత్ సరఫరా చేసేవారు. ఇందులో 9 గంటల పగటి పూట విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం ఉన్న ఫీడర్లు 3,854 మాత్రమే. మిగిలిన 2,809 ఫీడర్లకు జగన్ ప్రభుత్వం వచ్చాకే అదనపు సామర్థ్యం కల్పించారు. 2023లో రూ.2,479 కోట్లతో 16 సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు రూ.620 కోట్లతో నిర్మించిన 12 సబ్‌స్టేషన్లను సీఎం జగన్ ప్రారంభించారు. మొత్తం రూ.3,099 కోట్లను వెచ్చించారు.

అప్పుడు వైఎస్సార్.. ఇప్పుడు జగన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రభుత్వ హయాం(2004-09) స్వర్ణయుగంలా సాగింది. దేశంలోనే మొదటిసారి ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించారు. ఇందుకు డిస్కంలు వెచ్చించిన మొత్తాన్ని నయాపైసాతో సహా క్రాస్ సబ్సిడీ రూపంలో వైఎస్సార్ ప్రభుత్వం చెల్లించింది. ఉచిత విద్యుత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా, రైతు బాంధవుడిగా, అపర భగీరథుడిగా, పేదల పక్షపాతిగా, దార్శనికుడిగా ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన పాలనలో అన్ని రంగాలూ ప్రగతిపథంలో నడిచాయి. సుభిక్షమైన వర్షాలతో వ్యవసాయం పండగలా సాగింది. ఆ తర్వాత ఆ స్థాయికి మించి రైతులకు మేలు జరిగింది.. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే.





ఒంటరిగా యుద్ధ రంగంలో ఉన్నది కిరీటి
కూటమి భుజాలనెక్కి వస్తున్నాడు మాయల మరాఠి



విద్యుత్ కొను'గోల్‌మాల్'

బాబు హయాంలో వాస్తవ ఖర్చులు ఎప్పటికప్పుడు చూపకపోవడంతో నిర్దేశించిన దానికన్నా వ్యయం పెరిగిపోయింది. ఫలితంగా డిస్కంలు ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేయాల్సి వచ్చింది. వాటిపై నిరంతరం వడ్డీలు కడుతూ అవి తీర్చలేక మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి. 2016-17 మధ్య బిడ్డింగ్ ప్రక్రియలో పవన విద్యుత్ రూ.2.50 నుంచి రూ. 2.75 ధరతో కొనుగోలు ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉన్నా, పలు ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారుల ద్వారా యూనిట్ రూ.4.84కు దాదాపు 3000 మెగావాట్ల విద్యుత్‌ను 25 ఏళ్లపాటు కొనుగోలు చేసేలా ఒప్పందాలు చేసుకున్నారు. ఈ పీపీఏలతో ఏడాదికి రూ.660 కోట్ల అదనపు భారం ఖజానాపై పడింది.

బాబు హయాంలో రాత్రి పూటే కరెంటు

వ్యవసాయ రంగానికి పగటిపూట 9 గంటలు కరెంటు సరఫరా చేయాలి. బాబు హయాంలో ఆరేడు గంటలు మాత్రమే అది కూడా రాత్రిపూటే సరఫరా చేశారు. దీంతో నీటి తడులు పెట్టేందుకు పొలాలకు వెళ్లే రైతుల్లో చాలా మంది పాము కాటుకు గురై మరణించారు. చీకట్లో అనేక మంది రైతులు విద్యుదాఘాతంతో మరణించిన సంఘటనలు ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాంతో పోల్చితే 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం కూడా చాలా తక్కువ. అయినప్పటికీ రైతులకు మేలు చేసేలా విద్యుత్ సరఫరా జరిగిన దాఖలాల్లేవు.

రైతు బాంధవుడు వైఎస్సార్

దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అమలుతో సంచలనం సృష్టించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి రైతులు నయాపైసా చెల్లించనక్కర్లేకుండా ఉచిత విద్యుత్ పొందే అవకాశం లభించింది. ఆ రోజు వరకూ ఉన్న వ్యవసాయ విద్యుత్ బకాయిలు రూ.1,259 కోట్లు రద్దయ్యాయి. దేశంలో మొదటిసారిగా ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించిన ప్రభుత్వం వైఎస్సార్‌దే. ఉచిత విద్యుత్ కోసం పంపిణీ సంస్థలు వెచ్చించిన ప్రతి పైసాను ప్రభుత్వం సబ్సిడీగా అందించింది.



స్మార్ట్ మీటర్లతో వృథా, చోరీలకు చెక్

విద్యుత్ వినియోగం పక్కాగా లెక్కకట్టి, వృథా, చోరీల్ని నియంత్రించడమే లక్ష్యంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు అమర్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు అమర్చి రైతు ఎంత విద్యుత్ వినియోగించుకున్నారో పక్కాగా లెక్కగట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ మేరకు యూనిట్ వ్యయాన్ని లెక్కించి రైతుల ఖాతాల్లోకి ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) ద్వారా జమచేస్తారు. రైతులపై పైసా భారం పడకుండా జగన్ ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది.



విద్యుత్ రంగం ప్రగతిబాట

గాడి తప్పిన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పలు చర్యలు చేపట్టింది. డిస్కంలకు ఠంచనుగా సబ్సిడీలు చెల్లిస్తోంది. దీంతో గత నాలుగేళ్లలో ప్రస్తుత ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్లను డిస్కంలకు సబ్సిడీల రూపంలో చెల్లించింది. ఇది గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో చెల్లించిన దానికంటే దాదాపు రెండున్నర రెట్లు అధికం కావడం గమనార్హం. జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పక్కాగా ఉచిత విద్యుత్ అమలు చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు నెలకు రూ.200 యూనిట్ల వరకూ ఉచిత సరఫరా చేస్తున్నారు. చేతివృత్తుల వారికి, ఆక్వా రంగానికి రాయితీతో విద్యుత్ ఇస్తున్నారు. ఆక్వా రైతుల నుంచి యూనిట్‌కు రూ.1.50 మాత్రమే వసూలు చేస్తూ, రాయితీ రూ.3.50 ప్రభుత్వమే భరిస్తోంది. ఏటా రూ.12 వేల కోట్లకు పైగా సబ్సిడీ రూపంలో ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తోంది.



చంద్రబాబు హయాంలో విద్యుత్ సంస్థల అప్పులు (రూ. కోట్లలో)

సంస్థ పేరు	2014నాటికి	2019నాటికి పెరిగినవి
ఏపీజెన్‌కో	15,712.32	40,750.89
ఏపీఎస్పీడీసీఎల్	7,140.32	14,336.15
ఏపీఈపీడీసీఎల్	4,159.15	5,448.4
ఏపీ ట్రాన్స్‌కో	2,691.25	8,060.83
మొత్తం	29,703.04	68,596.27

బాబు హయాంలో విద్యుత్ చార్జీల పెంపు (యూనిట్‌కు రూ.ల్లో)..

నెలవారీ వినియోగం	2016 (మార్చి)	2018 (ఏప్రిల్)	పెరుగుదల శాతం
76	140.10	197.60	41.04
78	145.30	202.80	39.57
80	150.50	208.00	38.21
82	155.70	213.20	36.93
85	163.50	221.00	35.17
88	171.30	228.80	33.57
90	176.50	234.00	32.58
92	181.70	239.20	31.65
95	189.50	247.00	30.34
98	197.30	254.80	29.14
100	202.50	260.00	28.40



- అధికారంలోకి వచ్చాక సామాన్యులపై 41.04 శాతం భారం మోపిన చంద్రబాబు
- విద్యుత్ రంగాన్ని అనవసర పీపీఏలతో గాడి తప్పించిన గత టీడీపీ ప్రభుత్వం
- సబ్సిడీలు చెల్లించకుండా, ట్రూఅప్ ఛార్జీలపై తప్పుడు లెక్కలతో డిస్కంలను అప్పుల పాలు చేసిన చంద్రబాబు
- టీడీపీ అధికారంలోకి రావడానికి ముందు రూ.29,703 కోట్లున్న అప్పుల్ని రూ.68,596 కోట్లకు పెంచిన ఘనుడు
- నాడు ఉచిత విద్యుత్‌తో దేశానికే ఆదర్శంగా ఏపీని నిలిపిన వైఎస్ రాజశేఖరరెడ్డి
- నేడు సంస్కరణలతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్న సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం

మా మంచి కోసం



స్మార్ట్ మీటర్లు కాలిపోయినా, పనిచేయకపోయినా, చోరీ, మరమ్మతులకు గురైనా ఆ ఖర్చులు విద్యుత్ కంపెనీలే భరిస్తాయని హామీ ఇచ్చారు. మేం పైసా కట్టకుండా మీటర్ పెడతామన్నారు. మాకు తొమ్మిది గంటలు పగలు కరెంటు ఇస్తున్నారు. దానివల్ల మా పంటలు బాగా పండుతున్నాయి.

-ఎం.కృష్ణారెడ్డి, రైతు, వీరంపాలెం

కరెంటుకు ధోకా లేదు



ఇది వరకు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఇబ్బంది పడేవాళ్లం. ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై మూడు సర్వీసులుంటే ట్రాన్స్‌ఫార్మర్ బాగుచేయడానికి ఒకరొస్తే ఇంకొకరు రావడం కుదిరేది కాదు. మోటార్లు ఒకటి కాలిపోతే పక్కవి కూడా కాలిపోయేవి. ఏ మోటర్ దగ్గర సమస్య ఉందో తెలుసుకోవడానికి అన్ని బోర్ల దగ్గరకు తిరిగేవారం. ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలడం చాలా అరుదు. దెబ్బతిన్నా వెంటనే బాగవుతోంది.

-రుద్ర సూర్యనారాయణ, కౌలు రైతు, కృష్ణాపురం

బాబు తప్పులు.. డిస్కంలకు అప్పులు

చంద్రబాబు ఏలుబడి(2014-19)లో డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. బాబు సర్కారు డిస్కంలకు క్రాస్ సబ్సిడీని సక్రమంగా చెల్లించలేదు. విద్యుత్ కొనుగోలు, సరఫరా మధ్య అంతరాన్ని ట్రూఅప్ చార్జీల రూపంలో వసూలు చేయలేదు. దీంతో డిస్కంలు దెబ్బతిన్నాయి. గత ప్రభుత్వ హయాంలో వేసవిలో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉండటంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చంద్రబాబు దిగిపోయే నాటికి డిస్కంలకు ప్రభుత్వం రూ.13 వేల కోట్లకు పైగా బకాయి పెట్టింది. 2014-15 నుంచి 2018-19 మధ్య పంపిణీ సంస్థలు వార్షిక ఆదాయ, అవసరాలు తక్కువ చేసి చూపడంతో నిర్దేశిత వ్యయం కంటే వాస్తవ వ్యయం రూ.19 వేల కోట్లు ఎక్కువైంది. ఈ మొత్తంపై ట్రూ ఆప్ సవరణల కోసం విద్యుత్ నియంత్రణ మండలికి నివేదికలు సమర్పించలేదు. గత ప్రభుత్వం హయాంలో వార్షిక ఆదాయ, ఖర్చుల నివేదికలు సక్రమంగా సమర్పిస్తే.. ప్రభుత్వం కూడా ఆమేరకు సబ్సిడీ మొత్తాన్ని చెల్లించాల్సి వచ్చేది. సబ్సిడీ భారాన్ని తప్పించుకునేందుకు వాస్తవ వ్యయం చూపకపోవడంతో డిస్కంలు నష్టాల్లోకి వెళ్లాయి. దీంతో బాబు హయాంలో సబ్సిడీ పెండింగులో పెట్టిన మొత్తం రూ.13 వేల కోట్లు, వాస్తవాలు చూపకపోవడంవల్ల ఏర్పడిన నష్టం రూ.19 వేల కోట్లు కలిపి మొత్తం రూ.31 వేల కోటక్లుపైగా డిస్కంలు నష్టాల్లో కూరుకుపోవాల్సి వచ్చింది.


ఆ పాలన మాకొద్దు.. బాబోయ్ !



విద్యుత్ చార్జీలు తగ్గవు.. ఏటేటా వడ్డన తప్పదు

నారా వారి హై డ్రామా | మహానాడు ఏకగ్రీవ ఆమోదం | యుద్ధానికి కాంగ్రెస్ సిద్ధం





ఎన్టీఆర్‌పై బాబువర్గం చెప్పులదాడి



కళ్లు తిరిగే కరంటు బిల్లులు

రేషన్ బియ్యం మరీ ప్రియం..మంత్రివర్గ నిర్ణయ

సీఎం సంతకంతోనే చార్జీల వాయింపు



అసెంబ్లీలో రాళ్ల వర్షం.. తుపాకుల గర్జన..

రాజధానిలో బీభత్సం





అప్పుడు 'మైసూరు శిబిరం'
ఇప్పుడు 'వైస్రాయ్ సమరం'

ఇది బాబు నేర్పరితనం

'ఏం..పిచ్చ పిచ్చగా ఉందా?'

మళ్లీ అధికారులపై మండిపడ్డ ము

రైతుల ఆత్మహత్యలు

చంద్రబాబుకు కన్నీళ్లయినా లేవు!

మహిళలకు 'దేశం' సర్కార్ కానుక

ఒకో కుటుంబానికి 4 వేల లీటర్ల మద్యం

ఏటా 3,800 కోట్ల ఘరానా వసూలు

...ల మరణాలు, లక్షలమందికి రోగాలు

ప్రపంచ బ్యాంకు కోసం బాబు 'మాస్టర్ ప్లాన్'

- ఉద్యోగుల సంఖ్య కుదింపు
- ఖాళీల భర్తీ నిలిపివేత
- వృత్తుల పెంపు
- ...
- ...

నా బొమ్మతో గెలిచి నన్నే ముంచుతారా

బాబు నాకన్నా పెద్ద నటుడు:ఎన్టీఆర్

మద్యనిషేధం నుండి మద్యపానోత్సవానికి...

Chappals, not arrows, flew from the 'ratham'

EXPRESS NEWS SERVICE

HYDERABAD, AUG 25.

'ఈనాడు సెక్రటేరియట్'లో చంద్రబాబు 'జీ హుజూర్'

అసలు ముఖ్యమంత్రి రామోజీరావు

విశాఖనూ మేసేశారు

తొడగొట్టిన రౌడీ రాజ్యం!!

మహిళా తహసీల్దార్‌పై ఎమ్మెల్యే దాడి

...యాను అడ్డుకోవడమే ఆమె నేరం

కొండవీటి వాగు..

అవినీతి అనకొండ

టెండర్లు లేకుండా రూ. 400 కోట్ల...

అమరావతి సదావర్తి సత్రంలో

వెయ్యి కోట్ల లూటీ!

మహా పాపం

పుష్కర పుణ్యస్నానాల్లో ఏపీ సర్కారు నిర్వాకం.. పుష్కరాల తొలిరోజే పెను విషాదం

రాజమండ్రి పుష్కర ఘాట్‌లో భారీ తొక్కిసలాట 27 మంది మృతి

అమరావతి సాక్షిగా

కృష్ణమ్మ కబ్జా

దేవుళ్లపై దండయాత్ర

విజయవాడలో 30 ఆలయాల కూల్చి...

పట్టపగలే దోపిడీ



మీడియాతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు

ఎస్సీగా పుట్టాలని

ఎవరు కోరుకుంటారు

సీఎం చంద్రబాబు వివక్షా పూరిత వ్యాఖ్య...

- అంతా సంపన్న వర్గాల్లోనే పుట్టాలనుకుంటా...
- కులం ఓట్లతో ఎవడూ గెలవలేడు
- మంద కృష్ణకు ఎన్ని ఓట్లొచ్చాయి?
- కాపుల రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- నేను చెప్పిన మాటలే చెప్పి ముద్రగడను మంత్రులు ఒప్పించారు

'షో'క సంద్రం

8 చంద్రబాబు రోడ్ షోలో మంది దుర్మరణం

'నవరత్న'ను ముంచేశారు!

అక్రమాల చెరలో అడవి బిడ్డలు

పరిహారం మింగిన గద్దలు.. పెద్దలే

'పచ్చ'నేతకు ఫలహారంగా

వెయ్యేకరాల అడవి!

'థర్మల్' సాక్షిగా..

1 నం. దోపిడీ

రెండు ప్రాజెక్టుల్లో రూ. 2,392 కోట్ల ప్రజాధనం లూటీ



"తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు.
గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించి యున్నాడు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు వైశాఖ మాసం, **తిథి:** శు.పంచమి తె.4.17 వరకు (తెల్లవారితే సోమవారం). తదుపరి షష్ఠి, **నక్షత్రం:** ఆరుద్ర ప.12.52 వరకు తదుపరి పునర్వసు, **వర్జ్యం:** రా.1.19 నుండి 2.55 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.40 నుండి 5.28 వరకు, **అమృతఘడియలు:** లేవు.

సూర్యోదయం : 5.33
సూర్యాస్తమయం : 6.19
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రాహుల్ గాంధీ (కాంగ్రెస్ నేత)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

లోపల భయం ఉన్నవాళ్లే బయటికి ధైర్యాన్ని ప్రదర్శిస్తారు. ఒక్కో విడత పోలింగ్ ముగుస్తున్న కొద్దీ మోదీ ఒక్కో విధమైన 'ధైర్యాన్ని' ప్రదర్శిస్తున్నారు. ఆయన ముఖమే కాదు, మాట కూడా విపరీతమైన హావభావాలను ప్రదర్శిస్తోంది!

రేపు నాల్గవ విడత పోలింగ్. మే 20 ఐదవ విడత. మే 25 ఆరవ విడత. జూన్ 1న ఏడవ విడత పోలింగ్. జూన్ 4న కౌంటింగ్.

కౌంటింగ్ రోజు దగ్గర పడుతున్న కొద్దీ మోదీజీలోని భయం ప్రదర్శన స్థాయి నుండి నటన స్థాయికి, నటన స్థాయి నుండి నటనలో జీవించే స్థాయికి చేరుకుంటోంది.

ఓటమి భయంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావటం లేదు. 'రాహుల్–పాకిస్తాన్' అంటున్నారు! 'ఉద్ధవ్–బాలాసాహెబ్' అంటున్నారు. 'ముర్ము–కాంగ్రెస్' అంటున్నారు.

దేశంలోని నిరుద్యోగం మీద మాట్లాడటానికి మోదీజీకి ముఖం చెల్లటం లేదు. అందుకే పక్క దేశాన్ని తీసుకొచ్చి మాట్లాడుతున్నారు. "రాహుల్‌ను ప్రధానిగా



చూడాలని పాకిస్తాన్ తహతహలాడుతోంది" అంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలోకి చొరబాట్లు పెరుగుతాయన్న బెదిరింపు అది. నిరుద్యోగం నుంచి దృష్టి మళ్లించటం.

ఓటమి భయం ఉన్నవాళ్లు ప్రజల దృష్టి మళ్లించటానికి వ్యక్తిగత దూషణలకు సైతం దిగజారుతారు. ఉద్ధవ్ ఠాక్రేను పట్టుకుని బాలాసాహెబ్ 'నకిలీ సంతాన్' అన్నారు మోదీజీ! ఒక ప్రధాని అనవలసిన మాటేనా?!

ఆ రోజు షిర్డీ నుంచి ఉద్ధవ్ నాకు ఫోన్ చేసి ఎంతో ఆవేదన చెందారు. "ఏమిటి ఆ మాటకు అర్థం చెప్పండి రాహుల్‌జీ. మోదీజీ ఎవర్ని అవమాన పరుస్తున్నట్లు? నన్నా? నా తల్లితండ్రులనా? అసలు మా నాన్నగారి పేరు పలికే అర్హత మోదీజీకి ఉందా? పలకాలంటే ముందు 'హిందూ హృదయ సమ్రాట్' అని పలకాలి. హిందూ హృదయ సమ్రాట్ అనే మాట పలకటం రాకపోతే మోదీజీకి కోచింగ్ ఇవ్వటానికి మహారాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అన్నారు ఉద్ధవ్.

ఎన్నికల ర్యాలీలో తీరిక లేకుండా ఉండి కూడా ఉద్ధవ్ నాకు ఫోన్ చేశారంటే ఆయన మనసు ఎంతగా గాయపడి ఉండాలి!!

"మహారాష్ట్రకు రావలసిన ప్రాజెక్టుల్ని గుజరాత్‌కు హైజాక్ చేసి తీసుకెళుతున్నందుకు 'నకిలీ ప్రధాని' అని నేను కదా ఆయన్ని అనాలి..." అన్నారు ఉద్ధవ్.

"ఉద్ధవ్‌జీ! నన్ను సపోర్ట్ చేస్తూ మీరు అన్నారు కదా... మోదీ గెలిస్తే చైనా వాళ్లు పటాసులు పేలుస్తారు. ఎందుకంటే కేంద్రంలో ఒక పిరికి ప్రభుత్వం వారికి కావాలి" అని – అందుకు మోదీజీ మిమ్మల్ని అనటానికి ఏమీ లేదు కనుక బాలాసాహెబ్‌ను సీన్‌లో తెచ్చి ఉంటారు. మోదీజీ సర్జికల్ స్ట్రయిక్‌లన్నీ ఇలాగే ఉంటాయి. ఒకదానికొకటి సంబంధం లేకుండా..." అని నవ్వాను. ఆయన్ని కాస్త తేలికపరుద్దామని.

ఉద్ధవ్ నవ్వలేదు.

"ముర్ము విషయంలో చూడండి ఉద్ధవ్‌జీ... మోదీ ఎంతకు దిగజారి మాట్లాడారో! ఇండియన్‌లు నల్లవారిలా ఉంటారని శామ్ పిట్రోడా ఏదో మాట వరసకు అన్నందుకు... 'అయితే ముర్ము చర్మం రంగును చూసే రాష్ట్రపతి ఎన్నికల్లో ఆవిడను కాంగ్రెస్ వ్యతిరేకించిందా!' అని అన్నారు! చిదంబరంజీ ఆయనకు బాగానే సమాధానం చెప్పారు. 'ముర్మును వ్యతిరేకించటం కాంగ్రెస్ రాజకీయ నిర్ణయం. మరి బీజేపీ ఆవిడను సమర్థించటం రాజకీయ నిర్ణయం కాదా?' అని. ఎలా మాట్లాడేవాళ్లకు అలానే సమాధానం చెప్పాలి ఉద్ధవ్‌జీ..." అన్నాను.

ఉద్ధవ్ మౌనంగా ఉన్నారు.

"ఉద్ధవ్‌జీ! వింటున్నారా?" అన్నాను.

"ఆలోచిస్తున్నాను రాహుల్‌జీ! ఈ నకిలీ సంతాన్ సంతకం 2014లో 2019లో మోదీ తన నామినేషన్ కోసం అడిగి తీసుకున్నప్పుడు ఎలా నకిలీ సంతకం కాకపోయిందా అని ఆలోచిస్తున్నాను..." అన్నారు!



పౌర సమాజమా... పారాహుషార్!

అఖిలాంధ్ర జనులారా! అప్రమత్తంగా ఉండండి! గోముఖ వ్యాఘ్రాలు అంబారావాలు చేస్తున్నాయ్, తప్పుదోవ పట్టిస్తున్నాయ్. తేనె పూసిన కత్తులు కోలాటమాడుతున్నాయ్, కనికట్టు చేస్తున్నాయ్.

జన తటాకపు గట్టు మీద మూడు కొంగలు నిలబడి దొంగజపం చేస్తున్నాయ్. జాగ్తే రహో!

మతోన్మాదులు – కులోన్మాదులు జెండా గుడ్డలతో కొంగులు ముడేసుకొని అడుగులు వేస్తున్నారు, అప్రమత్తంగా ఉండండి.

నాజీలను మించిన కులోన్మాదులు, ఫాసిస్టులను తలదన్నే మతోన్మాదులు ఉమ్మడిగా, కలివిడిగా ఉన్మత్త ప్రచారపు విషవాయువులను ప్రయోగిస్తున్నారు, తస్మాత్ జాగ్రత్త!

విష ప్రచారపు ప్రయోగ వేదికలైన యెల్లో మీడియా కార్ఖానాల్లోంచి రోజుకు లక్ష క్యూబిక్ మీటర్ల పాయిజనస్ గ్యాస్ వెలువడుతున్నది. ఆ గాలి సోకితే జ్ఞానేంద్రియాలు పనిచేయవు, జరభద్రం!

మన జ్ఞానేంద్రియాలు పని చేయకూడదనేదే వారి కోరిక. పని చేస్తే వారి నిజస్వరూపం మనం గుర్తిస్తామన్న భయం.

ఈ మతోన్మాద, కులోన్మాద ఉమ్మడి ముఠాను నడిపించేది అంతా కలిపి పిడికెడు మందే! వారే పెత్తందార్లు. వారే పెట్టుబడిదార్లు. ముఠాలోని మిగిలిన పరివారంలో మతం అనే మత్తుమందుకు బానిసలు కొందరు. కులం అనే దురద రోగపు బాధితులు కొందరు.

ఈ బానిసల్నీ, బాధితుల్నీ వెంటేసుకొని పెత్తందారీ కాలకూట విషకూటమి దండయాత్రకు బయల్దేరింది. ప్రపంచ యుద్ధాల్లో కూడా కొన్ని రకాల కెమికల్ వెపన్స్ వాడకంపై నిషేధాలుంటాయి. కానీ రోగ్ కంట్రీస్ ఖాతరు చేయవు. మన హెజెమోనిక్ రోగ్స్ కూడా అంతే! ప్రచారపు విధి నిషేధాలను ఖాతరు చేయరు, చేయట్లేదు.

మన పెత్తందారీ కూటమి యుద్ధానికి తెగబడింది ఎవరి మీద? ఎవరిని తెగటార్చడానికి భగభగమండే పగతో సెగలుగక్కుతున్నారు?

ఇంకెవరి మీద? పేదసాదల మీద, వారి సాధికారతా స్వప్నాల మీద! బడుగు బలహీన వర్గాల మీద, వారి జీవన వికాసపు ఆకాంక్షల మీద! కోట్ల జతల కనురెప్పల మాటున్న కలల మీద ఒకేసారి దాడి చేయడం ఎట్లా?

వారికి ఆలంబనగా నిలబడిన వెన్నెముకను విరిచేయాలి. ఆ వెన్ను ఎముకే... వైఎస్ జగన్ ప్రభుత్వం. ఇంకెందుకు ఆలస్యం. బొంబార్డ్ ది హెడ్ క్వార్టర్స్. ప్రజల పక్షాన నిలబడిన ప్రభుత్వాన్ని కూలదోస్తే సరిపోతుంది. ఈ ఎన్నికల్లో కూల్చివేయాలి. పెత్తందారీ కూటమి తలపోత ఇది.

తలపోసినంత మాత్రాన కుదురుతుందా? కోట్లాది మంది జీవితాలను క్రాంతి మార్గానికి మళ్లిస్తున్న సర్కార్‌కు వారు అండగా నిలబడరా? అశేష జనావళి మద్దతున్న జగన్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఎలా ఓడించగలరు?

బలరామదేవుడి ముక్కోపానికి విరుగుడు మంత్రం ఉండనే ఉన్నది కదా ముఖస్తుతి అంటాడు 'మాయాబజార్' శకుని మామ. ఆ లెక్కన ప్రజాభిమానానికీ విరుగుడు ఉంటుంది కదా! ప్రజల్లో అపోహలు సృష్టించడం, అనుమాన బీజాలు నాటడం! అసత్య ప్రచారంతో చీలికలు తేవడం వగైరా. కూటమిలోని శకుని మామలు పాచికలు విసరడంలో ఆశ్చర్యమేమున్నది?

ప్రజలను ఆకట్టుకోగల నినాదం ఈ కూటమికి ఒక్కటి కూడా లేదు. ప్రజలకు మేలు చేసే విధానమూ లేదు. అరువు తెచ్చుకున్న అతుకుల బొంత మేనిఫెస్టో మాత్రం ఉన్నది. అందులోని అంశాలు అరచేతిలో వైకుంఠాన్ని చూపే టక్కుటమారం బాపతు. ఈ గారడీ సంగతి ముందే తెలిసిన జనం దాన్ని బొత్తిగా పట్టించుకోలేదు. క్రెడిబిలిటీ టెస్ట్‌లో కూటమి మేనిఫెస్టో డకౌటయింది.

కూటమి నేతలు కూడా మేనిఫెస్టోను నమ్ముకోలేదు. యెల్లో మీడియా నేతృత్వంలో వెలువడే విషవాయు ప్రచారాన్నే ఆయుధంగా ఎక్కుపెట్టారు. జగన్ పరిపాలనలో రాష్ట్రం సర్వనాశనమైపోయిందంటారు. ఎలా అని అడగకూడదు. తర్కానికి తావులేదు. సర్వనాశనం అనే మాటను అష్టోత్తర శతనామంలా ప్రతివాడూ నూటా ఎనిమిది సార్లు జపించాలి. అంతే!

జగన్ హయాంలో అభివృద్ధి శూన్యమంటారు. దాని పైనా చర్చ ఉండదు. ఆధారాలుండవు. గణాంకాల జోలికి వెళ్లొద్దు. ఫీల్డ్ విజిట్ చేయొద్దు. రోజూ ఓపికున్నంత సేపు రామకోటి రాసుకున్నట్టుగా 'అభివృద్ధి లేదు' అనే మాటను రాసుకోవాలి. పంచాక్షరి మంత్రంలా పవిత్రంగా ఉచ్చరించి నెత్తిన నీళ్లు చల్లుకోవాలి.

సర్వనాశనం, అభివృద్ధి శూన్యం అనే రెండు మాటల్ని మన యెల్లో మీడియా, టీడీపీ నేతలు నమలడం మొదలుపెట్టి ఇప్పటికి నాలుగేళ్లు దాటింది. నమలడం, నెమరు వేయడం అనే కార్యక్రమం అప్పటి నుంచి నిరాటంకంగా సాగుతూనే ఉన్నది. చూసేవాళ్లకు రోత పుట్టినా వాళ్లు మాత్రం ఈ పాచిపాటను ఆపలేదు.

ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచీ మరీ ఘోరం. ఆ పత్రికలు చదవాలన్నా, ఆ ఛానెళ్లు చూడాలన్నా అల్పప్రాణులకు జడుపు జ్వరం వచ్చే పరిస్థితిలోకి తీసుకెళ్లారు. అభూతకల్పనలు, అభాండాలు, బట్టకాల్చి మీద వేయడం నిత్యకృత్యంగా మారింది.

'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' అనే నల్ల చట్టాన్ని జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చారట. దాని ఆధారంతో ఆయన అర్ధరాత్రి వేళల్లో గ్రామాలకు కన్నంవేసి కంటికి నచ్చిన భూమినల్లా తవ్వుకొని, మూట కట్టుకొని వెళ్లిపోతారట! ఇదీ వీళ్ల ప్రచారం చేస్తున్న వార్త సారాంశం.

మనిషి జన్మ ఎత్తిన వాడికి కొన్ని లక్షణాలు తప్పనిసరిగా ఉంటాయని ఆశిస్తాము. సిగ్గూ–లజ్జ, మానము–మర్యాద, అభిమానం – గౌరవం వంటివి వాటిలో మచ్చుకు కొన్ని! యెల్లో మీడియా, దేశం కూటమి ఈ తరహా లక్షణాలను పూర్తిగా విసర్జించాయి. విలువల్నీ, వలువల్నీ విప్పేసి అవతలపారేశారు. దిగంబర వీరంగాలతో జుగుప్సాకరంగా తయారయ్యారు. నడివీధుల్లో నగ్నంగా నర్తిస్తున్నారు.



జనతంత్రం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది భూయజమానులకు మేలు చేస్తుందనీ, ఇంతకాలం ఈ చట్టాన్ని తేకపోవడమే పొరపాటనీ ఈ దేశంలోని బుద్ధిజీవులందరూ అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో సగానికి పైగా దేశాల్లో ఇప్పటికే ఈ చట్టం అమల్లో ఉన్నది.

ఏపీ శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఈ చట్టానికి మద్దతు ప్రకటించింది. ఇప్పటికింకా మూడో వంతు గ్రామాల్లోనే భూసర్వే పూర్తయింది. అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయితే తప్ప మరో రెండేళ్లకు గానీ ఈ చట్టం అమల్లోకి రాదు.

చట్టం లక్ష్యమే యజమానికి భూమిపై సర్వహక్కులు కల్పించడం. ఆ హక్కులకు ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వడం. అందుకు గుర్తుగానే సర్వే పూర్తయిన చోట ఇచ్చే పాస్ పుస్తకాలపై సీఎం బొమ్మను ముద్రిస్తున్నారు. అది ఆ యజమాని హక్కుకు ప్రభుత్వ గ్యారంటీ. దాని మీద జరిగిన వక్రప్రచారం, చంద్రబాబు నోటి వెంట వచ్చిన బూతులు కూటమి దివాళాకోరుతనానికి రుజువు.

అవ్వాతాతల పెన్షన్ల పంపిణీ విషయంలో కూటమి – యెల్లో మీడియా ఎంత అమానవీయంగా ప్రవర్తించాయో రాష్ట్ర ప్రజలు గమనించారు. వలంటీర్ల విషయంలో ఎన్ని పిల్లిమొగ్గలు వేశాయో గమనించారు.

ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం, ఇన్‌పుట్ సబ్సిడీ లబ్ధిదారులకు దక్కకుండా ఈసీపై నెరిపిన ఒత్తిడి రాజకీయం కూటమి వారి దింపుడు కళ్లెం ఆశల దిగజారుడుతనాన్ని ఎత్తిచూపింది.

ఇసుక సరఫరాపై విషం చిమ్ముతూ గత నాలుగేళ్లుగా చందమామ కథలు నెలనెలా ప్రచారం చేయడాన్ని ఎలా మర్చిపోగలం?

మద్యం వ్యాపారుల మాఫియా కోసం మద్య నియంత్రణపై వెళ్లగక్కిన అక్కసు గుర్తు చేసుకోండి. తను అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యాన్ని చంద్రబాబు అందిస్తారట. ప్రాణాలకు హానికరమైన లిక్కర్‌కు నాణ్యతా ప్రమాణాలేమిటి?

విచ్చలవిడి లాభాల కోసం వ్యాపారులు వేలాది బెల్ట్ షాపులు కూడా నడిపి మద్యాన్ని డోర్ డెలివరీ చేసినప్పుడు ప్రజల ఆరోగ్యం అద్భుతంగా ఉందట. మద్యాన్ని అందుబాటులో లేకుండా చేసి, బెల్టుషాపులు ఎత్తివేసి నియంత్రిత వేళల్లో మాత్రమే, లాభాపేక్ష లేని ప్రభుత్వ షాపుల్లోనే అమ్ముతుంటే మాత్రం కాలేయాలు, కిడ్నీలు పాడైపోతున్నాయనే కాకమ్మ కథలను ప్రచారంలో పెట్టిన వైనాన్ని గమనించండి.

పరిశ్రమల విషయంలోనూ ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా ప్రచారం చేశారు. గ్రామ స్వరాజ్యాన్ని ఆచరణాత్మకం చేస్తే సహించలేకపోయారు. ఏ వివక్ష లేకుండా, పుట్టిన ప్రతిబిడ్డకూ నాణ్యమైన విద్యను ప్రాథమిక హక్కుగా మార్చితే పెత్తందారీ కూటమి భరించలేకపోతున్నది. ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించింది.

పేద వర్గాల ప్రజలు, మహిళలు నిటారుగా నిలబడటానికి సాధికారతను సంతరించుకోవడానికి ఉపయోగపడే ఒక విప్లవకర ఎజెండాను జగన్ ప్రభుత్వం అమలుచేసింది. ఈ ఎజెండా కొనసాగవలసిన అవసరం పేదవర్గాలు, బలహీనవర్గాల ప్రజలకున్నది.

ఈ ఎజెండా కొనసాగితే పెత్తందార్లకు ఆకలి తీరదు. అందుకే కట్టుకథలతో ముందుకు వస్తున్నారు. పేదవర్గాల ప్రజలను ఏమార్చాలని చూస్తున్నారు. మభ్యపెట్టాలని చూస్తున్నారు. మరోసారి దారుణంగా మోసం చేయాలని కపట నాటకమాడుతున్నారు.

వారు ప్రజలకు మిత్రులు కారు... శత్రువులు. మానవీయ విలువలు లేశమాత్రం లేనివారు. పేద బిడ్డలు మంచి చదువులు చదివితే ఓర్చుకోలేరు.

మిత్రులారా! ఏదైనా జరగరాని పొరపాటు జరిగి కూటమి గెలిస్తే సర్కారు బడులు మళ్లీ పాడుబడిపోతాయి. పేద బిడ్డలకు ఇంగ్లిష్ మీడియం రద్దవుతుంది. విద్య ప్రైవేట్ పరమవుతుంది.

ఈ లక్ష్యం కోసమే కార్పొరేట్ విద్యా సంస్థల యజమానులు కూటమి గెలుపు కోసం వేలకోట్లు ఖర్చు చేస్తున్నారు. అర్థం చేసుకోండి.

ప్రభుత్వ వైద్యరంగం నిర్వీర్యమవుతుంది. 'ఫ్యామిలీ డాక్టర్' అదృశ్యమవుతాడు. కార్పొరేట్ మాఫియా వైద్యరంగాన్ని మళ్లీ ఆక్రమించుకుంటుంది. 'రైతు భరోసా' ఎగిరిపోతుంది. ఆర్‌బీకే సెంటర్లు అదృశ్యమవుతాయి.


అధికార వికేంద్రీకరణకు అద్దం పట్టిన గ్రామ సచివాలయాలు మాయమవుతాయి. వలంటీర్ వ్యవస్థను ఎత్తివేస్తారు. ఎందుకంటే అధికార వికేంద్రీకరణ అనేది పేద వర్గాలను బలోపేతం చేస్తుంది. ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేస్తుంది. ఈ పరిణామం పెత్తందారీ వర్గాలకు గిట్టదు. అందుకే ఈ కూటమి పలుమార్లు వికేంద్రీకరణపై అవాకులు చెవాకులు పేలిన విషయం మరిచిపోరాదు.

సమస్త వనరుల మీద తమ పెత్తనం కోసం పెత్తందార్లు పరితపిస్తారు. అందుకోసం నిరంతరం వేటాడుతూనే ఉంటారు. బలహీనవర్గాలకు అధికారంలో వాటా పెరిగితే ఈ వేటగాళ్ల ఆటలు సాగవు.

అందుకే జగన్ ప్రభుత్వ విధానాలపై పెత్తందార్లు యుద్ధం ప్రకటించారు. వారి మాయ నాటకాలకు లొంగిపోతే పేదవర్గాల విజయ ప్రస్థానం ఆగిపోతుంది. సామాజిక విప్లవానికి ఎదురుదెబ్బ తగులుతుంది. పేద ప్రజల విచక్షణ మీద, ఆలోచనాశక్తి మీద పెత్తందార్లకు చిన్నచూపు. అందుకే మిమ్మల్ని ప్రలోభపెట్టాలని చూస్తున్నారు. మిత్రులారా! మీ చైతన్య స్థాయిని చాటిచెప్పండి. విప్లవకర ఎజెండాను జెండాగా ఎగరేయండి!

ఆదర్శనీయం... ఆచరణీయం

అభిప్రాయం



వి.వి.ఆర్. కృష్ణంరాజు

'అనుచిత ఉచితాలకు నేడో రేపో భారీ మూల్యం చెల్లించడం ఖాయం' అంటారు అమెరికన్ రచయిత విల్లీమన్. ఎన్నికల సమయంలో ఆ యా రాజకీయ పార్టీలు ఉచితాలతో కూడిన హామీలిస్తున్నాయి. అయితే పేదవారి కనీస అవసరాలు తీర్చే సముచిత ఉచితాలు కొంతకాలం అవసరమే. కానీ కేవలం అధికారంలోకి రావడం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే అనుచిత ఉచితాల పట్ల ప్రజలు ఆకర్షితులైతే ఆర్థిక సంక్షోభ సునామీలో కొట్టుకు పోవడం ఖాయం. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సముచిత ఉచితాలతో గరిష్ఠ స్థాయిలో సంక్షేమ పథకాల రూపంలో ఏటా సుమారు రూ. 80 వేల కోట్లు వ్యయం చేసినప్పటికీ... కొందరు కోరుకున్నట్లుగా రాష్ట్రం శ్రీలంక కాలేదు.

అధికార దాహార్తితో అల్లాడుతున్న చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే కోరికతో అనేక అనుచిత ఉచితాలు ప్రకటించారు. జగన్ ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ చంద్రబాబు ఇచ్చిన అనుచిత ఉచితాలను అమలు చేయడానికి యేటా మరో రూ.70 వేల కోట్లు ఖర్చవుతుంది. అంటే వీటివల్ల రాష్ట్ర ఖజానాపై సుమారు రూ. లక్షా 50 వేల కోట్ల భారం పడుతుంది.

నిజానికి రాష్ట్రానికి పన్ను, పన్నేతర ఆదాయాలు, కేంద్ర గ్రాంట్లు అన్నీ కలిపితే ఏడాదికి వస్తోంది సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు. దీనిలో ఉచితాలకు లక్షా 50 వేల కోట్ల రూపాయలు పోతే మిగిలేది రూ. 50 వేల కోట్లు. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్‌లకు ఏడాదికి సుమారు రూ.70 వేల కోట్లు అవసరమవుతాయి. ఇవి కాక వ్యవసాయం, ఇరిగేషన్, విద్య, వైద్యం లాంటి 21 శాఖలకు సుమారు లక్షా 30 వేల కోట్లు కేటాయించాలి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్‌లో సుమారు 56 వేల కోట్ల రూపాయల ద్రవ్య లోటు చూపించారు. చంద్రబాబు అనుచిత పథకాలను కూడా అమలు చేయాల్సి వస్తే ఈ లోటు లక్షా 26 వేల కోట్లకు పెరుగుతుంది. ఇదే జరిగితే ఈ లోటు రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడం ఖాయం.



మేనిఫెస్టోలకు మాతృక 1848లో లండన్‌లో కార్ల్‌మార్క్స్–ఫ్రెడెరిక్ ఏంగెల్స్ ప్రచురించిన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో. అట్టడుగు శ్రామిక, పేద వర్గాలకు సంపద పంచడం, ఆర్థిక అసమానతలు తగ్గించడం ఈ మేనిఫెస్టోలోని అంశాల్లో ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్ చేసింది ఇదే. ముందు వారి ఆర్థిక అవసరాలు తీర్చడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు నాలుగు లక్షల కోట్ల రూపాయలు అందజేశారు. దీనిలో సుమారు రూ. 2.70 లక్షల కోట్లు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా అందజేశారు. మోదీ ప్రభుత్వం గత ఐదేళ్ళుగా ఈ పద్ధతి ద్వారా దేశ వ్యాప్తంగా సుమారు రూ. 22 లక్షల కోట్లు బదిలీ చేయగా దానిలో పదో వంతు పైనే ఏపీలో పంపిణీ జరగడం విశేషం. ఇలా ఇవ్వడం వల్ల ఈ నాలుగు లక్షల కోట్ల రూపాయలు నేరుగా స్థానికంగా ఖర్చు చేయడంతో వస్తు, సేవలకు గిరాకీ ఏర్పడింది. ఫలితంగా ఉత్పత్తి, ఉపాధి పెరిగింది. ప్రతి లావాదేవీలోనూ కేంద్ర, రాష్ట్రాలకు పన్నుల రూపంలో రాబడి పెరిగింది. ఇదే మొత్తం బడా వ్యాపారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల చేతికి వెళితే దానిలో అత్యధికం నల్లధనంగా మారేది. పేదలను ఆర్థికంగా ఆదుకున్న జగన్ తర్వాత వారి సంపదను పెంచారు. సుమారు 31 లక్షల మంది మహిళలకు ఇళ్ళ స్థలాలు, లక్షన్నర గృహాలు ఉచితంగా అందజేశారు. పేదలకు ఇచ్చిన ఒక్కో ఇళ్ళ స్థలం విలువ కనీసం మూడు లక్షలు, ఇంటి విలువ పది లక్షల రూపాయల చొప్పున లెక్కిస్తే వాటి మొత్తం విలువ సుమారు పది లక్షల కోట్ల రూపాయలు. అంటే రాష్ట్ర బడ్జెట్ కన్నా ఇది నాలుగు రెట్లు ఎక్కువ. దేశంలో మరే రాష్ట్రం పేదల కోసం ఇటువంటి ఆలోచన చేయలేదు, ఇంత సంపద సమకూర్చలేదు.

రాష్ట్రంలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదంటూ విపక్షాలు, వారి అనుకూల మీడియా విషప్రచారం చేశాయి. 2023–24లో దేశ జాతీయోత్పత్తి వృద్ధి రేటు సుమారు 8 శాతం కాగా రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి వృద్ధి రేటు 16.5 శాతం. దేశంలో ఎక్కువగా వృద్ధి రేటు నమోదు చేసిన రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. 2018–19లో స్థూల జాతీయోత్పత్తి విలువ రూ. 8.73 లక్షల కోట్లు కాగా అది 2023–24 నాటికి రూ. 16 లక్షల కోట్లకు పెరిగింది. తలసరి ఆదాయం రూ. 1,54,031 నుంచి రూ. 2. 60 లక్షలకు పెరిగింది. ఈ ఐదేళ్ళలో 122 భారీ పరిశ్రమలు, 5 లక్షల చిన్న తరహా పరిశ్రమలు వచ్చాయి. క్రెడిట్ రేటింగ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఇండియా లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా గత నాలుగేళ్లుగా సుమారు రూ. 75 లక్షల కోట్ల రూపాయల మౌలిక వసతుల పనులు జరుగుతుంటే వాటిలో ఏపీలోనే సుమారు రూ. 6 లక్షల కోట్ల పనులు జరుగుతున్నాయి. దేశ ఎగుమతుల్లో 10.42 శాతం ఏపీ నౌకాశ్రయాల నుంచే జరుగుతున్నాయి. సామాజిక రంగ వ్యయం, ఫుడ్ ప్రాసెసింగ్, కోక్, పొగాకు, మత్స్య ఉత్పత్తులు, పండ్ల తోటల విస్తీర్ణం, పౌల్ట్రీ, ప్రభుత్వ ఆస్పత్రుల సంఖ్య, సినిమా హాళ్ళు, ఇంజనీరింగ్ టాలెంట్ తదితర రంగాల్లో ఏపీ దేశంలోనే అగ్ర స్థానంలో ఉంది.

దేశంలో అతి తక్కువ నిరుద్యోగం (4.2 శాతం) ఉన్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. కాని రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేవంటూ ప్రచారం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉపాధి లభించింది. దానికి ఉదాహరణ రాష్ట్రంలో పెరిగిన ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలే. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2019లో రాష్ట్రంలో 44,85,974 పీఎఫ్ ఖాతాలుంటే అవి 2024 నాటికి 60,73,000కు పెరిగాయి. రాష్ట్రంలో గత మూడేళ్ళుగా కొత్తగా 18 లక్షల ఆదాయ పన్ను చెల్లింపుదారులు చేరారు. ఇదో జాతీయ రికార్డు.

దేశంలో అత్యధిక సంఖ్యలో ఏడు వందలకు పైగా పౌర సేవలందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ ఐదేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 12 కోట్ల పౌర సేవా అర్జీలను పరిష్కరించి జాతీయ రికార్డు నెలకొల్పింది. నిజానికి ఈ ఐదేళ్ళలో అనేక రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. జగన్ ప్రభుత్వం మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి త్రికరణ శుద్ధిగా అమలు చేసిందనడంలో సందేహం లేదు. గతంలో పసుపు– కుంకుమ వంటి తాయిలాలను తిరస్కరించిన రాష్ట్ర ఓటర్లు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం– జనసేన కూటమి అనుచిత ఉచితాల వలకు చిక్కే అవకాశం కనిపించడం లేదు.

వ్యాసకర్త ఎ.పి. ఎడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్
మొబైల్: 89859 41411


● కాజల్ అగర్వాల్

వెతుకు... వెతుకు...


వెతుకు... వెతుకు.. అంటూ నేరస్తులను వెతుకున్నారు పోలీసాఫీసర్ సత్యభామ. వారిని పట్టుకోవడానికి ఆమె ఎలాంటి సాహసాలు చేశారు? అనే కథతో రూపొందిన చిత్రం 'సత్యభామ'. పోలీసాఫీసర్ సత్యభామగా కాజల్ అగర్వాల్ చేశారు. నవీన్ చంద్ర అమరేందర్ కీలక పాత్రధారి. దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరించి, స్క్రీన్‌ప్లే అందించిన ఈ చిత్రానికి సుమన్ చిక్కాల దర్శకుడు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. ఈ చిత్రంలోని మూడో పాట 'వెతుకు వెతుకు..'ని ఈ నెల 15న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించి, ''నేరస్తులను పట్టుకోవడానికి సత్యభామ చేసే అన్వేషణే ఈ పాట నేప థ్యం'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల స్వరకర్త.

మురుగడి మాయ...


● సుధీర్‌బాబు, సునీల్

సుధీర్ బాబు హీరోగా జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుమంత్ జి. నాయుడు నిర్మించిన చిత్రం 'హరోం హర'. శనివారం (మే 11) సుధీర్ బర్త్ డే సందర్భంగా ఈ చిత్రంలోని 'మురుగడి మాయ...' అనే పాటను విడుదల చేసింది చిత్రబృందం. చేతన్ భరద్వాజ్ స్వరపరచిన ఈ పాటకు భరద్వాజ పాత్రుడు కుప్పం యాసలో లిరిక్స్ రాశారు. రఘు కుంచె పాడారు. ''ప్రపంచంలో జరిగే ప్రతి చర్యకు కారణమైన మురుగన్ శక్తిని ఈ పాట నిర్వచిస్తుంది. సినిమాలో సుధీర్‌బాబు, సునీల్ మధ్య స్నేహాన్ని ఈ పాట చూపుతుంది. 1989 సమయంలో చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో రూపొందించిన ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేయనున్నాం'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రంలో మాళవికా శర్మ కథానాయిక.

శివం భజే


● అశ్విన్ బాబు

అశ్విన్‌బాబు హీరోగా అప్సర్ దర్శకత్వంలో మహేశ్వర్ రెడ్డి మాలి నిర్మించిన చిత్రం 'శివం భజే'. దిగంగనా సూర్యవన్షీ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో అర్బాజ్ ఖాన్, మురళీ శర్మ, బ్రహ్మాజీ, కాశీ విశ్వనాథ్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ సినిమా నుంచి అశ్విన్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ''ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. సరికొత్త కథతో ఈ సినిమాను రూపొందించాం. త్వరలోనే ఈ సినిమా టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ వివరాలను వెల్లడిస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు వికాస్ బాడిస స్వరకర్త.

వందో ఆస్కార్‌కి నాలుగు వేల కోట్లు!



ఆస్కార్ శతాబ్ది ఉత్సవాల (ఆస్కార్ అవార్డుల వందో వేడుక) సన్నాహాలు మొదలయ్యాయి. 2028లో జరగనున్న ఈ వేడుకల కోసం ఆస్కార్ నిర్వాహకులు ఇప్పట్నుంచే ప్రణాళికలు వేస్తుండటం హాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. 'ఆస్కార్ 100' పేరిట ఈ వేడుకలు జరగనున్నట్లుగా రోమ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆస్కార్ ప్రతినిధులు వెల్లడించారు. ''ఆస్కార్ 100' వేడుకలను ఘనంగా నిర్వహించనున్నాం. ఇందుకోసం 500 మిలియన్ డాలర్ల క్యాంపైన్ (దాదాపు రూ. నాలుగు వేల కోట్లు)ను లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ఏడాదిన్నరలో ఇప్పటికే 'ఆస్కార్ 100' కోసం వంద మిలియన్ డాలర్లను సేకరించాం. 'ఆస్కార్ 100' ఈవెంట్‌ను వినూత్నంగా ప్లాన్ చేస్తున్నాం. ఈ వేడుకల సందర్భంలోనే మరో వంద సంవత్సరాల పాటు ఆస్కార్ అవార్డు వేడుకలను ఎలా నిర్వహించాలనే విషయాలను చర్చించుకుని, ఓ అవగాహనకు రావాలనుకుంటున్నాం'' అని ఆస్కార్ కమిటీ ప్రస్తుత సీఈవో బిల్ క్రామెర్ చెప్పుకొచ్చారు. ఇక 97వ ఆస్కార్ అవార్డుల వేడుకలు వచ్చే ఏడాది మార్చి 2న జరగనున్న విషయం తెలిసిందే.

చంద్రముఖి చెల్లివైనా...


● నందితా శ్వేత

'పూర్వ జన్మ జ్ఞానంతో మళ్లీ జన్మ ఎత్తే అవకాశం ఏ జీవికి కూడా ఉండదు.. దెయ్యాలకు మాత్రమే ఉంటుంది' అనే డైలాగ్‌తో 'ఓఎమ్‌జీ' (ఓ మంచి ఘోస్ట్) చిత్రం టీజర్ ఆరంభమవుతుంది. 'ఒసేయ్ నువ్వు అరుంధతికి అక్కవైనా.. చంద్రముఖి చెల్లివైనా.. కాశ్మోరా లవర్‌వైనా, కాంచన కజిన్‌వైనా..' అంటూ వెన్నెల కిశోర్ చేసే కామెడీ, 'నేను మోహిని పిశాచి మోహం తీర్చా.. కామిని పిశాచి కామం తీర్చా' అంటూ షకలక శంకర్ చేసే కామెడీతో ఈ టీజర్ సాగుతుంది. ఇక ఘోస్ట్ క్యారెక్టర్‌లో నందితా శ్వేతా అందరినీ భయపెట్టేలా కనిపించారు. హారర్, కామెడీ ప్రధానాంశాలుగా రూపొందిన చిత్రం 'ఓఎమ్‌జీ'. వెన్నెల కిశోర్, నందితా శ్వేత, షకలక శంకర్, నవమీ గాయక్, నవీన్ నేని, రజత్ రాఘవ్, రఘుబాబు కీలక పాత్రల్లో శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. డా. అబినికా ఇనాబతుని నిర్మించారు. శనివారం ఈ చిత్రం టీజర్‌ని విడుదల చేశారు. ''త్వరలో 'ఓఎమ్‌జీ' విడుదల తేదీని ప్రకటిస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

సైంటిపిక్


● 'కల్కి'లో ప్రభాస్


● 'డబుల్ ఇస్మార్ట్'లో రామ్

కొన్ని వందల సంవత్సరాల తర్వాత మన దేశం ఎలా ఉంటుంది... సూపర్ పవర్ ఉన్న విలన్‌ని ఓ సామాన్యుడు ఎలా ఢీ కొంటాడు... వేరొకరి మెదడులోని ఆలోచనలను చిప్ సాయంతో ఇంకొకరి మెదడులోకి పెడితే... ఇవన్నీ సాధ్యమేనా అంటే.. సైన్స్‌తో సాధ్యమే. ఈ అంశాలకు సైన్స్ జోడించి, కొన్ని పిక్స్ (సినిమాలు) తెరకెక్కుతున్నాయి. ఆ 'సైంటిపిక్స్' గురించి తెలుసుకుందాం...

ఆరువేల సంత్సరాల తర్వాత...

కొన్ని వందల సంవత్సరాల తర్వాత భారత దేశం ఎలా ఉండబోతోంది అంటే ఊహించి, చెప్పడం కష్టం. కానీ దర్శకుడు నాగ్ అశ్విన్ ఊహించారు. వందల ఏళ్ల తర్వాత దేశం ఎలా ఉంటుంది? అని ఊహించి, 'కల్కి 2898 ఏడీ'లో చూపించనున్నారు ఈ దర్శకుడు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అండ్ ఫ్యూచరిస్టిక్ ఫిల్మ్ ఇది. మహాభారతం ముగింపు సమయంలో మొదలయ్యే ఈ సినిమా కథ ఆరువేల సంవత్సరాల టైమ్ లైన్‌తో 2898ఏడీలో ముగుస్తుందట. అలాగే ఈ సినిమా కథలో మైథలాజికల్ టచ్ ఉంటుంది. అందుకే 'కల్కి 2898 ఏడీ' అనే టైటిల్ పెట్టారని తెలిసింది. ఈ చిత్రంలో భైరవ పాత్రలో ప్రభాస్, అశ్వత్థామ పాత్రలో అమితాబ్ బచ్చన్ కనిపిస్తారు. పద్మావతి పాత్రలో దీపికా పదుకోన్, కలి పాత్రలో కమల్‌హాసన్ కనిపిస్తారనే టాక్ వినిపిస్తోంది. హీరోయిన్ దిశా పటానీ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ సినిమాను అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది.


● 'మాయవన్'లో సందీప్ కిషన్

డబుల్ ఇస్మార్ట్

ఓ కిరాయి రౌడీ మెదడులో ఓ సీబీఐ ఆఫీసర్ మెదడులోని ఆలోచనలను ఓ చిప్ సాయంతో ఇంజెక్ట్ చేస్తే ఏమవుతుంది? అనే కథాంశంతో రూపొందిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఫిల్మ్ 'ఇస్మార్ట్ శంకర్'. రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 2019లో విడుదలై, ఘనవిజయం సాధించింది. ఇప్పుడు రామ్, పూరి కాంబినేషన్‌లోనే 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' చిత్రీకరణ జరుగుతోంది. తన గతాన్ని మెల్లి మెల్లిగా మర్చిపోతున్న శంకర్ (రామ్ పాత్ర) పూర్తిగా సీబీఐ ఆఫీసర్‌గా మారిపోతాడా? ఒకవేళ సైన్స్ ప్రయోగాల ద్వారా శంకర్ తన జ్ఞాపకాలను తిరిగి పొందగలిగే చాన్స్ ఉందా? అనే అంశాలను 'డబుల్ ఇస్మార్ట్'లో చూడొచ్చని టాక్. పూరి జగన్నాథ్, ఛార్మి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

సూపర్ విలన్‌పై పోరాటం

సూపర్ పవర్స్ ఉన్న ఓ సూపర్ విలన్‌పై ఓ సామాన్యుడు చేసే పోరాటం నేపథ్యంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అడ్వెంచరస్ ఫిల్మ్ 'మాయవన్'. సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు సీవీ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్, సీవీ కుమార్‌ల కాంబినేషన్‌లోనే రూపొందిన 'ప్రాజెక్ట్ జెడ్' సినిమాకు సీక్వెల్‌గా 'మాయవన్' చిత్రం తెరకెక్కుతోంది. బ్రెయిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కూడా ఈ సినిమాలో ఓ ప్రధానాంశం అని టాక్. ఈ సినిమాలో సూపర్ పవర్స్ ఉన్న విలన్ పాత్రలో నీల్ నితిన్ ముఖేష్ నటిస్తున్నారు. అతన్ని ఢీ కొనే సామాన్యుడి పాత్రను సందీప్ కిషన్ చేస్తున్నారు. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.


● 'మిరాయ్'లో తేజ

సూపర్ యోధ

చరిత్రలో ముఖ్యమైన తొమ్మిది గ్రంథాలు దుష్టుల చేతిలో పడి దుర్వినియోగం కాకుండా ఉండేందుకు తరాలుగా సాగుతున్న ఓ యుద్ధం నేపథ్యంతో రూపొందుతున్న చిత్రం 'మిరాయ్'. జపాన్ భాషలో మిరాయ్ అంటే భవిష్యత్ అని అర్థం. ఇందులో సూపర్ యోధ పాత్రను హీరో తేజ సజ్జా చేస్తున్నారు. ఈ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ వచ్చే ఏడాది ఏప్రిల్ 18న రిలీజ్ కానుంది. త్రీడీ వెర్షన్ లోనూ రిలీజ్ చేయాలనుకుంటున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.


● 'దర్శిని'లో శాంతి

భవిష్యత్ దర్శిని

ముగ్గురు మిత్రులకు భవిష్యత్‌ను చూపించే ఓ యంత్రం దొరికినప్పుడు వారు చేసిన పనులు ఎలాంటి పరిణామాలకు దారి తీశాయి? అనే అంశంతో తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'దర్శిని'. వికాశ్, శాంతి, సత్యప్రసాద్ లీడ్ రోల్స్‌లో నటించిన ఈ సినిమాకు డా. ప్రదీప్ అల్లు దర్శకుడు. ఎల్‌వీ సూర్యం నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న రిలీజ్ కానుంది.

ఈ తరహాలో తెలుగులో మరికొన్ని సైన్స్ ఫిక్షన్ చిత్రాలు ఉన్నాయి.

సూపర్ గాళ్


● 'ఇంద్రాణి'లో యానియా

యానీయా భరద్వాజ్, కబీర్ దుహాన్ సింగ్, ప్రణీతా జిజిన లీడ్ రోల్స్‌లో నటించిన టైమ్ ట్రావెల్ అండ్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'ఇంద్రాణి'. స్టీఫెన్ పల్లం ఈ సినిమాను స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. గరిమా కౌశల్, షతఫ్ అహ్మద్ కీలక పాత్రల్లో కనిపిస్తారు. దేశం కోసం పోరాడే ఓ సూపర్ ఉమన్ నేపథ్యంలో ఈ సినిమా రూపొందింది అని తెలుస్తోంది. ఈ సినిమా ఈ నెలలోనే విడుదల కానుంది.

పేదల పిల్లల చెంతకు | అంతర్జాతీయ విద్యా బోధన

సీఎం వైఎస్ జగన్ సంకల్పంతో సాకారమవుతున్న పేదల కల

- పాఠశాలల్లో వచ్చే ఏడాది జూన్ నుంచి ఐబీ సిలబస్
- 38 వేల ప్రభుత్వ స్కూళ్లల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభం
- జూన్ 27 నుంచి ప్రభుత్వ టీచర్లకు 'ఐబీ' బోధనలో 'పీవైపీ'లో శిక్షణ
- పేద విద్యార్థులకు చేరువవుతున్న ప్రపంచంలోని ఉత్తమ విద్య
- దేశంలో 210 కార్పొరేట్ స్కూల్స్‌లో ఐబీ సిలబస్ అమలు
- రూ.6 లక్షల నుంచి రూ.20 లక్షలకు పైగా ఫీజు వసూలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్న సీఎం జగన్
- ప్రపంచంతో అనుసంధానమైన రాష్ట్రంలోని పేదల పిల్లలు


విజయవాడలోని ఐబీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఐబీ కరిక్యులమ్ నెదర్లాండ్స్ నిపుణురాలు షాలిని

సాక్షి, అమరావతి: 'మన పేదింటి పిల్లలు అంతర్జాతీయంగా ఎదగాలి. ప్రపంచానికి దిక్సూచిగా మారాలి. అందు కోసం వారికి జగన్ మామ ప్రభుత్వం అండగా ఉంటుంది. నాడు–నేడుతో స్కూళ్ల రూపురేఖలు మార్చి డిజిటల్ బోధన ప్రవేశపెట్టాం. సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తున్నాం. మన పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో 'ఇంటర్నేషనల్ బాకలారియేట్ (ఐబీ) బోధన కూడా ప్రవేశపెడతాం' గతేడాది జగనన్న ఆణిముత్యాలు రాష్ట్ర స్థాయి సత్కార వేడుకలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రకటన ఇది. కేవలం ప్రకటన చేయడమే కాదు.. దాన్ని అమలులోకి కూడా తెచ్చారు సీఎం జగన్. స్విట్జర్లాండ్‌లోని ఐబీ బోర్డు అధికారులతో ఒప్పందం కూడా పూర్తయింది. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్యను ప్రవేశపెట్టనున్నట్టు హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగానే ఇప్పుడు ఐబీ సిలబస్‌పై ఉపాధ్యాయ శిక్షణ కూడా ప్రారంభమవుతోంది. రాష్ట్రంలోని పేదల పిల్లల కల సాకారమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత ప్రమాణాలతో, ఒత్తిడి లేని చదువులుగా గుర్తింపు పొంది, మానవ విలువలు, కళలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రత్యేక స్థానం ఉన్న ఈ ఐబీ సిలబస్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలకు వచ్చే ఏడాది (2025) జూన్ నుంచి ఉచితంగా అందుతుంది. ఇందుకోసం విధివిధానాలను కూడా ఐబీ ప్రతినిధులు, ఎస్సీఈఆర్టీ అధికారులు రూపొందించారు. వచ్చేనెల 27 నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐబీ సిలబస్‌పై శిక్షణ కూడా ఇవ్వనున్నారు. నెదర్లాండ్స్‌లోని హేగ్ నుంచి వచ్చిన ఐబీ కరిక్యులమ్ నిపుణురాలు షాలిని, ఇతర ప్రతినిధులు రెండు రోజుల క్రితం విజయవాడలోని ఎస్సీఈఆర్టీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై ఉపాధ్యాయులకు శిక్షణపై చర్చించారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు శిక్షణపై ప్రణాళికను సిద్ధం చేశారు. ఐబీలో ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (పీవైపీ), మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్ (ఎంవైపీ), డిప్లొమా ప్రోగ్రామ్ (డీపీ) ఉంటాయి. తొలుత ఉపాధ్యాయులకు పీవైపీ శిక్షణ ఇస్తారు. శిక్షణ ఏడాది మొత్తం కొనసాగుతుంది. అనంతరం 2025 జూన్‌లో రాష్ట్రంలోని 38 వేలకు పైగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రైమరీ ఇయర్స్ పోగ్రామ్ ప్రారంభమవుతుంది. ఏటా ఒక తరగతి చొప్పున పెంచుతూ 2035లో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు పదో తరగతి, 2037లో ప్లస్ 2 పరీక్షలను ఐబీ బోర్డులో రాస్తారు. ఇప్పటి దాకా దేశంలో 210 వరల్డ్ క్లాస్ కార్పొరేట్ స్కూళ్లలో మాత్రమే ఐబీ సిలబస్ అమల్లో ఉంది. వీటిలో సంపన్నుల పిల్లలు మాత్రమే చేరగలరు. అలాంటి విద్యా బోధన రాష్ట్రంలోని పేద పిల్లలకు ఉచితంగా అందుతుంది.

పేద విద్యార్థుల ఉన్నతికి ప్రత్యేక ప్రణాళిక

మన రాష్ట్రంలోని పేదలు, దిగువ మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులే గొప్ప. వీరి పిల్లలకు ప్రతిభ, ఆసక్తి ఉన్నా ఆర్థిక పరిస్థితి సహకరించదు. ఇలాంటి పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించడానికి సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన, సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టారు. డిజిటల్ బోధనతో ఏపీ విద్యను ప్రపంచంతో అనుసంధానించారు. మూడో దశలో ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్‌ను ప్రవేశపెట్టి విద్యార్థులను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దనున్నారు.

ఐబీ చదువులు ఇలా..

పిల్లల్లో పరీక్షల కారణంగా కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించి, మానవత్వం గల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అత్యుత్తమ ప్రమాణాలు గల విద్యను అందించేందుకు స్విట్జర్లాండ్‌కు చెందిన కొంత మంది ఉపాధ్యాయులు పరిశోధన చేసి 1968లో 'ఇంటర్నేషల్ బాకలారియెట్' బోర్డును ఏర్పాటు చేశారు. వీరు రూపొందించిన సిలబస్ అంతర్జాతీయంగా ఉత్తమమైనదిగా గుర్తింపు పొందింది. 159 దేశాల్లో ఈ విద్యా విధానం అమలులో ఉంది. 3 నుంచి 19 ఏళ్ల వయసు గల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తారు. ఈ సిలబస్ చదువుకున్న పిల్లల్లో విషయ పరిజ్ఞానంతో పాటు ఉన్నతంగా ఆలోచించడం, కష్టకాలంలోనూ సరైన నిర్ణయం తీసుకోవడం, సెల్ఫ్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలు అలవడతాయి. ఉత్తమ మానవ సంబంధాలను నేర్చుకోవడంతో పాటు ప్రపంచ పరిణామాలను ఆకళింపు చేసుకుంటారు. ఈ బోర్డులో చదువుకున్న పిల్లలకు ప్రపంచవ్యాప్తంగా ప్రవేశాలు, అవకాశాలు లభిస్తాయి. పోటీ పరీక్షలు, ఇతర కోర్సులు అంటూ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్న నేటి యుగంలో 'ఐబీ సిలబస్'లో పిల్లల నైపుణ్యాలను అంచనా వేసే అంతర్గత పరీక్షలే గానీ అధికారిక పరీక్షలు ఉండవు.

నాలుగు ప్రోగ్రామ్‌లు

ఇంటర్నేషనల్ బాకలారియెట్ చదువులు ఖర్చుతో కూడుకున్నవి. మన దేశంలో 210 ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, ముస్సోరి, కొడైకెనాల్ హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లోనే ఇవి ఉన్నాయి. వాటిల్లో ఏడాదికి రూ.6 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. చాలా స్కూళ్లల్లో ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (3-12 సం.) మాత్రమే అందిస్తుండగా, కొన్నింటిలో మిడిల్ ఇయర్ ప్రోగ్రామ్ (11-16 సం.) వరకు, అతి తక్కువ స్కూళ్లు మాత్రం డిప్లొమా ప్రోగ్రామ్ (డీపీ) వరకు బోధిస్తున్నాయి. ఐబీ ప్రోగ్రాములు నాలుగు దశల్లో ఉంటాయి.

- 3 నుంచి 12 సంవత్సరాల విద్యార్థులకు ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (పీవైపీ) అందిస్తారు. ఇందులో పిల్లలకు నేర్చుకునే ఆసక్తి పెంచడం, కమ్యూనికేషన్ స్కిల్స్, బేసిక్ నాలెడ్జ్, సొంతంగా ఆలోచించడం వంటివి నేర్పిస్తారు. ఈ ప్రోగ్రాంలో పరీక్షలు, గ్రేడింగ్ ఉండవు. పదేళ్ల ఈ ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత సైన్స్ ఎగ్జిబిషన్ వంటిది నిర్వహించి పిల్లల ప్రతిభను అంచనా వేస్తారు.
- 11 నుంచి 16 ఏళ్ల విద్యార్థులకు 'మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్'(ఎంవైపీ) ఉంటుంది. ఇందులో విద్యార్థులకు ఆర్ట్స్, లాంగ్వేజ్, లాంగ్వేజ్ అక్విజిషన్, మ్యాథ్స్, డిజైన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇండివిడ్యువల్స్ అండ్ సొసైటీస్, సైన్సెస్ అనే 8 గ్రూపులు ఉంటాయి. ప్రతి గ్రూపు నుంచి విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్ ఎంచుకోవాలి. ఇందులో పిల్లల నైపుణ్యాన్ని, ఎంత నేర్చుకుంటున్నారు అనే దానిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. ఈ కోర్సు ప్రస్తుతం మన పదో తరగతికి సమానం.
- 16 నుంచి 19 ఏళ్ల వయసున్న విద్యార్థులకు 'డిప్లొమా ప్రోగ్రామ్'(డీపీ) ఉంటుంది. మూడేళ్ల ఈ ప్రోగ్రామ్‌లో లాంగ్వేజ్ అండ్ లిటరేచర్, లాంగ్వేజ్ అక్విజిషన్, సైన్స్, ఆర్ట్స్, మ్యాథ్స్, ఇండివిడ్యువల్స్ అండ్ సొసైటీస్ అనే 6 గ్రూపులు ఉంటాయి. డిప్లొమా ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత చివర్లో సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు. ఇంటర్మీడియట్‌కు సమానమైన ఈ సర్టిఫికెట్ ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలోనైనా చెల్లుతుంది.
- ఇదే వయసున్న విద్యార్థుల కోసం 'కెరీర్ రిలేటెడ్ ప్రోగ్రామ్ (సీపీ)' కూడా ఉంది. ఇది విశ్వవిద్యాలయాలు, ఉపాధి, తదుపరి ట్రైనింగ్ కోసం విద్యార్థులను సిద్ధం చేసే రెండేళ్ల ప్రోగ్రామ్. విద్యార్థులు ఎంచుకున్న కెరీర్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని పెంపొందిస్తారు.

బటన్.. సౌండ్ వచ్చేవరకు నొక్కాలి

- బీప్ సౌండ్ వస్తేనే మీరు ఓటువేసినట్లు లెక్క
- వేసిన ఓటు సరిగా పడిందా లేదో పక్కనే ఉండే వీవీపాట్‌లో చెక్ చేసుకోవడం మర్చిపోవద్దు
- క్యూలో నిలబడేముందే ఓటరు కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డు ఉందో లేదో చూసుకోండి
- ఒకేసారి అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతున్న విషయం దృష్టిలో పెట్టుకోండి
- అసెంబ్లీ అభ్యర్థి కోసం ఒక ఈవీఎం మీద, పార్లమెంటు కోసం మరో ఈవీఎం మీద బటన్ నొక్కాలి
- అందరం ఓటు వేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

సాక్షి, అమరావతి: ప్రజాస్వామ్యంలో అతిపెద్ద ఓట్ల పండగ మే 13 కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకే క్యూ లైన్లో నిలబడి తమ అభిమాన నాయకులను ఎన్నుకోవడానికి తహతహలాడుతున్నారు. గతంలో వలే ఈసారి కూడా అసెంబ్లీకి, పార్లమెంటుకు ఒకేసారి పోలింగ్ జరుగుతోంది. పార్లమెంటుకు పోటీపడుతున్న 454 మంది, అసెంబ్లీకి పోటీలో ఉన్న 2,387 మంది భవిష్యత్తును 4.14 కోట్లమంది ఓటర్లు నిర్ణయించనున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కు వినియోగించుకోవడానికి రెండుసార్లు బటన్ నొక్కాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మేధావులు కోరుతున్నారు. ఇబ్బందులు లేకుండా ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా ఓటరు జాబితాలో పేరుందా లేదో పరిశీలించుకోండి

ముందుగా మీ పేరు ఓటరు జాబితాలో ఉందా లేదో పరిశీలించుకోండి? ఇందుకోసం ఈ వెబ్‌లింక్‌లోకి వెళ్లి https://electoralsearch.eci.gov.in మీ ఎపిక్ నంబరు లేదా పేరు, చిరునామాతో చెక్ చేసుకోండి. మీ పేరు జాబితాలో ఉంటే మీ ఎపిక్‌ను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. https://voterportal.eci.gov.in/login లోకి వెళ్లి మీ వివరాలు నమోదు చేయగానే డౌన్‌లోడ్ ఆప్షన్ వస్తుంది. అయితే మీ మొబైల్ నంబరు అనుసంధానం కాకపోతే మాత్రం మీరు డౌన్‌లోడ్ చేసుకోలేరు. అప్పటికప్పుడు మొబైల్ నంబరు అనుసంధానం చేసుకుని డౌన్‌లౌడ్ చేసుకోవచ్చు.

ఓటు ఇలా వేయండి

- పోలింగ్ బూత్‌లోకి వెళ్లగానే మీ దగ్గరున్న పోలింగ్ స్లిప్పును చూపించి, ఓటరు సీరియల్ నంబరు, పార్టు నంబరు చెప్పండి.
- ఈ వివరాలను బట్టి అధికారి ఓటరు వివరాలను ధ్రువీకరిస్తారు.
- వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారణ అయిన తరువాత మరో పోలింగ్ అధికారి మీ ఎడమ చూపుడు వేలిపై సిరాగుర్తు వేస్తారు.
- మీ వివరాలను (ఓటరు ఐడీ నంబరు) ఫారం 17 ఎలో నమోదు చేస్తారు.
- ఓటరు జాబితాలో బొటనవేలి ముద్ర లేదా సంతకం చేయించుకుంటారు.
- ఎలక్టోరల్ రోల్ కాపీలో గుర్తుపెట్టి మీరు ఓటువేయడానికి ఓటింగ్ కంపార్ట్‌మెంట్ కు వెళ్లడానికి అనుమతిస్తారు.
- ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన చిన్న గదిలో ఓటువేసే ఈవీఎం మెషీన్, దాని పక్కన వీవీప్యాట్ మెషీన్ ఉంటాయి.
- మీరు ఎవరికి ఓటేశారో కాగితంపై ముద్రించి చూపించే యంత్రమే ఈ వీవీప్యాట్.
- ఈవీఎంపై అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులు, పక్కనే నీలిరంగు బటన్‌లు ఉంటాయి.
- మీకు నచ్చిన అభ్యర్థికి కేటాయించిన గుర్తు పక్కనే ఉన్న నీలిరంగు బటన్ నొక్కాలి.
- బటన్ నొక్కిన తరువాత అయిదు సెకన్ల పాటు చిన్న శబ్దం వినిపిస్తుంది. ఈ బీప్ సౌండ్ వస్తేనే ఓటు నమోదైనట్లు లెక్క. ఆ వెంటనే వీవీపాట్ మెషీన్‌పై పచ్చటి లైట్ వెలుగుతుంది.
- వీవీపాట్‌పై ఉండే స్క్రీన్‌పై చూస్తే మీరు ఓటేసిన అభ్యర్థి గుర్తు, ఈవీఎంపై అతడికి కేటాయించిన క్రమసంఖ్య, పేరు ముద్రించిన కాగితపు స్లిప్ ఏడు సెకన్లపాటు కనిపిస్తుంది.
- ఏడు సెకన్ల తరువాత ఈ స్లిప్ బాక్స్‌లోకి పడిపోతుంది.
- ఈ విధంగా అసెంబ్లీకి, పార్లమెంటుకు రెండు ఈవీఎంలపై బటన్ నొక్కాలి

ఓటర్ గుర్తింపు కార్డు లేకపోయినా వీటితో ఓటు వేయవచ్చు

- 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాలి
- రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల గుర్తింపు కార్డులను నోటిఫై చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

సాక్షి, అమరావతి: నూటికి నూరుశాతం ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు జారీచేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే ఓటర్ గుర్తింపు కార్డు లేని కారణంగా రాష్ట్రంలో లోక్‌సభకు, అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో ఓటువేసే హక్కును నిరాకరించకుండా చూసేందుకు ప్రత్యామ్నాయంగా 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈ మేరకు 12 రకాల ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫై చేసింది. ఓటర్ గుర్తింపు కార్డు లేనివారు ఈ 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపుపత్రాల్లో ఒకదాన్ని చూపించి ఓటు వేయవచ్చు

1.ఆధార్ కార్డు
2. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ కార్డు
3. బ్యాంకు, పోస్టాఫీసు జారీచేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్
4. కార్మికశాఖ పథకం కింద జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు
5. డ్రైవింగ్ లైసెన్స్ 6. పాన్ కార్డు
7. ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ జారీచేసిన స్మార్ట్ కార్డు
8. భారతీయ పాస్‌పోర్టు
9. ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
10. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఉద్యోగులకు జారీచేసిన ఫొటోతో కూడిన సేవా గుర్తింపు కార్డు
11. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీచేసిన అధికారిక గుర్తింపు కార్డు
12. ప్రత్యేక వైకల్యం గుర్తింపు కార్డు